భాగవతకథా గ్రంథమాల

వేణు వాదనము

(గోవర్ధనలీల)

గ్రంథకర్త:

శ్రీ ౧౦౮ ప్రభుదత్త బ్రహ్మచారిగారు

అనువాదకుడు :

శ్రీ రామ్‌శరణ్ కుందుర్తి వేంకట నరసయ్య

ప్రకాశకులు :

భాగవతకథా గ్రంథమాల,

బుద్ధాం P. O. (గుంటూరు జిల్లా)

బ్రాంచీలు: బందరు, తణుకు, లక్కవరం.

 1970 [వెల : 10-00

సోల్ డిస్ట్రిబ్యూటర్సు :

నటరాజ పబ్లికేషన్స్

ఏలూరు రోడ్ * విజయవాడ-2

ముద్రణ :

కల్యాణి ప్రెస్, తెనాలి.

1970

విషయ సూచిక

వేణువాదనము	1
రూపమాధురీ - వేణుమాధురీ	9
తపస్వియగు వేణువు	16
మహామోహకమగు మురళీధ్వని	32
తన్మయమును జెందించు వేణువు	41
అచరములను సచరములుగ నొనరించు వేణువు	49
వ్రజవనితల కాత్యాయనీ వ్రతము	66
వస్త్రాపహరణ లీల	76
వ్రజబాలికల వ్రతసాఫల్యము	90
వ్రజబాలికల వరప్రాప్తి	103
బుభుక్షిత గోపబాలురు	118
విప్ర పత్నుల నన్నమును యాచించుట	130
ద్విజ పత్నులకు దామోదరుని దర్శనము	144
ద్విజపత్నుల అనుపమప్రేమ	163
యాజ్ఞిక విప్రుల పశ్చాత్తాపము	175
గోపకులింద్రయాగమున కుద్యమించుట	192
శ్రీకృష్ణుడు కర్మవాదము నుపదేశించుట	201
గోవర్ధన పూజాప్రస్తావము	241

గోవర్ధనపూజ	249
వ్రజవాసులపై యింద్రుని కోపము	258
గోవర్ధనధారి వనమాలి	264
ఇంద్రుని గర్వమణగెను	274
శ్రీకృష్ణసంబంధమున గోపకులశంక	283
నందుని మాటల గోపకు లంగీకరించుట	292
ఇంద్రుఁడు వందమని క్షమింపవేఁడెను.	303
గోవుల ఇంద్రుఁడు గోవిందుఁడు	315
వరుణునిపై శ్రీకృష్ణుని అనుగ్రహము	322
గోపకులకు వైకుంఠదర్శనము	335

వేణువాదనము

౯౩౧

శ్లో॥ బర్హాపీడం నటవర వపుః కర్ణయోః కర్ణికారమ్
బిభ్రద్వాసః కనక కపిశం వైజయంతీంచ మాలామ్ ।
రంధ్రాన్ వేణోరధర సుధయా పూరయన్ గోపబృందై
ర్బృందారణ్యం స్వపద రమణం ప్రావిశద్గీతకీర్తిః ॥

శ్రీభాగ. ౧౦ స్కం. ౨౧ అ. ౫ శ్లో.

మ. శ్రవణోదంచిత కర్ణికారకముతో స్వర్ణాభ చేలంబుతో
నవతంసాయిత కేకి పింఛకముతో నంభోజ దామంబుతో
స్వవశుండై మధురాధరామృతము చేవంశంబుఁ బూరించుచు
న్నవిదే మాధవుఁ డాలవెంట వనముం ద్రొవ్వారెడిం
జూచితే ॥

— శ్రీమదాంధ్రభాగవతము

రూపాకర్షణము జరుగుచునే యున్నది స్వరం, శబ్ద, ధ్వని, సంగీతాదులకును నొక ప్రబలమగు నాకర్షణము కలదు, ఇఁక నా ధ్వనికి ఉద్గమస్థానమైనవాఁడే ఆకర్షకుఁడైనపుడింకఁ జెప్పవలసిన దేమున్నది? విషమునిచ్చి అందఱును బంపఁగలరు. అమృతమును ద్రావించి మృతులుఁగా నొనర్చు

టచే విశేషమున్నది. అస్త్రశస్త్రములచే సందఱను గాయపఱచ వచ్చును, కాని సుఖదశబ్దమును వినిపించి మూర్ఛితుల నొనర్చుటయే నిజమగు శౌర్యము. ఒకానొకప్పుడు భక్తులతోఁ దమతమ ఉపాస్య దేవతల విషయమున వాదవివాదము జరిగెను. అది ముదిరి దెబ్బలాటలవఱకు వచ్చెను. రాజు కడ కభియోగమునకై వచ్చిరి. రాజిట్లనెను:- "నేనిట్లు మీ అభియోగమునకు నిర్ణయమొనర్పఁజాలను. మీరు మీమీ యిష్టమూర్తులను దయారుచేసికొనిరండు." ఆజ్ఞ కాఁగానే అందఱును దమ యిష్టదేవముల నాయుధ వాహనములతోఁ గూడ మూర్తులను జేసి తెచ్చిరి. ఒక డెద్దుమీఁద నెక్కి, చేతిలోఁ ద్రిశూల, ఖడ్గ, చాపాదులను దీసికొని యుండెను. ఒకతె సింహముపైనను, ఏనుఁగు మీఁదను, గాడిదమీఁదను, కుక్కుటము మీఁద నెక్కి, చేతులలోఁ బదునగు గరవాలమును బట్టుకొని యుండెను. ముండమాలను ధరించియుండెను. ఇంకొకఁ డెలుకపైఁ గూర్చుండి, చేతిలోఁ బరశువును బట్టుకొని యుండెను. మఱియొకనికి నాలుగు చేతులు, నాలుగు చేతులలో శంఖ, చక్ర, గదా, పద్మాదులను ధరించెను. ఇంకొకఁడు ధనుర్బాణములను ధరించి యుండెను. ఇంకొకఁడు వంకర కాళ్లవాఁడు, మూఁడుచోట్ల వంకరలు కలవాఁడొక బోలుబొంగు కఱ్ఱను, నెనిమిది ఛిద్రములు కలవానిని గాం

చెను. రాజు సమస్త ఇష్టదైవములను గాంచి యిట్లనెను:- 'వీరందఱును వివిధాస్త్ర శస్త్రముల నేల గ్రహించిరి?'

భక్తులిట్లనిరి:- 'దుష్టుల సణచుటకై మాయిష్టదైవము అస్త్రశస్త్రములను సదా ధరించుచుందురు. దుష్టులను దమన మొనర్పకున్న శిష్టరక్షణ మెట్లు జరుగఁ గలదు?'

రాజు మురళీధరుని మనోహరమూర్తినిఁ జూచి యిట్లడిగెను:- 'ఈతని అస్త్రాయుధము లేవి?'

భక్తులిట్లనిరి:- 'మహారాజా! ఈతని శస్త్రమనుఁడు, ఆయుధ మనుఁడు అదిమురళియే, ఈధ్వని గొప్పగొప్ప సహృదయుల నాకర్షించుచుండును విహ్వలురుగను, వికలురుగను నొనర్చును.'

రాజిట్లనెను:- 'అయితే నాకీ యిష్టదైవమే నచ్చినాఁడు మధుర మధుర మురళిని మ్రోగించుచుండును. ఈతనిఁ గాంచిన భయములేదు, సంకోచములేదు. సఖ్యరసము వారికి సఖుఁడగును, వాత్సల్యరసము వారికిఁ గొడుకగును. మధుర రసము వారికిఁ బ్రేష్ఠుఁడగును.'

ఇంతకు సారాంశ మేమనఁగా శ్రీకృష్ణుఁడు అస్త్ర శస్త్రాయుధములు లేకయే మురళీ ద్వారా అందఱి హృదయ ములను గదలించివేయును. ఈతని త్రిభువన మోహన రూప మందెంతటి ఆకర్షణము కలదో, అంతటి యాకర్షణ మీతని

వేణునాదమునకు కలదు. అందువలన గోపికలు వేణువునందు సవతి మత్సరమును జూపుచుందురు. దాని సౌభాగ్యము గూర్చి సదా ప్రశంసించుచుందురు.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ప్రాణులకు సుఖము నొసంగు శరదృతువునందు గోపవేషమును ధరించి గోవులను వెంటఁ బెట్టుకొని శ్యామసుందరుఁడు బృందావనమందు ప్రవేశించెను, సాయంకాలమున కాతఁడు తిరిగి వచ్చి, గోష్ఠము దగ్గఱకు వచ్చి వేణువు నూదెను. అది వ్రజాంగనలు వచ్చుటకది శుభసూచనయై యనుకొల్పుచుండెను. శ్యామసుందరుఁడింకను వ్రజమునకు దూరమున నున్నాఁడు. వారి కన్నులాతని రూపసుధ కొఱకు తపించిపోవుచుండెను; కాని వేణునాద మాధురిచే వారి శరీరములు వికసితము లయ్యెను. ఈ వేణునాదము కోటికందర్ప దర్ప దళన పటువగు వ్రజవల్లభుండని వారి మనస్సులకు తోఁచగానే, వారికి ప్రేమ భావముద్దీప్తమయ్యెను ఈ వేణునాదమును గూర్చి చర్చ జరుగవలయునని మనములో నొకరికి కోరిక కలిగెను. కలుగఁగానే పలుకుటకుద్యుక్తయై యిట్లనెను:- 'సఖులారా! చూచితిరా శ్యామసుం......'

ఆమె 'శ్యామ' అను వాక్యమును బలికినది కాని 'సుందరుఁడు' శబ్దమును బూర్ణముగఁ బలుకఁజాలక పోయి

నది చలన చిత్రములవలెఁ జిత్తపోరుని చూచు చున్నను స్మరణకు రాఁగానే ఆమె చిత్తము చ చలనమయ్యెను, స్మర వేగముచే నామె వాక్కు రుద్ధమయ్యెను. కంఠము గద్గదిక మయ్యెను. ఆమె యేదో పలుకవలె ననుకొనును, కాని వాక్కు రాలేదు. స్వరము గద్గదిక మగుటచే నాగిపోయెను. ఏమియును మాటలాడఁ జాలక పోయెను.

హృదయ భావములు ముఖముమీఁద స్పష్టముగ గోచరించును. గుర్తింపఁ దగిన భుక్తభోగులు వాని నెఱుఁగఁ గలరు. గోపికయొక్క యీ ప్రేమోద్రేక దశను గాంచి, మఱియొక సఖి ఆమెకానందమును గలిగించుటకై శ్రీకృష్ణుని యొక్క పై వేషమును వర్ణించెను. భావ సమాధియందు - ప్రేమ ప్రబలత యందు-ప్రియతముని గుణ శ్రవణమందొక విధమగు మధుర మధురమగు సుఖము కల్గును. ప్రేమ తరంగములెగసి హృదయమందెంత తీవ్రముగ లేచునో, ఆమె కంతటి మూర్ఛ గలుగును. ఇప్పుడు మాటలాడుట కసమర్థ యైన సఖి సఖులందఱిలో ఉచ్చశ్రేష్ఠ. అచ్యుతుని యందీమెకు అనుపమానురాగము మిగిలిన సఖులందఱును నామెకుఁ జెలికత్తెలు. తమస్వామిని ప్రేమలో వికలయగుటను గాంచి అందఱును వంతులవారిగా నామెకు శ్రీకృష్ణరూపమాధుర్యముతో వేణుమాధురీ రసమునుగూడ పాన మొనరింపఁ జేయుచుండెను. ఈ వేణుగీతము రాసలీలకు పృష్ఠభూమిక. రాసోత్సవమునకై ప్రథమమున

రంగభూమిక యెల్ల [illegible]ంపబడునో, అదేవిధముగ వేణువు నూది వనమాలి ధారణాదులు మొదలగునవియును సిద్ధముగ నుండ వలయును. ఒకానొక దినమున చిక్కి వేణువు వాయింపఁబడుచు ఆ శబ్దమును వినఁగానే మోము మోము మో [illegible] గృహములనుండి బయలుదేరి రావలసియుండునని హెచ్చరిక చేయుచున్న ట్లుండెను. ఇప్పటి గోపికలు నేను [illegible] గాని తామిట సిద్ధ పడుచుండిరి [illegible] ముగ నభ్యాసమొనర్చుచుండిరి. ఏలననఁగా మహాత్ముల [illegible] దివ్యసుఖమును సహించు [illegible] ప్రేమ మాధుర్యము క్రమముగ నుత్తరోత్తర [illegible] ప్రవృద్ధిఁ జెందును. [illegible] ప్రవృద్ధిఁ జెందునో, [illegible] లేదు, [illegible] లేదు, అంతులేదు, [illegible] లేదు [illegible] మాయమునేయుండును.

ప్రేమభావ [illegible] నాముఖ్య [illegible] భాగవతీయుల సభయుల్లెదరు:- [illegible] మోహాక [illegible] కలిగియున్నదైనఁ [illegible] మోహాను [illegible] పిల్లలను [illegible], [illegible] నూది, [illegible] [illegible] పిల్లలను, గోవుల వెంట [illegible] ప్రవేశించుచున్నా [illegible] చుచున్నది,

ఇది వినఁగనే అందఱును [illegible] మయ్యెను. అందఱును శ్రీకృష్ణ స్వరూపమును [illegible] ధ్యానస్థలైరి. ఒకతె యిట్లనెను:- 'శ్యామసుందరుఁడు మురళి నెట్లూది యుండును సఖీ ?'

ఆమె యిట్లనెను:- 'సఖీ! శ్యామసుందరుని [illegible] వేణువు [illegible] శోభించుచుండ, [illegible] నూతన [illegible] మార్పు [illegible] మన [illegible] గోపవేషమే సర్వశ్రేష్ఠము [illegible] వనమాలికలు [illegible] పింఛము శిరమున [illegible] కర్ణములందు కర్ణికార కుసుమములు పెట్టఁబడిన [illegible] ప్రకాశయుక్తమగు పీతాంబరమును ధరించి [illegible] సుస్వాదు [illegible] యశోదా [illegible] మెడను [illegible] గోవులు గంగడోలు [illegible] ముందు పోవుచుండ [illegible] అతఁడు వేణువు నూదుచు మెల్లమెల్లగా నక్షత్రములు [illegible], సంగీత నాదము [illegible] చేయుచుఁ, ప్రేమ రసమును వర్షింపఁ జేయుచు వ్రజమున ప్రవేశించుచుండ వలెను. ఆతని ధ్యానమునకే శోభ [illegible] ముగ్ధమైన [illegible], ఆ [illegible] శ్రీకృష్ణుఁడు వనము నుండి వ్రజమున [illegible]' అని యిట్లు పలుకుచు నామెయు మూర్ఛిత యైనది.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! హృదయమందు ప్రియతముని తీవ్రస్మృతి యున్నచో, ధ్యానమందు ప్రియుని

ప్రత్యక్ష దర్శనమగును. ధ్యానమందు మనసారాతని మనో మయ మూర్తి నాలింగనము చేసికొనుచున్నట్లున్నది. ఆ మానసిక సమాగమ మెంతటి సుఖదముగ నుండునో, ఎన్నడును నేకాంతమున నేకాగ్రచిత్తులరై తన యిష్టదేవ మును ధ్యానింపని వారూహింపఁ జాలరు. ఆ గోపికలు నిత్య సిద్ధలు. వారికి నేర్పవలసిన దేమియును లేదు, వారన్నటిని నెఱిగినారు. అందువలన వారు తమలోఁదాము శ్రీకృష్ణుని రూపము ధరించి, వేణుమాధురిని గూర్చి చర్చించుచు లోలోన మనమోహనుని మనోహరమూర్తి నాలింగన మొనర్చు కొనసాగిరి. మునులారా! గోపికలు వేణువు నుద్దేశించి, తమ మనోభావము లెట్లు వ్యక్తపరచిరో, ఆ వర్ణనమును నేను ముందుచేసెదను. ఈ విషయము చాల గంభీరమైనది. సరసమైనది. దానిలోఁ బ్రాకృత భోగబుద్ధి కలిగెనా, అంతయును బేడయైపో వెల్లమగును. ఇది సాధారణ స్త్రీ పురుషుల విషయముకాదు—ప్రాకృత భావములు కావు. ఇది దివ్యాతి దివ్య మధురాతి మధుర అలౌకిక అప్రాకృత రసము. ఇందులో విషయ వాసనా గంధము కూడ లేదు. విశుద్ధ ప్రేమచర్చ సంసత్కృష్ణకథ.'

—॥—

రూపమాధురీ - వేణుమాధురీ

౯౩౨

శ్లో॥ అక్షణ్వతాం ఫలమిదం న పరం విదామః
సఖ్యః పశూననువివేశయతోర్వయస్యైః ।
వక్త్రం వ్రజేశ సుతయోరను వేణు జుష్టమ్ ।
యైర్వా నిపీతమనురక్త కటాక్ష మోక్షమ్ ॥

శ్రీ భాగ. ౧౦ స్కం. ౨౧ అ. ౭ శ్లో॥

వ॥ నవ గోష్ఠాంకణ రంగములందుఁ బరమా
నందముతోఁ జాత ప
ల్లవ నీలోత్పల పింఛపద్మదళమా
లా వస్త్ర సంపన్నులై
కవలై వేణువు లూఁదుచున్ బహునటా
కారంబులం గేళితాం
డవముల్ సేసెద రీ కుమారకులు వే
దండ గామినుల్ గంటిరే ॥

క॥ ఓ చెలువలార వినుఁడీ,
వాచాలతకంబు లేల వర్ణింపంగా
లోచనముల కలిమికి ఫల,
మీ చెలువురఁ జూడఁగలుగు టింతియసుండీ ॥

శ్రీ మదాంధ్ర భాగవతము

ప్రియుని సంసర్గమున నే వస్తువున్నను నది ప్రియముగ నుండును. ప్రియునిఁ బ్రేమించువారును బ్రియముగ నుందురు. పైఁగాఁ బ్రియతమునకుఁ బ్రియమైన వారి ప్రియతను గూర్చి యింకఁ జెప్పవలసిన దేముండును. మనకు బ్రియుని చర్చ యును, స్మృతియు నేల యానందానుభవమును గలుగఁ జేయుననఁగా, నాతని ప్రతి చేష్టయు సుఖదముగను, రమణీయముగను, ఆపాదాకర్షముగ నుండును. స్వాభావికముగ సుందరవస్తువు వైపునకుఁ జూచినచోఁ జిత్తము దానివైపునకు స్వాభావికముగ నాకర్షింపఁబడును. కాని యెవని అంగములన్నిటినుండి సౌందర్యము వెల్లుబికి వచ్చుచుండునో; ఎవని సుఖకర సరసస్వర వేణు సరసత్వమందు లీనమై సరసతమ మైనదో, దానిని గూర్చి యెవరు విశదముగ వర్ణింపఁ గలరు.!

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ఇప్పుడు కన్నులను మూసికొనుఁడు. భావజగత్తునందా మహాభాగ్య శాలినులగు గోపికల మానసిక చిత్రములను లిఖించుకొనుఁడు. అత్యంత సుందరలగు వందలకొలఁది వ్రజాంగనలు షోడశ శృంగారము లొనర్చుకొని, వస్త్రాభూషణాదులచే సుసజ్జితలై, పచ్చని లతలతో నావృతములైన నిభృత నికుంజములందు నిత్యమును బోయి కూర్చుండుదురు. అచ్చటఁ గూర్చుండి కృష్ణుకథలను జెప్పుకొనచుందురు నందనందనుని రూపమాధురిని వర్ణించు

కొనుచుందురు. ఆతని వంశీధ్వనిని గూర్చి మరలమరలఁ ప్రశంసించుకొనుచుందురు. నిత్యనియమాను సారముగ చేయును వారు కూర్చుండిరి. మధ్యలోఁ బరమసుందరియును, అద్భుతానురాగవతియు, నలౌకికమగు యువతి ప్రేమ సమాధియందచేతనయై పడియుండెను. ఆమెకుఁ జైతన్యమును గలిగించుటకై కౌషధము శ్రీకృష్ణలీలా మాధురియను రూపమాధురికి సంబంధించిన నద్భుతరసమే. ఆ రసమును వారామె కర్ణరూపములగు పానపాత్రలందు క్రమముగఁ గ్రుమ్మరింపఁ దలఁచుచుండిరి. వారందఱును నా దివ్యాతిదివ్య రసపానము నిచ్ఛించుచుండిరి. వారత్యంతోత్సుకతతోఁ దమ కర్ణరూపములగు చషకములందు నింపుకొని, రూపరసమాను రాగవతియగు యువతితో యథేష్టముగ పానమొనర్చుచుండిరి. ప్రథమమున నొకతె ఆరసమును గ్రుమ్మరించును. అందఱును దాని ననురాగముతోఁ బానమొనర్చుచుందురు. ఆ రసము మిగులనీయదు. ఇంకొకతె క్రుమ్మరించును. ఈ విధముగ నారసపాన ప్రసంగము చిరకాలము వఱకు జరుగుచునే యుండును. ఈ రసమందు లీలా, రూప, వేణుగానాదుల సమ్మిశ్రణమున్నను, వేణుమాధురియే యింపాధిక్యముగ నుండును. ఈ సమయమున నీరసమే విశేష రుచికరముగనుండును.

ఒక సఖి రసమును పంచఁజెలి శ్రోత్ర రూపములగు పాన పాత్రలందు పోయుచు నిట్లనెను:— 'సఖులారా! ప్రపంచమున నొక వస్తువుకంటె నింకొక వస్తువు సుందరమైనది. కన్నులు సుందర వస్తువును గాంచి వికసించుచును, వెలుఁగును, కాని మన నేత్రములొక సర్వశ్రేష్ఠమగు దృశ్యమును గాంచి సర్వసంతుష్టినిఁ జెందుచున్నవి. ఆ దృశ్యమును గాంచిన తరువాత నే కన్నులీ దృశ్యమును గాంచినవో అవియే కన్నులనఁ బడుటకు యోగ్యములైన వన్నియు, ఆ దృశ్యమునకు వంచితములైనవి మృతదేహమునందలి వెళ్లుకొని వచ్చిన కన్నులో, కన్నుల యాకారమును జెందిన నెమలి కన్నులో, చిత్రములలో వ్రాయఁబడిన విశాల నేత్రములో నగుచుండవలయును గాని యథార్థములగు కన్నులు కావను సిద్ధాంతమునకు వచ్చితిని.'

ఆ సఖులలో నింకొకర్తుక యిట్లనెను:— 'ఏమమ్మా! నీవు మఱవఁజాలనిదియును, చూడఁగనే నేత్రములు సఫలములైనవి యనఁగు నే దృశ్యమును నీ కన్నులు చూచినవో చెప్పిన మేమును విని మా కన్నులను గూడ సఫలమొనర్చుకొందుము.'

ఆ సఖియే యిట్లనెను:— 'సఖీ! ఆ దృశ్యమును నీవు చూచితివి. ఆ దృశ్యమును గాంచియే మీరెల్లు వాకిలిని వదలి అటునిటుఁ దిరుగుచున్నారు, ఏడ్చుచున్నారు, వ్యాకుల

తను జెందుచున్నారు. సాయంకాలమునకు శ్యామసుందరుఁడు గోవులను మేపుకొని యింటికి రాఁగలఁడు. బలరామాది సఖులాతని వెంట నుందురు. ముందుగా నావుల మంద పోవుచుండును. వాని వెనుక మందహాసము లొనర్చుచు, మురళీ నాదమొనర్చుచు బలరామకృష్ణులు వచ్చుచుందురు. వారి వెనుక ఆతని లోకవిశ్రుత బిరుదావళులను బలుకుచు గోపబాలురు వచ్చుచుందురు. ప్రణయ కటాక్ష యుక్తములై, మురళీ శోభితమై కమలమును, చంద్రునిఁ దిరస్కరించు ముఖామృతము నెవరు అనిమేష దృష్టితోఁ గన్నులార్పక కడుపునిండఁ బానము చేయుదురో, వారి నేత్రములే సార్థకములు. ఈదృశ్యమును గాంచిన నేత్రములే నేత్రములు. ఇదేలఁగాదు! శ్యామసుందరుఁడు వనమునుండి యెంత వయ్యారముగనో వచ్చును' అని యిట్లు పలుకుచు శ్యామసుందరుని రూపాసవము నధికముగఁ బానమొనర్చుటచే నా సఖి యున్మత్త యయ్యెను. ఆమె కంఠ మవరుద్ధమయ్యెను. ఆమె యింక మాటలాడఁ జాలక పోయెను.

అప్పుడింకొక సఖి యిట్లనెను:- 'రామకృష్ణుల శోభను గూర్చి చెప్పవలసినదే మున్నది. మాకు వీరు గోపకులు కారనియు, దివ్యనటులనియుఁ గ్రీడించుటకై యీ సరస సుఖప్ర బృందావన భూమి యందవతరించి రనియు భావించుచున్నాము. ఈ వ్రజమండల మంతయును రంగభూమి - నాట్యస్థలి. ఇందు

నిత్య నూతనముగ నభినయ మొనర్చు ప్రధాన నటులు వీరే
ఈ గోపబాలకులు వీరికి సహాయముగ నటన మొనర్చు నితర
పాత్రలు. [illegible] ముల కాలము
లతో వచ్చునవి. క్రమమున ప్రవేశించు నాటక వేష మెంతో
వినోదముగ నుండును. సుఖకరమగును. ఇద్దరి మస్తకముల
మీఁద నెమలి యీఁకల కిరీటములు శోభాయమానముగ
నుండును. కంఠములందు సుందర సుగంధిత పుష్పమాల
లుండును. అందులో [illegible] తులసీ, కుంద, మం
దార, పారిజాత, కమలాది దేవవృక్షములకు సంబంధించిన
పుష్పములును, శుభ్ర శుభ్ర నూతన మామిడి చిగుళ్లను
గూర్చబడినవై యున్నవి. [illegible] స్తబకములచే నామాల
లత్యంత సుందరములుగ నున్నవి, మధులోభమునఁ దుమ్మె
దలు వానిపై గుంజారవ మొనర్చుచుండును. అప్పుడా
మాలలే గీతారవ మొనర్చుచున్నట్లుండును. బలరాముఁడు
నీలపు పట్టు వస్త్రములను గట్టుకొనియుండెను. కృష్ణుఁడు
పీతాంబరమును ధరించెను. ఇద్దరును గీతములను పాడుచు,
వేణువులూదుచు గోష్ఠమునకు మందగతితో వచ్చుచుండును.
అవి అలంకరించుకొని రంగస్థలము మీఁదకు నటనము చేయ
వచ్చుచున్నట్లుండును. అభినయ మొనర్చుచున్నట్లుండును
ఈ గోపకుల అభినయము దర్శనీయము.

అ గ శౌనకుం డిట్లడిగెను:- 'సూతా! శ్రీకృష్ణుని శోభను వర్ణించుచు నందు బలరాముని శోభావర్ణనమును గూడ యేల కలిపినది?'

ఉగ్రశ్రవుడు సూతుండిట్లనెను.- 'స్వామీ! ఈ ప్రేమ పరిపూర్ణ వంకరలో నుండి ... భావ గోపనము ... గోపికయొక్క ఉద్దేశ్యము శ్రీకృష్ణుని రూపమాధుర్య, వేణుమాధురిని వర్ణించుటయే యనుట సత్యము; కాని భావగోపనము కొరకై ఆమె యిద్దరి పేర్లను సూచించినది. ప్రేమభావ వేఱు, దానిలో చెప్పవలసినది వేరొకటిగను, దాని యభిప్రాయము వేరొకటిగను నుండును. ఆ గోపికలు శ్రీకృష్ణుని వేణువును గూర్చి ప్రశంసించుచుండిరి. ఆమె మరల నిట్లు ప్రారంభించినది:- 'సఖులారా! మనము ప్రపంచమున నిర్దరినే పరమ భాగ్యశాలినులుగ నెన్నవలెను, అందులో నొకటి వ్రజరేణువులు, రెండవది, యీ మనస్వతి యగు వేణువు, ఇద్దరును శ్రీకృష్ణుని శరీరమున కంటుకొని పోవుదురు. శ్రీకృష్ణుండు వనమునకుం బోవునపుడును, తిరిగి వచ్చునపుడును, వ్రజరేణువు లెగిరి ఆతని శరీరము మీదను, పవిత్ర నీలకేశముల మీదను నంటుకొనును, వాని కంటుకొనును గాని వేణువు మాత్రము. ఆతని యధరామృతమును మనముందే అందఱ

మును జూచుచుండఁగనే నిర్లజ్జయై పానము చేయును. దాని భాగ్యమును నేమనవచ్చును. ఎవరీ యధరామృతపానము నొక్క సారి చేసిన నుస్మృతులై పోవుదురు. అట్టి యెడ నది సతతము పానమొనర్చుచు విసుగును జెందదు. మదింపదు, దీని భాగ్యమును జూడుఁడు'

సూతుఁ డిట్లనెను:— 'మునులారా! శ్రీకృష్ణుని యధరామృతిస్మృతి రాఁగానే ఆసఖి మూర్ఛితయై పడిపోయెను. చైతన్యము లేనట్లయ్యెను. అప్పుడింకొక సఖి చెప్పుట కుద్యమించెను.'

—॥—

తపస్విని యగు వేణువు

౯౩వ

శ్లో॥ గోప్యః కిమాచరదయం కుశలం స్మ వేణు
ర్దామోదరాధర సుధామపి గోపికానామ్ ।
భుంక్తే స్వయం యదవశిష్టరసం హ్రదిన్యో
హృష్యత్త్వచోఽశ్రు ముముచుస్తరవో యథా
ఽఽర్యాః ॥

శ్రీభాగ ౧౦. స్కం. ౨౧ అ. ౯ శ్లో॥

మ. ఒకరున్ వ్రేతల కించుకేని యును లేకండ గోపాలకృ
　ష్ణుని కెమ్మోవి సుధారసంబు గొనుచుం జోద్యంబుగా
　　　　　　　　　　　　　　　　మ్రోయుచుం
　దనపర్వంబులు నేత్రపర్వములుగా దర్పించె బూర్వంబునన్
　వనితా మెట్టి తపంబు సేసె నొకో యీవంశంబు వంశంబు
　　　　　　　　　　　　　　　　లోన్ ॥

శ్రీమదాంధ్ర భాగవతము.

ఒక సాధువు కాళ్ళకుగల చరణ పాదుకలను గాంచి ఒక భక్తుడు మిక్కిలి యేడ్చెను, మిక్కిలి యేడ్చెను. ఎందుల కేడ్చుచుంటివని అడుగఁగా నాతఁ డిట్లనెను:- 'నేను చరణపాదుకల భాగ్యమును గాంచి యేడ్చు చున్నాను. ఆహా! నేను కొయ్యగానైన నుండియుండినచో సాధువున కేదైన పనికి వచ్చెడు వాఁడనుగదా! ఈ శరీరముతో నేవిధమగు సాధుసేవయును జరుగ లేదు. జీవితము తినుట, త్రాగుట, నిద్రించుటలోనే గడచినది. చచ్చిన నీ శరీరము కుళ్ళిపోవును. పురుగులుపడును. ఈ కట్టెయే ధన్యమైనది. ఎండియును సాధుచరణములకంటుకొనినది. సాధువుల కుప యోగపడినది. 'ఈ శరీరము యొక్క సార్థకత సేవలోనే కలదు. భగవంతునకుఁగాని భక్తులకుగాని వినియోగపడిన వస్తువు యొక్క జన్మము సఫలమైనది. భగవంతునితో

సంబంధము కలిగిన వస్తువులన్నియును దివ్యములు, చిన్మయములు. శ్రీకృష్ణుని పీతపటము, ఆతని కఱ్ఱ, నెమలి పింఛము మురళీ ఇవన్నియును జడములు కావు: చిన్మయములు. పూర్వ జన్మములలో ననంతముగఁ దపస్సెవరు చేసిరో వారికే భగవానుని శరీరముతో నిత్యసంసర్గము ప్రాప్తించును. భగవంతుని సాన్నిధ్యమునఁ గాతని నిత్యపార్షదులేయుందురు.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! శ్రీకృష్ణాను రాగమున నార్ద్రులైన గోపికలు పరస్పరము వేణునాద శ్రవణము గావించి వేణుమాధురిని గూర్చి చర్చ జేసికొను చుండిరి. 'ఒక సఖి యిట్లనెను:- 'సఖులారా! మనము శ్రీకృష్ణుని యధరామృత పానము కొఱకెంతో యువ్విళ్ళూరు చున్నాము కదా! ఒక్కనారి యైనను మన యోష్ఠముల కమర మొనర్చు నారసము తగిలినచో మనము కృతార్థులము కాఁగలము. మనమా దివ్యాతి దివ్య రసముకొఱకు నిరంతర ముత్కంఠితులమగు చుండుము. ఈ వేణువు నిర్భయుయై దానినిఁ బాన మొనర్చుచున్నది. సాధారణముగ నధరా మృతపాన మేకాంతమున జనసూన్య స్థానమందు జేయఁ బడును; కాని యీ సిగ్గుమాలినది దేశకాలములను బాటిం చుటలేదు. అన్ని సమయములందు, అందఱముందు శీల సంకోచములను వీడి, నిర్భయయై శ్రీహరి యధరామృతపాన మొనర్చుచుండును దీని తల్లిదండ్రులు ధన్యులు. దీనికులము

ధన్యమైనది. ఏలననఁగా నిది శ్యామసుందరు నీవిధముగ వశ మొనర్చుకొనినది. శ్రీకృష్ణుఁడు దీని కమ్ముడు పోయి నట్లున్నది. ఒక్కక్షణమైనను దీనిని వదలి యాతఁడుండఁ జాలఁడు, రాత్రులందు దీనినిపక్కయందుంచుకొనియే నిద్రించును. వనమునకుఁ బోయినచోఁ జంకలో దోపుకొనును. దీనికిష్టమైనపుడు ఆతని యధర శయ్యయందు నిద్రించును. శ్రీకృష్ణుఁడు దీనియెడల నెంతగా సంకోచించు ననఁగా నది యాతని యధరశయ్యపై నున్నంత వఱకును నాతఁడొంటి కాలిపై నిలుచుండును. కోమలాతికోమలములగు వ్రేళ్ళతో మెల్ల మెల్లఁగా దీని పాదములొత్తుచుండును. దీనినిఁ దననోటి గాలిచే నూది గాలివీచుచుండును. ఇట్టిసౌభాగ్యమేశీలవతికిని కులవతికిని లభింపదు. దీనియందు మమకారము కలిగియుండుటచేతనే, దీని కధీనుఁ డగుట చేతను—నందనందనునకు 'మురళీధర, వంశీధర, మురళీ మనోహరాది నామములు వచ్చినవి.'

ఒక సఖి యిట్లడిగెను:- 'ఓయమ్మా! సఖి! ఈ మురళియేవంశమున బుట్టినది?'

ఆసఖియే యిట్లనెను.- 'అక్కా! ఈ కులట యొక్క వంశమేమంత గొప్పదికాదు. వెదురు చెట్లను నాటుట అశుభమని తలఁచెదరు. బుద్ధిమంతుఁ డగువాఁ డెవఁడును

దమయింట నెజిఁగి యెత్తిఁగి వెదురును నాటెను. ఆ వెదురు
యొక్క వంశమందే యీ వేణువు పుట్టినది. నేలలో నుండి
పుట్టినది కావున దీని తల్లి పృథివి. మేఘములందలి నీటిచేఁ
బెరిగినది కావున మేఘమే దీనికి తండ్రి. నదుల నీటిని, సరోవర
జలములను పానమొనర్చి పెరుగుటచే దీనికి దాదిగా నైనవి.
ముందుగా దీని తల్లి బ్రతుకును గూర్చి వినుఁడు. నిత్యమును
చరాచర జీవుల నుత్పన్న మొనర్చుచుండును, కాని యీమె
కుమారికగానే యుండును. ఒకసారి యీమెను అసురుఁ
డొకఁడు పాతాళమునకు లేవనెత్తుకొనిపోయెను. ఏదో విధ
ముగ నేదుపంది రూపమును ధరించి భగవానుఁడు దీనిని
మరలఁ దెచ్చినాఁడు. ఈ భూమి కొకఁడు కాఁడు. అనేకులు
పతులు. అందఱును దీనిని నాది నాది యనుకొనుచుఁ జచ్చి
పోవుచుందురు; కాని యిది యెవ్వరిది కాకుండును, ఎచ్చట
నైన బహుభర్తృక యొక్కరిదగునా? ఆమె యెన్నడు
నొక్కనిఁ బ్రేమింపదు. రోజున కొకరినిఁ గోరుచుండును.
ఒకరిని వదలి యింకొకనిఁ జేపట్టును. మరల నాతనిని వదలి
వేయును. ఇది యీ మురళీమాత విషయము. దీని తండ్రి
యగు మేఘముల బ్రతుకును వినుఁడు. ఈతఁడు మిక్కిలి
నిష్ఠురుఁడు. శరణాగత ధ్యాన మొనర్పఁడు. చాతకమెంతో
యాశతో 'పీవూ పీవూ' యనుచుండును. దానికన్యగతి
యీ మేఘుఁడే. కాని యీతఁడు దానిమీఁద రాళ్లను

వర్షించును. దప్పికచే నది కొట్టుకొని కొట్టుకొని చచ్చును; కాని విష్ణుండు దానినోట స్వాతి చినుకునొక్క దానినైన వేయండు. దీని వంశమును గూర్చి వినుండు. దీని వంశము లోనివారు పరస్పరము పోరాడుకొని తగులంబడి చచ్చు చుందురు. అవియే తగులం బడుట కాదు. వనమునంతను తగులం బెట్టును. జీవజంతువులను దగులంబెట్టును. గృహ బాధనములో వాసముచే బంధించును. చచ్చినవానిని స్మశాన మునకుం గొనిపోవునవియే. ఇది దీని వంశమువారి బ్రతుకు, నదులను దాంచుండు, అవి యెల్లపుడును వంకరగ నడుచును ఎవ్వరిమీఁదను దయచూపవు. పొలములను ముంచును. దీని లోపలకుం బోయిన వారలను ముంచును. ఇది యీ మురళి యొక్క వంశపరిచయము. కావున నిదేమైన నుచ్చవంశ మునం బుట్టిన దందువా? అట్టిది కాదు; కాని దీనిని కృష్ణుండు స్వీకరించినాండు, దగ్గఱకు తీసినాండు. అందు వలన దీని దోషములన్నియును మాటుపడినవి. గొప్పవారు చేపట్టిన వారి కులగోత్రముల నడిగెడు వారుండరు.'

ఆ గోపిక యిట్లనెను:- 'ఓయమ్మా! ఈ కృష్ణుండు మాత్రమేమి కులీనుండమ్మా! కొందఱీతని నందనందనుం డందురు, కొందఱు వసుదేవ నందనుం డందురు. కొందఱు దేవకీ నందనుం డనియుం గొందఱు యశోదా నందనుం డనియు నందురు, కొందఱు గోపాలక గొల్లండందురు. కొందఱు యదు

నందన వార్ష్ణేయుం డందురు. ఆభీరజాతి యేమంత గొప్పజాతి
కాదనన్నా. ద్విజాతులకు పాలు, పెరుగు, నేయి మొదలగు
రసముల నమ్మరాదంకు. నిషేధము కలదు ఇదియే మన
మనస్మృతి కావుననే జతకుడిందని 'కొండు దొంచే'
'వారికి పొయ్యి లేదు వీనికి పెనము లేదు' అయినను నీతని
దుర్లభమగు నధరామృతపాన మొనర్చుటది సాధారణ
పుణ్యఫలము కాదు నిజము చెప్పనేమున్నదిం కృష్ణుని
యధరామృతము మీసిన సంపూర్ణాధికారము గోపకులమునకు
మనకుం గలదు. మనము యుచ్ఛిష్టముగం దానము చేసిన
తరువాత మిగిలిన పితరుల కీయవచ్చును. ఇది మన కృష్ణపై
నాధారపడియున్నది పరమాత్ములకు కాని తమ యుచ్ఛిష్ట
మును తమ ఆశ్రితుల కొసంగుచుందురు ఇచ్చట నీ విష
యము విపరీతమైనది. మన సవతియగు నీ మురళి, ముందుగా
గడుపునిండ నధరామృతమును ద్రాగి, మిగిలిన యుచ్ఛిష్ట
మును మనకు వదలి యధరమునుండి తొలంగిపోవును. ధనము
నకు యథార్థమగు యజమానురాం డెవరో వారి కొంగిలియా,
దానికి ప్రథమోపభోగమా శ్యామసుందరుని కడ గంగ
తలక్రిందులుగం బ్రవహించుచున్నది. చూచుట కేమైన
సుందరముగను, పచ్చపచ్చగ నిచ్ఛిద్రముగ నున్నదందుమా
అట్లు కాదు. దీనొకటి కాదు ఎనిమిది ఛిద్రములు కలవు.

ఇన్ని దోషములున్నను కీర్తి పదవి ప్రాప్తించుటకును, నిట్టి యమూల్యమగు దివ్య సుఖభోగించుటకును నేదైన హేతువుండి తీరవలయును. పూర్వజన్మ తపస్సులేక యిట్టి సౌభాగ్యము ప్రాప్తింపదు.'

అంత నా సఖి యిట్లనెను:- 'అక్కా! నీవు చెప్పినది నిజమే. పరమధనమునకు స్వామిని యగుట నీవు చెప్పినట్లది తపఃఫలమే. ఈ వేణువు లెవ్వరును చేయజాలనంతటి తపం బాచరించినది. వెదురు వేలు కఠోరముగ నుండును ఆకఠోర జడమునుండి యిది బోలుగా వచ్చినది అనగా నిది కామ, క్రోధ, లోభ, మోహ, మద-మాత్సర, దంభాహంకారాది సమస్త దోషములను దనలోనుండి తొలగించుకొని, బోలుగనై, యేకాంతవనమునందు వాస మొనర్చుచు జిరకాల మింటియందే యుండి సాధన చేసినది. మొదట దీని సాధన అపక్వముగ నుండెను. నా ప్రదేశమం దేకాంతముగ సాధన చేయుచు చేయుచు నిది పక్వమైనది. ఇప్పుడు దీనికి పరీక్ష ఆరంభమైనది. కఠినకరములు తీక్ష్ణశస్త్రముచే దీనినిఁ గోసినవి. తన వంశమునుండి వేరొనర్చెను. అయినను నిది యేడ్వలేదు, గోలపెట్టలేదు. తెగి భూమిమీఁదఁ బడినది. ఆ నిర్దయ హస్తములే యీ శరీరముమీఁద వస్త్రరూపమున నున్న ఆకులను దీసి పాఱవైచెను. దీనిని బొత్తుగా దిగంబరగ నొనర్చెను. ఆ నగ్నావస్థయందును నిదేమియును నభ్యం

తటకము పెట్టలేదు. పెగఁగొట్టినవారు దీనిని గన్నులకుఁ బెట్టుకొని, యెంత తపస్సును జేసినదో, దీనిలో నింకేమైన వక్రతకలదో లేదో చూచెను. కావున దీనిలో నేదైన వక్రత యుండెనా, దాని నగ్నిపై గాల్చి-అగ్ని పరీక్ష నొనర్చి-తొలిగించివైచెను. పైనయున్న గణుపులను జెక్కి-వైచెను. మధ్యకుఁ దెగఁగొట్టి యెండలో నుంచెను. దీని ముఖము నుండి 'తూ, తూ, అను శబ్దమైనను రాలేదు. నగ్నముగఁ దెగఁగొట్టఁబడి యెండలోఁ బడి యుండెను. ఎండినది. అప్పటికినిఁ దెగఁగొట్టినవారికి దయ లేదు. దీని యంగ ప్రత్యంగములను బరమాతో ఛేదించెను. ఒకటియును రెండునుగాదు, దీని కెనిమిది ఛిద్రములు చేయఁబడెను. ఇది తన యొండిన శరీరమును జెక్కించుకొనెను ఇప్పటికడి పరీక్షలో నుత్తీర్ణమైనదిప్పుడఁబడెను. ప్రియుఁడు పరీక్షకొఱకు దీని నధరముపై నుంచుకొని దీనికి మానము నభివృద్ధి కావించుచు నిట్లను కొనెను:- 'ఇంతకష్టమును సహించియును నిది దుఃఖపడలేదు దుఃఖ విషయమున నొక్కమాటైన నోటఁబలుకదు. అందు వలనఁ బ్రాణవల్లభుఁడు ఛేదించిన దీని శరీరముమీఁద నూదెను. ప్రియుఁ డూదుటతో నిది నవ్వి, గాన మొనర్చుచు మధుర స్వరములను వెలువఱచుచుండెను.' ప్రియుఁడు దీని యీ తపస్సునకే ముగ్ధుఁడయ్యెను. తన తను మన సర్వస్వమును దీని కర్పించెను. దీనికిఁ గింకరుఁడయ్యెను. కష్టము

సహింపఁగది యింతటి మనకారముండు. కష్ట సహిష్ణుత పాషాణ హృదయముగూడ కరిగింపఁగలదు. పైఁగా శ్యామ సుందరుఁడు సహృదయుఁడు. ఈ మురళి కాతఁడు సౌభాగ్య ప్రదానమును గావించెను. ఇంతవఱకట్టిదాని నెవరును బొందలేదు లక్ష్మియును నా సౌభాగ్యముకొఱకు తపించు చుండును. అందువలన దీని కులములోని వారందఱును బరమ ప్రముదితులైరి. తమ వంశములో నెవరైన సౌభాగ్యశాలిను లుండిరా ఆకులములోని వారందఱును ప్రముదితులగుదురు. గర్వపడెదరు, మన వంశములో నింతటి వాఁడు పుట్టెనే, వంశ విఖ్యాతినిఁ గలగించెనే యని చెప్పుకొని యుబ్బిపోయెదరు.

ఏ వంశములో నీ వేణువు పుట్టెనదో ఆ వంశము యొక్క జడరూపమగు మూఖములద్వారా అది నదీజలరూప మగు దుగ్ధపాన మొనర్చెను. దాసి తన పాలనిచ్చి పెంచి పెద్దదానినిఁ జేయఁగానే అది పట్టపురాణియైన నా దాది యొక్క శరీరమున రోమములు నిక్కబొడుచును. అదే విధ ముగ నీ నదులు తమ పెంపుడుకుమార్తె గోపాలుని యధ రామృతమున కధికారిణియై ప్రాణప్రియమైనదని తెలిసికొని వికసించిన కమలములద్వారా రోమాంచిత మైనట్లు గోచ రించుచుండెను. ఇది యే వంశములోఁ బుట్టెనదో, ఆ వంశ వృక్షములు వంశము సౌభాగ్యశాలినియని గ్రహించి ప్రేమా శ్రువులను విడుచునట్లు మదధారలను విడుచుచుండెను. పచ్చ

పచ్చగనున్న గరికరూపమగు రోమములద్వారా పృథివి తన పుత్రికా ప్రభావమునకుఁ బ్రసన్నయై రోమాంచిత యైనట్లుండెను. మేఘములు గర్జించి గర్జించి చిన్నచిన్న పుష్పవర్షమును గురిపించుచుఁ దన పుత్రిక సౌభాగ్యమునకు మురిసిపోవుచున్నట్లుండెను. ఒక్కటె విష్ణుప్రియ యున్నచో సందఱకును సుఖముకలుగును అందఱును బ్రముదితులగుదురు.'

ఇది విని శౌనకుఁ డిట్లనెను:- 'సూతా! నీవు చేయు గోపికలయొక్క అనుపమాను రాగ వర్ణనము కర్ణములకు మిక్కిలి సుఖదముగ నున్నది; కాని దీని యర్థమేమో మాకు తెలియుట లేదు.'

ఇది విని సూతుఁడు పకపక నవ్వి యిట్లనెను:- 'స్వామీ! ప్రేమవాక్కుల కర్థముండదు. ఆ వాక్కులు నిరర్థకములుగ నుండును. ప్రేమాలాపము ప్రేమ ప్రవృద్ధి కొఱకే చేయఁబడుచుండును. ఇట్టినరనారీజనులు రాత్రులందే కాదు, ఒకరోజు, రెండురోజులునుగాదు; ఒకవత్సరము రెండు వత్సరములు కాదు జీవితకాలమంతయును మాట్లాడుకొనుచుందురు. ఇంతసేపు మాటలాడినదాని కేమి యర్థమని వీరినడుగుము.'

శ్రీకృష్ణ చరిత్రమునకుఁ బ్రాణము రాసలీల రాసలీల ప్రేమకుఁ బరాకాష్ఠలీల. ముందుగా నేనా లీలను వర్ణింపవలెను,

శ్రీకృష్ణుని బాలలీలలిప్పటికి సమాప్తమైనట్లే. ఇప్పుడాతని రసమయమగు ప్రేమలీలలను సూత్రపాతముగఁ జెప్పవలెను. వేణుగీతము రాసలీలలకు భూమిక. మధుర రసోపాసనలీలలను సర్వోత్కృష్టములని. చివరకు అసురోద్ధార లీలలును, బాలలీలలును అవ్యస్ఫుటలీలలును వానికి ప్రసంగానుసారముగఁ జెప్పఁబడిన యుపలీలలందురు. ఈ లీలలవలన మధుర లీలలకుఁ బోషణము కల్గును స్వామీ! ప్రాణులకిచ్చు ప్రేమప్రాప్తియే. జీవి ప్రేమ లేకయే తిరుగుచున్నాఁడు. ప్రేమ లేకయే ప్రాణి వికలుఁడగుచున్నాఁడు. జీవి యెవరినైనఁ బ్రేమించినచో నా ప్రేమ స్థిరమైనది కాదు. నేఁడు మనస్సు నేదియో గుణమునుజూచినఁ బ్రేమించుటయు ఆ గుణము లేకున్న ద్వేషించుటయు జరిగినది ప్రేమకాదు. గుణముల యెడలఁ గల ఆకర్షణము. ప్రేమ యొక్కటికిని వశింపదు, తగ్గదు, దినదిన ప్రవర్ధమానమగును ప్రతిక్షణమును ప్రవర్ధమానమగుటయే ప్రేమస్వరూపము. అది సాంసారిక స్త్రీ పురుషులందు గలుగునట్టి అనుభవము మధుర రసోపాసనలిట్లందురు:- ఆ ప్రేమ ఒక్క నందనందనుని మీఁదనే చెల్లును. దానిని గోపికలే చేయఁగలరు. గోపికయనునది శరీరమునకుఁ బేరుకాదు. దానికి స్త్రీపుం నపుంసక భేదము లేదు. గోపీ అనునదొక భావనా, అది స్త్రీ లింగ శబ్దము, అందువలన స్త్రీ వాచకముగఁ బ్రయోగింపఁ బడినది. నందనందనుని మీఁదఁగల

ప్రేమకు కారణ ముండదు అది స్వాభావికము, దినదిన ప్రవర్ధమానమగును. ప్రేమ విచిత్ర వస్తువుకాదు మనము నిత్యమును దల్లి, తండ్రి, సోదరులు, తోఁబుట్టువులు దారా పుత్రాదులు, మిత్రులు, బంధు బాంధవులు వీరిపైఁ బెట్టు కొను ప్రేమయే యిది యగును, భేదమేమనఁగా నశ్వర వస్తువులపైఁ బెట్టుకొనిన ప్రేమను మోహమందురు, అవి నాశి యగు నచ్యుతుని యందు బెట్టుకొనిన ప్రేమకుఁ బ్రేమ యం దురు. ప్రాకృత స్త్రీ పురుషులందున్న ప్రేమ కామమగును. ఆ ప్రేమనే గోపికలు శ్రీకృష్ణునియందు బెట్టుకొనినఁ బ్రేమ యను సంజ్ఞ కలుగును. గోపికల కామమే ప్రేమ. కావున మధుర రసము నుపాసించువారు గృహస్థు ప్రేమకు శిక్షణా లయ మందురు. పాఠశాలలో ఫలకము మీఁద సీసమున్న ముతో వ్రాయుట అభ్యసించునట్లు, మాటి మాటికిని వ్రాయుచుఁ జెరుపుచు నట్లభ్యాస మొనర్చిన నలవాటు పడు నట్లు, తరువాత మరలఁ గాగితముమీఁద వ్రాయఁగా స్థిర పడును. గృహస్థులు గృహస్థాశ్రమమున నుండి ప్రేమించుట నేర్చుకొనిన, దానిని శ్రీకృష్ణుని మీఁదకుఁ ద్రిప్ప వచ్చును. ఈ రాస, గోపీ ప్రేమములందు ప్రాకృత స్త్రీ పురుషుల కామ భావమును వ్యవహరింపఁ బడినట్లు శబ్దమును భావమును ప్రయోగింపఁ బడును; కాని యీ శ్రీకృష్ణ సంబంధమగు భావ మప్రాకృతము, జీవులకు విషయములందు స్వాభావిక

రుచి యుండును. అందువలన వ్యాసభగవానుఁ డీ ప్రేమ ప్రసంగమును నందఱ మనస్సు లాకర్షింపఁ బడునట్లు వర్ణించి యున్నాఁడు. పిల్లలకు చేదు మందును బెట్టవలయుననుచో దానిమీఁద బంచదారను బొదుగుదురు. అందుఁ బంచదారను బెట్టుట తాత్పర్యము కాదు. అచ్చటఁ జేదు మందును బెట్టుటయే తాత్పర్యము. కాని చేదు వస్తువులు సాధారణముగ నరుచిగనుండును. కావున నీ కథలు ప్రాకృత స్త్రీ పురుషుల ప్రేమవలెఁ గనఁబడును గాని దీనిలోఁగూడ రహస్య మిమిడియున్నది. దాని వలన జీవి యీ మాయిక జగత్తునుండి లేచి చిన్మయజగత్తులోఁ బ్రవేశించును. ఘట, పట, అహంకార, ప్రకృతి, పంచభూతములు, పంచీకరణము మొదలగు నీ శుష్క విషయము లెవని హృదయమున నిండి యున్నవో, ఆ శుష్క హృదయముల కీ విషయములన్నియు నధికముగ నుండును. ఈ విషయములన్ని యనునరసతావిష్టము లై నవి. మీరు స్పష్టముగఁ జెప్పుఁడు. మీ యాజ్ఞయైనచో గోపికల యీ నిరర్థక ప్రలాపములను జెప్పెదను లేదా వేఱొక కథా ప్రసంగము నొనర్చెదను.''

అంత శౌనకుఁడు శీఘ్రముగ నిట్లనెను:- 'సూతా! నీ వేమి మాట మాటలాడుచున్నావు: వేణు గృహస్థులను కాకున్నను మా హృదయములు నీరసములు కావు. మాకిది క్రొత్తకథయును గాదు. నారదుని నోట మేము రాగానుగ

భక్తినిగూర్చి శిక్షణమును బొందితిమి, శ్రీకృష్ణుని రహస్య
మయ లీలను మేమనేక సారులు వినియుంటిమి.

ఇది విని చెవులమీఁదఁ జేతులను బెట్టుకొని సూతుఁ
డిట్లనెను.– 'స్వామీ! స్వామీ! మీరు శుష్క హృదయము
గల విముక్తపురుషులకు జ్ఞానులని నా యభిప్రాయము
కాదు. నేనట్లు తలఁచియుండినచో నీ రహస్యమయ ప్రసంగ
వదలియుండినచో నీ రహస్యమయ ప్రసంగమును వదలి
యుండెడువాఁడనే. రాగానుగ భక్తికధికారులు గృహస్థులే
యని కాదు నా యభిప్రాయ మేమనఁగా గృహస్థాశ్రమమందు
సోదరునెట్లు ప్రేమింపవలయునో, తండ్రి నెట్లు ప్రేమింపవల
యునో, భార్య నెట్లు ప్రేమింపవలయునో, భార్య భర్త నెట్లు
ప్రేమింపవలయునో బాగుగాఁ దెలియును. ఈ మార్గమునకు
పత్ని కావలయును గదా! కాముకులీ దారికి రారు. హృద
యమునఁ గామభావ మున్నంతవఱకు శ్రీకృష్ణ ప్రేమ
యుండదు. కామభావమునుండి ముక్తులైనవారే యీ
మార్గమునకు నిజముగ నధికారులు. మీరీ లీలలను శ్రవణ
మొనర్చుటకు నిజముగ నధికారులు. మా గురుదేవులగు శుక
మహర్షి బాలబ్రహ్మచారి, ఆయనడే యీ రస శాస్త్రమున
కధికారులు. ఆ పరమహంస చక్రచూడామణియే యీ
దివ్యానిర్వచ్య రసాస్వాద మొనర్చుటకును, అట్లొనరింపఁ జేయుట
కును నధికారులు. మా గురువు పరమాచార్యులగు నారద

మహార్షి స్పష్టమైన సందేశమును విరక్తుఁడు; కాని యీ రస ప్రధాన ప్రసారము లీ ప్రపంచమున నాతని ద్వారానే జరిగినది. ఆతని గురువులగు సనక, సనందన, సనత్కుమార, సనాతనులను నీ పల్కునను బాల బ్రహ్మచారులే. సదా ఐదు సంవత్సరములవారై యుందురు. భగవంతుని మధుర లీలల మీఁద నీ కుమారులకున్న యాసక్తి యింకె వరికైన నుండునా? మీరాచార్యులు. మీకీ సరస ప్రసంగ మునకు విరుద్ధ మనుకొనినచో దీనిని వదలివేయఁగల ననియే నా యభిప్రాయము.

శౌనకుఁడిట్లనెను:— 'అట్లుకాదు సూతా! విడువ వలసిన పనియేమున్నది? నాస్తికుఁడును, కుతర్క మొనర్చువాఁడును దీనినిఁ జదువనే చదువఁడు. విషయాభిలాష కలవాఁ డీ కృష్ణుఁడు ప్రాకృత పురుషుఁడని భావించి, యీ లీలలను ప్రాకృతి లీలలని భావించి చదువును. అప్పుడు వానికి మనో రంజన మగును, నాంనారికి ప్రేమ వృద్ధిఁ బొందును. ఆతని హృదయము సరసమగును. శ్రీకృష్ణుని సాక్షాత్తుగ భగవం తుఁడుగ భావించి, యివి ఆతని లీలలని భావించి చదివినచో నాతని క తయును గల్యాణమే. ఆతఁడీమాయిక జగత్తునుండి లేచి అప్రాకృత దివ్యలోకమున కధికారియగును. కావున నీ లీలలు ముక్త విషయీమముక్షు, జ్ఞానులందరకును హిత కరముగను, మనోరంజకముగను నుండును. నీ వెంత విస్తార

ముగ వర్ణనఁ జేయఁగలుగుదువో అంతటి విస్తారముగ వర్ణింపుము. మాకు దీని శ్రవణముచే బ్రహ్మానంద సుఖానుభవము కలుగును.'

సూతుఁడిట్లనెను:- 'మంచిది, స్వామీ! వేణువు విషయములలో నితర గోపిక లేయుత్ప్రేక్షలొనర్చిరో, యిప్పుడు నేను వానిని వర్ణించెదను. మీరు దత్త చిత్తులరై శ్రవణ మొనర్పుఁడు.'

—//—

మహామోహకమగు మురళీధ్వని

౯౩౪

శ్లో॥ ధన్యాః స్మ మూఢమతయోఽపి హరిణ్య ఏతా
యా నంద నందన ముపాత్త విచిత్రవేషమ్ ।
ఆకర్ణ్య వేణురణితం సహకృష్ణ సారాః
పూజాం దధుర్విరచితాం ప్రణయావలోకైః ॥

శ్రీభాగ. ౧౦ స్కం. ౨౧ అ. ౧౧ శ్లో.

ఉ॥ కానల నుండుచున్ సరస గాన వివేక విహీనజాతులై
వీనుల నేఁడు కృష్ణముఖ వేణురవామృతధార సోఁకినన్

మేతలు మేయఁటన్ మఱచి మెత్తని చూడ్కి—
మృగావళుల్
మానిని చూడనమ్మ బహుమానము సేసెఁ
గృతార్థ చిత్తలై ।

— శ్రీమదాంధ్రభాగవతము

ప్రేమలోఁ బ్రాణి అస్తవ్యస్తముగఁ బకులొసర్చుటయు, నస్తవ్యస్తముగ నాలోచించును. అతఁడేమి చేయునో, యేమి ఆలోచించునో వానికే తెలియదు. వాని దృష్టిలో జడచేతనములు, అచర సచరముల భేదభావము లేదు. భంగ తరంగములందు మానవుఁడు కోపించిన నట్లే యాలోచించును, నవ్విన నదేపనిగ నవ్వును. ఏడ్చిన నట్లే యేడ్చును, ఏధోరణి పట్టిన నాధోరణియే ఆతని ప్రియుని విషయము స్మరణకు వచ్చినచో, దానిమీఁదనే జాములకొలఁది యాలోచించును. ఉత్ప్రేక్షించును. ఉవ్విళ్లూరుచుండును. ప్రేమ మార్గమందు స్మరించుటలోను, చింతించుటలోను, ఆలోచించుటలోను గలదో, అది కలయికలో లేదు. శారీరక సమ్మేళన సుఖము క్షణికము. అస్థిరమైనది. మానసిక సమ్మేళనము నిత్యనిరంతరము జరుగుచునే యుండును. దాని నెవరును నాశమొనర్పఁజాలరు. దానిని ధ్యాన, ధారణ, సమాధులను పేర్లతో నే పేరుతోనైన బిలువుము, సమస్త విషయములనుండి చిత్తవృత్తినిఁ దొలిగించి, ప్రియతముని యందే

నిరంతరము విచ్ఛిన్నముగఁ దైల ధారావతుగా లగ్న మొనర్చుటయే ప్రేమకు పరాగతి. ఇదియే పరాకాష్ఠ.

సూతుఁ డిట్లనెను:— 'మునులారా! శ్రీకృష్ణుని మురళీ ధ్వనిని విని మత్తలైన గోపికలు పరస్పరము కథనోపకథనము లొనర్చుకొనుచుండిరి. వారిలో నొక ర్తుక యిట్లనెను:— 'సఖీ! మన మీ బృందావనమందలి అతి సరస పావన భూమినిఁ బ్రపంచమందు ధన్యతమమైనదిగ భావించు చున్నాము. ఆహా! ఈ భూమియొక్క సౌభాగ్యమునుగూర్చి యేమని చెప్పవలయును? ఎంత చెప్పినను నది యత్యల్పమే కాఁగలదు. దేవకీ నందనుఁడు తన అనావృత అరుణ చరణముల నీభూ వక్షఃస్థలమందుంచిదీని నొత్తినపుడు సమస్త వనోపవనములు' పుష్పించును. అది బృందావన ప్రదేశ భూమి యొక్క సమస్తాంగములును రోమాంచమైనట్లుండును. సఖులారా! ఈతఁడా పుణ్యమయమగు పావన భూమి మీఁదఁ ద్రిభంగ లలిత గతితో నిలుచుండి మురళిని వాయించినచో, కపోలములను విచిత్రముగఁ బెట్టి దానిలో నూదినపుడు మన యావైరిణి పాడఁబోడఁగును. అప్పుడిఁకఁ జెప్పవలసిన పని లేదు. వనమందు విహరించు మయూరములు భ్రమను జెంది పోవును. ఏలననఁగా నవి అది నెమ్మదిగ గర్జించు మేఘగర్జన మనుకొనును మేఘ గర్జనమును వినఁగానే హృదయమునఁ బ్రేమ తరంగము లెగురును. మనస్సు వశమం దుండదు.

అప్పుడవి యాడకుండఁ జాలవు కావున నవి అప్పుడు తమ చిత్ర విచిత్రములగు బురులను విప్పి నృత్యమొనర్చును. వాని నృత్యమును గాంచియు, విచిత్రవేణు రవమును వినియుఁ జరాచర ప్రాణులన్నియును స్తబ్ధములగును. వాని గతి యాగి పోవును. ఎచ్చటివచ్చ టనే నిలువఁబడిపోవును. దీనిని వినిన వారందఱకును నాత్మ విస్మృతినిఁ జెందించు శక్తి యీ వైణికునకు వేణువునకుఁ గలదు. ఈ కులట బ్రహ్మకంటె నన్నివిషయము లందును మించిపోయినది.'

అంత నొక సఖి యిట్లనెను:- 'ఓసీ! నీవీ వీణను బ్రహ్మ కెటు పోల్చితివి? బ్రహ్మకు నాల్గు ముఖములు కలవు. ఆతని నలు ముఖములతో నాల్గు వేదముల నుపదేశించును.'

ఇది విని యా సఖి యిట్లనెను:-'సఖీ! బ్రహ్మకు నాలుగు ముఖములు కలవు ఈ రండకు నాల్గింటికి బదులుగా నెనిమిది ఛిద్రములు కలవు. ఇవియే ముఖములు. ఈ యెనిమిది ముఖములతో నిది కులుకుచుఁ గర్జించు నపుడీ విశ్వమంతయును విమోహిత మగును.'

ఆసఖి యిట్లనియెను:- 'నాభికమలమునఁ గూర్చుండి బ్రహ్మకు సృష్ట్యాదియందు భగవానుఁ డుపదేశించెను. ఈ మురళికింతటి మోహోపదేశము నొసంగిన దెవరు?'

అంతనిదివఱకె మాటలాడుచుండినగోపికయిట్లనెను - 'ఆసీ! నలువకు నాభికమలమందొక నారిరేయే నారాయణుఁడుపదేశించెను. అప్పుడాతఁడెంతో జ్ఞానియయ్యెను. ఈచొంగనోటిదానికి శ్యామసుందరుఁడు సదా ముఖకమలమునఁ బెట్టుకొని నిరంతర ముపదేశించుచుండును. ఇఁక దీనిజ్ఞానమునకు లోతెక్కడిది ?

అడుగుచుండిన సఖియిట్లడిగెను:- 'సఖి! ఇది చెప్పుమమ్మా! బ్రహ్మ కమలముపైఁ గూర్చుండి యీ చరాచర సృష్టిని రచించెను. ఈ మురళి యేకమలము మీఁదఁ గూర్చుండి సృష్టిఁ జేయుచున్నది ?'

సమాధానము నుజెప్పుచుండినది యిట్లనెను:- 'ఓసీ పిచ్చిదానా! నీకీమాత్రము తెలియదఁటే. కమలాసనుఁడొక్క కమలమీఁదనే కూర్చుండును. ఇది శ్రీకృష్ణుని కరముల ద్వయమందు సదా కూర్చుండి యుండును. ముఖకమలమును శయ్యగా నొనర్చుకొనును.'

ప్రశ్నించునది యిట్లనెను:- 'బ్రహ్మ వాహనము హంస. దానిపై నాతఁడెక్కి యెగురును. ఈ వంశముయొక్క వాహన మేహంస ?'

గోపిక యిట్లనెను:- 'అసీ! బ్రహ్మ ఒక్క హంస మీఁదనే యెక్కును. ఈ స్వైరిణి సమస్త గోపికల మానస

హంసలను దనకు వాహనముగాఁ జేసికొనినది దానిపై నెక్కి దాని యిష్టము వచ్చిన చోట్లకుఁ దిరుగును.'

ప్రశ్నించునది యిట్లనెను:- 'బ్రహ్మ తన పుత్రికయగు సరస్వతీ విషయమునఁ దన వరుస వావి యిలను వదలినట్లు విను చున్నాము.'

కసరి సఖి యిట్లనెను:- 'ఇదిమాత్ర మేమి ప్రతినిష్ఠ కలదిలే. ఇది యధరామృత లోభముచేఁ దన కులవ్రతమును దృజించినది. ఇది తన, శిఖా, సూత్ర, వస్త్రాదులన్నిటిని దృజించినది. దిగంబరయై అధరామృత పానమును నంతత ముం దుఁ జక్కఁగాఁ బానముచేయును. ఈ కారణము లన్నిటిచే నేని వేణువును బ్రహ్మకు పినతల్లి యనుకొనుచున్నాను.'

ప్రశ్నించునది యిట్లడిగెను:- 'సఖీ! దీనికి వంశమను పేరెట్లు వచ్చినది?'

గోపిక యిట్లనెను:- 'వాసములలోఁ బుట్టుటచే దీనికి వంశమందురు. నిజమునకు వంశమను పేరు చేపలను బట్టు యంత్రమునకుఁ బేరు.'

ఒకవాసమునకు దారమును గట్టి దానికి గాలమును దగిలించెదరు ఆ గాలమునకైదైనఁ దినువస్తువును బిండినో, మాంసపు ముక్కనో, ఎఱ్ఱనో గ్రుచ్చి దానిని జలాశయమున విడిచెదరు చేప లోభముచే నావస్తువును గాలముతో

[illegible] [illegible] [illegible] [illegible] గ్రుచ్చుకొనును. చే [illegible] [illegible] [illegible] లాగి వశపరచుకొనును. [illegible] [illegible] [illegible] విహారియొక్క వంశమును [illegible] [illegible] [illegible], మధుర స్వరూపసుభోజ్య [illegible] [illegible] జీవులను బట్టును, ఈ శబ్దము చెవులలో [illegible] [illegible] [illegible]. కావున ఇది గాలమువంటిది.

[illegible] [illegible] [illegible]:- 'సఖి! ఈ వంశమందఱను [illegible]! స్త్రీ [illegible]!'

[illegible] [illegible] - 'ఈ మాయ అందఱ మీఁదను [illegible]; [illegible] స్త్రీ[illegible] కోమలముగ నుండును. [illegible] [illegible] [illegible] [illegible]. ఏరామాదక ధ్వనిని [illegible] [illegible] [illegible] మాధురీజాలమునఁ బడుదురు. [illegible] [illegible] బయటపడుట అసంభవము. పట్టిన [illegible] [illegible] వంశీధారియగు వనమాలి యెఱుఁగఁడు. [illegible] [illegible] గాసి విడుచుట యెఱుఁగఁడు. [illegible] తెలియునుగాని [illegible]. ఏడ్పించుట [illegible] [illegible] [illegible] కలదు సఖి! బ్రహ్మ మనల నేల స్త్రీ[illegible] [illegible]? పురుషు[illegible] స్త్రీ[illegible] నేలచేసినాఁడు! [illegible] స్త్రీ[illegible] [illegible], [illegible] లోక [illegible], [illegible], [illegible] మొదలగు [illegible] స్వార్థపులజ్జల నేల

నించినాఁడు. మనకంటె మృగములే శ్రేష్ఠములు. వంశీధ్వ
నిని విని నిశ్చేష్టలై నిలుచుండి యామాధుర్యమును బాన
మొనర్చును పెద్ద పెద్ద కొమ్ములుగల గనిపతులు కృష్ణసార
మృగములును వీని ప్రక్కన నిలుచుండెనవి. వీనికి వానిసం
గాంచిన శీలసంకోచములేదు. వీనికి వానికైన విశ్వాసము
గాని, ఈర్ష్యగాని లేదు. భార్యాభర్తలిద్దరును వెంట వెంట
నిలుచుండి వేణుమాధురిని మత్తులై పానము చేయుచుందురు.
ఇవియును స్త్రీలే. మానవసముదాయమున వనమునకుఁ బోయిన
నూఱు ప్రశ్నలనడిగెదరు. ఏలఁ బోయితిరి ? అచ్చట నే
మున్నది ? ఈ సమయమునఁ బోవలసిన పనియేమున్నది?'
ఈ యభాగ్యుల నిట్లనుగువారెవరు ?'—'శ్యామసుందరుని
వేణునాదమును వినుట పనికాదా ! బాధ జెందుచున్న హృద
యములందు సరసవేణు ధ్వనిని ధరించుట అనుచిత
కార్యమా ? ఏ రూప మాధురి మనలను దన
వశమొనర్చుకొనినదో, యే వంశీకటకము మనలను మోస
మొనర్చుచున్నదో ఆ వైపునకు మన మవశులమై పరువిడిన
నపరాధమేమి చేయుచున్నాము? మూఢమతి కలిగి పశు
జాతిలో పుట్టిన నాటవిక హరిణములు, తమ దమ ప్రణయ
కటాక్షముల ద్వారా తమ పతుల సమక్షమున కప
పాలుఁడగు ప్రభువునకుఁ బ్రేమ పూర్వకముగఁ బూజింపు
చుండ, నా నంద నందనునకుఁ దమ ప్రణయోప హారములను

సమర్పింపఁ గలిగియుండఁగా, మనము మనుష్య జాతిలోఁ బుట్టియును, నాతని చర్చను జేయఁజాలకున్నను, ఆతని యెడలఁ గృతజ్ఞతను బ్రకటింపకున్న నిదెట్టి విడంబనము? ఎట్టి విపరీతి! ఈలోక లజ్జకును కుల మర్యాదకును హద్దు కలదా! మురళీ శబ్దమును విని, దాని గానమునకు వశపడి మనము పోయినా మనుకొనుము. దానికి మన యపరాధ మేమియును లేదు. మురళియొక్క యపరాధము, దానిని విరిచిపార వేయవచ్చును. దానిని వ్రజమునుండి తొలఁగింప వచ్చును లేదా దొంగను గొట్టక, దొంగ తల్లిని కొట్టవల యును. ఒక్క వేణువును విరిచివేయక వ్రజమందుండిన వెదురు వేణువుల నన్నిటిని నాశనము చేయుదుము. ఇఁక వాసములు నుండవు, వేణువు నుండదు. లోకులు చేయవలసిన యథార్థోపాయమును జేయరు. మన కపవాదములను బెట్టుదురు. ఇంతటి మోహకమగు వేణునాదమును విసిన నెవరి హృదయము కఱుగదు. ఎవఁడు నీరు నీరు కారు!!

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ఇట్లు చెప్పుచుండఁగా నా సఖికి శ్యామసుందరుని త్రిభువన మోహన రూపము స్మృతికి వచ్చెను ఆ సమయమున నామె మూర్ఛితయై క్రిందఁ బడెను. ఇప్పుడింకొక సఖి మాటలాడుట కుద్యమించెను.'

— // —

తన్మయత్వమును జెందించు వేణువు

—3—

శ్లో॥ గావశ్చ కృష్ణ ముఖ నిర్గత వేణుగీత।
పీయూషము త్తభిత కర్ణపుటైః పిబంత్యః।
శాబా స్స్నుత స్తన పయకవలాస్మ తస్థు
ర్గోవిందమాత్మని దృశాశ్రుకలాః స్పృశంత్యః ॥

శ్రీభాగ ౧౦, స౦, ౨౧ అ, ౧౩ శ్లో॥

ఉ॥ తల్లుల చన్నుఁబాలుఁ మును ద్రావు తఱిం దమకర్ణ వీథులన్
వల్లభమైన మాధవుని వంశరవామృతధార సొచ్చి సం
ద్రఁళ్లక పాలు రాఁదివక ద్రాటక మానక కృష్ణుమీఁద దృ
గ్వల్లులు సేర్చి నిల్చె నదె వత్సము లంగనలార కంటిరే॥

శ్రీ మదాంధ్రి భాగవతము

ప్రేమను బశుపక్షులును గుర్తించునను సామెత కలదు, పశుపక్షులే కాదు, పాదపపాషాణములును ప్రేమకు వశీభూతములగును. భరతుని యలౌకిక ప్రేమనుగాంచి కామద చిత్రకూట పర్వతపాషాణములును గరిగినవని చెప్పుదురు. మదనమోహన మురళీధరుని వేణునాదమును విని గోవర్ధనగిరి శిలలు కోమలములై పోయినవఁట, నేఁటికిని వానిమీఁద గోపబాలురయొక్కయు, శ్రీకృష్ణునియొక్కయు

గోవులయొక్కయు చరణచిహ్నములు కలవు. గోవర్ధన పర్వత ప్రదక్షిణ మొనర్చు మహాభాగులగు యాత్రికులకా సౌభాగ్యశాలినులగు శిలలు గోచరించును. శ్రీకృష్ణుని వేణునాదము సాధారణధ్వని కాదు. అది విశ్వమును విమోహింపఁ జేయు మధురాతి మధుర ధ్వని.

సూతుఁడిట్లనెను:- 'మునులారా, ఆ వంశీనినాదముచే నున్మత్తలైన వ్రజాంగనలు పరస్పర మొకరి కొకరు శ్రీకృష్ణుని రూప మాధురిని, వేణుమాధురిని, లీలామాధురిని గూర్చి వర్ణించుకొనుచుండిరి. వారిలో నొకర్తుక యిట్లనెను:- 'సఖి! భగవానుఁడు స్త్రీ జాతికి ఇట్టి మచ్చరము నేలఁ బెట్టినాఁడు? వీరి మనస్సునకు క్షణములో సవతి మచ్చరము వచ్చుచుండును. వీరు తమ ప్రతిస్పర్థిని హీన మొనర్చుటకై సిద్ధపడుచుందురు. స్త్రీలకే యని చెప్పనేల? ప్రాణిమాత్రునకే ఒక్కని ననేకులు కోరుచుండిన నన ప్రేష్ఠుఁడు ఫలాని వాని నధికముగఁ బ్రేమించుచున్నాఁడను భావముత్పన్నమగును. కొందఱు తమ సౌందర్యమునను, చపలత్వమునను వాక్పటుత్వమునను, సేవా శుశ్రూషల చేతను, ఇతర అనుకూలాచరణముల చేతను దమ స్వామిని మొగమోటము పెట్టుదురు. ముఖమోటస్థులకు శీల సంకోచములుండవు. వారెప్పుడేమి మాటలాడఁ దలఁచిన మాటలాడుదురు. ఎవరినైన నవమానించెదరు. స్వామియును వారికి లొంగిపోవును.

వారికి మొగమోటము పడుచుండును. మొగమోటస్థులు వారిని సర్వథా తమ యధీనము కావించు కొందురు. స్వామి మనస్సుతో నెవరైనను ప్రేమింపఁ దలఁచినచో నీ మొగమోటస్థులట్లు చేయుసేయురు ఈ మురళి శ్రీకృష్ణుని మొగమోటము కలది, ఈ బొంగ ముఖమున శ్యామసుందరుని దనకు వశమొనర్చుకొనినది. బుద్ధిమంతులగువారు నీతిశాస్త్రములందు సమస్త విషయములను జక్కఁగ నాలోచించి వ్రాసిరి, తన కల్పాతి అల్ప ప్రతిస్పర్థి నైనను దుర్బలాతి దుర్బల శత్రువునైన నెన్నఁడును సల్పముగ భావింపరాదు. అనేక ఛిద్రములు కలిగిన నీ బొంగు ముక్కయగు వేణువు మనలనేమి చేయఁగలుగులేదని యిదివఱకు తలఁచెడువారము మన మెక్కడ? ఈ చిన్న కఱ్ఱముక్క యెక్కడ! కాని యిది మన యందఱ చెవులకు గోసినది కృష్ణుని యధరామృతమును ద్రావి యిది బలిసినది. చిన్నది యిప్పుడు బోకిరిదైనది. బక్కదై యుండి బలిసినది దీనిలో నేదో మాయయున్నది. ఇదివఱలోఁ కృష్ణుని రూపమాధురియే మనలను వికలలుగ నొనర్చెడిది ఇప్పుడీ రూపమాధురికితోడుగా వేణు మాధురియును గలిసినది! ఈసవతులిద్దఱును గలసి దిగ్విజయము నొనర్ప సంకల్పించిరి. వీరీ ప్రపంచము నంతను తమ వశమొనర్చు కొనుటకు సిద్ధపడినారు మేము యందఱము మర్త్యలోక స్త్రీలము. మాలో నట్టి సౌందర్య మేదియును లేదు. కాని యీ శ్యామ

సుందరుని స్వభావము సుఖకరమైనది. ఏ స్త్రీ యీతనిఁ గాంచినను వశపడిపోవు నంతగాను, ఆనందితముగను, ప్రఫుల్లితముగను, తీవ సౌందర్యమును సమర్పించునట్లుగను నీతని యనూపరూపము మోహకముగను, ఆకర్షముగను నున్నది, ఇది యిట్లుండఁగా నీ సర్వాంగసుందరుని వేణువు పుడముపై నుప్పద్రవ మ్ట్లు చేయుచున్నది. చూడుఁడు, ఎదురుగ విమానముల మీఁద సురసుందరులు తమ భర్తలతోఁ గూడ కూర్చుండి యున్నారు మనపతి మన యెదుట నుండినచో మననోటి నుండి ఒక్క శబ్దమునైనను వెలువరింపను వారముకాము. ముసుఁగు నుండి కన్నులనెత్తియైనను జూచుటకు వారముకాము. కాని యీ దేవాంగనల సౌభాగ్యము నెంతగాఁ బ్రశంసించినను జాలదు. వీరు శ్యామసుందరుని రూపసుధను నయనములద్వారా కనుఱెప్పలార్పక పానము చేయుచున్నారు. కర్ణరూపములగు పానపాత్రములందు వేణుధ్వని రూపమగు నాసవమునుబోసి, దానినిఁ గంఠములోనికిఁ బోయుచున్నారు. ఈ రెండు దివ్యరసములను పానమొనర్చుటచే వీరి హృదయములు ద్రవించుచున్నవి. శరీరము రోమాంచమగుచున్నది. మన్మథుఁడు వీరియంగ ప్రత్యంగములందు ప్రవేశించి వీరిని లతలవలెను గదిలించి వైచినాఁడు. దీనికిఁ బరిణామ స్వరూపముగఁ వీరి కొప్పులు తమకు దామే యూడిపోయెను ముఖమండలమందు స్వేద బిందువులు ముత్యములవలె మెఱయు

చుండెను. కొప్పులలోఁ దురిమిన పుష్పములు స్వతఃరాలిపోవు చుండెను. వీరి కటి వస్త్రములు జారిపోయెను. శిర స్సున నుండిన చీరె భుజముమీఁదకు వచ్చెను. ఇదంతయును జరుగుచుండినది తమ తమ పతుల ముందటనే. కాని వీరి కేమియును దెలియదు. వీరు మదన మోహనుని మధురాతి మధుర మాధురికి మోహితలైరి' ఇట్లు పలుకుచుండగా సఖయొక్క హృదయమును గొట్టుకొనసాగెను. శరీరమందు కంపముదయించెను. ఆమె తనకుఁదానే తన శరీరమును జుట్టుకొని మూర్ఛితయై నేలపైఁ బడిపోయెను. ఆమెకు తన శరీరస్మృతి లేదు.

ఆమె యొక్క యీ స్థితినిఁగాంచి యింకొక సఖ యిట్లనెను:- 'అయ్యో! నా సఖకెట్టి దశకలిగినది! అట్లే కలుగవలెను. ఈమె సహృదయగు స్త్రీ, బుద్ధిమంతురాలు మనుష్య స్త్రీగాఁ బుట్టినది. ఈ పశుజాతిలో నున్న గోవు లను జూడుఁడు. ఇవి మదన మోహన ముఖనిస్సృత వేణు గీతరూపమగు నమృతమును నిక్కబొడిచుకొనిన శ్రవణపుట ములద్వారా పానమొనర్చి ఆత్మ విస్మృతిని జెందియున్నవి. వీనికిఁ దమ శరీర స్మృతి లేదు. నయనముల నుండి నిరంత రము ప్రేమాశ్రువులను స్రవించుచు నీరవముగను నిస్తబ్ధము గను నిలుచుండినవి. వీని రోమములన్నియును ముండ్లవలె నిక్కఁబొడుచుకొనినవి: దీనివలన నివి శ్యామసుందరుని మధు

రా[illegible] [illegible] ద్వారా అంతఃకరణము
నకు [illegible] కట్టిగా నాలింగనము చేసికొని
[illegible] ఏలనఁగా నంతఃకరణములో
నా [illegible] జరుగకున్న నిల్లు రోమములు నిక్కు
[illegible] జరుగఁజాలదు. ఈ దూడలు తమ నోటి
[illegible] నోటి [illegible] చుకొని మొదలకే నిలిచి
[illegible] ప్రేమపుష్పములు రాలిన ట్లే వత్స
ము [illegible] లు రాలుచుండెను. మన
[illegible] శ్రీకృష్ణ [illegible] మొనర్చుకొనిన నీ గోవులును
గో[illegible] భగవానుని ఆలింగన స్పర్శ
[illegible] ఆ గోపిక [illegible] పులకరాసాగెను.
[illegible] హృదయస్పంద[illegible]
[illegible] ఆమె [illegible] పరిపాకము.

అప్పుడు [illegible] సఖి యిట్లనెను,- ఈ పితామహుఁడగు
విధాత సమస్త సృష్టిలను [illegible]కే సృజించెనాయేమి!
[illegible] నెంత కఠోరముగ [illegible]. మా
కన్నియును దెలియును. కఠోర హృదయములను జూచుటయును
పాపము. ఈ శ్రీకృష్ణుఁడు నేమి [illegible] దీసివైచిన గరో
[illegible]. ఈ [illegible] హృదయము [illegible]స్తువులతోఁ జేయఁబడి
[illegible] యిది [illegible] కరగను గరగదు.
ఇప్పుడు [illegible] త్రిభంగు[illegible]డై వేణువును వాయించు

చున్నారు ... ప్రపంచమునందో ... దైవారు. ఆ వి
కీ ప్రపంచపు గోడే లేదు. ఇంక ... ...
మేము బాగుగా ... మోహనమురళీ రవమును వినజాలము.
సమాజమందలి ... ప్రతిబంధకములు ... ...
మాకంటె ... బృందా... ... ...
పక్షులే ధన్యములు. చూడుడు— ఇవి ... ...
కూతలం ... శ్రీకృష్ణుని వేణునాదమును ... ...
ముతో శ్రవణము సేయుచున్నవో! అటువైపు నిర్నిమేష
దృష్టితోం జూచుచున్నవి. శాంతత, దాంతత, ఏకాగ్రత,
తన్మయత, నిర్నిమేషతను గాంచిన నివి పూర్వజన్మమునందు
మునీశ్వరులని మాకుం దోంచుచున్నది. ఎంతో సౌభాగ్య
శాలినులు కాంబట్టియే బృందావన పాదపములందలి జన్మిం
చుట సంభవించినది. నిత్యము యమునా జలమును పానము
చేయు భాగ్యము కలిగినది. శ్రీ శ్యామసుందరు నెచ్చటం
గూర్చుండినం జక్కంగ దర్శింప వీలగునో అట్టియున్నతి ఫల
పుష్ప సమన్వితములగు ... ... గూర్చుండి శ్రీకృష్ణుని
రూపమాధురిని యథేష్టముగం బాన మొనర్చు చుండును.
ఇదియే వానికి ముఖ్యాహారము. వీని సౌభాగ్య ... ను గూర్చి
యేమని వర్ణింపవలయును. మేము వికలతా కారణమున
బాగుగా శ్యామసుందరుని మురళీధ్వనిని వినజాలకున్నాము.
ఆతని యనుపమ సౌందర్యమును సావధానముగ నిర్నిమేష

స్పష్టితోఁ గానము జేయఁజాలకున్నాము.' ఇట్లు పలుకుచుండ నామెకును భావసమాధి కలిగినది.

దీనినిఁ గాంచి యింకొకసఖి యిట్లనెను:- 'శ్యామసుందరుని రూప మాధుర్య కారణమున నీ బృందావన మందలి పక్షులకెట్టి సమాధి కలిగినదో అది ఆశ్చర్యకరమగు విషయముకాదు. ఏమైనఁ గానిండు పక్షులైనను నివి ప్రాణమును ధరించిన జీవులే. సచేతన ప్రాణులకుఁ బ్రేమకలుగుట స్వభావికమే. ఈ అచేతన నదులను గూడ కాంచుము. శ్రీకృష్ణుని రూపమాధురి, వేణుమాధురిచే నివియును గాఢ విశాదముచేఁ బీడితులైనట్లున్నవి.'

ఇంకొకతె యిట్లనెను:- 'సఖీ ! నీకెట్లు తెలిసినది?'

ఆమె యిట్లనెను:- 'ఓసీ ! పిచ్చిదానా! స్త్రీవయ్యును నీవి విషయమును గుర్తింపఁ జాలవా! ఇవి తరంగ రూపములగు దీర్ఘ భుజములచేఁ గమల కుసుమములను గానుకలుగ సమర్పించుచున్నవి. మానసికాలింగనముచే నిప్పుడు నిస్తబ్ధము గనుండి ప్రాణనాథుని పాదపద్మముల స్పర్శ నివి తమతరంగములచేఁ జేయుచున్నవి. అవి అతని యుగళ చరణములను బ్రణామ మొనర్చుచున్నట్లుండెను. వికసించిన కమలరూపములగు నేత్రములచే నాతనిఁ గాంచు చున్నట్లుండెను, భ్రమర రూపమగు నాభిని సలజ్జాభావముతో నుపాయాంతర

మునఁ జూపించుచున్నట్లుండెను. ఈ విధముగఁ బలుకుచు బలుకుచు నా శక్తి యొక్క స్థితిని విచిత్రమయ్యెను. ఇంక నామె పలుకఁ జాలక పోయెను.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! మీకు మనసు పుట్టలేదా! సరే, ఇంక నొక్క ప్రసంగమును జెప్పి యీ మధురాతిమధుర వేణుమాధుర్య రసము ప్రవహించుచుండఁగే విడి, దీనికంటెను నధిక స్వాదిష్టమగు నింకొక రసమును మీకు రుచిచూపించెదను.'

—//—

అచరములను సచరములుగ నొనరించు వేణువు

— ౮ —

శ్లో॥ హంతాయ మద్రి రబలా హరిదాసవర్యో
యద్రామకృష్ణ చరణస్పర్శ ప్రమోదః ।
మానంతనోతి సహగోగణయో స్తయోర్యత్
పానీయ సూయవస కందర కందమూలైః ॥

శ్రీ భాగ. ౧౦ స్కం. ౨౧ అ. ౧౮ శ్లో

మ॥ జలకృష్ణాంఘ్రి సరోజ సంగమము చే
భాసిల్లుచున్ ధన్యమై
ఫలపుష్పంబులఁ గానికల్ గురిసి
సంభావించి మిన్నందు చున్
జలఘోషంబుల గోవులందనిపి
చంచద్భ్యాజరోమాంచమై
వెలసెం జూడఁగదమ్మ యీగిరి
పురోవీక్షిం సరోజాననా ॥

శ్రీమదాంధ్ర భాగవతము.

జీవునకు శ్యామసుందరునితో స్వయముగ సంబంధ మున్నను, బరంపరగ సంబంధమున్నను వాని జీవితము సఫల మగును. సాధకునకుఁ దన సత్యాగు పతియొక్క పూర్ణ ప్రేమ ప్రాప్తించి నపుడును, ఆతనిఁ బ్రేమించు వాని సాంగ త్యము లభించినను వాని జీవితము సఫలమగును. గొప్ప గొప్ప మహాపురుషులయొక్క చరణపాదుకలను మన మేల శిరముపై నుంచుకొనుచున్నాము ? వారినిఁ గన్నులలో నెలఁ బెట్టుకొనుచున్నాము. ఎందువల్లననఁగా వీరికన్నడే పను నాతిని చరణ స్పర్శ కలిగినందువలనే. ఈ యదృష్టవంతుల పై. మహాపురుషుల పాదములు పడినవి. ఏ వస్తువులతో నాతూత్తుగ న దినందరుని సంసర్గము కలిగినదో ఆ వస్తువు

లను గూర్చి యేమని చెప్పవలయును. ఒకానొక భక్తుఁడుం డెనువాఁడు. శ్రీకృష్ణ ప్రేమవ్యాకులుఁడై మాటి మాటికిని రోదన మొనర్చు చుండెడువాఁడు. రోదన మొనర్చుచు నాతఁడు మాటిమాటికిట్లను చుండెను:- 'నేను బృందావన మునకుఁ బోయెదను. బృందావనమునకుఁ బోయెదను.' ఒకా నొకఁడిట్లనెను:- 'బృందావనమం దిప్పుడేమున్నది? నంద నందనుఁడు తన ప్రకటలీల నుపసంహరించినాఁడు. అచ్చట నిప్పుడు సాక్షాత్తుగ శ్రీకృష్ణ దర్శన మగుట కఠినము.' అతఁడేడ్చుచు నేడ్చుచు నిట్లనెను:- 'భగవంతుని లీల నిత్యము. అది నిరంతరముగ జరుగుచుండును. నాకు శ్యామ సుందరుని దర్శనము ప్రత్యక్షముగఁ గలుగకున్నను, నే గోవ ర్ధన పర్వతము మీఁద నందనందనుఁడు తన చరణములతో బోయి గోవులను గాఁచెనో ఆ ప్రదేశమును దర్శింపవచ్చును గదా! శ్యామసుందరుఁడు నిత్యమును స్నానము చేసినట్టియు, ఆవులకు నీరును బట్టినట్టియు యమునానది దర్శన మగును గదా! అచ్యుతుఁడు తన యరుణ చరణ కమలములచే సంచరించుచుండెడు పరమపావనమగు బృందావన భూమిని దర్శింపవచ్చునుగదా! నాకిదిమాత్రము తీసివేసినదా? ఇట్టి సౌభాగ్య మందఱకును లభింపదు.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! మహాభాగ్యవతు లగు నీ గోపికల అనురాగవర్ణనము నే నెంతని చేయఁ

[illegible] ? [illegible] ముకళీకృ[illegible] వివి యెంతో
[illegible]యులైరి వా[illegible] చెప్పుటకు లేచి మరల దశప్రియుని
[illegible] జెందెదరు.
[illegible] యొక్క
[illegible] జూచుటకే. [illegible] విమర్శ యగును.
అవి [illegible] బూహులోను ను.
[illegible] యామె
యిట్లనను.- '[illegible] నీల [illegible]
[illegible]'

[illegible] యిట్లనెను:- '[illegible]! మా కేమియును
[illegible] చెప్పెదను.'

[illegible] యిట్లనెను:- '[illegible] బాలుర[illegible],
[illegible] పాద
[illegible] మేఘములు
[illegible] కుండలి యెంత ఘోరముగ
[illegible] హరిణములును [illegible]బడిపోవును.
[illegible]:- '[illegible] పాదరక్షలు
[illegible] కూడ
[illegible] వేణు [illegible] నాతని మస్తక

గాన స్వేదబిందువులు వెలువడుచున్నవి. ఒకవైపు చిట చిట
మొందయును, మరియొక ప్రక్క శ్రీకృష్ణుడు
మనకు సజాతీయుండగు ఇద్దరమును పశ్చాత్తాపము. మన మును
ముక్కాంతలకేమి నందనందనుని ముక్కాంతుడే! మన
ములేకగా నదికి జాతికి వానికి గష్టము కలిగిన మన కాంక్షి
తేమిలభ్యముగా? [illegible] జీవిత కొంచము! [illegible]
యొక్క [illegible] సకలజాతికి [illegible] నొన
ర్చుచు, బోవుచు దాను పైన మంచి [illegible] పాలవా
లు కురియుచు వానిపై మురళి [illegible] సుఖించు
చున్నట్లుండెను, అహా! ఏమి జీవితము ధన్యమైనది. కను
తనువులచేతను, జలములచేతను శ్రీకృష్ణ కైంకర్యమొనర్చు
చుండిన సముద్రమారో మొనర్చుచుండిన వీ జలధరనామము
సార్థకమైనది. [illegible] భాగ్యము మనకు [illegible] బట్టి
రాక పోయెనుగదా! మనమనోహరునకు మనోరంజన
మొనర్చు నీ మురళి ధన్యమైనది, ఇట్లు పలుకుచుం బలుకుచు
సఖియొక్క కంఠము రుద్ధమయ్యెను, శరీరము రోమాంచిత
మయ్యెను. కనుకొలుకులు చెమ్మగిల్లెను.'

అప్పుడింకొక సఖి యిట్లనెను:- 'సఖులారా!
మనమీ వనవాసినీ భిల్ల స్త్రీల సౌభాగ్యమును గూర్చి
పొగడుచున్నాము. కానీ మేము పొగడగలము వీరి సౌభాగ్య
మునకు స్వర్గంపలి సుందరులును వెళ్ళకొలుచుకుందురు.'

ఒకసఖి యిట్లనెను:- 'ఓసీ! ఈ భిల్ల స్త్రీ లేమివిధిని [illegible]

ఆ సఖి యిట్లనెను:- 'సఖి' పిఁయవృక్షమును కూర్చి [illegible] లను. వనలోఁ బ్రధానయగు రాధ [illegible] పడి యున్నది ఈమె హృదయముమీఁద [illegible] కమనలఁదిఁపు ను, దానిపైన శ్యామ [illegible] శ్యామసుందరుని [illegible] కొలువలె నరుణములుగ [illegible] మున [illegible] రాగరంజితము [illegible] ఆచరణార [illegible] యొక్క లేఁ బచ్చి [illegible] కుంకుమ లేఁబచ్చి [illegible] ఆ [illegible] గ [illegible] ను వాసన చూడఁగనే ఆ [illegible] స్త్రీలు కామ [illegible] మున [illegible] లగుదురు. ఆ కుంకుమను [illegible] యుల్లాసముగ [illegible] లోఁ దడిపి [illegible] మాటిమాటికి వక్షః స్థలమునకు [illegible] ఈ విధముగ వారు తమ కామవ్యథను [illegible] ఆ కుంకుమలో రాధాకృష్ణుల [illegible] అది కామ సంతప్తయగు [illegible] యొక్క హృదయము [illegible] బడినది. తర్వాత నది శ్యామసుందరుని [illegible] కంటుకొనినది. దాని

నందమునొందఁ [illegible] వాడు [illegible] డై సుఖానుభవమును జెందుచున్నాఁడు. [illegible] శ్యామసుందరుఁడు. అరుణకోణముల చరణముల స్మృతి కలుగఁగానే సఖికి బాహ్యజ్ఞాన శూన్యత కల్గెను.'

అప్పుడింకొక సఖి యిట్లనెను:- 'సఖులారా! శ్యామసుందరునితో నవసి కేవిధమగు సంబంధము సేసినను నాతఁడు ధన్యుఁడే. కాని మేమీ గోవర్ధన నగరాజము నతి ధన్యమైనదనుకొనుచున్నాము. దీని సౌభాగ్య మింకెవరికిని లభింపదు. నారదాదులందఱును హరిదాసులే కాని యీ పర్వతము హరిదాస వర్యము.

ఒకతె యిట్లనెను:- 'సఖి! ఈ పర్వతమున కట్టి విశేషత యేమున్నది? ఇది పర్వతములలో నొక పర్వతము, పర్వతమేమి? ఒక మిట్ట, దీనికింతటి మహిమ గలదని యేలఁ జెప్పుచుంటిరి?'

ఇది విని ఆ సఖి యిట్లనెను:- 'అక్కా! ఈ పర్వతము విషయమున సందేహము [illegible] జెప్పవచ్చుటకిని, నాయభిప్రాయమున యథార్థముగఁ జైతన్య లాభమిదియే పొందినదని నాయభిప్రాయము. దీనికంటెను విశేషము మీరందరు బలరామునితోఁ గూడ శ్యామసుందరుఁడు వనములోఁ దిరిగిన పదపద్మచిహ్నములు గలవు శ్రీకృష్ణ చరణారవిందములచే

గని [illegible] ప్రసిద్ధమైనది. ఇంటికి అతిథి వచ్చినచో గృహికి శక్తిం [illegible] అదే విధముగ నా పర్వతి శరీరము శ్రీకృష్ణ పాద స్పర్శచేతను, వారి దర్శనము చేతను రోమాంచితమగుచుండును. ఇది భగవానుని సఖులను, గోవులను స్వాగతపూర్వకముగ స్వాగత సత్కారములను [illegible]. గోవులు మేయుటకు కస్తూరి పచ్చిగడ్డి [illegible] చుండును. గోపాలుర కొఱకు మధుర స్వాదిష్ట కందమూల ఫలముల నొసగును. అందఱును [illegible]కై సుందర స్వచ్ఛ [illegible] వాగులలోని అమృతమునుబోలు జలముల నొసంగును. కూర్చుండుటకై దివ కందరముల నొసంగును. అతిథికి విశ్రాంతిని కలిగించుటకై స్నాన, భోజన, జలములతో స్వాగత మందా వశ్యకములు. [illegible] సమర్పించునది. ఇ [illegible] సౌభాగ్య శాలి [illegible]?'

ఇది విని శౌనకుడిట్లనెను :- 'సూతా ! మహాభాగుడను [illegible] గోవర్ధనుడెవ్వడు [illegible] కింతటి సౌభాగ్యమెట్లు ప్రాప్తించినది [illegible] శ్రీకృష్ణ బుద్ధితో బూజించు చుండినారు [illegible] నాల్గ్రామబుద్ధితో బూజ చేసి [illegible] గోవర్ధన శిలకును క్షేమ [illegible] దండప్రణామములతో ప్రదక్షిణ మొనర్చెదరు, వినకి శ్రీకృష్ణ

తా తాత్పర్యమెట్లు కలిగినది? దయతో మాకీ విషయమును జెప్పవలయును.'

అంత సూతుం డిట్లనెను:- 'నిత్య గోలోక విహారియగు శ్రీకృష్ణ సంసర్గమున నెవగుండినను జిన్మయములే. అచ్చట జడత్వమను నదియే లేదు. ఇచ్చట బృందావన మున్నట్లే గోలోక మందును నిత్యబృందావనము కలదు. ఇచ్చటవలె నచ్చటను గాళింది కలదు. గిరిరాజమగు గోవర్ధన పర్వతమును గలదు. అనంతకోటి బ్రహ్మాండ నాయకుండగు శ్రీకృష్ణ చంద్రుండు గోలోకమునుండి తమసమస్త పరివారముతో భూమిమీంద నవతరింపంగా నీగోవర్ధన పర్వతమును వచ్చెను. ఇది భగవానునకు నిత్య సహచరము. ఇది లేక భగవంతుం డుండం జాలడు. శతరూపా స్వాయంభువ మనువులు భగవంతుండు తమకుం బుత్రుండు కావలయునని తపస్సును జేసిరని గదా. అట్లే ద్రోణుండును, ధరయును భగవంతుండు తమకుం బుత్రుండు కావలయునని కోరుకొనిరి ఈ పర్వతము వ్రజమునకు వచ్చుటకుం గారణము దీనినింగాం జెప్పుచుందురు. ఈ కారణములన్నియును గౌణములే. ఇవి లీలా విస్తారము కొఱకును, సందర్భము కుదురుటకై యున్నవి. వాస్తవమైన నిది యంతయును లీలాధారియొక్క లీలలు. గోలోక విహారి యొక్క ఖేలనములు నిమగ్రమగు మధుర మధుర లీలలు భక్తుల కల్యాణార్థమై భూమిపైం నవతరించినపుడీ యుపకర

ణము లన్నియును సిద్ధముగ నుండును. చేయువాఁడును, చేయించు వాఁడును నా బృందావన విహారియే.

గోవర్ధన పర్వతము వ్రజమున నవతరించిన కారణ మిది. వింధ్య పర్వతము చిరకాలము తపస్సును జేసి, తనకొక పరమ భగవద్భక్తుఁడును, భక్తియందు భగవత్సదృశుఁడును భగవంతునకుఁ జాలఁ బ్రాణాధికముగఁ బ్రేమించు నట్టుగను నుండవలయునని కోరెను. ఇప్పుడు వింధ్యుఁడు పర్వతము. పర్వతి పుత్రుఁడు పర్వతియే కావలెను. శ్రీకృష్ణునకు గోవర్ధనమునకు మించిన పర్వతము లేదు. అందువలన భక్తికి వశుఁడై గోవర్ధనమే నీకుఁ గొడుకు కాఁగలఁడని వరమొసంగెను. భగవంతుఁడు వ్రజమున లీలలొనర్ప వలసియుండుటచే, శ్రీకృష్ణ లీలోపకరణములలో గిరిరాజగు గోవర్ధనము కూడ కలదు. గోవర్ధనము లేకుండినచో గోచారణలీల సాంగోపాంగముగ జరుగదు. అందువలన గోవర్ధన భూమి యందవతరించుట అత్యంతావశ్యకమై యుండెను. ఈతఁడు వింధ్య పర్వతిపుత్రి రూపమున నుదయించెను.

భగవంతుఁడు లీలొనర్చునది వ్రజమందు, గోవర్ధనుఁడుదయించినది వింధ్య ప్రదేశమున, ఇప్పుడు పనియెట్లు జరుగఁగలదు? అంతయు నడిపించువాఁడు భగవంతుఁడు. ఎప్పుడేది చేయఁదలఁచుకొనునో అప్పుడట్టి లీలను రచించును. అట్లే

జీవులకు బుద్ధినిఁ గలిగించును. కాశీపురి యందొక శాంతుఁడును, తేజస్వియును తపస్వియునగు బ్రాహ్మణుఁ డుండెను. ఆతని తపస్సు చాల కుగ్రముగ నుండెను. ఆతఁడు బాలబ్రహ్మచారి. నందనందనుని ఉపాసకుఁడు ఆతఁడెట్లు కూర్చుండి యుండెఁగాఁ బావనము నాకాశీపురి కొక పర్వతమును దేవలయనను సంకల్పము కలిగెను. దానిమీఁద సుఖముగఁ గూర్చుండి తపస్సు చేసికొనఁ దలఁచెను. దీని కొఱకై ఆతఁడు భగవానుని గూర్చి ఘోర తపస్సు నొనర్చెను. ' ఆతనిని వింధ్యపర్వత సమీపమునకుఁ బొమ్మని ఆకాశవాణి పలికెను. తపస్వియగు నా బ్రాహ్మణుఁడు వింధ్యపర్వతము కడకుఁ బోయి ప్రార్థించెను. వింధ్యుఁడు మిగుల ధర్మసంకటమునఁ బడెను. ఆతని కొక ప్రసిద్ధ ప్రాణాధికుఁడగు పుత్రుఁడు. ఇటు నతిథుల కాతిథ్యమిచ్చు వ్రతము కలదు. ఇట్టి యోగ్యుఁడగు నతిథి నా ద్వారమునకు వచ్చి నిరాశుఁడై తిరిగిపోయినచో నాజీవితము వృథా; కాని నాకు ప్రాణాధికుఁడగు పుత్రుని నే నెట్లీయఁగలను. ఈ ధర్మ సంకటమునఁ బడి వింధ్యుఁ డేడ్వ నారంభించెను. సెలయేటి ధారల రూపమున నాతని నేత్ర బిందువులు క్రిందకుఁ జారెను.

అప్పుడు గోవర్ధనుఁడు తన తండ్రితో నిట్లనెను:- 'తండ్రీ! మీరింతగా దుఃఖమును జెందరాదు. ఇట్టి వికలత మీవంటి గొప్ప వ్యక్తులకు శోభింపదు. తండ్రీ! సేవలో నే

యీ శరీరమంతట [illegible] నశ్వరమైనది. పంచ భూతాత్మకమై, నశ్వరమైన ఈ శరీరము [illegible] ధర్మ, సజ్జన, అతిథి సేవలను విని మోక్ష [illegible] ది స్వర్గమే కాఁగలదు. మూఁకుఁడు, అతిథి [illegible] దాని శిష్యు నొసంగిరాదికదా! రాజును విశోధించుటకు బ్రాహ్మణ రూపమును ధరించి వచ్చిన దేవతలను [illegible] భావించి, తన ప్రాణముల నొసగెను. అతిథి సేవకై ధన, జన, స్త్రీ, పుత్రాదులను వేయేలఁ [illegible] వలయును. ఈ విషయము [illegible] నీవు నా [illegible] గి [illegible] సత్యవ్రతము [illegible]

ఇది వినఁగానే బ్రాహ్మణుఁడు [illegible] అంతట [illegible] బ్రాహ్మణునితో [illegible] 'సాధ్వీ! మంచిది. [illegible] నా ప్రియ పుత్రుని [illegible] మిక్కిలి [illegible]'

అంత గోవర్ధన పతివ్రత ఇట్లనెను:– 'బ్రాహ్మణోత్తమా! నేను నీవెంట వచ్చెదను, కాని మీరొక ప్రతిజ్ఞ నొసఁగవలయును.'

'అదేమి' అని బ్రాహ్మణుఁడనెను.

గోవర్ధనుఁడిట్లనెను:– 'మీరు కాశీకి వెళ్లు పనిలో నన్ని మత్య [illegible] లో నెచ్చటను బెట్టఁగూడదు. ఈ మత్యలో

న నెక్కడ నుంచిన నచ్చోటినుండి మఱి కదలనేకదలను' బ్రాహ్మణునకుఁ దన తపస్సునందు గర్వము కలదు. ఆతఁ డిట్లనెను:- 'సరియే, నేను నిన్నిమధ్యలో నచ్చోటను బెట్టనే పెట్టను.'

ఈవిషయము నిశ్చయమయ్యెను. వింధ్యుఁ డేడ్చుచుఁ దనప్రాణ ప్రియుండగు బుత్రుని బ్రాహ్మణున కిచ్చివైచెను. గోవర్ధనుఁడును బుష్పమువలెఁ దేలిక యయ్యెను బ్రాహ్మణుఁడాతనిఁ దీసుకొని బయలుదేరెను అతఁడు వ్రజమునకుఁ జోవునప్పటికి పర్వతము చాల బరువుగఁ దోఁచెను. చేతులు నొప్పులు పుట్టెను. ఇప్పుడాతని కొక్క యడుగైనను నావల బెట్టుటకు శక్తిలేకుండెను. చివర కలసి పోయి ఆతఁడా పర్వతము నచ్చటనే యుంచెను. గోవర్ధన పర్వతము నవ్వి యిట్లనెను:- 'బ్రాహ్మణోత్తమా! ఇఁక నేను ముందుకు రాను. మనకిద్దరికిని జరిగిన ప్రతిజ్ఞ తెలియును గదా!'

తపస్వియగు నా బ్రాహ్మణుఁడు భగవద్భక్తుఁడు. ఆతఁడు తనధ్యానముచే నిట్లు తెలిసికొనెను:- 'ఈ తఁడు శ్రీకృష్ణ భగవానుని లీలోపకరణము. ఈతఁడు దివ్యచిన్మయ గోలోకమండలి గోవర్ధన పర్వతము. ఈతఁడు భగవానున కభిన్న శరీరుఁడు. 'అందువలన నాతఁడు గోవర్ధను నింక బలవంత మొనర్ప లేదు. అచ్చటనే, దానిమీఁదనే యుండి

తపంబొనర్చి ఆతఁడు పరమ పదమును బొందెను. అప్పటి నుండి యీగోవర్ధనుఁడు వ్రజమందుండియే భగవదవతారము నకై ప్రతీక్షించుచుండెను. వ్రజమందవతరించి భగవానుఁ డీగిరిపై నాడుకొనెను. ఆతఁడు తన చిటికెన వ్రేలి గోటిపై గిరిఁ దాల్చి, గోవర్ధనధారి యను నామములను సార్థకమొనర్చు కొనెను. ఈ గిరి [illegible] మహాత్మ్యమునఁ జెప్పిరి. [illegible] యాత్రికులకుఁ దన స్వరూపమును [illegible] గోవర్ధన పర్వత ప్రదక్షిణ మొనర్చుట [illegible] సమానమే నిష్ఠావంతు [illegible] భగవ న్మూర్తిచే [illegible] చుచున్నది [illegible] గిరిరాజమునకుఁ [illegible] లెక్కయును [illegible]. ఈగిరి ప్రపంచమున మిక్కిలి భాగ్యశాలి. గోపిక లితనిఁ బూజించి యింతటి మహిమా[illegible]ము నొనర్చు [illegible]లకే.'

అంత శౌనకుఁ డిట్లనెను:— 'సూతా! మేము గిరి రాజగు గోవర్ధనుని లీలలను వింటిమి. ఈ వేణు మాధురి యొక్క [illegible] ప్రవాహమునందు మమ్ము ప్రవహింపఁ జేయఁగలవో చెప్పుము. ముందు కథ నేమైనఁ జెప్పెదవా? లేక యీ కథను [illegible] చెప్పెదవా?'

సూతుఁడు శీఘ్రముగ నిట్లనెను:– 'స్వామీ! ఈ మాధురీరసమునకు నాదియును లేదు, అంతమును లేదు. ఇది అనంత రసార్ణవము. దీని నెవరు వర్ణింపఁగలరు. ఇఁక నిప్పుడు నేని ప్రసంగమును సమాప్తము గావించి అత్యంత సరసమగు గోపికా వస్త్రాపహరణ లీలా ప్రసంగమును జెప్పెదను.'

ఈ సఖులందఱును దమలోఁ దాము క్రమముగ వేణు మాధురిని వర్ణించుచు వర్ణించుచు మూర్ఛితులగుచుండిరి. వారి మూర్ఛకు మందును నీ మాధురియే. కావున నుప చారక దృష్టిచే మేల్కొన్న యితర గోపిక లేమియో చెప్పచుండిరి. అట్లు చెప్పకున్నచో సందఱును మూర్ఛితులై పడి యుండవలసినదే. మూర్ఛయందును వారంతయును వినుచుందురు. అందుచే వారి సంతప్త హృదయము శీతలత్వ మును జెందుచుండెను. అందులో నొక సఖి గోవర్ధన మహిమను గానమొనర్చి మూర్ఛితకాఁగా నింకొకతె యిట్లనెను:– 'సఖీ! ఈ వేణువుయొక్క మహిమను మన మధికముగఁ జెప్పఁజాలము. ఈతఁడు బ్రహ్మయొక్క విధానమును గూడ విపరీతము గావించినాఁడు. శ్యామసుందరుఁడు తన యన్న యగు బలరామునితోడను, సమస్త గోపబాలకులతోడను గోవులను దోలుకొనుచు నొకవనమునుండి మఱియొక వన మునకుఁ బోవునపుడు మధుర పదావళి యుక్తమగు నుదార వంశీధ్వనిని వినఁగానే అచరములు సచరములగును, సమస్త

తీవ్రవేగ కొన్నిఁబ్రదేశములఁ బ్రవహించెడిది. అచరములు సచరములుగా నయిపోవుచుండెడివి. సచరములు అచరములుగ నయ్యెడివి. గోవులు, పశువులు, పక్షులు మొదలగు సచర ప్రాణులన్నియును వేణునాదమును వినఁగానే స్తబ్ధములై నిశ్చలములై పోయెడివి, వృక్షాది అచరములకు రోమాంచ మయ్యెడిది.' ఇట్లు చెప్పుచుఁ జెప్పుచు నామెయును మూర్ఛ పడిపోయెను.

కొంతసేపటికి కందఱకును మూర్ఛాభంగమయ్యెను. ఇంతలోనే యెదుట గోవులను గట్టివేయుచుఁ బాలు పితుకుట కుద్యుక్తుఁడగు శ్యామసుందరుని అందఱును గాంచిరి. అతనిఁ గాంచి అందఱును వస్త్రయుక్తలైరి. కొందఱు పాలను పితుక నారంభించిరి. కొందఱు దూడలను గట్టివేయుచుండిరి. కొందఱు శ్యామసుందరుని వ్యర్థములగు నాయా మాటల నడుగుచుండిరి. శ్యామసుందరుఁడు సఖులతో మాటలాడుచుఁ బకపక నవ్వుచు మధ్యమధ్య కొనచూపులతో ననురాగవతులగు నాగోపికలవైపు చూచుచుండెను. అతని యాప్రేమభరితమగు స్వరూపమే ఆ వ్రజాంగనలకు జీవనాధారము. ఆ స్వరూపము నాధారమొనర్చుకొనియే వారు జీవించుచుండిరి.

శ్రీకృష్ణుండు పాలు పిదుకువారితో నిట్లనెను:- దూడలను గుంపువిడక పాలు త్రాగనీయకుండుము. తల్లులనే పాలను పిదుకవలయును. దూడలను కట్టివైచి ఆవుల పొదుగులను శీతల జలములచే పరిశుభ్రము చేయవలయును, పాల బిందువులు మోకాళ్ల మధ్య నుండి గాక పాలధారలు దాలోం బడునట్లు పెట్టుకొనవలయును. పాలు భూమిమీదం బడకుండ చూడవలయును. తాళ్లతోం దన్ను గోవులకు దూడపలుపులతో బంధము కట్టుండు.'

నవ్వి గోపకుండిట్లనెను:- 'కృష్ణా, నీవెప్పుడే పండితుండవైనావే, ఆ దరుకును నేర్పుచున్నావు. నీవు మాముందు మొండి మొలతోం బారాడినావు.'

అప్పుడు శ్రీకృష్ణుండిట్లనెను:- 'హో హాంకా! ఇదియేనా నాకు గొప్పయా? కావలెనన్న నేనిప్పుడైనను మొండి మొలతో నుండంగలను.'

అందఱును నవ్వుచు నిట్లనిరి:- 'నీవు కొంచెము దయ యుంచుము బాబు. నీకు సిగ్గులు, శీల సంకోచములు లేవు. నీవు మహాదిగంబరివి. నవ్వులాట గాదవు, నీ మనస్సున కేది వచ్చిన దానిని వెంటనే అనుచుందువు, మాటలను దాచుకొనుట నీ వెఱుంగనే యెఱుంగవు మనస్సునకు వచ్చినది వెంటనే చేసితీరెదవు. నీవొకానొక వస్త్రములను ధరించినావు.

తెగించినవారి కెవ్వరేమి చేయఁగలరు. మొండివాఁడు పురహరుని కంటె గొప్ప' యను సామెత కలదు.

శ్రీకృష్ణుఁ డిట్లనెను:- 'ఓయీ! నేనెవరి నావారిఁగా నొనర్చు కొందునో వారిని దిగంబరులుగఁ జేయుదును. ఎంత వఱకు తన సర్వస్వమును త్యజించి ధనహీనుఁడును, దిగంబరి యగుఁగాఁడో, అంతవఱకు నేను వాని నెట్లు స్వీకరించెదను? మధ్యలో నంతరమున్నంత వఱకు-వ్యవధానమున్నంత వఱకు ఐక్య మెక్కడిది?'

సూతుఁడిట్లనెను.-'మునులారా! ఈవిధముగ నవ్వుచు, నాడుచు శ్యామసుందరుఁడు గోవులతో బాలుపిల్లలకి యింటికిఁ బోయెను. గోపికలు నిరంతరమును శ్యామసుందరుని మనస్సులోఁ జింతించుచు గృహకార్యములలో సంలగ్నలై యుండిరి.

—॥—

వ్రజవనితల కాత్యాయనీ వ్రతము

శ్లో॥ హేమంతే ప్రథమే మాసి నంద వ్రజ కుమారికాః ।
చేరుర్హవిష్యం భుంజానాః కాత్యాయన్యర్చన వ్రతమ్॥

శ్రీభాగ. స్కం. ౧౦, అ.౨౨ శ్లో. ౧

వ. ఇట్లు నిశాంతంబగు హేమంతంబున మొదలి నెల తొలిదినంబునందు నందుని మందం గల గోపకుమారికలు రేపకడ లేచి చని కాళిందీ జలంబులం గ్రుంకి జలతీరంబున నిసుమునం గాత్యాయనీ రూపంబు చేసి సురభి కుసుమ గంధంబు లిడి ధూపదీపంబు లిచ్చి బహువిధోప హారంబులు సమర్పించి.

— శ్రీమదాంధ్రభాగవతము

రస శాస్త్రమునందు కృష్ణ ప్రియులను గూర్చి అనేక భేదవర్ణనములు చేయఁబడినవి. వ్రజమునందు శ్రీకృష్ణ ప్రేమవతులగు గోపికలందఱకును వేఱు వేఱుగ విలక్షణములగు భావములు కలవు. సాధారణముగ ననురాగ వతులగు గోపికలలో సిద్ధలనియు, నిత్యసిద్ధలనియు రెండు భేదములు కలవు. సహచరులగు గోపికలు సదా శ్యామసుందరునితో నుందురు. వారికి కృష్ణ ప్రాప్తికి ప్రయాస మేమియు నుండదు. ఎవరి మనస్సులలో నతిశయములుగ మనోరథములు కలవో, ఎవరు వివిధములగు నుపాసనలలో నిమగ్నలై యుండిరో వారు శ్రీకృష్ణ ప్రసాదమును బొందియే యుండిరి. వారు సిద్ధలు, వీరిలో ఊఢలు, అనూఢలు, ముగ్ధలు, ప్రముగ్ధలు మొదలగు ననేక భేదములు కలవు. ఇంతవఱకును బతిసంగమము గావించని వారు ముగ్ధలనఁబడుదురు వారు కన్యకలు. ప్రముగ్ధలు పతిప్రేమను బొందినవారు. గోపికలలోఁ గొందఱు వేద

[illegible] వారు శ్రీకృష్ణునిఁ బతిగాఁ బొంద వలెనను [illegible] కొందఱు దేవాంగనలు కలరు. వారు భగవదాజ్ఞచే వ్రజమందవతరించిరి. కొందఱు ముని [illegible] వారు స్వరూప సిద్ధలు. శ్రీకృష్ణ లీలావిలాసములను జెప్పుటకై వీరు సాధికలవలె [illegible]. శ్రీకృష్ణుఁడు పతి కావలెనని వారు ఘోర సాధనలు [illegible] పూర్వాను రాగవతులగు నీకన్యకలే జప, [illegible] అనుష్ఠానము లొనర్చిరను [illegible] పత్నిత కోఱకే చేయుచుండిరి. ఏ దేవతాపూజ లొనర్చినను వారట్లు ఆయా దేవతలను ప్రార్థించుచుండిరి:- 'మాకు శ్రీకృష్ణ ప్రేమ ప్రాప్తింప వలయును.' వీరికి సాధ్యము [illegible] యమును దక్కఁడే ఇతర దేవతా పూజలు సాధ్య [illegible] సాధన మార్గములే శ్రీకృష్ణ ప్రీతి [illegible] లొనర్చినవని [illegible] ప్రారబ్ధములుగ [illegible]. అవి సమస్త సంచిత శుభా శుభకర్మలను నాశ మొనర్చి ప్రభు ప్రాప్తినిఁ [illegible] కలిగించును. ప్రభువు ప్రసన్నుఁడై వారిని [illegible].

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! నే నిదివరలో [illegible] మహా అనురాగ వతులగు గోపికల ప్రేమను గూర్చియు, వారు వర్ణించిన వేణుమాధురిని గుఱించి [illegible] ప్రసంగము నత్యంత సంక్షేపముగఁ జేసితిని.

మీరు దానిని వినియున్నారు. ఇప్పుడు నేను గ్రాహ్యానురాగ వతులగు కుమారికా కన్యల ప్రేమ ప్రసంగమును గూర్చి చెప్పెదను వారి హృదయములు నిరంతరము నందనందనుని యందే ఆసక్తములయి యున్నవి. శ్రీకృష్ణుఁడు తమ్ముఁ బతి రూపమున నెట్లు లభించుననియే వారియొక్క ఉత్కటాభి లాష. దీని కొఱకే వారి సమస్త వ్రతానుష్ఠానములు. మునులారా! నేనీ విషయమును ఇదివఱలోను ననేక మార్లు చెప్పితిని; ఇప్పుడును చెప్పుచున్నాను. ముందును నట్లే చెప్పు చుందును. శ్రీకృష్ణ లీలలను ప్రాకృత పురుష లీలలవలె నట్లే భావించి చదువుటచే నేమియును పారమార్థిక లాభ మేమియును నుండఁబోదు. లౌకిక ప్రేమలో నొకవిధమగు హీ నమగు సంఘటన కలుగును. దీనివలన విషయాసక్తి మనో రంజనము కలిగినఁ గలుగునేమో కాని జీవితమునకుఁ జరమ లక్ష్యమగు శ్రీకృష్ణ ప్రేమప్రాప్తి కలుగఁజాలదు. శ్రీకృ ష్ణు సర్వాంతర్యామిగను, ఘటఘట వాసిగను, పరాత్పర ప్రభువుగా భావించి, గోపికలాతని కభిన్న స్వరూపులని భావించి శ్రద్ధాభక్తులతో నత్యంత సరస మధుర భావపోష కములగు లీలలను జదివినచోఁ జాల మేలు కలుగఁగలదు. కావున గోపికలయొక్క సాధనయు ప్రభుప్రసాద కథను కామదృష్టిచేఁ గాక ఉపాసనా దృష్టిచే శ్రవణ మననములు, పఠన పాఠనము లొనర్పవలయును.

ప్రేమ గల గోపకన్యకలుండిరి. వారు శ్రీకృష్ణుని సౌందర్యమునకు ముగ్ధులై యుండిరి. శ్రీహరియొక్క గుణశ్రవణ మాత్రముచేతనే వారి మనస్సులందు మదనమోహనుని మనోహరమూర్తి ప్రత్యక్షమాయెను. అందఱకును నా ... ఒకే సంకల్పము కలిగెను. శ్యామసుందరుడు మాకు పతి కావలెను. తామెల్లరు ముముక్షు అనుచరలగను, కాత్యాయనీ పూజించి ప్రీతింపజేయ జాలునని వారనుకొను చుండిరి. ఏలనైన నొక ప్రాకృత పురుషునియందు అనేక మంది కన్యలకు అనురాగము కలిగి, వారాతని కోరినచో వారిలో వారికి సాపత్న్య భావమునసూయ కలుగుట సహజమే కలదు; కాని సర్వేశ్వరుని విషయమున నిది యుండుటకు తావుకాదు. ఇంతేకాదు, అందఱకును సమానమగు నుద్దేశ్యముండుటచే వారందఱును పరస్పర మైత్రీ భావముతో నుండిరి. వారందఱును దృఢతరము ఇష్టసిద్ధి కొఱకు ప్రయత్నశీలురై యుండిరి. ... సాధనలందు వారు సర్వదా సంలగ్నులై యుండిరి. వారు నిత్యమును తన ప్రాతఃస్నానము ... చేయుచుండిరి. వారా యనుష్ఠానమునకు ఫలముగ శ్రీకృష్ణుండు తమకుం బతి కావలయునని కోరుకొనుచుండిరి.

శ్రీ కార్తికమాసస్నానము మిక్కిలి మాహాత్మ్యము కలది. ఆ కార్తీక స్నానము స్త్రీ పురుషులందఱును బరమ

పుణ్య దాయకమైనది; కా॥ శ్రీ శ్రీ ... నొసర్చుచుందురు. ఏ దేశములందు (వింధ్యోత్తర దేశములందు) పూర్ణిమ తరువాత మాస ప్రారంభించుదురు. ఆ దేశములందు ఆశ్వీజ మాసమునకలి శరత్పూర్ణిమ నుండి యీ స్నాన మారంభమై కార్తీక పూర్ణిమకు సమాప్తి కాగలదు ఏ దేశములందు (వింధ్యకు దక్షిణమునను న్న దేశములందు) అమావాస్య తరువాత నెల ఆరంభమగునో, ఆ దేశములందు దీపావళితో నారంభమై కార్తీక బహుళ అమావాస్యతో అంతమగును. ఈ వ్రతమునకు సూర్యోదయమునకు నాల్గు గడియలకు పూర్వము. అరుణోదయ మందవశ్యము స్నానము చేయవలయును. కొందరు చాల ప్రొద్దుండగనే స్నానము చేయుచుందురు. అది శాస్త్రవిరుద్ధము. వరుణ శాపము కలుగును.

శ్లో॥ పంచ పంచ ఉషః కాలః సప్తపంచారుణోదయః
సప్త పంచభవేత్ప్రాతః —

అని చెప్పియుండుటచే 55 గడియలకు అనగా నింకను 5 గడియలకు సూర్యోదయమగు ననగా నది ఉషఃకాలమగును. 56 గడియలకు అరుణోదయమని పేరు. 57 గడియలకు ప్రాతః కాలమని పేరు తమకు దగ్గరలో నేదైన నది గాని జలాశయము గాని యున్నచో దానిలో స్నానమొనర్ప వలయును. ఈ రెండును లేకున్నచో నూపమందే స్నాన

చుండిరి. మధ్యాహ్నము నొక్కసారి భోజన
ము చేయవలెను. ఉప్పు తినరాదు. నియమముగ బ్రహ్మ
ముహూర్తమున లేవవలయును. ప్రతిదినము సమస్త నియ
మములను పాటింపవలయును. బృందాదేవిని, పార్వతీదేవిని
భక్తిశ్రద్ధలతో పూజింపవలయును. గీతములను గాన
మొనర్పవలయును. గ్రామ ప్రదక్షిణమును, దేవమందిర
ప్రదక్షిణమును నొనర్పవలయును. ఇంకను ఇట్టి నియమముల
తో దీక్ష యుండవలయును. ఇట్టి నియమములు చాలగలవు.

వ్రజమునందలి కుమారీ కన్యక లిట్లనుకొనిరి:-
'కాత్యాయనీదేవి మన ప్రార్థనము లన్నిటిని వినును. సమస్తా
భీష్టములను నెఱవేర్చును. కుమారీకన్యకలకే ఒకకోరిక
ఉండును. అది తమకు సకల సద్గుణ సంపన్నుడగు భర్త
లభింపవలయుననియే వారు కోరుకొనుచుందురు. శ్యామ
సుందరునకు మించిన సద్గుణ సంపన్నుడగు పతి వారికెచట
లభింపగలడు ? శ్యాముని ప్రాప్తించుటకై మనము విధ్యు
క్తముగా కాత్యాయనీ వ్రతము నొనర్పవలయును. ఈ విధముగ
నిశ్చయించి, పరస్పరము ఆలోచించుకొని వారందఱు నొక
సమయమున వ్రతము నొనర్చుటకై సిద్ధమైరి. దీపావళీ
దినమును విడిచిపెట్టి వారీ వ్రతము నారంభించిరి. వారు
ప్రాతఃకాలమున సూర్యోదయమునకు లేచి, అందఱును నుచ్చ
స్వరమున పాడుచును ఇంటింటికిఁ బోయి లేపి వారి పేర్లతో

బిలుచుచుండిరి. 'ఓసుశీలా! లేవమ్మా లే ఓ శశికళా! ఓచంద్రముఖి! మాధవీ! కదంబమాలీ! కుంతీ యమునా! పద్మముఖి! సావిత్రీ! పారిజాతమా! గంగమ్మా! సుధాముఖీ! పద్మా! గౌరీ! స్వయంప్రభా! కాళికమ్మా! కమలమ్మా! దుర్గమ్మా! లెండు, లెండు. యమునా స్నానమునకు బయలుదేరుడు. అరుణోదయమున స్నానమును జేయకున్న మన వ్రతము భంగమగును. దుర్గా! సరస్వతీ! భారతీ! గంగా! అంబికా! సతీ! సుందరీ! కృష్ణప్రియా! మధుమతీ! చంపా! చందననందనా! మీరందఱును మీ చెలికత్తెలను బిలువుఁడు. ఇంకను నిద్రపోవువారి లేపండి.'

'ఈ విధముగ నరుణోదయమున వ్రజమంతయును గోలగ నుండెను. మాతలు దధిమంథన మొనర్చుచుండిరి. తమ కుమారీ కన్యకలను లేపి యిట్లనిరి:- 'అమ్మాయీ! నీ చెలికత్తెలు కనిపెట్టుకొని పిలిచియున్నారు. త్వరగా వస్త్రములను దీసికొని యమునా స్నానమునకుఁ బొండు. పట్టు బట్టను దీసికొనిపోయి కట్టుకొనుము.'

కన్యకలందఱును శ్రీకృష్ణుని ధ్యానించుచు, నాతని సుఖద సంగమ లీలలను రోమాంచ శరీరములతో నాతని నామ గుణగానము నొనర్చుచు యమునకుఁబోయి, అందఱును గలసి, నవ్వుచు నాడుచుఁ బాడుచుఁ స్నాన మొనర్చుచుండిరి. వస్త్రములను ధరించి, వారల నొడ్డునకు వచ్చి.

అంతటను కాత్యాయనీ దేవియొక్క వాలుకా మూర్తిని గావించిరి. అందఱును దమ మూర్తిని ముందుంచుకొని విధి పూర్వకముగ నావాహించి, అంత నర్ఘ్యపాద్యాచమనీయ, స్నానాదుల కొఱకు సుగంధజలముల నర్పించిరి. వస్త్ర, యజ్ఞోపవీత, చందనాక్షత, పుష్ప, హార, ధూప, దీప, వివిధభక్ష్య భోజ్యాదులతో నైవేద్య మొసంగి, ఋతువు నందలి ఫలములను, పూగీఫల తాంబూల, జల దక్షిణలను, ఇంకను నధికాల్పోపహారములచే నామెను బూజించిరి. చివరకు అత్యంత భక్తిభావముతో రెండు చేతులను జోడించుకొని వినతులొసంగిరి: కాత్యాయనీ! మహామాయా! మహాయోగినీ! అధీశ్వరీ! నందగోపకుమారుండగు శ్యామ సుందరుండు మాకు పతి కావలయును. అతండు మమ్ముల ననుచరలుగ నొనర్చుకొని స్వీకరింపవలయును. ఇట్టివరమును మాకీయవలయును. మేము నీపాదపద్మములకుఁ బునః పునః ప్రణామము లొనర్చుచున్నాము. ఇట్టి భావయుక్తములగు మంత్రములతోఁ ప్రార్థన మొనర్చి భావ మంత్రములను జపించిరి.

చివరకు దేవి ప్రతిమను విసర్జించిరి. ఆ వనమునకు అధిష్ఠాత్రి దేవియగు బృందయొక్క పూజను గావించిరి. ఆమెకు పరిక్రమమును గావించిరి. ఆమె యెదుటదీపమాలల నుంచిరి. సూర్యోదయమునకుఁ బూర్వమే కృష్ణ కీర్తన

మొనర్చుచు నింటికిఁ దిరిగి వచ్చుచుందురు. ఇంటికి వచ్చి వారు శరీరముతో గృహకార్యముల నొనర్చుచున్నను వారి మనసులు మాత్రము సదా నందన నందనుని రూపమాధురియందే నిమగ్నమై యుండును. ఇంటికి వచ్చిన తరువాత వారుప్పులేని హవిష్యాన్నమును రేకాంతమునఁ గూర్చుండి భగవానునకు నివేదించి యా ప్రసాదమును గొనుచుండిరి ఈ విధముగ వారు నిత్యమును గొప్పభావముతో నందనందనుఁడు తమకు పతి కావలయునను సంకల్పమున స్నానమొనర్చి భద్రకాళికాదేవికి పూజ నొనర్చుచుండిరి. ఈవిధముగఁ జేయుచుండ వారికొక నెల గడిచెను.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! శ్రీకృష్ణుని నిమిత్తమై యెవ రేది చేసినను, ఆతని నెవరు ప్రేమించినను ఆతనికడ దాపరికము లేదు. సమస్త దేహములందు నివసించు ఘనశ్యాముఁడందఱ మనస్సులలోని విషయములను దెలిసికొనఁగలఁడు. ఉత్కంఠత యెక్కువైనపుడు దానిని నెఱవేర్చును. ఈ కుమారికలు మిక్కిలి కష్టముతోఁ జలిలో వణఁకుచు నిత్యస్నానమునకు వెడలుచుందురు. శ్రీకృష్ణుఁడు వారి ఆంతరంగిక ప్రేమను దెలిసికొనెను. శ్రీకృష్ణుఁడు వారి కోరికను నెఱవేర్చుటకు నిశ్చయించుకొనెను. ఆతఁ డెట్టి సుమలీలల నొనర్చెనో దాని వర్ణమును నేను ముందు చేసెదను.

వస్త్రాపహరణ లీల

౯౩౮

శ్లో॥ ఏవం మాసం వ్రతం చేరుః కుమార్యః కృష్ణ చేతసః।
భద్రకాళీం సమానర్చుర్భూయాన్నంద సుతః పతిః॥

క॥ ఓ కాత్యాయని భగవతి,
నీకున్ మ్రొక్కెదము నేము నేఁడును రేపున్
మాకిందఱకును వైభవ,
శ్రీకృష్ణుఁడు మగఁడుగాఁగఁ జేయుము తల్లీ।

క॥ ఓ తల్లి మాకుఁ గృష్ణుఁడు.
చేతోవిభుఁడైన నాఁడు చెలువల మెల్లన్।
నేతి ననంతము లాడుచు,
జాతర సేసెదము భక్తిచాతురితోడన్॥

వ. అని నమస్కరించి హవిష్యంబులు గుడుచుచు నివ్విధంబున మాసవ్రతంబు సలిపిరి.’

శ్రీ మదాంధ్ర భాగవతము

జీవి యున్నతినిఁ బొందఁ గోరును గాని జీవత్వమును వదలుటకు సమ్మతింపఁడు. మానవుఁడు కులీనుఁడును, ప్రతిష్ఠితుఁడు నగుటకుఁ గోరుకొనును; కాని యీ శరీరమును వదలి యింకొక శరీరమున వినిసిఁ బొందఁ గాంక్షింపఁడు. ఏ శరీరము

ప్రాప్తించినదో అదియే శ్రేష్ఠమైనదని చెప్పఁబడినది. దానినే ప్రశంసించుకొనవలెను. ఇదేవిధముగ సాధకుఁడాత్మ సమర్పణ మొనర్ప దలఁచును కాని తన 'అహం' మును దన కడనే యుంచుకొనును. దాత ధనమును దానమొనర్చును కాని దాతృత్వాభిమానమును-సర్వస్వ దానమొనర్చినప్పటికిని-దానుంచుకొనును. అతనికి దానమెట్లు చేయవలయునో తెలియును. అతని కధికారి విషయమును దెలియదు. దాతృత్వాభిమానమును బ్రతిగృహీతయే వదిలించును. అతఁడే సర్వస్వమును గ్రహించి అనావృతునిఁగ నగ్నునిగను నొనర్పఁ గలఁడు. మధ్యలో వస్త్రపటమును నడ్డున్నంత వఱకు, ఆత్మ సమర్పణ మెక్కడిది. ప్రేమ వ్యవధానమును కాంక్షింపదు. ప్రేమికిని బ్రియతమునకును మధ్యనొక పుష్పమాలయొక్క అంతరాయమునైనను బ్రేమ సహింపదు. మనల నెవని చర ణములకు సమర్పించుకొనఁ దలఁచితిమో తను, మన ధనము లను సర్వస్వమును నాతని చరణములందు సమర్పించుకొన వలెను. ఆతనికడ నేకాంతముననైనను ముసుఁగులో నుండిన నది ఆత్మసమర్పణముయొక్క స్వరూపము కాదు. కాని యీ ముసుఁగును, తెఱను దొలఁగించుట సాధకుని సామర్థ్యము న కతీతమగు విషయము. అది బుద్ధిపూర్వకముగ నిరావృతము కాఁజాలదు. శ్యామసుందరుడేఁ వారి వస్త్రములను దీసివైచి, వారిని వాసనా విహీనులుగ జేయును, అప్పుడే సర్వాత్మ

సర్వ ప్రాణులు [illegible] శ్రీకృష్ణుని పతిగా నొనర్చుకొనియు సాధనము తోడను [illegible] యథార్థమగు పతిగా [illegible] యథార్థమగు సహచరి కాం [illegible] శ్రీకృష్ణుని [illegible] పతిగా నొనర్చుకొనునో వారి ముందుగా వస్త్రములను నొసర్చును. మరల మరల వారి వస్త్రములను ప్రసాదముగ వారికి నొసంగును. అప్పుడవి ఆయా వస్త్రములు కాక పీతపటధారియొక్క ప్రసాద వస్త్రములగును. అట్టి ప్రసాదమును పొంది జీవుడు కృతార్థుడగును.

సూతుడిట్లనెను:— శౌనకాది మునులారా! ఆ కన్యలు శరదృతువునందు అన్నగోపికలతోడ కూడ నందకుమారునియొక్క వేణుగానమును [illegible] మాధురీగానమును [illegible] మోహమును చెందిరి. వారు పుట్టినప్పటినుండి నిరంతరము లీలా మాధుర్యమును [illegible] వారికన్నులు తృప్తిని బొందలేదు. వేణుమాధురి వారి హృదయములందు మాదక శక్తిని ప్రసరించెను. వారు శ్రీకృష్ణ ప్రాప్తికొఱకు వ్రతానుష్ఠానము చేసిరి. హేమంత ఋతువునందు వారరుణోదయమందు స్నానము చేసిరి. అందఱును సమానవయస్కలగు బాలికలు. వారికి గల ప్రేమ వారి హృదయము లందొక విధముగ నాటుకొని యుండెను. వారికి సాంసారిక విషయములు తెలియక తెలియువు [illegible]:— 'అమ్మా! పట్టు

చీరను ధరించి పోరు. ఉన్న ఉత్తరీయముతోఁ గప్పు కొనుచు. ఉన్నవస్త్రములనే, స్నాన వస్త్రములుగా స్నానానంతర స్పర్శదోషముండదు నూలు వస్త్రములు ఒకదాని ధరించి, దానిని విడిచినచో మరల దానినే కట్టవలెనని నియమింప వీలులేదు. కాని పట్టుబట్టలు మాత్రము చిన్నబట్టలు మాత్రము ఎన్నిమార్లు కట్టి విడిచినను మరల కట్టుకొనవచ్చును. దోషము లేదు. వానిని ధరించి భోజనమును కూడ చేయ వచ్చును. వానితో శౌచమునకు కూడ పోవచ్చును. చలి కాలమునఁ గొంగళులు పట్టుచీరెలను ధరించి పోవుదురు. పైన ఉన్న ఉత్తరీయములను కప్పుకొందురు. ఇసి కాళ్ళతో శ్రీకృష్ణకీర్తన మొనర్చుకొనుచు యమునాతీరమునకుఁ జేరు కొందురు. అందరును సమాన వయస్కులే. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రాది సమస్త వర్ణముల గోపికలు గలరు, ఈ వ్రజకుమారికలలో నధికాంశము అందరును గోపికలే ఇతరులలో నామమాత్రమునకు ఒకరిద్దరు కలరు. వారందరు అను యమున ఒడ్డునఁ దమ వస్త్రములనుంచి, దిగంబరలై జలమునఁ బ్రవేశించి స్నానమొనర్చుచుండిరి. పరస్పర మొకరి భుజమును బట్టుకొని, గీతములను పాడుకొనుచు, జలక్రీడ లాడుచు జలవిహార మొనర్చి ఇట్లు చాలసేపటి వఱకిదే విధముగ నొకరిపైనొకరు నీటిని జల్లుకొనుచు నానందమునఁ దన్మయులై చలి తగులఁగానే జలమునుండి బయటకువచ్చి,

వస్త్రములను ధరించి, తేనెను భుజించి, సూర్యోదయము నకుఁ బూర్వమే తమ తమ గృహములకుఁ జేరుకొందురు.

స్త్రీలు స్నానముచేయుటకు ప్రత్యేకముగ రేవుండెడిది కావున నచ్చటికి పురుషులెవరును బోరు. ఇంత చీకటిలోఁ బెద్ద పెద్ద గోపికలును రారు. అందువలన వారు నిస్సంకో చముగఁ గ్రీడించుచుందురు. కౌమారమున బాలురలోఁ బరిస్ఫుటము కొంచెముగ శీలసంకోచముండును, సిగ్గుండును. కాని బాలికల కట్లుండదు. వారు దమ మనోగత భావము ములను దమలోఁ దాము వ్యక్తపరచుకొందురు. ఈవిధముగ వారు విధి విధానముగ వ్రతమును బూర్తి చేసికొనుటకు నెల దినములు పట్టెను. వారి వ్రతములో నొక పెద్దలోపము మాత్రము కలదు. వారరుణోదయముననే పోయి వరుణ దేవు నవమానించుచుండిరి. స్నానముచేయుటకు ముందు వరుణదేవుని స్తుతించి, యాతని యనుమతినిఁ గొనుట ముఖ్య మగు నియమము. సచేలముగ జలమునఁ బ్రవేశించి, మునిఁగి యావలకు రావలయును. తర్వాత జలమును బూజింపవల యును. యథాచారముగ సంధ్యాతర్పణమొనర్చి బయటకు రావలయును. వీరు దిసమొలలతో నీటిలోఁ బ్రవేశించిరి. ఇది వరుణదేవు నవమానించుటయే. అనుష్ఠానమునఁ జాల లోటు కలదు.

ఇది విని శౌనకుఁడు చింతితుఁడై యిట్లడిగెను:- "సూతా! విధిహీన కర్మ నిష్ఫలమగును. విధివిహీనమగు యజ్ఞము కర్తను శీఘ్రముగ నశింపఁజేయును. విధిహీనమగు వ్రతానుష్ఠానములన్నియును వ్యర్థములగును కదా! వీరి వ్రతమంతయును నిష్ఫలమైనదా?"

అంత సూతుఁడిట్లనెను:- "స్వామీ! స్త్రీ, ధన, పుత్రాది సాంసారిక వస్తుప్రాప్తికై చేయు సకామ కర్మలు విధివిహితములు కావలయును. కాని శ్రీకృష్ణ ప్రాప్తికొరకు శ్రీకృష్ణ ప్రీత్యర్థమై చేయు నిష్కామ కర్మ నెట్లాచరించినను నెన్నటికిని నిష్ఫలము కాదు, శ్రీకృష్ణుని ప్రేమ యాచనమును గావించుటయు, నాతనిఁ బతిరూపమున వరించుటకు నిశ్చయించుకొనుటయు నివి సాంసారిక కర్మలు కావు వీనిలో నేదైన విధిలోఁ బొరపాట్లు సంభవించినను శ్యామసుందరుఁడు వానిని స్వయముగఁ బూర్తి గావించును. చిన్న పిల్లలు తమ తండ్రికి పూలమాలను వేయఁబోవ వారికందదు. అప్పుడు తండ్రియే తలను వంచి మాలను వేయించుకొనును. శ్రీకృష్ణుని కొరకు చేసినది సదోషమైనను నిర్దోషమైనను, వక్రమమైనను జివరకు శ్రీకృష్ణుఁడు దానిని స్వీకరించును.

ఆ కన్యకలు స్వచ్ఛ హృదయముతో, నిజమగు లక్ష్యముతో నొకమాసము వఱకు స్నాన పూజనములను గావించిరి. శ్రీకృష్ణునకు వారి మనస్సులోని విష

యము తెలియును. అతఁడు తలఁచుకొనిన వారిసంకల్పముల నాదినముననే పూర్తి చేయఁగలఁడును. కాని దానిలో నంత సుఖముండదు. ఎంతో ప్రతీక్ష చేసి మీఁదట, ఉత్కంఠా సంతిని లభించిన దానిలో నానంద మెక్కుడుగ నుండును. పూర్వానురాగమం దెంతగాఁ దన ప్రియునియందుత్కటానురాగము కల్గునో హృదయమంత సరసముగను కోమలముగను కాఁగలదు. ప్రియుని నిరంతరము స్మరించుటచే సమస్తాశుభములు నశించి, మనస్సునందలి మలిన వాసనలను బోద్రోలును. ఆకన్యకలు రాత్రింబవళ్ళు నిద్రించినను మేల్కొన్నను లేచినను కూర్చుండినను వారికి సదా శ్రీకృష్ణస్మృతియుండును. ఇంతటి సాధనచేసిన మీఁదట శ్రీకృష్ణుడు సాధనసిద్ధలగు నా వ్రజబాలికల మీఁదఁ గృపజూప నిశ్చయించెను. ఏదినమున వ్రత సమాప్తిఁ గావించిరో ఆదినమున నతఁడో విరుగుచు [illegible] శ్యామసుందరుఁడు సేవనకు [illegible]. గోపికల మనస్సులలో మిక్కిలి యుల్లాసముగ నుండెను. నేఁటితోఁ దమ వ్రతము సమాప్తి యగుననుకొనుచుండిరి. రేపటి నుండి మరల నట్టిదే యింకొక వ్రతము ప్రారంభింపఁ దలఁచిరి. శ్యామసుందరుఁడు తమ్ము స్వీకరించువఱకు నిదే విధముగ [illegible] వ్రతము చేయుచుండఁ దలంచిరి. నిత్యనియమానుసారముగ వారు తమ వస్త్రములను నొడ్డున

నుంచి దిగంబరులై యమునలోఁ బ్రవేశించి, అత్యంతోల్లాస ముతో నవ్వుచుఁ బాడుచు నాడుచుఁ గ్రీడలొనర్ప సాగిరి.

శ్రీకృష్ణుఁడు మెదలకుండపోయి, వారి వస్త్రముల నన్నిటిని దొంగిలించి ఒక కదంబ వృక్షముపై నెక్కెను. గోపికలానందములో మునిఁగియుండిరి. వారు వ్రతసమాప్తి యైనదను నుల్లాసమున నేఁ డొకరిపై నొకరు నీటినిఁ జల్లుకొనుచుండిరి. నానావిధముల కిలకిలారవము లొనర్చుచుండిరి శ్రీకృష్ణుఁ డెప్పుడు వారి వస్త్రములను హరించుకొని పోయెనో వారికి తెలియనే తెలియదు. భగవానుఁడా పెద్ద కదంబ వృక్షముపైఁ గొమ్మలయందా చీరలను వ్రేలాడ వైచెను. వివిధ రంగులు కలిగిన నా చీరలా వృక్షమున నందముగఁ గనఁబడుచుండెను

గోపబాలులందరు గ్రిందనిలుచుండి నవ్వ నారంభించిరి. శ్రీకృష్ణునకు వేలకొలఁది సఖులు కలరు. కాని వారిలో బండ్రెండుగురు ముఖ్యులు, వారు శ్రీదాముఁడు, సుదాముఁడు వసుదాముఁడు, సుబలుఁడు, సుపార్శ్వుఁడు, శుభాంగుఁడు, సుందరుఁడు, చంద్రభానుఁడు, వీరభానుఁడు, సూర్యభానుఁడు వసుభానుఁడు, రత్నభానుఁడు. వీరివద్ద భగవానునకు దాపరికము లేదు వీరందఱును ఛాయలవలె శ్యామసుందరుని వెంట నుందురు.

క్రిందఁ నిలుచుండి శ్రీదాముఁ డిట్లనును:- 'ఆహా ! ఈ బృందావనశోభ యెంతటి అనుపమానముగ నున్నది ! ఇచ్చట నొక నాటికంటె నొకటి విచిత్ర ఘటనములు ఘటించినవి '

అంత వసుదాముఁ డిట్లనెను - 'నీవిచ్చట నేమి విచిత్ర ఘటనమును గాంచితివి ?'

శ్రీదాముఁ డిట్లనెను - 'ఓయీ ! నీవు ప్రత్యక్షముగ జూచుట లేదా ? కదంబమున ఫల పుష్పములు సర్వత్ర ఉండును; కాని యిచ్చటఁ గదంబమున వస్త్రములు ఫలించినవి కొమ్మ కొమ్మకును, ఆసు యూపనకను బట్టు చీరెలు ఫలించినవి. ఇప్పుడిఁక సాలెవారికడకుఁ బోవలసిన పని లేదు. కాని యీ కదంబమంతయును స్త్రీ పక్షపాతమును వహించినది. దీనిమీఁద వ్రేలాడు వస్త్రములన్నియును స్త్రీలకు సంబంధించినవే. ఇట్లే పురుషులకును వ్రేలాడనైనచో నానందముగ నుండును. నేను రోజునకొక ధోవతిని గట్టుకొందును.'

అంతఁ జంద్రభానుఁ డిట్లనును:- 'అరేరే ! నీవు పిచ్చివాఁడవు కలెనున్నావే. ఎచ్చటనైనను గదంబముపై వస్త్రములు ఫలించునా ! ఎవఁడైన జాఁకలి వాఁడు బట్టలనుదికి ఆఱవైచి యుండవచ్చును. చూడుఁడు, దీనిపై నొకనల్లని చా[illegible] కూర్చుండి యున్నాఁడు.'

ఇది విని యాదవులు జప్పట్లు గొట్టి నవ్వ నారంభించిరి:- 'చాఁకలిరో చాఁకలి శ్రీకృష్ణుఁడును బొట్ట చెక్కలగు నట్లు నవ్వనారంభించెను. అంత వేణువు నూదెను. గోప బాలుర నవ్వులను, మధుర మురళీధ్వనిని వినఁగానే గోపికల ధ్యానమిటుల నాకర్షింపఁబడెను. వారు కదంబముపైఁ దమ వస్త్రములుంటను గాంచిరి. తీరమున దృష్టిని సారించిరి. వారెచ్చట వస్త్రముల నుంచి పోయిరో అచ్చట నొక్క వస్త్రమైనను లేదు. కదంబము మీఁద మందహాస మొనర్చుచు మాధవుఁడు మధురస్వరమున మురళిని వాయించు చుండెను. గోపబాలురు నవ్వుచుండిరి ఇప్పుడు వారందరును రహస్యమును కనుఁగొనిరి. శ్యామసుందరుఁడు మన యొకల వినోదమును గావించుచున్నాఁడు. మనలను మోసగించి నాఁడు, శ్యామసుందరుఁడు మన మనోగతి భావములను దెలిసికొననా యేమి! అతఁడు మనల నంతగాఁ బ్రేమించుచున్నాఁడు బ్రేమింపక యెవఁడైన నిట్టి మధుర క్రీడల నొనర్చునా?' ఈ భావము రాఁగానే వారందఱును నూరాం చమయ్యెను. కాని యీతఁడు గొప్ప పరిహాస మొనర్చి నాఁడు, మనలను వివస్త్రలగాఁ జేసినాఁడే.

లోపల వారి కానందము పొంగుచుండెను, కాని పైకి బ్రేమకోపమును బ్రకటించుచు వారిట్లనిరి:-'శ్యామసుందరా! ఈ పని బాగుండలేదు ఇట్టి హాసపరిహాసము శోభింపదు.

మా వస్త్రములు ఎచ్చట నుండి తెచ్చితివో అచ్చటనే ఉంచుము.'

శ్రీకృష్ణుఁడు నవ్వుచు నిట్లనెను - మీకు వెట్టిచాకిరి చేయుటకు నేను మీ నౌకరుడను గాను. మీకు వస్త్రములు కావలసినచో నీవు చెట్టెక్కి తీసికొని పొండు.

గోపికలిట్లనిరి:- 'నౌకరుడవు కాకున్నఁ దొంగవు మాత్రము అగుదువు. మేము లేనిసమయమునందు మా వస్త్రములను దొంగిలించితివి, ఇది న్యాయమేనా?

శ్రీకృష్ణుఁడిట్లనెను:- 'విధి విపరీతముగా నుండును. ఎంతటివారినైనను సమయము వచ్చినపుడు విధి విపరీతముచే నపకారములచే పడుచుండును. ఒకవేళ నేను దొంగిలించకపోయినచో మొసళ్ళు పాడిపోయియుండును; ఇచ్చటఁ కూర్చుండి వేణువు చేల నూదుదును? మీరు వస్త్రములు విడిచి చెట్టుపై పెట్టితిరి. ఇంతటి సుందర వస్త్రములు పాడుపోవునని నేను విడిలించి బాగుగాఁ కొమ్మల పైన ఆరవేయుచుంటిని. అట్టి మొదల నాకు ధన్యవాదము తెలుపుటకు బదులుగా దొంగవని పలుకుచున్నారా!'

గోపికలిట్లనిరి:- 'నీకీ ధూర్తత ఉండినచో బాగుండును. మా వస్త్రములు ఎచ్చటినుండి తెచ్చితివో అచ్చటనే ఉంచుము.'

శ్రీకృష్ణుఁ డిట్లనెను – 'నేను దైవికమగు పద్ధతిని
[illegible] నా [illegible] వచ్చుట [illegible] నా యిష్టము లేదు.
అందుచేత మీరు ప్రత్యక్షముగా నాయొద్దకు [illegible].
మీరు [illegible] నాదగ్గరకు వచ్చి
మీ మీ వస్త్రములను గొనిపొండు.'

గోపిక చెప్పినది – 'శ్యామసుందరా! మాకు మీ
పరిహాసము [illegible]
[illegible] చాల
పరిహాసమైనది. ఇకనైనా మా వస్త్రములు [illegible]'

శ్రీకృష్ణ భగవానుఁడు గంభీరుఁడై యిట్లనెను:–
'ఏమి పరిహాసమున్నది? నాకు పరిహాసములాడుట తెలియనే
తెలియదు. నేను పరిహాసమాడుట లేదు. మీతో సత్యమునే
పలుకుచున్నాను. మీరు బాలకృష్ణుని సేవించుకొనుఁడు. చలి
కాలము. ఎక్కువ సేపు నీటిలో నుండుట ఉచితము కాదు
మీరందరును వణకుచున్నారు. అందరును వణకుచే
పండ్లను కొట్టుకొనుచున్నారు. వచ్చి మీ మీ వస్త్రములను దీసి
కొనిపొండు.

కోపముగ గోపికలిట్లనిరి:– 'గొప్ప సత్యవంతుఁడవై
వెలసినావు. నీ సిగ్గుబుద్ధులేమి తెలియును! ఇప్పుడిక మా
కెక్కువగా కోపము తెప్పింపవలదు. మొదలక మా వస్త్ర
ములను మాకొసంగుము.'

శ్రీకృష్ణుఁ డిట్లనెను:- 'వ్రజబాలికలారా! మీకు నా
మాటయం దే విశ్వాసము లేకున్నచో నా యీ సఖుల నడు
గుఁడు, నేనన్నదైన నెన్నఁడాడి యెరుఁగను, బొంకి పాటున నైనను
నబద్ధమాడి యెఱుఁగను! నేనిది వఱకెన్నఁడును నబద్ధమాడ
లేదు; ఇప్పుడును నబద్ధమాడుటలేదు. మీరొక్కరొక్కరుగ
వచ్చి, మీ మీ వస్త్రములను దీసికొని పొండు. ఒక్కొ
క్కరుగ వచ్చుట మీ కింతగా నను కూలింపకుండిన నంద
రును గలిసివచ్చి వస్త్రములను గొని పొండు. నేనిచ్చుటఁ
గూర్చుండియే వస్త్రముల నిచ్చెదను; కాని జలమునుండి
వచ్చి నాకడకు రావలసి యుండును.'

సూతుఁడిట్లనెను:- 'మునులారా! శ్రీకృష్ణుఁడు పరి
హాసముగ ననుట లేదు. తన మాటమీఁదనే నిలువఁబడి
యున్నాఁడని గోపికలు గ్రహించిరి. అతఁడు దృఢముగ
నున్నాఁడు కావున నితఁడు మాటను వినఁడని గ్రహించిరి,
మఱియు నిశ్చలముగ నుండఁ జూడఁ దలంచుచున్నాఁడు
'మన మిక స్త్రీలమై పురుషుని కడకు అనావృతముగ నెట్లు
పోఁగలము? అయ్యో! ఈలవి ముందుకు వస్త్రము లేక
పోవలసి వచ్చెనే!' అను నీ ఆలోచనము రాఁగానే వారి
శరీరములు పులకరించెను, శరీరమునకు సిగ్గు బిడియములు
తొలఁగసాగెను. ఈనాఁటి దివ్యస్మరణము చేతనే అతఁడు
ప్రేమలో నిమగ్నుఁడయ్యెను. వారు లజ్జావశమున నొకరి

నొకరు రహస్యమయ దృష్టితోఁ జూచుకొనుచు ముసిముసి నవ్వులు నవ్వసాగిరి. కాని జలమునుండి నగ్నలై బయటకు వెడలుటకు సాహసము కలుగ లేదు. భగవానుఁడు కోపమును జెందలేదు. గంభీరుఁడై పలుకుట లేదు. నవ్వుచు నవ్వుచు, నరసత్వముగ మురిఁగి, ప్రేమ పూర్వకముగ సుందరహాస మొనర్చుచుఁ గ్రపాక బాహుమును బఱపుచుఁ బలుకుచుండెను. దీనివలన వారందఱి హృదయము నాతనివై పునకింక నధిక ముగ నాకర్షింపఁబడెను. రెండువైపులనుండియును ప్రేమా కర్షణము కలిగినపుడు' దానితో నొకయద్భుత వివశత్వము అనుభవమునకు వచ్చును. చలికాలము. వారు గొంతులో తున నీటిలో నిలిచియుండిరి. ఒొమ్మును నీటినుండి బయటకుఁ దీయఁ జాలకుండిరి. కేవలము వారి కేశపాశములును, కమల ముల వలె వికసించిన వారి ముఖములును గనఁబడుచుండెను. అది తామరపైన నల్లని చామరమున్నట్లుండెను. వారు వణఁకుచు శ్రీకృష్ణునితో మరిలనేమో పలుకుట కుద్యుక్తులై యుండిరి,

—//—

వ్రజ బాలికల వ్రత సాఫల్యము

౯౩౯

శ్లో॥ దృఢం ప్రలబ్ధా స్త్రపయా చ హాపితాః
ప్రస్తోభితాః క్రీడనవచ్చ కారితాః ।
వస్త్రాణి చైవాపహృతాన్యథాప్యముమ్
తా నాభ్యసూయన్ప్రియ సంగనిర్వృతాః ॥

శ్రీభాగ. ౧౦. స్కం. ౧౪ అ. ౧౯ శ్లో.

ఆ. చీరలపహరించి సిగ్గులు విడిపించి
పరిహసించియైనఁ బరఁగమనకు
ఘనుఁడు నోముకోలుఁత గాకుండ మ్రొక్కించె
ననుచు హరినుతించి రబలలెల్ల ॥

— శ్రీమదాంధ్రభాగవతము

భగవత్ప్రాప్తికి లజ్జా, సంకోచ, భయములే అంతరాయములు. జీవునకు లోకలజ్జయును, సాంసారిక సంకోచమున్నంతవఱకును, ఎవ్వాఁడనుకొందురో యను చింత మనస్సులో భగవత్ప్రాప్తి విషయమున నున్నంతవఱకు వానికి భగవత్ప్రాప్తి కలుగదు. కొంచెము శేషముంచుకొని భగవచ్ఛరణాగతి నొనర్చినచో వానిని భగవంతుఁడు పూర్ణరీతిగ ననుగ్రహింపఁడు. ఎవని మనస్సులో నించుకను గొంచెమును

డా(పరికముండకో అచ్చట భగవాను(డెట్లుండ(గల(డు? నిర్వ్యళీక భావముతో సర్వాత్మనా శ్యాముసుందరుని శరణు వేడినచో, తన స్వత్వమును సంపూర్ణముగ భగవంతునకు నప్పగించినచో నాతని కోరికను భగవంతు(డు తప్పక పూర్ణము గావించును. వారికభీష్టమగు వరము నాత(డొసం గును. తనవాని(గా(జేసికొనును. తనయొక్క మధురాతి మధుర లీలలలో నాతని(జేర్చుకొనును.

సూతు(డిట్లనెను :- మునులారా! శ్రీకృష్ణలీలా ప్రసంగమున నేను మాటిమాటికి నొకవిషయమును జెప్పు చుంటిని. మీరిది పునరుక్తిదోషముగ భావింపరాదు. శ్రీకృష్ణలీలలు గోపికాసంగమున నత్యంతరసములు. వీనిలో ప్రాకృత కామగంధమును జేరనీయరాదు. అందువలన నేను మాటిమాటికిని(జెప్పి హెచ్చరికను జేయవలసి వచ్చు చున్నది. పైకి చూచిన నీప్రసంగము సాధారణ స్త్రీ పురుషుల ప్రేమ ప్రసంగముగ గోచరించుచుండును, కాని యివి భగవానుని యొక్క ప్రకృతికి(బరమైన దివ్య చిన్మయ లీలలు. ఇవి ఆత్మకును వృత్తులకును జరుగు క్రీడలు. ఆత్మ స్వరూపు(డగు శ్రీకృష్ణు(డు తనలో(దాను క్రీడించినపుడది ఆత్మక్రీడయని పిలువ(బడును. ఎప్పుడాత(డు తనకభిన్న స్వరూపమందు రమించునో దాని నాత్మరతి యం దురు. సాధకు(డాతని(దనయందు సంస్పర్శను బొందినచో

నాశనమునకై శాప్తుః కలుగును. కావున యిది అనన్య సాధనా స్వీకృతిని గోపిక అతి రసమగు లీల.

శ్రీకృష్ణుడు వారి సర్వస్వము నపహరించి కదంబ ముపైకి పోయి వానికి వస్త్రములుంచెను. గోపికలు నీటిలోనుండి ఆనందమునలో మునిగి యుండిరి. వారి రోమ రోమమునుండి ప్రణయమును ప్రకటించు చుండెను. కాని లజ్జా వశమున వారు జలమునుండి బయటకు రాజాలకుండుట లేదు. శ్రీకృష్ణుడు వారి మోహము యీ లజ్జను కూడ నాశనమొనర్చుటకై పట్టుదలతో నుండెను. వారి మధ్యలో వ్యవధానము గోనుట లేదు గోపకన్యకల మాటలు రాలేదు. సంతోషముగ నుండిరి, కోపించుట లేదు, ప్రేమలో మునిగి యుండిరి. వారు వినమ్రులై యిట్లనిరి:— 'ప్రాణవల్లభా ఇట్టి యన్యాయము నొనర్పకుము. నీవు మమ్ములను దిగంబరలగ నొనర్చిన నీకేమి లభింపగలదు. ఈ విషయము నీకు శోభించుట లేదు. నీవెంతో గొప్పవాడగు వ్రజరాజగు నందుని ప్రియపుత్రుడవు ఇంతే కాదు సర్వత్ర నీ గుణముల ఖ్యాతికలదు. అందఱును నిన్ను గూర్చి పెద్దగ శ్లాఘించెదరు. నీకు దయ కలుగుట లేదే! మేమిట్లు చలిచే గడగడ వణకుచుంటిమో చూడుము.'

శ్రీకృష్ణుడిట్లనెను:— 'మీ అంతట మీరే వణకుచున్నారు. నేను ఏ స్త్రీయు లేయుండిన మీరేమైన నన

వచ్చెదను. నేను మీకిచ్చుటకు సిద్ధముగ నున్నాను. మీరు నాకడకు వచ్చుటకే అంగీకరించుటలేదే ఎప్పటనైనను దప్పిక గొనినవాడు బావికడకు వచ్చునుగాని బావి దప్పిగొన్నవానికడకు వచ్చి నీరును ద్రావుమని అడుగబోదు'

ఆ కన్యకలలో నాలుగు వర్ణములవారును గలరు. శూద్రులెవరైనను పరోపకారము నొనరించినచో సేవ ద్వారా - వినయము ద్వారా - దాసవృత్తి మొదలగు వర్ణ ధర్మములు గలుగుదురు. ఆ సమయమున శూద్ర కన్యకలు శ్రీకృష్ణునితో వస్త్రప్రాప్తి గోరి ప్రార్థించిరి 'శ్యామసుందరా! మేమందఱమును నీకు దాసీలము, మమ్ములను కృప జూపుము మా వస్త్రములను మాకొసంగుము ఎక్కువగ నేడ్పింపకుము.'

ఇది విని శ్యామసుందరుఁడేమియును మాటలాడలేదు. ఆతఁడు నిషేధాత్మకముగ శిరస్సు నూగించెను. అప్పుడు వారిలోఁగల వైశ్యకన్యకలు ప్రార్థించిరి. వర్ణాశ్రమాచార ప్రజలలో వైశ్యులుసర్వశ్రేష్ఠులుగ నెన్నఁబడిరి. అందువలననే వీరికి శ్రేష్ఠులనియు శెట్టియని సంజ్ఞ కలదు. వర్ణాశ్రమ ధర్మమందు క్షత్రియులు జన్మచే పాలక జాతిగ నెన్నఁబడిరి. పూజ్యులగుటచే బ్రాహ్మణులు ప్రజలలోనికి లెక్కకురారైరి. ఇప్పుడు ప్రజలని పిలువఁబడువారు వైశ్య శూద్రులేయైరి.

...లో శ్రేష్ఠ ... స్వామి వీరికి ముఖ్యమైన వృత్తి వ్యాపా ... ము వ్యాపారము కోసము చేసెదరు. కావున వ్యాపారి క్రోధము ... దనపనిని నెఱ వేర్చుకొనుటయందో, వాని మొదలఁబెట్టి అనుకూలముగ ... మాటలను చెప్పి వాని వలనఁ ... నెఱవేర్చుకొనవలయును. అందువలననే ఒక ... 'చేసిన చెల్లు మీరు కారు, చెల్లమునకు ... వైశ్యజాతి ... మానవస్త్రము ... చెప్పిన ... చేయఁగలము.'

శ్రీకృష్ణుఁడు ... నవ్వెను. ఆతఁడేమియును బలుక లేదు. ... నవ్వునకు అర్థమేమనఁగా మీరు నామాటలను ... మీరు ... బ్రదుకు ... కారు?'

ఆ కన్యకలలోని క్షత్రియ కన్యకలకు కన్ను లెఱ్ఱ నయ్యెను. క్షత్రియులయొక్క స్వభావమేమనఁగా వారు ... సహింపలేరు. అందు ... నివ్వు ... స్త్రీలు ... అచ్చట ... మేమిప్పుడింక ... పూర్వకముగఁ జెప్పుము

న్నాము. నీవు సరిగా వినవా మేము పోయి మా నాయన గారితోఁ జెప్పెదము. ఆతఁడు వినకుండెనా, అతఁడేమని కఠినుఁడై యుండెనో ఆ కంసుని కడకుఁబోయి చెప్పెదము. అప్పుడు నీ గర్వమంతయు నణఁగును.

నవ్వి శ్యామసుందరుఁ డిట్లనెను:- 'ఈ జలములోనికి మిమ్ముల నగులకు మా బాబును రాఁడు కంసుఁడును రాఁడు వెడల వలసి వచ్చిన మీరే వారి కడకు వెడల వలయును. అంతదూరము పోవుటచే లాభ మేమున్నది! నేను మీకు వస్త్రముల నీయఁజాలలేదు. మీరు నాకత్యంత సమీపమునకు రానంత వఱకు మీకు ప్రసాద వస్త్రములు ప్రాప్తింపవు.'

అందులో నుండిన బ్రాహ్మణ కన్యకలు ధర్మభయమును జూపించుచు నిట్లనిరి. బ్రాహ్మణు లెవరితో నైన నేదైనఁ జెప్పఁదలఁచినచో ధర్మభయమును జూపించెదరు. ఎవఁడైన నన్యాయమును జేయుచుండినచో వారికి ధర్మము నెదుట నొట్టుపెట్టి అన్యాయమునకుఁ బోకుండఁజేయుదురు. వారి జీవనము ధర్మము వలననే. కావున వారిట్లనిరి:- 'నందనందనా! నీకు ధర్మమర్మములు తెలియును. నీ వధర్మమొనర్చుచున్నావు. నగ్న స్త్రీని జూడరాదు. కావున నీవు ధర్మమర్యాదను ఛిన్న భిన్న మొనర్పకుము. మా వస్త్రములను

[illegible] మేము నీకు కింకరీల [illegible] ప్రార్థించుటకే మేమిది యంతయును చేసితిమి.'

అంత నందనందనుఁ డిట్లనెను:- 'సరే, మీరు నా [illegible] నా యాజ్ఞలను మన్నింపఁ [illegible] మీరు నా సమీపమునకువచ్చి మీ మీ వస్త్రములను కైకొని పొందుడని నేనాజ్ఞాపించుచున్నాను.

కుమారిక లిప్పుడేమి చేయఁగలరు. ఇచ్చటఁ జలి వలన వారి శరీరములు గడగడ వణఁకు చున్నవి. అచ్చట సూర్యభగవానుఁడు తన ప్రియురాలగు ప్రాతఃకాలీనసంధ్యా దేవియొక్క యెర్రని చెఱఁగు చాటునుండి బయలు వెడలుట కాపేక్షించుచుండెను. కన్యక లిట్లనుకొనిరి:- 'ఆలస్య మొనర్చినచో నంతయును జెడి బెల్లము కాఁగలదు ఇప్పుడు శ్రీకృష్ణు మాటలను వినవలసిందేనుకొని, వారు లజ్జించుచుఁ జేతులచేఁ దమ గుహ్యావయవములను గప్పుకొనుచు జలమునుండి బయటకువచ్చి కదంబము క్రింద నిలుచుండి యిట్లనిరి:- 'శ్యామసుందరా! ఇప్పటికి చాలసేపైనది. ఇఁక మా వస్త్రములను మాకొసంగుము. మేము మీ యాజ్ఞను పాలించితిమి,'

దగ్గఱగా నిలుచుండిన సఖులతో శ్రీకృష్ణుండిట్లనెను:- 'ఓసఖీ! మీరు పెట్టిన నైవేద్యమును దీసికొనిపోయి ఏకాంతమున బాగుగాఁ దినుఁడు.'

గోపకులిట్లనిరి:- 'సరేనయ్యా! మేము పోవుచున్నాములే. నీవు నీరహాన్యాలలో నీవుండుము.' అటుపలికి గోపకులందఱును దూరముగఁబోయిరి.

భగవానుఁడు వారిశుద్ధ భావమునుగాంచి అత్యంతానందమును జెంది, వృక్షశాఖలనుండి అనేక వస్త్రములను దీసి తన భుజముపైను మోసెను.

బాలిక లిట్లనిరి:- 'శ్యామసుందరా! నీవెట్టి యున్మాదము నొనర్చుచున్నావు. ఆడవాండ్రు ధరించిన వస్త్రముల నీవు శిరమునఁ బెట్టుకొనుచున్నావు'

భగవానుఁ డిట్లనెను:- 'నా వారెవరున్నారో నేను స్త్రీ పురుష భేదమును జూడను. ఇవి వస్త్రములు. నేను వారి పాదధూళిని నాకన్నులకు గాటుగగాఁ బెట్టు కొందును.

గోపబాలికలు ప్రేమార్ద్రములును, నత్యంత మధురములునగు వచనములవిని యుబ్బిపోయిరి. వారు గద్గదకంఠముతో నిట్లనిరి:- 'ప్రాణవల్లభా! ఇకను మమ్ము లజ్జితల నొనర్పకుము. మా వస్త్రములను మా కొసంగుము.'

భగవానుఁడు మందహాస మొనర్చుచు నిట్లనెను:- 'ఇచ్చుట కిచ్చెదను. కాని ఒక త్రుటికలదు.' 'అదేమి' టని గోపబాలికలనిరి.

భగవానుఁ డిట్లనెను:- 'అదేమనఁగా, మీరన్నిటి కంటె గొప్ప యపరాధ మొనర్చితిరి, మీ రిన్నాళ్లనుండి నుండి చేసిన వ్రతము పాడైపోయినది. జలములో వరుణుఁ డుండును. కావున నగ్నలై స్నానమొనర్చుట తగదు. నగ్నలై స్నానమొనర్ప కూడదనుట ఒకటిఁ మీరు నెలరోజు లనుష్ఠానములో నుండిరి. వ్రతమొనర్చు చుంటిరి. మీరు నెలరోజులు దిగంబరలై స్నానమొనర్చితిరి. దీనివలన వరుణునకు గొప్పయపరాధము జరిగినది. దానికి మీరేమి యును ప్రాయశ్చిత్త మొనర్చుకొనలేదు.'

ఇది విని కన్యకలు భయపడిరి. వారందఱును ధర్మ భీరులు. వారి కీవిషయము గుర్తులేదు. వారు చింతితలై యిట్లనిరి:- 'ప్రాణవల్లభా! ఈ యపరాధము మావలన జరిగినది; కాని మేము తెలిసి తెలిసి యీ యపరాధము నొనర్పలేదు అజ్ఞానమున, నీ యపరాధము జరిగినది. దీని కేమి ప్రాయశ్చిత్త మొనర్చుకొనవలయునో? నీవు సర్వజ్ఞుఁడవు. మాకు దీనికిఁ బ్రాయశ్చిత్తమును జెప్పుఁడు.'

భగవానుఁ డిట్లనెను:- 'పాపము రెండు విధముల సంభవించును. ఒకటి శుష్కము. రెండవది ఆర్ద్రము.

తెలిసి తెలిసి పాఠముగ వాసనాప్రాప్తికొఱకు చేయుపాప ములు అప్రాప్తపాపములు. వానిలోను చిన్న పెద్ద భేదము కలదు. పెద్దపాపములకు కరిగిన సీసమును ద్రావిచచ్చుట యును, పర్వతమునుండి పడుటయును, అగ్నిలో దుమికియును, ఉపవాసము లొనర్చి ప్రాణములను విడుచుట ప్రాయశ్చి త్తము వానికంటె తక్కువ పాపములకు కృచ్ఛ్రచాంద్రాయ ణములు, జపతపానుష్ఠానములును జెప్పఁబడినవి. అజ్ఞానము చేఁ దెలియక చేసినపాపములు శుష్కపాపములు. వానికిఁ ప్రాయశ్చిత్తమును దక్కువయే. చూడరాని వస్తువును జూచుటచేతను, తాకరాని వస్తువులను దాఁకిన సచేలస్నాన మొనర్చుటయును, సూర్యునిఁగాంచి ప్రణామమొనర్చుట ప్రాయశ్చిత్తములు. ముఖ్యప్రాయశ్చిత్తము పశ్చాత్తాపము పాపముచేసి పశ్చాత్తాపమును జెందకుండినచో సర్వప్రాయ శ్చిత్తములును వ్యర్థములే. పాపముచేసిన తరువాత మన స్సులో నెవఁడు పశ్చాత్తాప (పశ్చాత్ సంతాప)మును జెందునో దానిని బశ్చాత్తాపమందురు పాపముచేయు స్వభావము కలిగి, పురుషుఁడు కాముకుఁడై, స్త్రీస్వైరిణీ వ్యభిచారిణియునై యిట్లు నిత్యమును పాపమొనర్చుచుండి నచోఁ బశ్చాత్తాపము కలుగదు. వారికి ప్రాయశ్చిత్తము యమధర్మరాజు చేయును. నరకకుండములలో వండి వండి చిరకాలము వారికి యమయాతనల నొసంగును. ఘోరపాటున

ఈ—క శేషిc పాపము గాc బ్రాహ్మణశ్రేష్ఠ రూపమున నీతు భక్తి భావముతో సూర్యదేవునకు నమస్కార మొనర్చుcడు.

శ్లో॥ నమో నమస్తే బ్రహ్మన్ భాస్వతే విష్ణుతేజసే
జగత్సవిత్రే శుచయే నమస్తే కర్మసాక్షిణే ॥

ఈ మంత్రమును జపించి ఆతనిc బవిత్రత కొఱకు ప్రార్థింపుcడు.

కుమారికలు శ్రద్ధాభక్తులతోc సూర్యునకు దిరిగి శిరస్సుతో వంగి ప్రణామ మొనర్చిరి. నవ్వుచు భగవానుcడిట్లనెను:— "ఇంకను లోపమున్నది"

'ఇంకేమి లోపమున్నది' అని వారందఱు దీనముగc బలికిరి

భగవానుcడిట్లనెను.— 'ఒకచేతి నొకచోటc బెట్టుకొని వేఱొక చేతితోc బ్రణామ మొనర్చు ప్రణామ విధికాదు భారతీయ సంస్కృతిలోc బెద్దలకుc బ్రణామ మొనర్చునపుడు రెండు చేతులతో నంజలిని బంధించి, ఆ యంజలిని శిరస్సునc బెట్టుకొని, తన నామ గోత్రములను జెప్పుకొని, ఆతని చరణములమీcద శిరస్సునుంచి అభివాదన మొనర్పవలయును. మీ ప్రణామము పూర్తికాలేదు.'

ఇది వినంగానే వారికి జ్ఞానము కలిగెను. వారిట్లనుకొనిరి.— 'మనమీతనిc బతిరూపమున వరించుటకు వ్రతము బూనితిమి, ఈతcడు మనల ననుగ్రహింపc దలcచినపుడీక

మనకు లజ్జ యెందులకు? 'అంటుకొనిన దింక సిగ్గు కలదు? వారి హృదయములలోని అంధకారము తొలఁగెను. వారు సమస్తమును శ్యామసుందరున కర్పించిరి. వారిట్లనుకొనిరి:- 'మనము మన సర్వస్వమును నీతని కర్పించినపుడు సుఖములకై జూచి, వేఱొక యుంగమును దాచుకొనుటయును నీ భేదభావమును మనలోనికి రానీయఁగూడదు. మనము నగ్నలమైనపుడు మనకు మనకు సిగ్గు లేదుకదా! ఈతఁడు మన యాత్మకు స్వామి.' ఈ యాలోచనము రాగానే వారి సంకోచము తొలఁగెను, భగవానుని వాక్యములందు శ్రద్ధా భక్తిపూర్వకముగ విశ్వాసము కలిగెను. వస్త్రహీనలమై స్నానమొనర్చుటచే వారి వ్రతము ఖండితమైనదని వారు తెలిసికొనిరి. వ్రతభంగమైనచో వారి మనోరథము నెఱవేరుట అసాధ్యమగును అందువలన వ్రతము నిర్విఘ్నముగఁ బూర్తి యగుటకై వారు సమస్త కర్మసాక్షియగు నందనందనునకుఁ ప్రణామ మొనర్చిన తరువాత అతని ఆజ్ఞచే సూర్యునకుఁ ప్రణామమును గావించిరి.

వీరి మనస్సులలో నేవిధమగు భేదభావమును లేదనియు, వీరు నాకై లజ్జను వదలి సర్వస్వమును జేయుటకు సిద్ధమైనారని తెలిసికొని, భగవానుఁడు వారికి ప్రేమపూర్వకముగ వస్త్రముల నొసంగెను. వస్త్రములను ధరించి వారు

లజ్జావనతాశిరస్కలై అంజలిని బంధించుకొని శ్యామసుంద
రుని సమ్ముఖమున నిలువఁబడిరి.

సూతుఁడిట్లనెను:- "మునులారా! మీరీ గోపకన్య
కల ప్రేమను గాంచుఁడు. వీరిడుత్కట సాధనవైపున కొక్క
సారి దృష్టి పాతమును గావింపుఁడు. ప్రపంచములో నెవ
రైనఁ బ్రేమించిన, నా ప్రేమి తన కనుకూల వ్యవహార
మొనర్పకుండిన నా ప్రేమ ద్వేషరూపమునఁ బరిణమించును.
ఇది ప్రేమ కాదు, స్వార్థము, వాసనా పూర్తికై లాలసయే.
శ్రీకృష్ణుఁడు వారి యెడల నెంతో ఛలకపట మొనర్చెను.
వారి నానందింపఁ జేయలేదు. మొదలక వారి వస్త్రములను
దొంగిలించెను. వారితో నెంతో సేపు పరిహాసములాడెను.
స్త్రీలు సాధారణముగ నే లజ్జను వీడలేరో ఆ లజ్జను వదలిం
చెను. నగ్నావస్థలో వారిఁ జలమునుండి బయటకు రప్పించెను.
నటకుఁడు కొయ్యబొమ్మల నెట్లాడించునో వారి నట్లాడించెను,
ఇది చేయుము, అది చేయుము, అట్లు ప్రణామ మొనర్పుము,
పాపము వారన్నియును జేయుచుండిరి. ఈ పనులకు వారు
రోషమును జెందుట అట్లుంచి, ప్రతి విషయములోను వారి
హృదయము ప్రేమచేఁ బరిపూర్ణమగుచుండెను. వారు
ప్రియతముని ప్రతి చేష్టయును దివ్యరసముగ భావించిరి.
వారి హృదయకమల దళములు వికసించెను. ప్రేమ మగ్నలై
శ్యామసుందరుని ప్రతి చేష్టను వారు సర్వసమర్పణ

మొనర్చుచుండిరి. ఇట్టి ప్రేమ యొక్క అలౌకికోదాహరణ మెచ్చుటను లభింపదు. వారు నిత్య సిద్ధులు. అట్టివారు కాకున్న నిట్టి ప్రగాఢ ప్రేమ నెవరు నెఱపఁగలరు?

—//—

వ్రజ బాలికలకు వర ప్రాప్తి

శ్లో॥ యాతాబలా వ్రజం సిద్ధా మయేమా రంస్యథక్షపాః।
యాదుద్దిశ్య వ్రతమిదం చేరురార్యార్చనం సతీః ॥

శ్రీ భాగ. ౧౦ స్కం. ౨౨ అ. ౨౭ శ్లో.

సీ॥ లక్షణవతులార లజ్జించి చెప్పరు, గాని
మీ మర్మముల్ గానఁబడియె
ననుఁగొల్వఁ జింతించినారు నాచేతను,
సత్యంబు మీనోము సఫలమగునుఁ
గామితార్థంబుల కలిమి చెప్పఁగ నేల,
ననుఁగొల్వ ముక్తికి నడువ వచ్చు
గడమ కూడఁగ నంబికాదేవి నోమనంగ,
నటమీఁద రాత్రులయందు మీకు

[illegible] తెల్ల [illegible]
[illegible] బుజములు,
[illegible] మందకొడకు ॥

శ్రీమదాంధ్ర భాగవతము.

ఒక కథ కలదు. ఇద్దరు తపస్వులు తపస్సును జేయు [illegible] ఒకడు [illegible]మైనవాడు, రెండవవాడు పక్వమైన వాడు. [illegible] తపస్వి తపస్సును బెల్లపు లడ్డుగా భావించి [illegible]. [illegible] తపస్సుచేసిన భగవానుడు [illegible] అతడనుకొనెను అప్పుడు సుఖసామగ్రిని గూర్చి [illegible] పవచ్చును భోగము లనుభవింపవచ్చు [illegible] అందువలన బాగుగాఁగనఁబడుచుండు నొక రావిచెట్టుక్రింద [illegible] కూర్చుండెను. నిజమైన సాధువగు [illegible] దైవము [illegible] వంతుని బొందుటయే. అతని [illegible] శక్తి కలుగవలయునని ఉత్కంఠేచ్ఛ [illegible] సుఖ[illegible] వదలి ఒక చింత చెట్టు క్రింద [illegible] స్సును జేయుచుండిరి. చింతచెట్టు క్రింద కూర్చుండి [illegible] దపస్సు నారంభించెను. [illegible] రావిచెట్టు క్రిందఁ గూర్చుండిన వాఁడు తపస్సు [illegible]రంభించెను. కొంతకాలమైన తరువాత

వీణాగాన మొనర్చుచు హరిగుణ గానముచేయుచు నారదుఁ డావైపునకు వచ్చెను. నిజమైన సాధకుఁడు లేచి ప్రణామమును గావించి యిట్లు వినతు లొనర్చెను:- 'స్వామీ ! మీరు భగవంతుని లోకమునకు వచ్చుచుఁ బోవుచుందురు. మీరు భగవంతుని నాకెప్పుడు దర్శన మొసంగునో అడుగ వలయును.'

ఇంతలోనే రెండవాఁడిట్లనెను:- 'స్వామీ! నావిషయముకూడ అడుగుఁడు.'

నారదుఁ డిట్లనెను:- 'మంచిది, నేను విష్ణులోకమునకే పోవుచున్నాను. అడిగి మీద్దరకును జెప్పెదను. అనిపలికి ఆతఁడు వైకుంఠమునకుఁ బోయెను. వైకుంఠమునకుబోయి యాతఁడు ప్రభుపాదపద్మములకుఁ బ్రణామము కావించెను. అంతఁ బ్రసంగానుసారముగ వారిద్దరి ప్రశ్నలనడిగెను. భగవానుఁడునవ్వి యిట్లనెను:- 'ఏవృక్షము క్రింద కూర్చుండి మీరు తపస్సును జేయుచున్నారో, ఆ చెట్ల కెన్ని యాకులు కలవో అన్ని జన్మములకు వారికి నాప్రాప్తి కలుగునని చెప్పుము.'

ఇది విని నారదుఁడు మొట్టమొదట రావిచెట్టు క్రింద తపస్సును జేయువాని కడకువచ్చి యిట్లనెను:- 'నాయనా ! ఈ రావిచెట్టున కెన్నియాకులు కలవో అన్నిజన్మముల తరు

వాతి నీకు భగవత్సాక్షాత్కారము కాఁగలదు.' ఇది వినఁగానే ఆతనికి మిక్కిలి నిరాశ కలిగెను. ఆతఁడిట్లనుకొనెను.-'ఇన్నాళ్లెవరు ప్రతీక్షించెదను ! ఇంతవఱకు ఇంటిలోనేయుండి హాయిగ సాంసారిక సుఖభోగము లనుభవించెను తర్వాత, జూచుకొన వచ్చును.' ఇట్లనుకొని ఆతఁడు తపస్సును వదలి వెడలి పోయెను.

అప్పుడు నారదుఁడు చింతచెట్టుక్రిందనున్న సాధకుని కడకుఁబోయి యిట్లనెను:- 'చింతచెట్టున కెన్ని యాకులు కలవో అన్ని జన్మముల తరువాత నీకు భగవత్ప్రాప్తికలుగు నని భగవంతుఁడు చెప్పినాఁడు.' ఇదివినఁగానే సాధకుని హర్షమునకు మేరలేక పోయెను. అతఁడు మాటి మాటికిట్లు పలుకసాగెను:- 'నిజము చెప్పుఁడు. భగవానుఁడు స్వయముగ దన నోటఁ జెప్పినాఁడా ? నారదుఁడాశ్వాసింపఁగా నాతఁడు తపస్సును వీడి నర్తనారంభించెను. గంతులు వేయసాగెను. ముదముకి నారంభించెను ఆనంద మగ్నుడై వెఱ్ఱివానివలెఁ జేష్టలొనర్పసాగెను.

నారదుఁ డిట్లనెను:- 'నాయనా! నీవింతటి యానంద మును జెందెదవేల ?'

ఆతఁ డిట్లనెను:- 'స్వామీ! ఇప్పుడొక యవధి నిశ్చితమైనది. భగవంతుఁడు తప్పక దర్శన మొసంగునను

విశ్వాసము కలిగినని, ఎంతశ్రమ యైన ఇంక ఎన్ని కల్పాలో అన్ని జన్మములలో గడుపుట యేమంత కష్టము. ఈజన్మల యనంతరమున నైనను భగవంతుఁడు లభించునను నాశతోఁ గాలమంతయును నాతని ప్రతీక్షలోఁ జక్కఁగ గడుచును. ఆతని దృఢ విశ్వాసమును, అత్యుత్కట శ్రద్ధనుగాంచి భగవంతుఁడు వెంటనే ప్రత్యక్షమయ్యెను, ఇప్పటి నీకథను జెప్పుట కలి ప్రాణులకొఱకే నఁగా సాధనఁజేసి జప, తపానుష్ఠాన, భజన, పూజనాది అనేక సాధనలచే భగవత్ప్రాప్తి కలుగునను నాశ్వాసనము కలుగునంతవఱకు చేయుము. అవధియొక్క జ్ఞానముండదు. దృఢవిశ్వాసము కలిగి తరువాత నవధి జ్ఞానము కలిగిన తర్వాత నాతని సమస్తసాధనములు వదలి పోవును. ఆతఁడొక్క దినములనే లెక్కించుకొనుచుఁ బ్రియతముని ప్రతీక్షించుటలోఁ గాలమును గడుపును. ప్రియతముని ప్రతీక్షలో క్షణక్షణము నెంతో సుఖముగఁ దోఁచును. దినములను లెక్కించుకొనుచు ననేకాశలను బెట్టుకొని సమయమును గడిపిన నా క్షణములు వ్యర్థములగుచు. భక్తునకుఁ దన ప్రియతముని యుత్కటస్మృతిలో దినదినాభివృద్ధిని జెంది క్షణక్షణమట్టి సద్విరహయోగముచే నావించును. పూర్వానురాగానంతరము కలిగినదానియొక్క అవధి తెలిసిన తరువాతఁ గలుగు నుత్కంఠతలో నెంతటి మాధుర్యము కలదో,

ఎంతటి నమ్రత కలదో, దీనిననుభవించని వాఁడెవఁడును దెలిసికొనఁజాలఁడు.

సూతుఁ డిట్లనెను :- మునులారా! భగవానుఁడు గోపికల వస్త్రముల నిచ్చివైచెను. వస్త్రములనిచ్చి మదనమోహనుఁడు వారి మనస్సులను హరించెను వారు తలలను వంచుకొని శ్యామసుందరునివైపు లజ్జా సంకోచములతో వానివైపు చూచుచుండిరి. వారు మిక్కిలి వివశత్వమును జెందుచుండిరి. వారి రోమ రోమములనుండి అనురాగము వెల్లుబుకుచుండెను. ప్రియుని దర్శనముచే వికచకమల సదృశములగు వారి ముఖములు రక్తవర్ణములయ్యెను. ప్రియుని అతికోమలములగు నరుణచరణములను దమ తమ హృదయములందు హత్తుకొనవలయునని వారికి మాటిమాటికిని కోరిక కలుగుచుండెను. ప్రియుఁడు తన చరణములను మాహృదయ పీఠములపై [illegible] జాలును. మేమాతని చరణములను గట్టిగాఁ గౌఁగిలించుకొని కూర్చుండి, ఆతని విధ్యుక్తముగఁ బూజించినఁ జాలును. కాని యిట్లు చేయుటకు వారికి సాహసము కలుగుటలేదు. వారబలలు కావున పురుషుని యంగీకారము లేక స్త్రీ యాతని స్పర్శించుటకు సాహసింపదు. ఏలనఁగా దైవము పురుషునికంటె నాలుగు రెట్లు లజ్జను స్త్రీ హృదయమున నింపినాఁడు. ఆకుమారికలందరును వస్త్రములను ధరించి అచ్చటినుండిపోలేదు. వారు

పోదలంచుచుండిరి; కాని తన మధురవచనములచేఁ బ్రేమ పూర్వకమగు వైఖరిచేతను వారిచిత్తములను శ్యామసుంద రుఁడు హరించుటచే ప్రియుని వీడి ఆవలకుఁ బోవుటకై వారి కడుగులు పడుటయే లేదు. వారచ్చటనుండి ఒక్క అడుగు నైనను నావలఁ బెట్టఁజాలకుండు నంతగా వారి చిత్తము ప్రియతమ సమాగమాసక్తమై అనురక్తమయ్యెను. లజ్జా దృష్టితో నాతని వైపునకే చూచుచు వారచ్చటనే నిలిచిపోయిరి.

భగవానుఁ డింకను ప్రతీక్షింపఁదలఁచెను. వారి మనస్సులలో నింకను గామభావముండెను. భగవానుఁడు తన వారినిఁగా స్వీకరించిన వారికి మనస్సులోఁ గామభావ మున్నట్లు తెలిసికొనెనా ఆతఁడు స్వయముగఁ గాముకులవలె వర్తించి వారి కామము నింకను బెంచును. వారి కామ భావన ఉత్కటమైనపుడు ప్రతీక్ష చేయగాఁ జేయఁగా హృదయమందు మలినవాసనలు పోయి, అంతఃకరణము విశుద్ధమగును. కామస్థానమున హృదయమునఁ బ్రేమ పరి పూర్ణమగును. అప్పుడు భగవానుఁడు శాశ్వతముగ వారినిఁ దనవారిగా స్వీకరించును. కామ విరహముచే సమస్త శుభ వాసనలు నశించునట్లుగ ముందుగాఁ గామమును గలిగించును ఈ వ్రత శీలురగు కుమారికలు కాత్యాయనీ పూజన మొనర్చు సంకల్పము తన చరణస్పర్శాపేక్ష చేతనే యని భగవానుఁడు

...ంచి, మొదట బాలను అకారస్వరూపుఁడగు నాసు ...వ్రుఁడో ...ట్టి అబల (అ+బల)(అకారేణోచ్యతే విష్ణుః) ...గ్గోనటిట్లనెను.

భగవానుఁడిట్లనెను:- 'సాధ్వులారా! కుమారిక లారా! ...లారా! నాకు మీ సంకల్పములు తెలియును నాకై ... మనోభావములను తెలియని మీ రనుకొనరాదు. ... శ్రేయమును ...ను వచ్చి బలిగా బొంద ...యున... చున్నారు కాదా? ఇది చెడ్డకోరిక ... ... నాకై ...ను బలిసే. మీ సంకల్ప మును ...ంచుచున్నారు. మీ సంకల్ప మవశ్యము సత్యము కాఁగలదు. మీకు నా ప్రాప్తి కలుగఁగలదు.'

'ఎప్పుడు కలుగును ప్రాణవల్లభా: మేము చచ్చి పోవుచున్నాము ఈ విధముగ వివశత్వము బాగుండదు.' అని నిరాశా ముఃఖస్వరముతో నాగోపబాలికలనిరి.

భగవానుఁడిట్లనెను- 'నిరాశను జెందవలసినపనిలేదు, శరీరమున్నంతవఱకు దీనిలోఁ గామము నుండును, క్రోధము నుండును. కామము సంసారబద్ధ జీవులందు నుండును. ... హృదయమందును గామ ముత్పన్నమగుచుండును. ఈ ... ... భేదమిదియే. సాంసారికుల హృదయమునఁ గామముత్పన్నమగుచో నాతఁడు సాంసారిక విషయ భోగ

మూలను గాంక్షించును భక్తులహృదయములోపల కామము నకు లక్ష్యము నేనగుదును, వారు తమ కామభావమును నావైపునకుఁ ద్రిప్పెదరు. ఎవరు కామభావముతోఁ నావైపు నకుఁ ద్రిప్పెదరో వారి కామము నశించును నేను నా మహిమా ప్రభావముచే భస్మమొనర్తును.'

గోపికలిట్లనిరి:- 'శ్యామసుందరా! నీవు చాల గొప్ప గూఢ విషయమును బలుకుచుంటివి. ఈ విషయము అంతయు మాకు కూడా బుద్ధిలో సరిగా పట్టుటలేదు.'

భగవానుడిట్లనెను:- 'సరే కాని, కామము వచ్చుట పుట్టునో చెప్పుఁడు.'

గోపికలిట్లనిరి:- 'స్వామీ, అది సంకల్పము ద్వారా అంతఃకరణలోఁ గలుగును.'

భగవానుడిట్లనెను:- 'అవును, యదార్థమే. కామము సంకల్పముచేఁ గలుగును. మానవుడు చేయు పాపపుణ్యముల ఫలము సంచితములోఁ గలియును. దానివలనఁ బ్రారబ్ధమేర్పడును. దానిచే జననమరణ చక్రము తిరుగును. కాని నా నిమిత్తముగఁ జేసిన కర్మలయొక్క ఫలమునఁ గర్మబంధ రూపమగు బీజముత్పన్నముకాదు.'

గోపికలిట్లనిరి:- 'స్వామీ! ఇదెట్లు జరుగును. బీజమును మనము భూమిలోనాటి, దాని కనుకూలమగు నీరు

వును, నీటిని బోసినను అంకురము రాకుండునా? కర్మను జేసినచో దానికేదో ఫలమవశ్యము లభించి తీరును.'

భగవానుఁడిట్లనెను:- 'అట్లుకాదు. బీజమును నీవు వేయించికాని, ఉడికించిగాని నాటిన దానికెంత యెరువు వేసినను నెంత నీరు పోసినను నాబీజ మంకురించదు. అదే విధముగ నా నిమిత్తముగఁ జేసిన కర్మములవలన బంధనముండదు. అవి మరలఁ బ్రారబ్ధము నుత్పత్తిచేయ నవిగానుండవు. నిరంతరము నన్నుఁజింతించుటవలన సమస్తములగు నశుభవృత్తులు నాశనమగును. ముందుగా నా భక్తుని హృదయమునఁ గామమే ఉత్పన్నము కాదు. ఒక వేళఁ గలిగినను నది నశించుటకే పుట్టును. ఎట్లనఁగా నారిపోవు దీపమొక్కసారి బాగుగా వెలిగి ఆరిపోవునుగదా!'

గోపకుమారికలిట్లనిరి:- 'అయితే మేమిప్పుడేమి చేయవలయును. మేము వ్యాకులమును జెందుచున్నాము. ఎంతవఱకని ప్రతీక్షింతుము?'

భగవానుఁడిట్లనెను:- 'ఇప్పటికి మీరు మీ మీ యిండ్లకుఁబొండు. మీ వ్రతము పూర్తి అయినది. ఇంక మీకేమియును వ్రతానుష్ఠానములను జేయవలసిన పని లేదు. ఇప్పుడింక నా సంగమము కొఱకు ప్రతీక్షింపుఁడు.'

నిరాశావేదనా స్వరముతో గోపకన్యలిట్లనిరి:- 'ఎంత వఱకని ప్రతీక్షింతుము, ప్రాణవల్లభా!'

భగవానుఁడిట్లనెను:- 'ఎంతో కాలము కాదు. పది నెలలు ప్రతీక్షింపుఁడు. ఆశ్వీజపూర్ణిమ రాఁగానే ఆ యందమైన శరత్పూర్ణిమా రాత్రియందు మీరు నాతో రమింతురు గాక!'

సూతుఁడిట్లనెను:- 'ఈవిధముగ వారు భగవదాజ్ఞను బొందిన తరువాత నా వ్రజవాసుల దశ సుఖదుఃఖములకును, ఆశానిరాశలకును మధ్య విచిత్రముగ నయ్యెను, పది నెలలకు తరువాత శ్యామసుందరునితో సంగము కలుగునను నాశయును, నేఁడు తమ వక్షఃస్థలమందు శ్యామసుందరుని చరణారవిందములనుంచి, తమ కామ సంతాపమును శాంతింపఁ జేయఁ దలచుకొనఁగా దానిని శ్యామసుందరుఁ డంగీకరింప లేదను నిరాశయునుం డెను. శ్యామసుందరుని స్వీకృతికి సుఖమును, ఆతని వియోగమునకు దుఃఖమును, వెడలిపోవుట వారికిష్టము లేదు. కాని యేమి చేయఁగలరు? శ్యామసుందరుఁడు పొమ్మని తొందఱ చేయుచున్నాఁడు. వారి మనోరథములు సఫలములయ్యెను. ప్రియ సంగమోత్కంఠత యింకను నధికమయ్యెను. అందువలన వారు చిత్తచోరుఁడగు శ్రీకృష్ణుని చరణారవిందములను జింతించుచు వ్రజమునకుఁ దిగివచ్చి,

ఆ శారదీయ పూర్ణిమా రాత్రి కొఱకు ప్రతీక్షించుచుండిరి. ఒక్కొక్క దినమును లెక్కించుకొనుచు శ్యామసుందరుని చింతనమందే కాలయాపన మొనర్చుచుండిరి.

అంత శౌనకుఁడిట్లనెను:- 'సూతా! ఈ లీల కావలసిన దానికంటె గొంచెము సరస మెక్కువైనది. ఇందులోఁ గొంచెముగ నశ్లీలత వచ్చినది. భగవానుఁ డిట్లు చేయుట ఉచితముకాదు.'

గంభీరుఁడై సూతుఁడిట్లనెను:- ఏమి స్వామీ! అశ్లీలత యిందేమియునులేదు. శ్రీకృష్ణుఁడు సర్వాంతర్యామి పరాత్పర ప్రభువైనప్పుడాతనికడ దాపరిక మేమున్నది? తన కడఁ దానెన్నఁడైన సంకోచించునా? ఈ శరీరము పంచభూతాత్మకమైనది. ఇందు సర్వత్ర పంచభూతములే వ్యాపించి యున్నవి-మన ముఖమున పృథివి, జలాగ్ని వాయు రాకాశములతో నేర్పడినది కాని మలమూత్రములందు వానినిఁ జూడనని పలికినచో నదియెట్లు సంభవమగును? పంచభూతములు లేక శరీర స్థితియే లేదు. భగవానుఁ డందఱియందును సమానరూపమున వ్యాపించియున్నాఁడు; ఆతని కడ దాపరిక మేమున్నది! ఏ జలములలో వారు నగ్నముగ నుండిరో ఆజలములలో శ్యామసుందరుఁడు లేఁడా? ఇంకేమి! జలమునుండి బయలుదేరి వారాకాశములోనికి వచ్చిరి. ఇందులో నశ్లీలత యేమున్నది!

ఇంకొక విషయ మేమనఁగా నాను శ్రీకృష్ణునిఁ బతిగాఁ జేసికొనఁ దలఁచితి. అట్టియెడలఁ బతికి దాపరికమగు విషయ మేమి యుండును ?"

మూఁడవది. భగవంతుని లీలలన్నియును భక్తుల కానందము కలిగించుటకే చేయును. భగవానునకు వెన్నకు గొదువలేదు. తమయిండ్లకు వచ్చి భగవంతుఁడు వెన్నను దొంగిలింపవలయునని గోపికలు కోరుకొనిరి. అందువలన నాతఁడు వారి సుఖము కొఱకు దొంగిలింపఁబోయెడువాఁడు. గోపికలయొక్క ఆంతరికమగు కోరిక నందనందనుఁడు తమ లజ్జగల ఆవరణమును దొంగిలింపవలయుననియుండెను. భగవానుఁడా కోరికను దీర్చివైచెను.

నాల్గవది ఆతఁడు లోకమర్యాదను గూడ స్థాపింప వలసియుండెను. దిగంబరులై స్నానమాడఁ గూడదని యుపదేశింపవలసియుండెను. అందువలన నాతఁడు లలిత లీలను రచించెను. అటులఁ జేయఁగూడదని చెప్పినచో వారికంతగా నచ్చదు. ప్రత్యక్షముగఁ జేసి చూపించినచోఁ బ్రభావ మధికముగఁబడును.

అయిదవది—వ్రజ బాలలకు తమ ప్రగాఢ ప్రేమను [illegible] వారి [illegible] లందరు సరసతా సంచారమును గావింపవలయును. లోకికి కాము

[illegible] వారి [illegible] వారికిఁ ప్రేమ ప్రదానము [illegible]ంప [illegible], ఈ [illegible] లీలలొనర్పవలసియుండెను. భగవానుని లీలలన్నియును లలితములుగ నుండును. ఆతఁ [illegible] [illegible] [illegible] చేయును.

భగవానుఁడీశ్వరుఁడు కాఁడనువారికి శంకకు స్థానము [illegible] లేదు. ఆసమయమున భగవానుని వయస్సు ఎనిమిది [illegible] [illegible] సంవత్సరములో నైయుండును. ఇప్పటికి [illegible] వదలివేయుఁడు. పూర్వము [illegible] స్త్రీ బాలబాలికలు దిగంబరులై ఆడుకొనుచుందురు. దిగంబరులై స్నానమాడుచుండెడువారు. ఈ యీడులో నే దూషిత భావమునకు కలుగదు. ఈ విధముగఁ జూచినను [illegible] లేదు. సంకోచము స్వామీ! ద్వైధీభావము లో [illegible]. హృదయ[illegible] నాది ఇది నాది యని యను [illegible] సంకోచము వీడిపోవును.

శౌనకుఁ డిట్లనెను:- 'సూతా! నీవు చెప్పునదియథార్థమే; కాని లోకదృష్టిచే బాగుండలేదు.'

సూతుఁ డిట్లనెను:- 'స్వామీ! ఇవి లౌకిక లీలలు కావు. [illegible]యు అప్రాకృతలీలలు. ఇవి ప్రేమకు పరాకాష్ఠ. జీవుఁ డెట్లు ప్రేమకొఱకై కొట్టుకొనునో, ప్రేమనన్వేషించునో, అట్లే భగవానుఁడును గొట్టుకొనును. జీవుఁడాతని

వైష్ణవ కోర్కె అనుగ్రహించెను. వారిని చేర్చి వైష్ణవుఁడై
దాంపతి తోడ్పాటి అనుగులను చూచి ఆతనిఁ గౌఁగిలించు
కొనెను. భగవానుఁడు వనములందును, గోష్ఠములందును,
గోవులందును, గ్రామములందును, గోపికలలోను వారి వెంట
వెంటఁ దిరుగుట కేవలము తనను ప్రేమించువారి సన్తోషింప
చుటకే. తనను ప్రేమించువాఁడెంత దూరమున నున్నను
వానికిఁ దన సమీపమునకుఁ బిలిచి తనవానిఁగా స్వీకరిం
చును. దక్షిణ మొసఁగి కృతార్థ నొనర్చును. సూతుఁడా,
మథురలోఁ బ్రాహ్మణ పత్నుల మనోరథ మెట్లు నాతఁడెట్లు
పూర్ణము గావించినాఁడో.'

శౌనకుఁ డిట్లడిగెను:- 'సూతా! మథురలోని విప్ర
పత్నుల మనోరథ మేమి? భగవానుఁ డేవిధముగఁ బూర్తి
గావించెను. దయతో నీ కథను గూడ మాకవశ్యము చెప్ప
వలయును. భగవంతుని ప్రేమ కథలలోఁ జాల ఆనందము
కలుగును.

సూతుఁ డిట్లనెను:- 'మంచిది, స్వామీ! ఏవిధముగ
భగవానుఁడు మథుర యందలి విప్రపత్నుల ననుగ్రహించెనో
ఆ ప్రేమ ప్రసంగమును గూడ నేను మీకు వినిపించెదను
మీరు దత్తచిత్తులై శ్రవణము చేయుఁడు.'

—॥—

౨౫. భక్తిత గోపబాలురు

(౧౨౧)

దేహమున్నంత వఱకు దేహధర్మములుండి తీరును. కనుకనే నంగా: కదీయులగుచు; ప్రసన్నులును, అనన్య భక్తులును, శరణాగతులును, ఆశ్రితులును వీరికార్యము స్వయము శ్రీకృష్ణ ప్రీత్యర్థముగనే యుండును. భక్తి మార్గమునందు బహుమార్గము విషయము నంతగా ప్రాధాన్యత యీయబడదు కేవలం, పురుషార్థమున కేమైన నర్థముండినచో దిని భగవత్సాన్నిధ్యముతో మనము చేరిని మన సర్వస్వమని భావించుటయే. ఇదియే అన్నిటికంటె గొప్ప పురుషార్థము. భగవద్భక్తుడు కాకలి, దప్పిక, చలి, వేడి. ఆధి, వ్యాధి, ఇటువంటి ఇంకేవిధమగు బాధ కలిగినను దానిని భగవంతుని సంకల్పముగ నివేదించుచు, చలి సాంసారికులకును వేయును, భక్తునకు వేయదు. సాంసారికులు రాత్రింబవళ్ళు చింతించుచుందురు ప్రయత్నము లొనర్చుచుందురు. బొంతయో, కంబళియో లభించినా ఆనందముతో నిట్లుచెప్పుకొనును:– 'దీనిని నేను మిక్కిలి శ్రమచేసి నేయించితిని. ఈ విధముగ నేను దీని విషయమున ప్రయత్నము చేయవలసి వచ్చినది.

[illegible]

ప్రభు ప్రసాదము దానిని మాటిమాటికి శిరస్సున వైచు

కొని, భగవంతుని కృపాళుతను స్మరించి శరీరమున రోమాంచమును పొందును. నేత్రములనుండి అశ్రువులు ప్రవహించును. ఒక వేళ రాకున్నను మనస్సులో సంతోషమును పొంది యిట్లనుకొనును:- 'ప్రభువు నన్నుం దిరస్కరించుటలోను నాకు హితమున్నది. నా హితము నకుం గాకున్న నాలినికడం గంబళ్ళకును, బొంతలకును గరువా? నాకే కాదు, ఆతండు సమస్తభూతములకును సుహృదుడు. ఆతనికి నాకవసరమగునను సంగతి తెలియదనుకొన్న నదియునుగాదు ఆతండు సర్వాంతర్యామి, అతను నా కనిష్టము చేయంబూనినాండనుకొందమన్న నదియును సరికాదు. ఆతండు మంగళమయుండు. కల్యాణనిధానుండగు శంకరుండు. సుఖస్వరూపుండు. అందఱకును జుట్టము.

తన సర్వవిషయములను నిష్కపటముగ నమాయకపు బాలకునివలె నాతనికిం జెప్పుకొనుటయే జీవునియొక్కయేకైక కర్తవ్యము. ఆతండేది చెప్పిన దానినిం జేయుటే ఆతండేమిచ్చిన దాని నంగీకరించుటయే. ఆతనిం గలిసికొనుటకు తహతహలాడవలయును. చివరకాతని మావానిగాం జేసికొనవలెను.

సూతుండిట్లనెను:- 'మునులారా! వ్రజబాలకుల వ[illegible] లోనంగి వనమాలి తన సఖులతో గోష్ఠమునకు వచ్చి, గోవు

ఒకనాడు శ్రీకృష్ణుడు బలరామునితోడను, సఖులతోడను గూడి బృందావనమునకు జాల దూరముపోయెను. వనములలోనికిం బోయి చూచినచో వనమంతటను సర్వత్ర నిశ్శబ్దముగ నుండెను. ప్రకృతి స్వచ్ఛముగ నుండెను. వృక్షములపైం గూర్చుండిన పక్షులు కలకలము లొనర్చుచుండెను. కొన్ని ప్రకాశముగ సంచరించుచుండెను. కొన్ని భూమిమీంద కణము లను ఏరుకొని తినుచుండెను. కొన్ని వృక్షములకుండిన ఫల ములను గొరుకుచుండెను. తుమ్మెదలు మకరందముమీంద నాశచే పుష్పములమీంద వ్రాలి మకరందము నుస్వీకరించు చున్నవి. కమలములు వికసించి కదలుచుండుటను గాంచిన నవి ఒక దానితో నొకటి ఆలోచించుకొనుచున్నవా అను నట్లుండెను. లేక తుమ్మెదలను దిరస్కరించుచున్నట్లుండెను. శ్రీకృష్ణుండీ క్రింది దృశ్యములను గాంచెను. అచ్చటచ్చట చిత్రమైన పారిజాతపు ప్రియురాలి ఆలింగనమువలన వానివలె లతలు వృక్షములను జుట్టుకొని పుష్పించుచుండెను. అట్టిమైన పారిజాతములో మాలతీ, మాధవీ, మల్లికా, యూథికా, కిణ్ణాక్రాంతా, సంపెంగ మొదలగు ననేక పువ్వ ములయొక్క సుఖకరమగు పరిమళము నలువైపులను వ్యాపించుచుండెను. వాని నీడ చాల నానందదాయకముగ నుండెను, చాల వృక్షములయందు కోమలములగు జిగురు టాకులు పుట్టుచున్నవి. వాని పూర్వపుటాకులు పండి శిధి

ఎములై రాలిపోవుచున్నవి. అట్లు రాలి యెండిన ఆకులను పొయ్యిలో గింజలను వేయించుటకై ప్రోగుచేయఁ బడు చుండెను. చాల వృక్షములయందు అందముగ పుష్పముల వికసించి యుండెను. ఆ పుష్పములందలి మకరందమును తుమ్మెదలు కడుపారఁ ద్రాగుచుండెను. మాలాకారులా పుష్పములను మాలలు గ్రుచ్చుటకై కోసికొని పోవుచుండిరి. వ్రజబాలురు గుంపులుగవచ్చి పూజా నిమిత్తమై వానిని ప్రోగుచేయుచుండిరి. పారిజాత పుష్పములచే భూమి కప్పఁ బడియుండెను. వాని గొట్టములెర్రగ నుండెను. వాని దళములు తెల్లగ నుండెను. వాని శోభ అనుపమానముగ నుండెను.

చాల వృక్షములు ఫలభారముచే నవనతములై యుండెను. ఆ పండ్లను పక్షులు తినుచుండెను. నల్లని శరీర ఛాయ గలిగి అరణ్యములో నివసించు భిల్లు తమ జీవనము నకై ఆ పండ్లను ప్రోగుచేసికొను చుండిరి. ఋషులును, మునులును కేవలము పండ్ల మీదనే ఆధారపడుటచే నా పండ్లను, కందమూలములను ప్రోగుచేసికొను చుండిరి. శ్రీకృష్ణుఁడు పెద్దపెద్ద వటవృక్షములను, అశ్వత్థ వృక్షములను గాంచెను. వాని నీడలో వేలకొలఁది మనుష్యులు కూర్చుండవచ్చును వర్షము కురిసినను తడియరు. ఆ చెట్ల నీడలయందు వన చర జంతువులును, పాంథులును విశ్రాంతిఁ

కిసికొనుచుండిరి. చాలమంది ఋషీశ్వరులు చిన్న చిన్న అంబరములను, కందమూలములను ద్రవ్వి తీయుచుండిరి. రంగులను దయారు చేయువారును, ఔషధములను దయారుచేయు వారును వృక్షముల పై బెరడులను దీయుచుండిరి. వ్రజ వాసులలో నధికులు లెండిన వృక్షములను గొట్టి వంట చెఱకుగాఁ దీసికొని పోవుచుండిరి. కొందఱు బ్రదికి యుండిన పచ్చి చెట్లనే కొట్టుచుండిరి, అగరు వత్తులను దయారు చేయువారు చిన్న చిన్న మొక్కలను గొట్టి అగరు వత్తులను దయారు చేయుచుండిరి. కొన్ని చెట్లనుండి జిగురును దీయుచుండిరి. కొందఱు చెట్లను గాల్చి బొగ్గులను దయారుచేయు చుండిరి. కొందఱు పాత బూడిదను బ్రోవుచేసి పొలముల కెరువుగాఁ గొనిపోవుచుండిరి. కొందఱు స్త్రీ పురుషులు కూరను దయారు చేసికొనుటకు అంకురములను గోసి తీసికొని వెళ్లుచుండిరి.

శ్రీకృష్ణుఁడు పైనఁ జెప్పఁబడిన దృశ్యములన్నిటినిఁ గాంచి తన స్నేహితులందఱను ప్రేమతో పేరుపేరునఁ బిలిచి యిట్లు చెప్పెను 'స్తోక కృష్ణా! సోదరా! చూడుము. ఈ వృక్షము లెంతటి తపస్సులో వీని జీవితములే ధన్యులని నేనను కొనుచున్నాను.'

స్తోక కృష్ణుఁడిట్లనెను:- కృష్ణా! నీవు తమః ప్రధానములగు నీ యచర వృక్షములను తపస్సులుగఁ జెప్పెదవేల?'

భగవానుఁడిట్లనెను:- 'అచరములైన చోఁ జెట్లన్నియుఁ జూడుమా! చూడుమిది యెల్లప్పుడు నొంటికాళ్లపై నిలుచుండి యున్నవి. ఎండకాలము, వానకాలము, చలికాలము, మఱియే ఋతువైనను గానిండు మొత్తము నన్నిటిఁ దమ శిరస్సుపై సహించును. వానప్రస్థ తపస్వి వంటివి. వర్షము, ఎండ మొదలగు వానిని సహించుచుఁ దపస్సుఁ జేయవల యునను నిధానము కలదు. వీరికి నీ విషయములను బోధింప కయే, జన్మచేతనే తమంతట దామే చేయుచున్నవి. కావున నివి జన్మ జాత తపస్విలు.'

అంత మూలస్తోక కృష్ణుఁడిట్లనెను:- 'మంచిది. నీవు వీనిని సాధు, సంత, పరోపకారులని యేల యనుచున్నావు? ఇవి యుపన్యాసము లిచ్చుటకును, బరోపకార మొనర్చుటకును నెచ్చటకును వెడలుటలేదే.'

నవ్వి భగవానుఁడిట్లనెను:- 'వెడలుట చేతను, ఉపన్యాసము లిచ్చుట చేతను బరోపకారము కలుగునది లేదు. మనుష్యుఁ డెచ్చటనుండియు నచ్చటనుండియే పరోపకార మొనర్పవచ్చును. సద్భావా పరోపకార పారీణుఁడగు వానిని సాధువందురు. పరోపకారమే వాని వ్రతము. ఆతని కార్యములన్నియును బరోపకారము కొఱకే యుండును. చూడుఁడీ వృక్షములు తమ కొఱకేమియును సంగ్రహింపవు కదా! వీరి

వస్తువుగా నెయ్యియును బహుళకే పనికి వచ్చుచుండును. ఇవి వర్షించుచుండిన వర్షాకాలపు జలములనే త్రాగుచుండును. త్రేళ్లి, ముదిగిన మర్గంధ యుక్తములగు పదార్థములను దమ త్రేళ్లతోఁ ద్రావి శరీరమును బోషించుకొనును. నిరంతర ముపకారకమందే లగ్నమును జెందియుండును. వీనిలో నేవస్తువును బనికి రాదనునది లేదు.'

ఇది విని ఆ సుదాముడు గోపకుఁడిట్లనెను:– 'కృష్ణా! ఈ చెట్లకు గాలుచున్న నెండుటాకులు దేనికైనను బనికి వచ్చునా!'

భగవానుఁ డిట్లనెను:– 'నీకింతమాత్రము తెలియదా? ఈ యెండుటాకు లెంతగనో పనికి వచ్చును. త్రిళ్ళి వీని కెరువగు చుండును. వేయించెడు వారు వీనితో గుగ్గిళ్ళను వేసెదరు. నిర్ధనులగువారు వానినిఁ దినితిని కాలమునుగడుపుకొనుచుందురు చాలరకములగు నాకులెండి ఓషధులుగఁ బనికి వచ్చును. పచ్చిఆకులను మేఁకలు, గేదెలు, ఆవులు మొదలగు పశువులు తినును ఈ యెండుటాకుల వలన నే కాగితములు చేయుచుందురు. ఇండ్లను గప్పుకొనవచ్చును. పచ్చియాకులతోడను, నెండుటాకులతోడను ననేక కార్యములగును జరుగును. గడ్డిని మొదలగు బాటినెండించి పెట్టుకొని పశువులకు వేయుదురు. పశువులు వానినిఁ దినును.'

అంత శ్రీదామ డిట్లనెను.- 'ఓయీ! నీవు చెప్పిన మాటలు గోపాలురు నాలించుచున్నారు. వృక్షములతో నే వస్తు వైనను బనికిరాని దేదియును లేదు, వీని యొక్క ఫలపుష్పము లను మిక్కిలి యుపయోగకరములే.'

భగవానుఁ డిట్లనెను:- 'ఇది యును నిజముగ వలసిన విష యమే. పుష్పములు దేవతా పూజనమునకుఁ బనికివచ్చును. వానిచే మాలలగును. దేవతల యొక్కయు, రాజుల యొక్కయు శ్రీమంతుల యొక్కయు కంఠము లా మాల లచే శోభించును. పూలతో శయ్యలను వేయవచ్చును. సుకుమారాంగులగు కామినులు వీనిచే వివిధాభరణములను జేసికొని శరీరముల నలంకరించుకొందురు. ఇప్పపూలు మొద లగునవి తినుటకుఁ బనికివచ్చును. క్యాబేజి (గోభీ) మొద లగు పూలు కూరవండుకొనుటకు బనికివచ్చును. పువ్వులు లెన్నో ఔషధులుగఁ బనికివచ్చును. ఇదేవిధముగ ఫలములును దినుటకుఁ బనికివచ్చును. వనవాసులు వనమందలి ఫలముల చేతనే తమ జీవితములను గడుపుకొందురు. ఫలములచేఁ గూరలను వండుకొనవచ్చును. ఊరుగాయలు, మురబ్బాలు చేయనగును. ఎండించి గాని, పచ్చిగాని సమస్తవిధములుగ నౌషధములకును వాడవచ్చును. ఇంతలో మనకుఁ బనికిరాని వస్తువేమున్నది ?

అంత నర్జునుండను సఖుండిట్లనెను:– 'కొన్ని వృక్షముల వస్తువులన్నియు మానవులకు మిక్కిలి యుపయోగకరములై యుండును. అందులో గొన్ని మాత్రము భూమి మీద వ్యాపించి నిలిచియుండును. ఫలములును జాల చిన్నవిగ నుండును. అవి మానవులకు దేనికిని బనికిరావు. వీనిచే మానవులకు విశేష లాభమేమియును లేదు.'

అపుడు విశాలుండను సఖుండిట్లనెను:– 'కాదయ్యా! యిట్లు మానవులకు గొఱగాని వృక్షమొకటియును నుండఁజాలదు. ఈ యశ్వత్థవటములకును వనస్పతి సంజ్ఞ గలదు. వీని ఫలములను పక్షులు తినును. వీని పంచపల్లవములు దేవపూజాకార్యములకు బనికివచ్చును. వీనిపాలచే ననేకములగు రోగములకు నౌషధములు తయారగును. జాగును ఏనుఁగు మొదలగు గొప్ప గొప్ప జంతువులు వీని యాకులచేత జీవించును. వీని ఛాయ మిక్కిలి చల్లనైయుండును. శ్రమచెంది పథికులు వీని నీడను గూర్చుండి విశ్రాంతిఁ గైకొందురు. ఋషులును, మునులును వీని మూలమునందే జపతపము లొనర్చుచుందురు. ఎట్టి వృక్షమైనను దాని ఛాయ వలన నందఱకును సుఖము గలుగును.'

అంత విశాలుండను సఖుండిట్లనెను:– 'చాలగ నెండిన వృక్షములను నిలిచియున్నను, ఎండిన చెట్లవలన ఛాయ గాదు కదా!'

భ[illegible] [illegible] [illegible] [illegible]
నెండిన చెట్లనుండి కట్టెలు [illegible] ఎండు చెట్లే
లేకున్నచో [illegible] [illegible]
చలికాలములో శీతనివారణమునకై మనకు పనికివచ్చునవి
మా కట్టెలను, వేణువులను [illegible] కట్టెలే [illegible]
ఎండిన కట్టెలచేతనే తయారగును. నాగలి, కాడి, మంచము
గొడ్డలి, పెట్టె, నౌక, ఇంకెన్ని చెప్పగలము? ఆవ
శ్యక వస్తువులన్నియును వృక్షముల యొక్క కట్టెచేత తయారు
చేయబడును. వీని వల్కలములను లోకులు ధరించుచుం
దురు. భోజపత్రములను ఆకులుగ జేసికొని వానిమీద
భోజన మొనర్చెదరు. వివిధ విధములగు రంగులు వల్కల
ములనుండి వచ్చును. త్రాళ్లు పేనుదురు. ఎండించి ధూపాదు
లను వేయు వస్తువులను చేయుదురు

ఇది విని తేజస్వియగు దేవప్రస్థు డిట్లనెను:-
'సోదరా! నీవు చెప్పినది యథార్థమే. వృక్షములలో నే
వస్తువును వ్యర్థము కాదు. ఎండినగానే ఇంధనముగ నుప
యోగించును. తాము భస్మమయ్యును ప్రాణుల సుఖమును
గూర్చును.'

భగవాను డిట్లనెను:- 'ఎండి యుపయోగించుటే
కాదు. భస్మమయ్యును బ్రతికించును. ఒక సామెత కలదు:-

...కొని... ఒక... చప్పిక యేదుగులతుం బాతిక.'
కొ... ... భొగ్గులను జేసినచో గట్టెలకంటె ... ... భస్మమైన తరువాతను ... ... అనేక వస్తువుల నుత్పత్తి ...

ఇది ... ...చెట్లనుండి కారు రసమును జనికివచ్చును. వీని వంకయును మంచిదే వీని ...గమును లోకులకుపకారమే.'

భగవానుడిట్లనెను:- 'స్త్రీలయొక్క మాసిక స్రావము (రజస్సు) నీటిమీదను నురుగును, చవిటి భూమి యందలి చవుడును, వృక్షములకుండు వంకయును బ్రహ్మహత్యకు చిహ్నములు. పై మూడు వస్తువులు పనికిరానివన్న ... ... వృక్షముల జిగురు బ్రహ్మహత్య అయి నను జనికివచ్చుచున్నది. వస్తువులన్నిటి నంటించునది జిగురులే ... ధూప... ... ... జిగురే అది ధూపము ... జనికివచ్చుచున్నది. వీణాది వాద్యముల తీగలను ... ... జిగురే పప్పుపులుసులలో రుచికొఱకు వేసికొను యింగువ జిగురు.'

భగవానుడిట్లనెను:- 'సోదరులారా! ఎంతవఱకని చెప్పుదును! ఈ వృక్షముల అంకురములు మొదలు బీజముల

నన్నియును బరోపకారమునకుఁ బనికి వచ్చునవే. ఈ వృక్షములు ఫలములను దాము తినవు. రాళ్ళతోఁ గొట్టువారికే ఫలముల నొసంగును.'

అందులో దేవప్రస్థుఁ డిట్లనెను:- 'కృష్ణా! ఆఁకలగుచున్నది. చాల ప్రొద్దెక్కినది. మన కన్నపు మూఁటలు రాలేదు.'

భగవానుఁ డిట్లనెను:- 'రండు. ఈ దగ్గఱలో నే యజ్ఞము జరుగుచున్నట్లున్నది. చూడుఁడు హోమధూమము కనఁబడుట లేదా! అచ్చట బ్రాహ్మణులు వంటలు చేసికొని యుందురు. అచ్చటికి బోవుదము.'

సరేయని అందఱును బయలుదేరిరి.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! తర్వాత నేమి జరిగినదో చెప్పెద శ్రద్ధతో నాలకింపుఁడు.'

—//—

విప్రపత్నుల నన్నమును యాచించుట

౯౪-౨

మన మెవరినిగూర్చి యెల్లప్పుడును స్మరించుచుందుమో అట్టివారి రాకనుగూర్చి యెవరైనం దెలియం జేయుచో మన హృదయము చాల యానందమును జెందును. వారినిగూర్చిన కథలు చెప్పుచున్నపుడు చెవులకుం గృతార్థత కలిగినదని వేడుకతో వారి కథలను వినుచుందుము. నేత్రములు వారి దర్శనము కొఱకు వ్యాకులము చెందుచుందును. శరీరము వారి స్పర్శకై ఆసక్తి కలదగును, ప్రేమ యందిడుగడుగునకును గోపనముండును. సర్వసాధారణులు దానిని వ్యాపకముగ సామాన్యముగ భావించుచుందురు కాని అది అతని యెడలనే యుండును.

సూతుండిట్లనెను:- 'మునులారా! భగవంతుండు కృపం జూపకలె నా యజ్ఞ మొనర్చు విప్రపత్నులండు, కాని సూటిగా నడుగుటెట్లు? అచ్చట బలరాముండునున్నాండు. ఇంకను ఇతర గోపికలుండిరి. 'మొదటనే మీరు స్త్రీలకడకు వెళ్లుడసినచో ప్రశ్నించెదరు నిట్లనంగలరు:- 'కృష్ణా! నీకును వారికిని సంబంధమెప్పటిది? నీవు వారినెట్లెఱుంగుదువు?'

భగవంతుండు సర్వజ్ఞుండును, సర్వాంతర్యామియునై యను నరలీల లొనర్చుచున్నాండు. గోపబాలురతో గ్రామీణుని

వలె నటించు [illegible]. [illegible] శ్రీకృష్ణుఁడు [illegible]
నట్లు చూచుకొనుచుండెను. ఇంతలో [illegible] గోప బాలురతో యజ్ఞ మొనర్చుచున్న విప్రపత్నుల వద్దకుపోయి అన్నము నడుగుఁడని చెప్పెను.

భగవంతుని ఆజ్ఞానుసారముగ గోపబాలురు బ్రాహ్మణులకు సాష్టాంగ నమస్కార మొనర్చిరి. బ్రాహ్మణులు వీరిని భావుక భక్తులుగ భావించి శిష్టాచారముగఁ గుశలము నడిగిరి. అప్పుడు గోపబాలురు నమ్రతతో బ్రాహ్మణులతో నిట్లనిరి:– 'ద్విజోత్తములారా! మేము మీకడకొక అత్యావశ్యకమగు పనిమీఁద వచ్చితిమి.'

బ్రాహ్మణులిట్లనిరి:– 'అదేమియో చెప్పుఁడు.'

గోపికలిట్లనిరి:– 'మేము బృందావనమునుండు గోపబాలురము. [illegible] ప్రభువు శ్రీకృష్ణుఁడు మేమెల్లప్పుడాతని యాజ్ఞను పాలించుచుందుము. ఆతని యాజ్ఞచే మేము మీకడకు వచ్చితిమి. ఆతఁడును, ఆతని అన్నయగు బలరాముఁడును మమ్ము మీకడకుఁ బంపినారు.'

బ్రాహ్మణులిట్లనిరి:–'ఆ రామకృష్ణు లెచ్చటనున్నారు? వారు సమీపమునకు మిమ్ము నేలఁబంపిరి?'

గోపకులిట్లనిరి:– 'ఇచ్చటికి సమీపమునందనే, అవిగో ఆ వృక్షములు కనఁబడుచున్నవే, అచ్చటనే ఆవులను మేపు

చున్నారు. వారికి మిక్కిలి యాఁకలి యగుచున్నది, వారు వారి భోజనముకొఱకన్నమును యాచించుచున్నారు. మీరు పెట్టఁగలిగిన వండిన యన్నమును మాకీయుఁడు.'

బ్రాహ్మణులిట్లనిరి:-'వారిని మేమెఱుఁగము. గుర్తును లేము. అట్టిమొడ మాకడకు మిమ్ముల నేలఁ బంపినారు?'

గోపకులిట్లనిరి:- 'భూదేవతలారా! సజ్జన పురుషులు గుణముల చేతనే పరిచితులగుచుందురు. సత్కర్మ లొనర్చు వారి సహాయమును నాశ్రయించెదరు. పరోపకారు లందఱును నాత్మీయుల యుందురు. మీరిచటికి యజ్ఞము నొనర్చు చున్నారు. మీ కార్యములను గాంచియే మీరు ధర్మాత్ములలో శ్రేష్ఠులని వారనుమానించి యుందురు. ధర్మాత్ముల యందందఱును నాశపెట్టుకొని యుందురు. పండ్లు పండిన చెట్లకడకే ఫలాపేక్షచే నందఱును బోవుచుందురు. కాని యెండి మోడైన చెట్టుమీద పిట్టలైనను వ్రాలవు. మీ ధర్మకర్మలను గాంచియే మేము రామకృష్ణుల యాజ్ఞచే మేము మీకడకు వచ్చితిమి. మీకు శ్రద్ధా భక్తులున్నచో భోజనార్థులగు వారి కొఱకు కొంచెమన్నమును బెట్టుఁడు.'

అంత బ్రాహ్మణు లిట్లనిరి:- 'ఓయీ గోపకులారా! మీరు పల్లెటూరివారు. మీకు శాస్త్రీయ విధులు తెలియవు. మేము యజ్ఞములో దీక్షనుగొన్న వ్యక్తులము. దీక్షితాన్న

మును దినఁగూడదని శాస్త్రోక్తి - స్త్రీమేమ మీరు మా యన్న ము నెట్లు తినఁగలరు?'

అంత నొక బాలుఁడగు గోపకుఁడిట్లనెను:-'బ్రాహ్మ ణోత్తములారా! మీరు తప్పక పల్లెటూరివారమే; కాని మా చెలి కాఁడగు కృష్ణునకివి యన్నియును బాగుగాఁ దెలియును. యజ్ఞములలోఁ బశు యజ్ఞము, సోమయజ్ఞము అను రెండు రకములు యజ్ఞములున్నట్లాతని వలన విని యున్నాము. పశుయజ్ఞమందు దీక్ష వహించిన అగ్ని హోత్రుడు పశుబలియగువఱకును ఆ యన్నమును దినఁ గూడదను విధానముకలదు. పశుబలియైనమీఁదట ఆ యన్న మును భుజించిన నేదోషమును లేదు. మీరు పశుబలిని నిన్ననే చేసినట్లు వినియున్నాము. కావున మీ యన్నమును దినుటలో మాకు శాస్త్రీయమగు దోషమేమియుఁ గలుగఁ బడదు. ఒకవేళ మీరు సోమయాగము నొనర్చుచు సౌత్రా మణి యజ్ఞదీక్షను గొనియుండినచో మీ యన్నము దీక్షా వర్జ్యంబు బాహ్మణు గ్రహింపరాదు. మీరు సౌత్రామణి యజ్ఞము నొనర్చుటలేదు. మీరాంగిరసమను పశు యజ్ఞము నొనర్చుచున్నారు. కావున మీరిప్పుడన్నము పెట్టవచ్చును, మేము తినవచ్చును?'

[illegible] – [illegible] వాద ఫలాశా-
[illegible] కర్మలకొఱకు [illegible] ప్రవృత్తికలవారు. వారు కర్మా
సక్తులై [illegible] ఫలమును గోరెదరు. కర్మల కొనర్చుట కర్మ
[illegible] మాత్రమే ముఖ్యము, సంకీర్ణ విచారము లొనర్చు
[illegible] [illegible] నొప్పదానమని భావించుచుందురు.
ఆ యాజ్ఞికులు గోపుల వాక్యములను వినియు విననివారివలెఁ
గూర్చుండిరి. వారియొక్క యుక్తియుక్తములగు వాక్యము
లను విని వారు భ్రమపడలేదు. వారు గోపకులకొఱకనియును
చెప్పలేదు; లేదు, పొమ్మని కాదనియును జెప్పలేదు. వారు
[illegible] [illegible] [illegible] చూచుకొనుచుండిరి కాని
ఒక్కమాటయైనను బలుకలేదు

కాదనుటకు నానావిధములు కలవు. మొదటిది స్పష్ట
[illegible] కాదనుట [illegible] నేఁడు [illegible] అసంభవ విష
[illegible] [illegible] [illegible] [illegible] చెప్పుట.
[illegible] మోసపుచ్చుట అనఁగా నౌననియుఁ జెప్పకఁ గాద
నియుఁ జెప్పకుండుట. అయిదవది అసలు విషయమును
[illegible] అప్రాసంగిక విషయములఁ బ్రస్తావించుట. ఈ
బ్రాహ్మణులు [illegible] నాలుగవ విధమును [illegible] లేదను
[illegible] [illegible] [illegible] వేసిరి
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ఘము. వారు

నోట మాటైన చెప్పలేదు. [illegible] తెల్లబోయి [illegible] రిక్తహస్తులై వారు నైరాశ్యముతో మరలి వచ్చిరి.

ఆకలిచే గోపకుల ముఖములు వాడి, నిరాశను జెందియున్నారను సంగతిని శ్రీకృష్ణుడు తెలిసికొని వారితో నిట్లనెను:- 'మీకేమి? మీరు నిరాశ చెందినారా నేడు?'

గోపకు లిట్లనిరి:- 'ఔనయ్యా! నిరాశను జెందియే వచ్చితిమి. అన్నము గొనిపోయినవచ్చే నిరాశను జెంది వచ్చితిమి. వట్టి చేతులతో వచ్చితిమి. ఏమియు మాకు దొరుక లేదు. మా అంతరాత్మ మండిపోవుచున్నది.'

గోపకులు దుఃఖితులును క్రోధితులై నప్పటికిని శ్రీకృష్ణుడు దుఃఖితుడును గా లేదు; ఆ బ్రాహ్మణులపై గోపమును జెంద లేదు. ఆ బ్రాహ్మణులనుచిత వ్యవహారము నే భావించినారు. భగవదాజ్ఞను ఉల్లంఘించినారు. భగవంతుడు యజ్ఞమునకు భిన్నుడు కాడు. దేశ, కాల, వస్తు, యజ్ఞ ద్రవ్య, మంత్ర, తంత్ర, ఋత్విజాగ్ని దేవతా, యజమాన, యజ్ఞధర్మములన్నియును భగవత్స్వరూపమే. ఇట్టి భగవంతుని అంగమగుటచే, వీరికన్నిటికి [illegible], సాక్షాత్తుగ బరమ బ్రహ్మ అధోక్షజుడగు వాని సాధారణ వ్యక్తి వలెనే భావించి, ఆతని సన్మానింపకున్నను భగవంతుడు వారి అజ్ఞతను క్షమించెను. ఆతడు గోపకుల నాశ్వాసించుచు నిట్ల

కృష్ణుఁ:— 'నాయనలారా! పరాశను జెందవలసిన పనిలేదు. భిక్షమెత్తుకొనుట కెప్పుడు బయలుదేరితిమో అప్పుడే మన మానావమానములను కట్టెలోని వంకెకు దగిలింపవలయును. భిక్షమెత్తఁబోయినపు డెవ్వనికడకుఁ బోవలయునో ముందుగా నాలోచించుకొనియే వెడలవలయును. ఎవని కడకుఁ బోయితిమో అతఁడు లేదనుట కాతనికి హక్కుకలదు. అడుగుకొనువానికెవనికిఁ దిరస్కారము కలుగ లేదు! వామన భగవానుఁడు బలిచక్రవర్తి కడకు యాచింపఁబోయినపుడు చిన్నవాఁడై, పొట్టి పడుగై పోయెను. మనస్వియును, గార్యార్థియునగువాఁడు, దుఃఖితుఁడుగను, మానావమానములను పాటించు వాఁడుగను నుండరాదు. నేను జెప్పినట్లు మీరు మరల నొక్కసారి పొండు. ఈసారి బ్రాహ్మణులకడకుఁబోక వారి పత్నులకడకుబొండు.'

గోపకులాఁకలిచే దీనతాస్వరమున నిట్లనిరి:—'ఓయీ! కృష్ణా! మమ్ముల నాడువాండ్రకడకేలఁబంపెదవు? ఈ స్త్రీలు చాలలోభులుగనుందురు. వారికి మమత్వమున్నచోట మంచి మంచి పదార్థములను బెట్టెదరు. అట్టిట్టివారి కెగురఁగొట్టెదరు. భర్త, పుత్రుఁడు, తన తోఁబుట్టువైనచో పెద్ద లేక మంచి పాఁచిపదార్థములను జాటుగాఁ బెట్టుకొందురు. మిగిలిన బాపలకను, మఱఁదలకును, అత్తమామలకును

ఆకుబిడ్డలకును నేవో సామాన్య వస్తువుల నొసంగి మ్రొక్కు దీర్చుకొందుము.'

ఇది విని భగవానుఁడు నవ్వి, వారిలో నేగోపకుఁడు మాటలాడుచున్నాఁడో ఆతనితో నిట్లనెను:- 'మీ వదినె నీకు చలిది; పాసిన, నెండిన యన్నమును బెట్టుచున్నట్లు న్నదే. నాయనా! స్త్రీలందరును బిసినాతులుగ నుండరు. కొందరు గృహాత్ములును గలరు. కృపణులు స్త్రీలలోను ఋషులలోను నుందురు; ఈ స్త్రీలు కృపణులనియే కొంచెము సేపనుకొనుము. అయినను నడుగవలసినదే పాలిచ్చిన నావీయవలయునుగాని యెద్దీయదుకదా! భోజనము కావలసియుండిన స్త్రీలనే అడుగవలసియుండును. ఆ విప్రపత్నులట్టివారు కారు. వారికి నాయందత్యంత ప్రీతికలదు, వారి తనువు లచ్చటనున్నను వారి మనస్సులు మాత్రము వారికి నాయందే యుండును. మీరు చింతింపకుఁడు. మీరు బలరామునియొక్కయు నా యొక్కయుఁ బేరులను జెప్పుఁడు. వారు తప్పక అన్నమును బెట్టఁగలరు.'

తమ కృష్ణునకా విప్రపత్నులతోఁ బరిచయమున్నదను సంగతినిఁ దెలిసికొని గోపకులానందించిరి. వారుల్లాస స్వరమున నిట్లనిరి- 'వారికిని నీకును బరిచయ మున్నదా యేమి? వారికిని నీకును నెప్పటినుండి పరిచయము?'

భగవానుఁడు కోపమున వారినిఁ గసరుచు నిట్లనెను:- 'మీరు ఆశాలు తీయుచున్నారే. మీరు మామిడి పండ్లను దింపఁదలంచితిరా, మొక్కలను బీకఁదలఁచితిరా! నా కెప్పటినుండి పరిచయమున్నదో, దాని వలన మీ కేమి ప్రయోజనము! మీరు నా పేరును బలరాముని పేరును జెప్పినచో మీ కవశ్యమన్నము లభింపఁగలదు.'

గోపకులిట్లనిరి:- 'కృష్ణా! మేము నీ మాటను జవ దాటము. పోయెదము కాని మరల నిరాశులమై తిరిగి రాఁగూడదు. వారు మీ యుద్దనే యెఱిఁగి మీ యుద్దరికి మాత్రము రెండాకులలోఁ గొంచెమన్నమును వ్యంజనములను బెట్టి పంపినచో మీరిద్దరును దాని నగుర వైచిన మేముపవాస ముండవలసిన దే.

ఇది విని భగవానుఁడు పకపకనవ్వుచు నిట్లనెను:- 'ఓరీ! మీరేల భయపడెదరు! మీరు సంవత్సరముల కొలఁది తృప్తిపడు వస్తువు లభింపఁగలదు. మంచి కమ్మని పదార్థములు చిక్కఁగు పొందాలన్నమును జేయకుఁడు.'

భగవానుని పలుకులను విని వారు సంతోషముగ మరల యజ్ఞమంటపమునకుఁ బోయెను. ఈసారి వారు మఱి యొక మార్గమున బ్రాహ్మణులు జూడకుండునట్లు వెడలిరి. యజ్ఞమంటపమునకు వెనుక ద్విజపత్నులకై ప్రత్యేకముగ

వేయఁబడిన [illegible], వారు [illegible] ద్విజపత్నులకుఁ బ్రణామములు గావించి అమ్మా! [illegible].

ఆ సమయమున ద్విజపత్నులు వంటలు, ఇంటిలోనుండు పనులనన్నిటిని బూర్తిచేసికొని, షోడశ శృంగారములొనర్చి, స్వస్థచిత్తములతో సుఖముగఁ గూర్చుండియుండి పరస్పరము శ్రీకృష్ణకథలను జెప్పుకొనుచుండిరి ఆనందములో మునిఁగియుండెను సమయము, పరిస్థితుల ననుసరించి యాచనము మీఁద జాల ప్రభావము పడును. చిత్తము వ్యగ్రమై, యేదైనఁ జింతలో నిమగ్నుఁడై యుండు నెడలను, తన పత్నితో ప్రేమతోఁ బ్రేమ ప్రసంగమొనర్చుకొను చున్నప్పుడును, శౌచాదులకు వెడలుచున్నప్పుడును, సాధారణ వస్త్రములతోఁ గాని లేక దిగంబరిగాఁ గూర్చున్నప్పుడో, ఏదైన సాధారణ కార్యములలో నిమగ్నుడై యున్నపుడు యాచనకుఁ బోయినచో నిరాశను జెంది రావలసినదే. దాత అవ్యగ్రచిత్తముతో సుఖముగఁ గూర్చుండినపుడు బాగుగా నలంకరించుకొని తన యర్హత కనురూపముగ వస్త్రభూషణాదుల నలంకరించుకొని, ఏదైన ధర్మసదాచార కార్యములను బాగుగా జేయుచున్నపుడును, యాచకుఁడు యాచింపఁబోయినచో నా సమయమున విముఖుఁడై తిరిగి రాఁడు. గోపబాలకులు [illegible] నట్టి సమయమునకే పోయిరి. పైఁగా [illegible] భగవానునిచేఁ బంపఁబడి వెళ్ళిరి ఎప్పుడు

వేళ్ళినను భగవద్భక్తులు భగవదాజ్ఞలను పాలించుట కన్నివా చేయుటకు సిద్ధముగ నుందురు.

గోపకులనుగాంచి లజ్జతో ద్విజపత్నులిట్లనిరి:—'నాయన లారా! ఏమి విశేషము?'

అంత గోపకులిట్లనిరి:— 'అమ్మలారా! మేము నివేదించునది మీరు శ్రద్ధతో వినవలయును. మమ్ములను శ్రీకృష్ణ భగవానుఁడు పంపినాఁడు.'

శౌనకుఁ డిట్లనెను:— 'సూతా! భగవానుఁడు గోపకులతోఁ దన పేరును, బలరాముని పేరును జెప్పుఁడనెను గదా, గోపకులుపోయి శ్రీకృష్ణుని పేరును మాత్రమే చెప్పిరేల?'

ఇది విని నవ్వుచు సూతుఁడిట్లనెను:— 'అయ్యా! ఇది యెంతయు మాటలలోని మర్మము. ఆదర సమ్మానములకొఱకు బలరాముని పేరును భగవానుఁడు చెప్పినాఁడని గోపకులకుఁ దెలియును. బలరామునకును దెలియును, తనను వారు బొత్తిగా నెఱుఁగరని, వారేదైన నొసంగినచో శ్రీకృష్ణుని పేరు మీఁదనే యొసంగును. ఒక్కొక్కప్పుడు పైకి శిష్టాచారము ననుసరించి మర్యాదాగా పలుకుచుందురు. పనులు చేయుటలో ఇంకొక విధముగఁ జేయుచుందురు.'

ఇది వినినవ్వుచు శౌనకుఁడిట్లనెను:— 'సూతా! ఈతిరుగుమరుగు వాక్యములను మీరే యెఱుఁగుదురు. ప్రేమ మార్గము

ప్రాంకించిత్తమైంది, చేతిలో శేషము, కూర్చుండుట, మాట లాడుట, వైఖరి, భాష వీనిలో నన్నిటియందును రహస్య మిమిడియున్నవి. అయితే, తర్వాత నేమైనది?'

సూతుండిట్లనెను:- 'స్వామీ! ఆనందకందుండును, నందనందనుండును, వ్రజచంద్రుండు నగు శ్రీకృష్ణ చంద్రుని నామమును వినఁగానే ద్విజపత్ను లందఱును పులికిపడి యిట్లనిరి:- 'గోపబాలులారా! ఏమంటిరి! శ్యామసుందరుండీ దగ్గఱ కెప్పటికైనను వచ్చినాడా? ఎచ్చటనున్నాడు? ఏమిచేయు చున్నాఁడు? ఎంతవఱకుండును? ఎంతదూరమునను్నాఁడు?'

ద్విజపత్ను లీ విధముగ నుత్సాహముతోఁ బ్రశ్నించుటను గాంచి గోపకుల హృదయము లుప్పొంగసాగెను. వారిట్లనిరి:- ఈ సమీపముననే, అదిగో, ఆ మూలనున్న వటవృక్షమును దాఁటి సమీపముననే శ్యామసుందరుఁడు తన యన్నయగు బలభద్రునితోఁ గూడి గోవులను మేపుచున్నాఁడు నేఁడు యే మఱపునఁ జాలదూరము వచ్చివైచిరి. రెండు జాములు దాటినది. నేఁడు వారికి అన్నము మూఁటయును రాలేదు. ఆతనికిఁ జాల ఆకలియైనది! మీరు పెట్టఁగలిగినచో నాతని కొఱకై అన్నమును మా కొసంగుఁడు.'

'శ్యామసుందరుఁడు సమీపమునకు వచ్చినాఁడనియు, ఆతఁడాఁకలి చెందినాఁడను సంగతిని వినఁగానే ద్విజపత్ను

ప్రకాశించి కనిగెను. శ్యామసుందరుఁడు మన కడకాఁ [illegible] అదృష్టము, ధన్యులము, నేఁడు మన [illegible] తయారుచేసిన పదార్థములను మన చేతుల తోడనే పెట్టెదము. మన యీ చేతులు సఫలములు కాఁగలవు, ఇన్ని దినముల నుండి వంటచేయుటలో నీ చేతు లకు గలిగిన శ్రమ సార్థకము కాఁగలదు. శ్యామసుందరుఁడు [illegible] తాను సిద్ధముంచిన భోజనము జేయుఁ [illegible] తను [illegible] మనస్సులోనికి రాఁగానే వారి శరీరము [illegible] వారు వస్త్రభూషణముల [illegible] భగవద్దర్శనా [illegible] చిత్తము [illegible] చంచలము లయ్యెను. నిత్య [illegible] కీర్తి వినఁగా వినఁగా [illegible] మనస్సు [illegible] గలిసి పోయెను.

ఇన్నాళ్లనుండి వారొనర్చిన తపమునకు ఫలమును బొందు దినమాసన్నమయ్యెను. వారు పరస్పర మిట్లనుకొను చుండిరి. ఆహా! నేఁడు మన జీవితము సఫలము కాఁగలదు. శ్రీకృష్ణుఁడు మన చేతులతోఁ జేసిన పదార్థమును స్వీక రింపఁగలఁడు.'

[illegible] శ్యామసుందరుని నామమును [illegible] తెలిసికొని, పిదప శ్యామసుంద

[illegible] కొ[illegible] [illegible] మా[illegible]
చేసుకొనని యిట్లనిరి:- 'బ్రాహ్మణోత్తమా! శ్రీకృష్ణ [illegible]
మందిని గోపబాలురను గలసి బండెనుక [illegible]
చున్నారు. శ్యామసుందరు[illegible] [illegible]
[illegible] సఖులను [illegible] [illegible]
యొనర్చుచుండుము.'

ద్విజపత్నులిట్లనిరి:- 'నాయనలారా! [illegible]
కుడు. అతడొసంగిన [illegible] నీ వద్ద [illegible] [illegible]
గలవు. మేమిప్పుడే దీనిగొని స్వయముగా రాగలము, మీరు
శ్రీకృష్ణునకు తావునకు త్రోవజూపుచు పోవలయును.'

సూతుడిట్లనెను:- 'మునులారా! ఈమాటను వినగానే గోపకుల సంతోషమునకు మేరలేకుండెను. ఆకలిచే వారు వ్యాకులపాటు చెందియుండిరి భోజనమిచ్చుటకు ఆలస్యమ పడెనుగదా! మార్గమున నోటినుండి చొంగ కారుచున్నది నోరూరుచున్నది. దారిలోనే తిని దనివారుదమా కృష్ణు లేకుండ నూరక చూచుచుండవలసినదే.' అని యాలోచించుకొని వారిట్లనిరి:- 'అమ్మలారా! మీరు భోజనపు పళ్ళెరములను సిద్ధము చేసికొనుడు. అంతవరకు మేము నిలుచుండెదము.'

ఇది విని వారు త్వరత్వరగా దమవద్దనుండిన యన్నముసు, పప్పు, పులుసు, పచ్చళ్ళు, పరమాన్నములు, పిండి

ంలు మొదలగు భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్య పదా
ర్థముల నన్నిటిని జక్కఁగఁ జేర్చుకొని శ్రీకృష్ణుని సమీ
పమునకుఁ బోవనుద్యుక్తులైరి.

—॥—

ద్విజ పత్నులకు దామోదరుని దర్శనము

(౯౮3)

జీవులయొక్క సమస్త పురుషార్థములు భగవంతుని దర్శనము కొఱకే. నందనందనుని దర్శనమయ్యెనా జీవనము సఫలమైనట్లే. కాని ఆదర్శన మెచ్చటికిఁబోయిన దొఱకును. ఏమి చేసిన లభింపఁగలదు. ఎప్పుడు లభించును, ఎట్లు లభించును; దీనికి నిశ్చయమేమియును లేదు. ఆతఁడొక్క స్థానమున నుండఁడు. ఒక వనమునుండి యింకొక వనమునకును, అచ్చటినుండి వేఱొక వనమునకును బోవుచుండును. పోనిండొక సాధనచే లభించుట కాతఁడు సాధనసాధ్యుఁడు కాఁడు. అందుండు చోటునకుఁబోయి చూచుట కాతఁడొక్క స్థానమునంటి పెట్టుకొనియుండఁడు. ఆతఁ డొక్క తీవ్ర భక్తి చేతనే లభింపఁగలఁడు. నీ వెచ్చటికినిఁ బోకుము. ఎచ్చట నుంటివో అచ్చటనే యుండుము. నిరంతరము మనస్సుతోడనే ఆతని జింతింపుము. కర్ణములతో నాతని గుణశ్రవణ మొనర్చుచుండుము. పరస్పరము మాటలాడుకొనినచో నాతనిఁ

మెచ్చెదు మాటలాడుకొనుచుండ. ఈ విధముగ ద్విజపత్నులు పలుకుచు, సమస్త చిత్త వృత్తులను నాతని మీఁదనే యేకా మొనర్చుటచేతను నాతనియం దనురాగముచే నిండియుండిరి. వచ్చి తన రాకను దన కన్యాలకు దాని ద్వారా సూచన చేయును. ఆతనికి ఏదియు ..., ... ముందుపోవుచు నాతని సమీపమునకు జేర్చెదను. ప్రేమపు రౌకరు ఆగమన శుభ సమాచారమును జెప్పి. దేవియును మనలను దీసికొని ముందు నడచుచుండ నింక శ్రీకృష్ణ దర్శనమున కాలస్యమేమియుండును.

సూతుఁ డిట్లనెను:— 'మునులారా! కృష్ణాగమన వృత్తాంతమును వినఁగానే ద్విజపత్నులు సువర్ణ, రజత పాత్రలందు సుందర స్వాదిష్టములును; గుణయుక్తములును చతుర్విధములైన భక్ష్య భోజ్య పదార్థములను బెట్టుకొని ఉత్సాహముతో వెడలిరి. వారు ప్రియతముని జూచు నుత్కంఠ్యాను చుండిరి. అత్యంత తృష్ణను జెందిన చాతకము స్వాతి బిందువులకొఱకై వర్షాకాలమందటు నిటుఁ బరువిడునో, సతి యంతయును వియోగమును జెందిన చక్రవాకము తెల్లవారఁగనే ఆవలనుండిన దన పతికడకెట్లు పరువిడునో, నదులు మిక్కిలి వేగముతో వంకరటింకరలుగఁ బోవుచుఁ దన ప్రాణవల్లభుఁడగు బరోధి వైపునకు సంగమింపఁ బరువెత్తు నట్లు వారు స్వయముగ నలంకరించుకొని, భోజనపదార్థము

లను జేర్చుకొని శ్యామసుందరుని సమీపమునకు శీఘ్రముగఁ బోవుచుండిరి.

వీరందఱును గుంపులు గుంపులుగ నింతగా నలంక రించుకొని వ్యగ్రతతో వనమువైపునకుఁ బోవుచుండుటను గాంచి, వారి పతి, పుత్రసోదర, సంబంధులును నితరులు వారి సమీపమునకు వచ్చి వారిమార్గము నడ్డగించి యెచ్చటికి వెళ్ళుచున్నారని యడిగిరి.

వీరందఱిట్లనిరి:- 'శ్యామసుందరుఁడు ఆవులను మేఁపు కొనుచు నీసమీప ప్రాంతమునకు వచ్చినాఁడు. మేమందఱ మును భోజనమును బెట్ట నాతని కడకుఁ బోవుచున్నాము.'

వారి సంబంధులిట్లనిరి:- 'ఇచ్చట నెంతో కార్యము పడియున్నది, రేపు యజ్ఞమునకుఁ బూర్ణాహుతి. ఎంతో సామాను సిద్ధము చేయవలయున్నది. మీరిటు నిటు వెళ్ళు టలో వ్యర్థముగఁ గాలమును గడుపుచున్నారు.'

వారిట్లనిరి:- 'వ్యర్థము కాదు. ఇదియే సార్థక సమ యము, మా సర్వస్వమును శ్యామసుందరుని కొఱకే.'

వారు క్రోధముతో నిట్లనిరి:- 'శ్యామసుందరుఁడే సర్వస్వమైనాఁ లేదా ?'

ఆ ద్విజపత్నులిట్లనిరి:- 'మీయెడల మాకుగల కర్తవ్య మాతని సంబంధము చేతనే, ఆతఁడే అందఱకును బూజ

శరీరము సర్వస్వము గాఁజేసి ఆతని బ్రేమింపఁజాలరాని ప్రేమించువారిఁ బ్రేమించుటకు వీలు గావలెనని మగఁడు, మఱఁది, మొదలగు సంబంధములు సాంసారిక సంబంధములు. నిజమునకు సంబధము నందనందనుని సంబంధమునఁ గలదు.'

వారిలోఁ జాలమంది క్రోధించి యిట్లనిరి - 'సరే, మాకు సమస్తము తెలిసే యగుచో నిఁక నాటకమనే యుండవచ్చును. ఇచ్చటికి రావలసిన పని యేమున్నది ?'

సంబంధులందఱు నీవిధముగ గద్దించి పలికినను వారు తమ సంకల్పము నుండి విచలితులు కాలేదు. వారు గోపీజన వల్లభుండును, వ్రజజీవన ధనమునగు శ్యామసుందరుని సన్నిధానమునకుఁ బోవుట కించుకైనను శిథిలురు కాలేదు. వారు వారి వాక్యములను లక్ష్యపెట్టక శ్యామసుందరుని కడకుఁబోయిరి. వెళ్ళునపుడు వారిపాదములను ధరించిన కడియములు, అందెలు, నూపురములు, పట్టాగొలుసులు మొదలగునవి గలగల మ్రోగుచుండెను, మడిమల వఱకును వ్రేలాడుచుండిన జడలల్లాడుచుండెను. చేతులందు స్వచ్ఛ శ్వేత వస్త్రములచేఁ గప్పఁబడిన పళ్లెరములుండెను. వా [illegible] ధము వ్యాపించుచుండెను. వారి శరీరము నుండియును, వస్త్రములనుండియును మధురసోపేతములగు వ్యంజనముల

కాంక్షితమను సుగంధముబయలు వెడలుచుండెను, వారి ఆలోచనల యందిట్టి సుగంధము బయలు వెడలుచుండెను. వారి ఆలోచనలయందీయెడు చక్కని సుగంధము వెడలి నలువైపులకు వ్యాపించుచుండెను.

ఇచ్చట శ్యామసుందరుడును ప్రతీక్షలో నుండెను. అతడును తన కనురక్త భక్తులగు యజ్ఞపత్నులను గలిసికొనుట కభిలాషించుచుండెను. భగవంతుడు భక్తులను గలిసికొనుట కెంతటి యుత్సాహమును జూపునో అంతటి యుత్సాహమును భక్తులు భగవంతునికొఱకు చూపరు. భగవానుడిట్లనుకొనెను:- 'గోపకులు పోయి చాలసేపైనది. వారింతవఱకేల తిరిగి రాలేదు? అన్నము తేకుండి యుండవచ్చునా? ఇంతట జాగగుచున్నదేమో! వారు విడచో నాకదేమి. పోనిండుడు జాలును. భగవానుండును వికలతను జెందుచుండెను. ఆతడును సఖుని భుజముపై జేతిని వైచి అటునిటుల దిరుగుచుండెను. మాటిమాటికి నటువైపునకు జూచుచుండెను వారిరాకకై అప్పుడప్పుడు తిన్న నిక్కి చూచుచుండెను. చాల దూరమువఱకు దృష్టిని సారించి చూచుచుండెను. సరిగా నాసమయమునకు గల గల లాడు ధ్వని వినిపించెను. భగవానుని హృదయము ఉప్పొంగసాగెను. [illegible] రాగము గల భక్తులను గలిసికొనుటలో నిట్టి సుఖము దొరకును.

ద్విజపత్నులను చూచినంతనుండి సఖుని హృదయమై చేతులు వైచుకొని తిరుగుచుండిన శ్రీకృష్ణుని గాంచిరి. నేటివఱకు వారు శ్యామసుందరుని ప్రశంసను గేవలము కర్ణములతో విని రేకాని నేటివఱకు కననే లేదు. ఆహా! ఆ శ్యామల మోహనమూర్తిని గాంచఁగనే అందఱు సజల లైరి, వారి నేత్రములకుఁ దృప్తి కలిగెను. వారు తదేక దృష్టితోఁ గన్నులార్పక మనమోహనుని మధుర మాధురీ ముఖమును మత్తులై మాధుర్యము నాస్వాదించుచుండిరి. శ్రీకృష్ణుని శరీరము నవీన జలధరమువలె నీలముగ నుండెను. తళతళలాడు కనక చేల మాతని శరీరమున నలరారుచుండెను. అది శ్యామజలధరమునందున్న మెఱుఁగు తీఁగవలె నుండెను. ఆతని శిరమున శిఖిపింఛము కులము శోభ నునుచుండెను, ఆతని శరీరమున గైరికము, గంధము, .యమునారజము, అరుగదీసిన కంకరరాళ్ళ గంధము నంద మునకై యలందిరి దీనివలన నాతని శోభ విచిత్రముగ నుండెను. ఆతని భుజకాళ్ళు యుఱచేతులు కమలనాళ వలెఁ గోమలములై యెఱ్ఱగను నందముగ నుండెను. ఆతఁడు కమలముల మాలికను ధరించెను. కర్ణములందు దామరను దుఱిమెను. చేతులలోఁగూడ క్రీడాకమలములను ధరించి త్రిప్పుచుండెను. కపోలములందు ముంగురులావళి వ్రేలుచుండి నుండెను అవి కమలములమీఁద పంక్తిబద్ధముగఁ గూర్చుండి మకరంద

వా[illegible] మొగమును [illegible] ఉండెను, మనోహరమగు ముఖాన విందు మొందు మందహాస చంద్రికలు వెల్లివిరియుచుండెను.

భువనమోహన కరమగు నా శ్యామసుందర మూర్తి నందఱును నంతఃకరణములోనికిఁ దీసికొని, చాలసేపటివఱకు పరవశులై లోలోన నాలింగన మొనర్చుకొనిరి. ఈవిధముగ వారు తమ హృదయ సంతాపమును శాంతమొనర్చుకొనిరి.

అంత శౌనకుఁడిట్లడిగెను:- 'సూతా! మనస్సున నాలింగన మొనర్చుకొనిన హృదయ సంతాపమెట్లు చల్లారునో'

సూతుఁడిట్లనెను:- 'స్వామీ! ఇదంతయును మనోవిలాసము. మనము దేనిని మనస్సుతో నాలోచించెదమో దానినే కర్మేంద్రియములచేఁ జేయుచుందుము, యథార్థమగు కలయిక మనస్సుదే. శారీరక సంసర్గ మత్యంత హేయమైనది: అది మనస్సునకు స్మృతిని జాగ్రుతి కలిగించుటకే. మనస్సు కలియకుండినచోఁ గేవలము శారీరక సంయోగమువలన లాభము లేనే లేదు. మనస్సు కలిసినా శరీరమెచ్చట పడియుండినను మనస్సు సదా ఒకచోటనే [illegible] సుషుప్తి [illegible] అవస్థ [illegible] దాటిపోవుటకై నాల్గవ (తురీయ) అవస్థను గల్పించిరి. ఈ మూఁడవస్థలకు నభిమానులు క్రమముగా విశ్వ, తైజస,

ప్రాజ్ఞనాము, జాగ్రదవస్థయందు [illegible]
ననుభవించెడి అహం వృత్తులు విశ్వమునుగాంచును, నాకు
మనసు మొనర్చును. కాని స్వప్నావస్థయందు తైజసుడై స్వప్న
మందే జాగ్రతలోవలె సుఖ దుఃఖానుభవము నొనర్చును.
ఇక సుషుప్త్యవస్థయందో అహం వృత్తులు దానిలో
దన్మయమైపోవును. ప్రగాఢ నిద్రయందు స్వప్నమును గాంచ
లేదు. ఇంకనే స్మృతియు నుండదు. ఒకవిధమగు నపూర్వ
సుఖ మనుభవమునకు వచ్చును. నిద్ర లేవగానే 'నేడు
నేను హాయిగ నిద్రించితిని. మంచి కమ్మని నిద్రపట్టినది.
ఏ భావమును లేకుండె, నను,

ఏ భావమును లేకుండె నంటిరిగదా, మంచి ఆనందము
కలిగినదని యెఱగిరి. వాస్తవమునకు దుఃఖము ప్రాజ్ఞుడు
పొందక అటునిటుc దిరుగుచుండును. అహంవృత్తుల అనిత్య
దార్థములందును, సంసారిక సంబంధములందును దిరుగుచుc
జన్మాస్థి మాంసయుక్తమగు శరీరాలింగనము తో అతడు ప్రాకు
లాడుచున్నంత వఱకు చైతన్య ఘనుడగు శ్యామ
సుందరుని ప్రాప్తి యెన్నటు లభింపc గలదు. జీవుc డీ
సంబంధములన్నిటికి యొక్కయు, భౌతిక పదార్థముల
భోగవాసనను వీడి శ్యామసుందరుని వైపునకుc బోయినచో
వానికి మాత్రమే బ్రహ్మసంస్పర్శ ప్రాప్తించును. శ్యామ
సుందరుcడు దివ్యుcడు, చిన్మయుcడు. అతనియొక్క మానసిక

సంకీర్తనము సమస్త సంతాపములను నాశన మొనర్చును. భక్తి వృద్ధిచెందినచో నది ప్రేమవృద్ధి నిమిత్తమే జరుగుచుండును. జీవునకు ధనమునందును, విషయ భోగములందును నాసక్తి యుండినంతవఱకు శ్యామసుందరుఁడు వానినిఁ బిలువఁడు. కామనల నన్నిటిని వీడి తన దర్శనమునకు మాత్రమే ఉత్కంఠపడుచున్నాఁడని తెలియఁగనే ఆతఁడు నవ్వి ఆతనిని స్వీకరించును. ఆతనికి స్వాగతమును జెప్పి స్వాగత మొసంగును.

శౌనకుఁడిట్లనెను:- 'సరియే, సూతా! బాగుగనే యున్నది. కథను జెప్పుఁడు.'

సూతుఁడిట్లనెను:- 'సరియే, పళ్ళెరములతో మెఱుఁగు తీఁగలవలె మెఱయుచు నా చంద్రవదనలు వచ్చుటను భగవానుఁడు చూచి, మందహాస మొనర్చుచు, నిట్లనెను:- 'స్వాగతమ్, మంగళమ్, మంగళమ్ సాధు సాధు మీరందఱును వచ్చుటచే శుభము కలిగినది. మేము మీకందఱకును స్వాగత మొసంగుచున్నాము పళ్ళెరములను నా పచ్చిక మీఁదఁ బెట్టుఁడు. ఇచ్చటికి మా కడకు వచ్చి కూర్చుండుఁడు మా కేదైన యోగ్యకార్య ముండినఁ జెప్పుడు మేము మీ కేమి ప్రియకార్యము నొనర్పవలయును? చెప్పుఁడెంత శ్రమపడినారు!'

అమృత సిక్తములను మధురాతి మధురములగు శ్యామసుందరుని హాస్యయుక్తములగు వచనములను వినఁగానే ద్విజపత్నుల శరీరములు పులకరించి రోమములు నిక్కఁబొడిచెను. ఆహా! ఇవి యెంత సరసములుగ నున్నవి! ఎంతటి ఆకర్షణీయములుగ నున్నవి! ఎటువంటి సన్ముఖము ఎంతటి వినోది! ఎంతటి ఆత్మీయముగఁ బ్రశ్నించుచున్నాఁడు! ఈతఁడు మన మనస్సులను మథించినాఁడు. ప్రతి క్షణమును నీతఁడే మాకు వ్యాకులతను గలిగించుచున్నాఁడు. ఈతని మధురస్మృతి మా హృదయములను జీల్చుకొని, ఒకానొక మధురమయ వేదనను గలిగించుచున్నది. ఎందులకు వచ్చితిరని యీతఁడడుగుచున్నాఁడు. ఈతని కేమి ప్రత్యుత్తర మీయ వలయునో చెప్పుఁడు. ఈతఁడే మనల నాకర్షించినాఁడు. ఇచ్చటికి పోవలదని మనవారు మాటిమాటికికి నిషేధించినారు. కాని పాదములు తమకుఁదామే ఇచ్చటికి వచ్చినవి ఈతని కేదో ప్రత్యుత్తర మీయవలయును. కావున లజ్జించుచు వారు క్రిందఁజూచుచు నిట్లనిరి:- 'మీ దర్శనము కొఱకు వచ్చితిమి.'

ఇది విని దామోదరుఁడు దశదిశలు తన అట్టహాసముచేఁ బ్రతిధ్వనింపఁజేయుచు నిట్లనెను:- 'సరే, నా దర్శనము కొఱకు వచ్చితిరి. చాల సంతోషము. ఇఁకఁ గడుపునిండ నాదర్శనము జేయుఁడు. నా దర్శన మొనర్చ

టయే జీవునకుఁ బరమ పురుషార్థము. అజ్ఞానులు, మూర్ఖులు నగు వారి విషయమును వదలివేయుఁడు. జ్ఞానులగు వివేక పురుషులు నన్నే తమయొక్క నిజమైన స్వార్థముగ భావించెదరు. కావున వారు నన్నుఁ దమ కత్యంత సుహృదునిగ భావించి, ప్రియజనునివలె నిజ సుహృదునివలె, నా యందు నిష్కపట భావముతో నిరంతరమును నహైతుకభక్తినిఁ జేయుచుందురు. ఈతఁడు మనకుఁ బ్రాణసమానుఁడని లోకులనుచుందురు. నేను ప్రాణములకును బ్రాణమును. మన, బుద్ధి, దేహ, స్త్రీ, పుత్ర, పతి, ధనాదులన్నియును నా సన్నిధి చేతనే ప్రియము లగుచున్నవి. ఏలననఁగా నేనాత్మలకును నాత్మయగుఁ బరమాత్మను. నాకంటెఁ బ్రియమైనదీ ప్రపంచమున నింకెవరుండఁగలరు? ప్రియుని దర్శన మొనర్చుట యుచితమే. దర్శనమును మీరు కడుపునిండఁ జేయుఁడు. అంత మీ త్రోవను మీరు పొండు. దర్శించి తిరిగి పొండు.'

ఇది వినఁగానే ద్విజపత్నులపై వజ్రము పడినట్లుండెను. ఈ పురుషు లెంతటి వజ్రహృదయులు, ఇంతటి సౌందర్యమున నింతటి సౌకుమార్యమున నింతటి కాఠిన్యము దాగియున్నదా! ఇచ్చటినుండి వెడలిపొండని యీతఁడనుచున్నాఁడు.' అని యనుకొని వారు మిక్కిలి దుఃఖముతో నిట్లనిరి:- 'శ్యామసుందరా! ఎచ్చటికిఁ దిరిగిపోవ

లెను? ఇంక మా కింకరులగుటకు వేరొక స్థానము కలదా యేమి?'

భగవానుడు సరళముగ నిట్లనెను:- 'మీరెచ్చటి నుండి వచ్చితిరో యజ్ఞశాలలోనున్న మీ మీ భర్తల కడకుఁబొండు.'

'ప్రాణవల్లభా! అచ్చటికిఁబోయి మేమేమి చేయుదుము' అని గద్గదకంఠముతో విప్ర పత్నులనిరి.

భగవానుఁడిట్లనెను:- 'ఏ స్త్రీ కొంగులతోఁ గొంగును ముడివైచుకొని యజ్ఞమును భర్త చేయునో ఆ స్త్రీయందే పత్నీత్వముండును. పత్ని లేక పురుషుఁడు యజ్ఞ మొనర్పవీలులేదు. పత్ని లేకుండిన యజ్ఞము పూర్తి కానేకాదు' మీ పతులు యజ్ఞమొనర్చుచున్నారు. యజ్ఞ పూర్ణాహుతికి మీరుండవలసిన అవసరము వారికి కలదు. పత్ని లేక గృహస్థ ధర్మము నెఱవేరదు. మీ పతులు మీ కొఱకు నిరీక్షించుచుందురు.

ద్విజపత్నులత్యంత దుఃఖముతో నశ్రువిమోచనము కావించుచు నిట్లనిరి:- 'శ్యామసుందరా! నీవింత సుందరుఁడవై యుండియు నింత కఠోర వాక్కులు నీ వాక్కుల నుండి యెట్లు వచ్చుచున్నవి? అయ్యో! మేము సర్వమును త్యజించి నీచరణ సాన్నిధ్యమునకు శరణు వేఁడ వచ్చితిమి.

నీవు మమ్ములను దిరస్కరించుచున్నావు. ఇచ్చటినుండి వెడలి పొమ్మనుచున్నావు. ఇది మంచిదేనా ? ఇదియేనా స్వీకరించుట ! సజ్జనులగు వారొక్కసారి స్వీకరించిన మరల జీవిత పర్యంతము వదలరు. మాకింకేమియు నక్కఱలేదు. నీయుచ్ఛిష్ట ప్రసాదమును గాంక్షించుచున్నాము. నీ పాదముల కర్పించిన తులసీమాలను మా కొప్పులలోఁ దురుముకొనఁ గోరుచున్నాము.'

భగవానుఁ డిట్లనెను:- 'మీరింకను గృహస్థాశ్రమమందే యుండవలయును. మీకింకను బతి, పుత్ర, బంధువు లవసరము.'

ద్విజపత్ను లేడ్చుచు నిట్లనిరి:- 'వారికవసరమేమో కాని వారితో మాకు బని లేదు యథార్థమగు పతివి నీవు లభింపఁగా నింక వారితో మాకేమిపని ? ఎచ్చటికి పోయి మరల నిచ్చటికిఁ దిరిగిరామో నీస్థానమది. అట్టియెడ నీవు మమ్ము త్రిప్పిపంపి మీ వేదవాక్యములను నసత్య మొనర్చుచున్నా రేల ? ఇఁకఁ బతి, పుత్ర, స్వజనులయొక్క ఆవశ్యకతను గూర్చి యందుమా వారి యావశ్యకత మాకు లేదు. మేము వారి యిచ్ఛకు విరుద్ధముగా-వారి యాజ్ఞల నవహేళనముకావించి, యిచ్చటకు వచ్చితిమి ఇప్పుడు నీవు బలవంతముగ మమ్ములవారి కడకుఁ బంపినను, వారు మమ్ములను

స్వీకరింపరు. ఈ సంగతిని వారు స్పష్టముగఁ జెప్పిరి; మీరి చ్చటికి రానక్కఱలేదు, అచ్చటనే యుండవలెననిరి. కావున నిప్పుడు నీవే నీచరణ శరణమును మాకొసంగుఁడు. నీవు నిరాశ్రితులమగు మా కాశ్రయ ప్రదాన మొసఁగుఁడు.'

భగవానుఁ డిట్లనెను:- 'అట్లు కాదు. వారు యథార్థ మగు విషయమును దెలిసికొనఁజాలక రోషముతో నట్లని యుందురు ఇప్పుడు నామాటను విని మీరు మరలఁ దిరిగి పోయినచో మీ పతులును, భ్రాతలును, తండ్రులును, సోదరులును. బుత్రాదులును. అన్యస్వజనమును, కుటుంబముల లోనివారును నవజ్ఞను గావింపరు. పైఁగా నాదరించెదరు,

ద్విజపత్నులు చాల చింతించిరి. వారేమియును మాట్లాడలేదు. ఉరక కన్నుల నీరును గార్చుచుఁ గ్రిందికిఁ జూచుచుండిరి. అప్పుడు భగవానుఁడు సమస్త కర్మఫలదాతలగు స్వర్గదేవతల నాహ్వానించెను వారినిఁ జూపి భగవానుఁ డిట్లనెను:- ' చూడుఁడు, దేవగణమును నామాటను మన్నించెదరు. ఇంటికిఁ బోయినమిమ్ముల నెవరును నిందింపరు మీరు నిర్భయులరై తిరిగిపొండు.'

మిక్కిలిగ లజ్జించుచు ద్విజపత్నులిట్లనిరి:- 'ఇంటిలోని వారు ప్రసన్నులరగుటయే కాదు మేము కోరునది. మేము నీ శ్రీయంగ సంగమును గోరుచున్నాము.'

భగవానుఁ డిట్లనెను:- 'చూడుఁడు, అనురాగమును, ప్రేమయును సంగసంగము చేతనే కలుగునను కొనుట గొప్ప భ్రమ. అంగసంగ మత్యంత నికృష్టమైనది. క్షణకాలముండు నది. చివరకు దుఃఖమాత్రమే సంభవించును. నా యంగ సంగము సాంసారిక పురుషుల యంగసంగము వంటిది కాదు నాది దివ్య చిన్మయ శరీరము. నా యంగ సంగముచే నత్యధి కానురాగము వృద్ధిఁబొందును; కాని కేవల మంగసంగమే ప్రీత్యనురాగములకు ప్రధాన కారణమాయెనన నట్లుకాదు. మనసుతో నాయందనురాగ ముంచుఁడు, మీ మనస్సులను నాలో నైక్యము కావింపుఁడు. సదా చిత్తముతో నా చింతనము నొనర్చుచు నా ధ్యానమునందు మగ్నులుకండు. నాయందు చిత్తము లగ్నమొనర్చినచో నవిలంబముగ నా ప్రాప్తి కలుగును.'

ద్విజపత్న్ు లిట్లనిరి,- 'నీ యాజ్ఞను శిరసావహింపవలసినదే; కాని మేమువ్వయముగ మా చేతులతో నీకన్నమును వడ్డించి అన్నమును దినిపించి వెడలవలయునని మాకోరిక.'

భగవానుఁ డిట్లనెను:- 'సంతోషము. లేచి. [illegible] మీపతులు మీకొఱకై చూచుచున్నారు. మీరు లేకున్న వారికి జరుగదు. కావున మీరు పోయి వారి యజ్ఞము సమాప్తి కావింపుఁడు.'

ద్విజ పత్నులిట్లనిరి:- 'ప్రభూ! శ్రీ పాదసే... పూర్వకముగఁ బోఁజాలము. ఇక నీశరీరము నా మిూయిష్టము వచ్చినచోటుకుఁ బంపుఁడు,

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! భగవదాజ్ఞను శిరసావహించి, ఆ ద్విజపత్నులు వాంఛితము లేకున్నను దిరిగి యింటికి వచ్చి, తమ సంబంధులుండిన యజ్ఞశాలకు వచ్చిరి. తమ పత్నుల రాకను గాంచి వేదపాఠులగు ద్విజులు పరమ ప్రముదితులైరి. వారు వారిని నిరాదరణమును నొనర్పలేదు. వారినొక్క యప్రియవాక్యమునైనను బలుకలేదు, మిక్కిలి ప్రేమతో వారిని స్వీకరించి యజ్ఞమండలి పూర్ణాహుతినిఁ గావించిరి, మిక్కిలివైభవముగ యజ్ఞము పరిసమాప్తి చుయ్యెను,'

అంత శౌనకుఁడిట్లడిగెను:- 'సూతా! ద్విజపత్నులు సమస్తమును త్యజించి భగవంతుని శరణు వేఁడిరికదా! అట్టియెడల భగవానుఁడు వారినేల త్రిప్పివైచినాఁడు? శరణాగత వత్సలుఁడు ఆతనిని శరణువేఁడిన వారిని స్వీకరించును. వారినెప్పుడును నిరాశ గావింపఁడు,'

సూతుఁ డిట్లనెను:- 'స్వామీ! నిరాశను భగవానుఁడు కలిగింపలేదు. ఆతఁడు వారిని స్వీకరించెను. ఇంకొక చోట ద్విజపత్నులు మిక్కిలి పట్టుబట్టఁగా స సమయమున

మాఁకై దివ్య విమానములు రాఁగా, వానిపై వారి దివ్య దేహములనుంచి గోలోకమునకుఁ బంపి తనకు సహచారిణులుగఁ జేసికొనినట్లు చెప్పబడినది. వారి ఛాయలనే ద్విజుల యజ్ఞమునకుఁ బంపెను. కర్మిష్ఠులగు ద్విజులీ రహస్యము నెట్లు తెలిసికొనఁగలరు. వారు వారినే తమ పత్నులనుకొనిరి. భగవానుఁడగు రామచంద్రుఁడు ఛాయాసీతనుంచఁగా రావణుఁడా ఛాయాసీతనే యథార్థమగు సీతయని భావించి హరించినట్లే సమయమునను జరిగెను.

శౌనకుఁ డిట్లడిగెను:- 'సూతా! భగవానుఁడీ ఛాయలను జేయ నేలనో?'

సూతుఁ డిట్లనెను:- 'స్వామీ! భగవానుని వినోదమేదియో విధముగ జరుగవలసియున్నది. ప్రపంచము కర్మవాసనల తోడనే జరుగుచున్నది. కర్మవాసన లేకున్నచో ప్రపంచ ఖేలనలన మొక్కదినమైనను సాగదు, ప్రపంచములోని జీవులందఱును కర్మాధీనులై బద్ధులైనచో నీ ప్రపంచమంతయును రౌరవ నరకమగును. బద్ధజీవులీ ప్రాపంచక భోగములనే తమ సర్వస్వముగ భావించెదరు. పైసా కొఱకెంతటి పాపములనైనను జేయుచుందురు, ధనమును గూర్చుకొనుట కెన్నియసత్యములైనను బలుకుదురు. కామవాసనా పూర్తికొఱకు జనులనేక వేషములను వేయుచుందురు

మోసమును, దగాను జేయుచుందురు, కామిని, కాంచన, కీర్తి కాంతలచే నెన్ని పాపములను జేయుటకైనను వెఱువరు. అందఱును స్వార్థులైనచోఁ బ్రపంచమున దయా, ధర్మ, పరోపకార, ప్రేమ, భక్తి మొదలగు సద్గుణములు లోపించి పోవును. అట్టియెడ బుద్ధిపూర్వకముగ నతిథి సత్కారము చేయువారెవరు? భగవన్నామమును జేయువారెవరు? భగవత్కథలు చెప్పువారెవరు! అందువలన బద్ధజీవులతోఁ బాటుగా ముక్తజీవులును భగవదాజ్ఞచే నీభూమిపైఁ బుట్టుచుందురు. రాజుయొక్క గుప్తచారులు సాధారణవేషమునుండి సాధారణులతోఁ గలిసియుందురు. బందిఖానాకుఁ బోయి బందీలగుచుందురు. వీరు రాజుయొక్క కర్మచారులని యెవరును గుర్తింపఁజాలరు; కాని ప్రభుత్వము వారికిఁ దెలియును. ఇదే విధముగ భగవానుని కనుసన్నలైన వారి హృదయములందును భగవానుఁడు బుద్ధిపూర్వకముగఁ గొన్ని వాసనలను నింపివేయును. వారు తమ యథార్థరూపములతో భగవంతునితో విహరించుచుందురు. వారు ఛాయా రూపముతో నిచ్చట మానవులలో నుండి మానవులవలె నాచరించుచుందురు, జనులకు సేవాపాఠమును జెప్పుచుందురు పరోపకారమును నేర్పుచుందురు. తాము కష్టపడి యితరుల పనులను జేయుచుందురు. భగవత్సేవా పూజలను జేయుచుందురు, జయ విజయుల మనస్సున యుద్ధవాసనను భగవానుఁడు

కలిగించెను. కావున వారి ఛాయా శరీరమున రావణ కుంభ కర్ణులు జన్మించిరి. ఒక గోపిక మనస్సునఁ బ్రేమవాసన నాసంగెను. ఆమె మీరాబాయియై యీ భూమిపైఁ బ్రేమ ప్రసారమును గావించెను. ఇదే విధముగ నాయజ్ఞ పత్ను లకును గొన్ని వాసనలు శేషించియుండెను. అందువలన వారిలోఁ జాలమంది పృథ్విపై నుత్పన్నము జెంది, భగవ త్సేవా పరోపకారములొనర్చి, మరలఁ దమ ప్రతిబింబము లకబింబములోఁ గలుపుదురు. భగవానునకు పదునారు వేలమంది భార్యలు కలరు. భగవానుఁడు వారిని స్వీక రించెను. పాణిగ్రహణమును జేసికొనెను. అయినను గోప కులు వారి నెత్తుకొని పోయిరి వారందఱును వేశ్యలై వేశ్యా వృత్తిని స్వీకరించిరని వేఱొకచోటఁ గలదు. ఒకానొక ముని వారికుపదేశింపఁగా నా వేశ్యావృత్తి నొనర్చుచునే అతఁడు చెప్పిన సాధనచేఁ దమ బింబములోఁ గలిసిరఁట. ఇదంతయును భగవంతుని క్రీడ. భగవానుఁ డెట్లుంచిన నట్లుండవలయును. ఆతని యిచ్ఛలోఁ దన యిచ్ఛను మేళన మొనర్పవలయును భగవానుఁడు వారినిఛాయారూపములో ఎట్లుంచెనో అట్లుండిరి. ఒక బ్రాహ్మణుఁడు తన భార్యను రానీయలేదు. కట్టియుంచెను. దీనివలన నామె యీ పాంచ భౌతిక శరీరమును వదలివైచెను.'

అంత శౌనకుఁ డిట్లనెను:- 'సూతా! ఈ విషయమును మాకు విస్తారముగఁ జెప్పవలయును.'

సూతుఁ డిట్లనెను:- 'మంచిది, స్వామీ! ఇఁక నిప్పుడు తరువాత కథను దత్తచిత్తులరై వినుఁడు.'

—//—

ద్విజ పత్నుల అనుపమ ప్రేమ

(౯౨౨)

శరీరము బంధనములోఁబడినను హృదయము బంధనమునఁ బడదు. జీవి యజ్ఞానవశమున శరీరమునే ఆత్మగా భావించి, దాని సుఖమున సుఖించి, దాని దుఃఖమున దుఃఖపడుచున్నంతవఱకే శరీరచింత యుండును. శరీరస్థితిని దాఁటినపుడును, దాను దేహమునకు వేఱని తెలిసికొనునప్పుడును శరీరముపైనున్న వస్త్రమును వలె నెప్పుడైనను విసర్జింపఁగలుగును. ప్రేమసంబంధము శరీరసంబంధము కాదు. మనస్సుచేతనే మనస్సు దేనితో రమించునో దానికి సంబంధించినదగును. దానికిని క్రీడకిని అంతరమిదియే. అనిత్యవస్తువులందు మనస్సు స్థిరముగా నుండదు. ఒకదానినుండి యింకొకచోటునకుఁ బరువిడుచుండును. కాని నిత్యునిఁ బ్రేమించినచో [illegible]

నిజలోకమందు నెలకొనియుండును ప్రేమక్రీడనే యొనర్చుచుం డును. అచ్చటి సమస్తోపకరణములును, సమస్త లీలలును నిత్యములు, చిన్మయములు, నాశరహితములు. శ్రీకృష్ణు డాతఁడు తన నిత్యపరికరములతో నవనిపై నవతరించి, యిచ్చటను నాలీలానుకరణమునే గావించును. ఆతని లోఁగలిగిన భక్తి యెన్నాళ్ళనుండియో తపోతపాలాను చాం ముంది సాధన సిద్ధభక్తులను దనలోఁ గలుపుకొనును. నశ్వ రములగు వారి ప్రాకృత శరీరములను దివ్య చిన్మయములుగ నొనర్చి, తన పరికరములందు జేర్చుకొనును. వారికిఁక రాకపోకలు శాశ్వతముగ నాగిపోవును. వారి నిత్యలీలలోఁ ప్రవేశము గలుగును.

సూతుఁ డిట్లనెను :- 'మునులారా! ఈ యాజ్ఞిక విప్రపత్నుల ప్రేమ అలౌకికమైనది. పరిపుష్టపరిపూర్ణమైనది. ఏసుందరాకారమును జూచినను లోఁబడిపోవుటకు వీరటు నిటు దిరుగు స్వైరిణీ స్త్రీలు కారు. వీరు కులవతులగు సతీసాధ్వులు ధర్మపత్నులు. పూర్వజన్మ సంస్కారముచేతను, అనేక జన్మ సుకృతముచేతను వీరికి నందనందనుని చరణారవిందము లందనురాగము కలిగెను. సాక్షాత్తుగఁ బరబ్రహ్మ పర మాత్మ ప్రకటుండు వ్రజరాజగు నందునికడ నవతరించి నాఁడని ఒకానొక సాధువువలన విని యుండిరి. వినఁగానే వారికి దృఢ విశ్వాసము కలిగెను. అనంతకోటి బ్రహ్మాండ

నాయకుండైన హీన జనములలో నివసించుచున్నను వారు తర్కించు నవసరము లభింపలేదు. ఇట్టి సత్తర్కము పూర్వజన్మములందలి గల అంతరాయముల వలనఁ గలుగును. వీరి యంతఃకరణము జన్మతః శుద్ధమైనది. కాని ప్రారబ్ధవశమున వారికి పతులు కర్మలనే సర్వస్వముగ భావించువారు లభించిరి. వారికింకను హృదయమున భక్త్యంకుర ముత్పన్నము కాలేదు. కాని వారి యంతఃకరణమున భక్తి బీజములు కలవు.

భక్తి సంబంధము హృదయముతోఁ గలదు. ఒకని అంతఃకరణమున భక్తియుండి, రెండవవారిలో లేకున్నను వారు విరోధింపకుండినఁ గలహముండదు. ఒకానొక వ్యక్తి యింకొక తన యధీన పురుషుని తన మార్గము ననుసరింపుమని వివశునిఁ గావించుచోఁ గలహము సంభవించును. ఒక్కొక్కప్పుడు ప్రాణాపాయము సయితము వచ్చుచుండును. హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదుని బలవంతముగఁ దన మతమునకు మరల్పఁ దలఁచెను. దీనివలన గలహము సంభవించెను. హిరణ్యకశిపునకు మృత్యువు సంభవించినది. మనస్సులో నంగీకారము లేక పైపైన వివశునిగాఁ జేసి అంగీకరింపఁ జేసిన నది జరుగదు, ఎవని మనస్సు మహమోహాసుని మాధురిలో లగ్నమైనదో వారికి శారీరక బంధమేమియును జేయఁజాలదు

యజ్ఞ మొనర్చు బ్రాహ్మణుల పత్ను లొక్కసారి శ్యామసుందరుని రూపమును గూర్చిన చర్చను వినిరి. వినఁగానే వారి మనస్సులటు ఆకర్షింపబడెను. ఇప్పుడు కూర్చుండినను, నిలుచుండినను, నడుచుచుండినను, తిరుగుచుండినను ఆహార పానీయములను గొనుచున్నను ఆతని గూర్చియే చింతించుచుండిరి. ఆతని రూపమును గూర్చియే ధ్యానించుచుండిరి. కూర్చుండి యప్పుడెల్లప్పుడును నాతని గూర్చిన విషయములనే చెప్పుకొనుచుండిరి. ఆతని గుణగానము చేయుచుండిరి. యజ్ఞ సమయమునకు వారిసాధన పూర్తి యయ్యెను. శ్యామసుందరుఁడు వారికి దర్శన మొసంగుటకు స్వయముగ విచ్చేసెను. తాను వారినిఁ గృతార్థుల నొనర్చుటకై ఆఁకలితోఁ వచ్చి, తన కన్యాశ్రిత ఆత్మీయ సఖుల ద్వారా పిలిపించెను. స్త్రీ లెచ్చటికైనను వచ్చుటకు గాని, పోవుటకుగాని ధర్మశాస్త్రానుసారముగ స్వతంత్రులుగారు. బాల్యకాలమున వారు తండ్రి నడిగి పనులు చేయవలసియుండును. యౌవనావస్థలో భర్తకధీనులై యుండవలయును. వృద్ధావస్థలోఁ బుత్రుల కధీనలై యుండవలయును. ఇట్లుగాక వారు స్వతంత్రులై యిష్టము వచ్చినట్లు చేసినచో ధర్మభ్రష్ట లగుదురు. సాంసారిక కార్యములన్నింటిలో వారందఱు యిష్టము ననుసరించి కార్యము నొనర్పవలయును; కాని

భగవత్కార్యములలో నింటిలో [illegible] పెట్టి ఆపినచో వివశులు కావలసిందే.

భగవదాగమనమును విని యా ద్విజపత్నులాతని సాన్నిధ్యమునకు వెడలుటకు వివశులైరి. ఇంటిలోని వారు వారి నాపిరి కాని వారాగలేదు. వారెక్కువగ నభ్యంతరము పెట్టలేకుకూడ నుండిరి. వారి గూపములనే అభ్యంతరం పెట్టిరి, శారీరక బలమును ప్రయోగింపలేదు. వారందరును పెద్ద వారు. తెలిసినవారు. పుత్రవతులు. ఈ సమయమున బల ప్రయోగ మొనర్చుట ఉచితముగనుండదు.

వారిలో నొక బ్రాహ్మణుడు కోపిష్ఠివాడై యుండెను ఆతని భార్య సతీ, సాధ్వి, భగవద్భక్త. ఆమె నిరంతరము శ్రీకృష్ణుని రూపమును జింతించుచుండెడిది. ఇంటి పనులను గూడ చక్కగా జేయుచుండెడిది.

భగవానుడు విచ్చేసినప్పుడు, తన తోడిద్విజపత్నుల లంకార మొనర్చుకొని, పళ్ళెరములలో నన్నమును మిగిలిన పదార్థములను బెట్టుకొని శ్రీకృష్ణుని కడకు బోవుచున్నప్పు డామెయును శ్రీకృష్ణుని సమీపమునకుబోవ నుద్యుక్త యయ్యెను. ఆమె పళ్ళెరమందు సమస్త వస్తువులను బెట్టు కొని, పైన స్వచ్ఛమగు తెల్లని వస్త్రమునుగప్పెను. షోడశ శృంగారముల నొనర్చుకొని, వస్త్రాభూషణముల నలంక

రించుకొనిరి. పళ్ళెము నెత్తుకొని ఆమె పోఁబోవుసమయములో నామె భర్త వచ్చెను. ఆతఁడింతవఱకును భోజన మొనర్పలేదు. ఆతఁడు స్వభావమునఁ గోపిష్ఠి. పైఁగా నాఁకలిలోఁ గ్రోధమధికమగుచుండును. ఆతఁ డిట్లడిగెను:- 'నేఁడు బాగుగా నలంకార మొనర్చుకొని యెచ్చటికి పోవుటకు సిద్ధపడినావు?'

ఆమె సరళముగ నిట్లనెను:- 'దగ్గఱలో శ్రీ శ్యామసుందరుఁడు సఖులతోఁగూడి వచ్చినాఁడు. నా సఖులందఱును నచ్చటికిఁ బోవుచున్నారు. నేనును నాతని దర్శన మొనర్చి వచ్చెదను.'

క్రోధోద్రిక్తుఁడై యిట్లనెను :- 'ఏమి శ్యామసుందరుఁడు? ఆతఁడు నందగోపుని కుమారుఁడు, అందఱును నాతని భగవానుఁడు భగవానుఁడనుచున్నారు. కాని అది నేనొప్పుకొనను.'

సరళముగ నాతని ధర్మపత్ని యిట్లనెను - 'మీ రంగీకరింపకుండిన నది వేఱువిషయము; కాని నేను దర్శించుచుండిన మీ కభ్యంతరమేల? పెట్టనేల? నేనందఱితోఁ గలిసి పోయెదను. అందఱితోఁబాటుగా దర్శించి మరలిరాఁగలను.'

ఆ బ్రాహ్మణుఁ డిట్లనెను :- 'స్త్రీలు పరపురుషుని గాంచుట పాపము. పైఁగా నేనింకను భోజనము చేయలేదు. నాకన్నము నను బెట్టక నీవెటు పోయెదవు?'

ఆమె యిట్లనెను:- 'శ్రీకృష్ణుఁడు పరపురుషుఁడు కాఁడు. అతఁడు పరాత్పర పురుషుఁడు. అందఱకాత్మ. అందఱకును బతి. నేను భోజనమును వడ్డించెదను. మీరు భోజనమును జేయుఁడు. నా చెలులు సిద్ధముగ బయట నిలువఁబడి యున్నారు. నేను వెనుకనే పోయెదను? మీరు దయఁజూపి, నాకు వెడలుట కాజ్ఞ నొసంగుఁడు.'

క్రోధియగు నా బ్రాహ్మణుఁడు కోపముతో నిట్లనెను:- 'లేదు. నేనెన్నటికి నాజ్ఞ నొసంగను. నేను నిన్నచటికిని బోనీయను. అందఱును వెడలిన వెడలనిండు, నీవు వెడల రాదు.'

ఆమె దృఢతాస్వరమున నిట్లనెను:- 'శ్యామసుందరుని దర్శనము కొఱకు నేనవశ్యము పోయెదను. తప్పక పోయెదను. ఎవ్వరాపినను నే నాగఁబోను.'

బ్రాహ్మణుఁ డిట్లనెను - 'నా శరీరమునఁ బ్రాణమున్నంతవఱకు నీవేవిధముగను బోఁజాలవు నేఁతరులవలెఁ జెప్పి యూరకుండెడు వాఁడను గాను. నేను చేసి చూపించెదను నిన్ను బంధించెదను.'

ఆతని భార్య గంభీరముగ నిట్లనెను:- 'స్వామీ! సంయోగమాత్మతోఁ గలుగును. ఆత్మ యీ గొలుసులకును త్రాళ్ళకును బరమైనది. మీరు నా శరీరమును బంధింప

వచ్చును. ఈ రాత్రను గట్టఁజాలరు. దానితో నేను బోయి గలిసికొందును.'

అతఁడు క్రోధోద్రిక్తుఁడై యిట్లనెను:- 'మంచిది, చూతము, నీవెట్లుపోయి కలిసికొందువో.' అని పలికి అతఁడు బలవంతముగఁ దన పత్నినిఁ బట్టుకొని ఒక త్రాటితోఁ గాళ్ళు చేతులనుగట్టి, ఒక కుటీర స్తంభమునకుఁ గట్టి బయట తాళము వైచెను.'

శరీరము బంధింపఁబడిన తరువాత నామె ఆత్మ శ్రీకృష్ణునందే లగ్నమయ్యెను. ఆమె మాటిమాటికి యిట్లను కొనుచుండెను. 'అయ్యో! నందనందనుని పాదారవిందము లను స్పర్శించు నా సఖురాండ్రు మిక్కిలి భాగ్య శాలినులు, అభాగిని నగు నేనాతని కడకుఁ బోఁజాలక పోయితినిగదా!' అని యీ విధముగ నామె హృదయము పశ్చాత్తాపమను నగ్ని తీవ్రమయ్యెను. భగవద్రూపమునుగూర్చి ఆమె యే విధముగ వినినదో; హృదయమున నట్టి రూపమును ధరించి ధ్యాననిమగ్న యయ్యెను. ఈ శరీరము ప్రారబ్ధ వశమునఁ బ్రాప్తించును. శ్రీకృష్ణధ్యానముచే నామె యొక్క సమస్త సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలు సమాప్తము లయ్యెను. శరీరము కర్మ పరిణామము. కావునఁ గర్మబంధనములు సమాప్తములు కాఁగానే యిఁక నీ శరీరము నిలువఁజాలదు.

వెంటనే ఆమె ప్రాణము శరీరము విడిచి, అందరికంటె ముందుగా బోయి శ్రీకృష్ణుని గలిసికొనెను. ఆమె పాంచభౌతిక మృతశరీరమచ్చటనే పడిపోయెను. శ్రీకృష్ణునకును నాతని సఖులకును దన చేతులతో భోజనమును బెట్టు కోరిక అట్లే నిలిచిపోయెను. ఆ కోరికను భగవానుడు ఆమె ప్రతిబింబముచేనప్పుడో ఆ కోరికను బూర్తి కావించి యుండవచ్చును ఆమెబింబము శ్యామసుందరుని నిత్యపరికరమునం గలిసిపోయెను. ఆమె అతనికిం గింకరిణి యయ్యెను. అందఱికంటెను ముందుగా ఆమెయే తన సూక్ష్మమగు నాత్మచే శ్యామసుందరుని గలిసెను. తదనంతరము మిగిలిన ద్విజ పత్నులు భోజనములను గైకొని అచట్చుకుం జేరిరి.

శ్రీకృష్ణుండు భోజనమును గైకొని ద్విజపత్నుల నంద ఆను సఖుల చుట్టు కొలువుం బంపి, ఆతండిట్లనెను:- 'గోపాల! సోదరులారా! ఇప్పుడు మీ యిష్టము వచ్చినట్లు మెక్కుడు. మీ రెంతసేపటినుండియో ఆకలి యాతనలని కొట్టుకొనుచున్నారు.'

గోపబాలురిట్లనిరి:- 'కృష్ణా! నిజము మేము నీ దయ వలనచే యింతవఱకును బ్రతికితిము. నీవీ ద్విజపత్నులతో మాట్లాడుచుండిన యా హృదయమున ధుమ ధుమ ధుమధుమ మనుచున్నది. స్వామీ! వీరెప్పుడిచ్చటినుండి పోవుదురా,

మొత్తము మనకు పొట్టనిండ భోజనమును వైచి, లడ్డులను మెక్కి, కూరలను గ్రుక్కి, పాయసమును బొట్టనిండఁ ద్రావి త్రేపుచుమా యనియున్నది.'

భగవానుఁ డిట్లనెను:- 'నా కీవిషయము తెలియదా యేమి ? నేను మీ మనస్సులోని విషయమును దెలిసికొంటిని గనుకనే వారిని ద్వరగాఁ బంపివైచితిని. ఇఁక నాలస్యము చేయవలసిన పని లేదు. రండు, గుండ్రముగఁ గూర్చుండుఁడు.'

గోపకులు దీనికొఱకు ఎప్పుడెప్పుడాయని కూర్చుండిరి. కావున వెంటనే కూర్చుండిరి. భగవానుఁడు వడ్డింపసాగెను. ఇంకను నాతఁడు పూర్తిగ వడ్డింపనే లేదు, ఇంతలో గోపకు లిట్లనిరి:- 'ఇఁక మేము నిలువఁజాలము. నీవు అట్లే వడ్డించుచుండుము. ఎవరికేది లభించిన దానిని తిని మాయము చేయుచుండిరి ఇట్లు దఱుచు దినుచుండిరి భగవానుఁడు మిక్కిలి ప్రేమతోడను, ఉదారముగను వడ్డించువాఁడయ్యెను. అతని కడ కొఱతయేమి యుండఁగలదు. ఈ విధముగ నందఱును నత్యంతస్వాదిష్టములగు భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యాది చతుర్విధ పదార్థములను బొట్టనిండఁ దినిరి, వారు కంఠము వఱకు నిండ, లేచుటకైనను సామర్థ్యము లేకపోఁగా వారిట్లనిరి.- కృష్ణా! ఇప్పుడు కడుపునిండినది. అంగులను దగువాతఁ బాఱవైచెదము. ఇఁక మేమిచ్చటనే పడుండెదము' అని పలికి గోపకుల దఱును నచ్చటనే పడుండిరి.'

భగవానుండు నవ్వి యిట్లనెను.— 'శ్రీరీ! సఖులారా! అన్నము పరాయివారిది పొట్టలుకూడ అనువు తెమ్ముం దురా? ఇంతెందులకు తిన్నారురా?' అని యిట్లు పలికి, మిగిలిన యన్నమును శ్రీకృష్ణుండు పెట్టుకొని తినెను. భక్తుడు ముందుగా భగవంతునకుం బెట్టి ప్రసాదమును గైకొనును. భగవంతుండో భక్తులకుం బెట్టి, మిగిలిన ప్రసాదమును గైకొనును. భక్తులయొక్కయు భగవంతునియొక్కయు లీల లనాది కాలమునుండి వచ్చుచున్నవి, అనంతకాలము వఱ కును జరుగును.'

సూతుం డిట్లనెను:- 'మునులారా! ఈ విధముగ నానందకందుండగు వ్రజనంద జీవనుండగు ఘనశ్యామసుంద రుండు మాయచే మానవరూపమును ధరించి బృందావనమున మానవునివలె వర్తించుచుండెను. ఆయన చూచుటకు మానవబాలకుని వలెం గనంబడుచున్నాండే కాని అతని చరిత్రలన్నియును నద్భుతములును, నలౌకికములును నై యున్నవి. చరాచరములన్నియును నాతని రూపమును జూడం గానే విముగ్ధులగునట్లు మిక్కిలి ఆకర్షణముగ నుండును, ఒక్కసారి ఆతని కూర్చి వినంగానే అతనికిం గ్రీతదాసులై పోవుదురు. శాశ్వతముగ నాతని కమ్ముడువోయెదరు. ఆతని కర్మములు సనసములు నచుపమానములునై యున్నవి. వానిం గాంచిన నెన్నటికిని నేత్రములకుం దృప్తి జనింపదు.

వినఁగా వినఁగాఁ గర్ణములు తృప్తిపడవు. వ్రజములోనుండి ఆతఁడు నిరంతరమును గోవులను సంతోష పెట్టుచుండును. ఆతఁడు తన లీలలచే ద్విజపత్నులను గూడ కృతార్థులం గావించెను. వారికి తన దర్శనము నొసంగెను. వారి సంబంధుల వలన నే బాధయును లేకుండ నొనర్చెను.'

శౌనకుఁడిట్లడిగెను:- 'సూతా! ఆ స్త్రీల పతులు గాని, యితర బంధువులు గాని యేలఁ గోపమును జెంద లేదు? వారందఱును వారి యాజ్ఞల నుల్లంఘించిరి కదా!'

సూతుఁడిట్లనెను:- 'స్వామీ! శ్యామసుందరుని కృపను బొందినవారి నందఱును గృపఁజూపెదరు. నందనందనుఁడైనవో నింకఁ బ్రతికూలు రెవ రుండఁగలరు? ఈ స్త్రీల విషయముచే నీవు వారిపైఁ బ్రశ్నలడుగుటయే కాదు. వారందఱకు భర్తలైన వారికి వారు చేసినపనికి పశ్చాత్తాపము కలిగెను.'

శౌనకుఁడిట్లనెను:- 'సూతా! పాపమునకుఁ బ్రాయశ్చిత్తమునకు మించిన మాఱిందొకటి లేదు. తాము చేసిన దుష్కృత్యమునకు నిజముగ పశ్చాత్తాపము కలిగినచో పాపముల నుండి గట్టెక్కినట్లే. ఆ యాజ్ఞిక విప్రులకెల్ల పశ్చాత్తాపము కలిగినది. పశ్చాత్తాపమందు వారి హృదయముల

నుండి యెట్టి పలుకులు వెలువడెనని? దయతో మాకీ ప్రసంగ
మును జెప్పవలయును!'

సూతుఁడిట్లనెను:- 'మంచిది, స్వామీ! ఇప్పుడింక నేనా యాజ్ఞిక విప్రులయొక్క పశ్చాత్తాపకథను జెప్పెదను. మీరీ ప్రసంగమును సమాహితచిత్తులరై వినుఁడు

—//—

యాజ్ఞిక విప్రుల పశ్చాత్తాపము

(945)

అపరాధమును లొనర్చుటయును, పొరపాట్లొనర్చుటయును జీవుని స్వభావము. కపట స్వభావముతోఁ బైకి తమ చాకచక్యముచేఁ దాను బాలతోఁ గడిగిన వానివలె నటించుచుఁ దన పాపములను గప్పిపుచ్చుటకై బొంకి పాపములకై మరలఁ బాపములొనర్చుచుఁ, దన తప్పునుగూడ నటునిటుఁ ద్రిప్పి సత్యమొనర్చుటకుఁ బ్రయత్నించు వాఁడుద్ధరింపఁబడుట అత్యంత కఠినము, బాగుపడుట కారంభము పాపవికృతిలోనే కలదు. ప్రపంచములోఁ బాపమును జేయని వాఁడెవఁడు? పాపపుణ్య రహితుఁడగు ప్రభువు విషయమును వదలివేయుఁడు. అతఁడేమియును జేయఁడు, కాని కర్మను

నారంభుగ శరీరమును ధరించిన వానికి పాపములుండితీరును, పాపములొనర్చి వాని ననేక విధముల దంభముతో దాచిన యెడల నాతడు పాపమును కృపణుడు ధనమునువలెం బ్రోవుచేసికొనిన వాడగుచున్నాడు. తర్వాత సర్వమై పాపములను గాపాడుచు నరకయాతనల ననుభవించును. పొరబాటునను, ప్రమాదమునను బాపములొనర్చి, చేసిన తరువాత హృదయము పశ్చాత్తాపమును జెందినచో బశ్చాత్తాపాగ్నిచే బాపపుంజము లవశ్యము భస్మమగునని ఆశింపవచ్చును.

పశ్చాత్తాపముచే లోపలగల క్రుళ్లంతయును గాలి భస్మమై పోవును. హృదయము విశుద్ధమగును. కావున సంభవించుట యేమంత చెడ్డదికాదు. అన్నిటికంటె జెడ్డ యేమనగా బాపమును దాచియుంచి, పైకి దామేమి జేయనివానివలె నుండుట ఇట్టి వానికి బాపమందాసక్తి కలదని నమ్ముడు. కావున హృదయమున బశ్చాత్తాపము కలుగుట భగవంతునియొక్క విశేష కృపయనవలయును. ఇది భక్తుల సంపర్కమునగాక, సత్సంగమునగాక లభింపదు.

సూతుడిట్లనెను:- 'మునులారా! ఆ విప్రస్త్రీలు తిరిగి మరల యజ్ఞశాలకు వచ్చిరి. పతులతోగలిసి సమస్త కార్యములొనర్చిరి. వారు భగవదర్శనమొనర్చి కృతార్థ

లైరి. కృతార్థుఁడైనవానితో సంబంధము పెట్టుకొనిన వాఁడును కృతార్థుఁడగును. వారి సంపర్కముచే బ్రాహ్మణులకును జ్ఞానము కలిగెను. ఇప్పుడు వారికి తమ తప్పు తెలిసెను. వారిట్లనుకొనిరి :- అయ్యో! ఎంత మొంతటి పాపము గావించితిమి! రామకృష్ణు లిద్దరును సాక్షాజ్జగదీశ్వరులు. మనుష్య రూపమును ధరించి భూమిపై లీలలొనర్చుచున్నారు. అయ్యో! మేము వారు యాచింపఁగా నొక్క పిడికెడన్నము నైనను బెట్టఁ జాలకపోయితిమి. వారి యాజ్ఞల నవహేళన మొనర్చితిమి. వారి యాచన నాచరించితిమి. 'కటకట మోసపోయితిమి కాంతలపాలిటి బుద్ధి లేకపోయినది. మా యీ స్త్రీలే ధన్యలు. భగవానుని యందిట్టి యలౌకిక భక్తి యుత్పన్నమగుటకు వీ రేమిపుణ్యకార్యము లొనర్చిరో. మేము మూఢులమై పోతిమి. ఈ మా స్త్రీలు జగత్పూజ్యలైరి.'

అంత శౌనకుఁడిట్లడిగెను:- 'ఈ యాజ్ఞిక విప్రుల భార్యలు పూర్వజన్మములో నెవరు? వీరు పరమాత్మ యందు అత్యధిక ప్రీతి కలిగియుండుటకు పూర్వజన్మమున వీరు చేసిన పుణ్యమేమి ?'

సూతుఁ డిట్లనెను.- 'స్వామీ! సత్సంగమునందు ప్రేమయును సాధు సజ్జనుల చరణములం దనురాగమును, శుభకర్మల యందుఁ బ్రవృత్తియు, భగవంతునియందు భక్తి

కలిగియుండుటయును ఇవి కోటిజన్మములనుండి పుణ్యకర్మలు చేసిన యనంతరము శుద్ధాంతః కరణులు కలవారియొక్క హృదయమందే యివన్నియుఁ గలుగును. దీనికేదైన నంతరాయము కలుగుట, పూర్వజన్మములో నేదైనఁ బాప కర్మలు చేసియుండిననే. దీనికంటెఁ బశ్చాత్తాప మధికముగఁ గలిగినచో భగవంతునియందు భక్తి అధికమగును. ఈ విప్రపత్నులు పూర్వజన్మమునఁ దపస్వినులు. సప్తర్షుల భార్యలు ఒకానొక యపరాధముచే వీరు జన్మింపవలసి వచ్చినది.

శౌనకుఁ డిట్లడిగెను:- 'సూతా! వారి వలన జరిగిన యపరాధ మేమియో అదియును మాకు జెప్పవలయును.''

సూతుఁ డిట్లనెను:- 'స్వామీ! ఒకసారి సప్తర్షులందఱును గలిసి యజ్ఞ మొనర్చుచుండిరి. వారి ప్రక్క గుణవతులును, సుశీలురును, ధర్మపరాయణులగు పత్నులు వస్త్రాద్యలంకారములతో నలంకృతలై కూర్చుండియుండిరి. వారందఱును నమిత సుందర స్త్రీలు. వారి శరీరవర్ణము తప్తస్వర్ణము వలె నుండెను. అత్యంత సుందరములగు పట్టువస్త్రములను వారు ధరించియుండిరి, వారి ముఖకాంతి వందలకొలఁది శారదీయచంద్రికలను దిరస్కరించునట్లుండెను. వారు సువర్ణాభరణములను ధరించి, ప్రసన్నచిత్తముతోఁ దమ తమ భర్తల ప్రక్కనఁ గూర్చుండిరి. వారియొక్క యా దివ్య

రూపములను గాంచి అగ్నిదేవుడు వారిని మోహించెను. అతడు మాటిమాటికిని తన జ్వాలాశిఖలచే వారి శరీరమును స్పృశించుచుండెను. ఆ దేవునియొక్క స్పర్శచే నాస్త్రీల చిత్తములకు చంచలత్వము కలుగుట స్వాభావికమే. వారి ముఖములు నెఱ్ఱనయ్యెను. కన్నులు మెఱయ దొడగెను శరీరము కంపింప దొడగెను అంగములు శిథిలములు కా జొచ్చెను; కాని వారికిట్టి దశయేల కలుగుచున్నదో వారి కేమియును దెలియలేదు.

ఆ కల్పమున నంగిరమునియును సప్తమహర్షులలో నుండెను. వలసినంతగా బ్రతికల్పమందును సప్తర్షులు మారుచుందురు. అంగిరముని దీనిని గ్రహించెను. ఆతని కామభావమును గ్రహించి, ఆతనికి శాపమునొసంగెను:- 'అగ్నిదేవా! నీవింతటిగొప్ప దేవుడవయ్యు యజ్ఞసమయమున నీయిట్టి కుచేష్ట నొనర్చితివి, కావున నీవు సర్వభక్షకుడవు కమ్ము.''

అగ్నికి శాపమునొసంగి వారు పత్నులను గాంచి యిట్లనిరి:- 'యజ్ఞము జరుగుచుండుమున మీకిట్టి కామయుక్తమగు చేష్ట సంభవించినది. కావున మీరు పోయి పృథివియందు మనుష్యయోనియందు జన్మింపుడు. మా వంశమునకారగ యాజ్ఞిక బ్రాహ్మణులు మిమ్ము గ్రహించెదరు వారికి మీరు పత్నులగుదురు.'

మునులు కోపమును జెందుటకు గ్రహించి, యామునిపత్నులు భూమి మీఁద శిరస్సునుంచి వారికిఁ బ్రణామములను గావించుచు నేడ్చుచు నిట్లనిరి:– 'మునివరులారా! ఇందులో మా యపరాధ మేమియును లేదు. అగ్నికి మాయెడల నిట్టి భావము కలదని మాకు తెలియుటచే తెలియదు. అట్టి యెడ మాకిట్టి దారుణశాపము నేల నొసంగితిరి? స్త్రీలకుఁ బ్రాణపతి వియోగము మృత్యువుకంటె నధికమైనది. స్త్రీలితరుల భయమువలన భర్తను శరణు వేఁడుచుందురు. అట్టియెడలఁ దమభర్తయే క్రుద్ధుఁడైనచో నెవ్వని శరణు వేఁడవలయును? కావున మీరు మాపైఁ గృపచూపవలయును.'

ఇది విని అంగిర మహాముని యిట్లనెను:– 'స్త్రీ యత్యంత కామపీడితురాలైనచో వారి శరీరము శుద్ధముగును. వారప్పుడు దేవ పితృకార్యములకు అధికారిణులు కారు, కావున మీ కిప్పుడు మాతోఁగూడి యజ్ఞమొనర్చుట కధికారము లేదు.'

మునిపత్నులిట్లనిరి:– 'మేము బుద్ధిపూర్వకముగ నీపనినిఁ జేయలేదు. బుద్ధిపూర్వకముగ నే స్త్రీ పరపురుష సంపర్క మొనర్చునో ఆమె నరకమునకుఁ బోవును. మాకు తెలియకుండఁగనే అగ్ని యిట్టి కుచేష్టను జేసియున్నాఁడు. స్వామీ! గౌతమ మహాముని పత్నిని దేవేంద్రుఁడు కపట మొనర్చియు ఆమెను మరల నామెపతి లభించినాఁడు.

మీవచన మసత్యము కారాదు. మాకు మరల మీప్రాప్తి యెప్పుడు కలుగఁగలదు ?

దీనిని విని, అందఱకును బతియందు ప్రేమకలదని తెలిసికొని మునులకును దయకలిగెను. వారును నేద్యనారం భించిరి వారిట్లనిరి:- 'మునిపత్నులారా ! ప్రపంచమునం దెవరెవరి ననుగ్రహింపఁ గలరు; అనుగ్రహింపను లేరు, శాపము నొసఁగఁజాలరు. ఇవన్నియును బూర్వజన్మ సంస్కారముల చేతను, ప్రారబ్ధవశమున జరుగును. మనకింతవఱకే సంస్కారము కలదు సంస్కారము సమాప్తము కాఁగానే యెవ్వరును నెవ్వరిపద్ద నుండఁ జాలరు. చేసినకర్మ మనుభ వింపక తీరదు. ఏలనసఁగా భోగములు భోగించుటకే యేర్పడు చుండును. ఇప్పుడింక మీతో సంబంధమును బెట్టుకొనుట మాకు ధర్మముకాదు.'

దీనతాస్వరమున మునిపత్ను లిట్లనిరి:- 'మే మేపాప మును జేయలేదు.'

మునియిట్లనెను:- 'మీరు చేయకపోవచ్చును. మీ ప్రారబ్ధమున జరిగియుండవచ్చును. ఇతరునిచే ననుభవింపఁ బడిన స్త్రీసఁ దనకడ నెవఁడుంచుకొనునో అతఁడు నరక గామి కాఁగలఁడు. ఇట్టి స్త్రీ చేతి హవ్యమును దేవతలు గ్రహింపరు. కవ్యమును బితరులు గ్రహింపరు. అందువలన

శాస్త్రకారులు చెప్పినట్టి పండిన పాపము, యజ్ఞముచేఁ బ్రక్కనుండి కూర్చుండిన ధర్మపత్నిని విడిచి యత్నముతో రక్షించెదరు. ఈ రెండు వస్తువులు ఇతరులచేఁ దాఁకఁబడి నచో నశుద్ధములగును, తాను దాఁకిన విశుద్ధములగును. కావున మీ వర్ణము మీమిపై జన్మింపఁబడి నారును'

అంతఁ జింతాక్రాంతులై మునిపత్నులిట్లనిరి:- 'అయితే స్వామీ! మా యుద్ధారమున కుపాయమును జెప్పుఁడు.'

అంత నాంగిరసుఁడు యిట్లనెను!- 'మీరుపోయి వ్రజమునఁ బుట్టెదరు, మీరచ్చట యాజ్ఞిక విప్రులకు పత్నులయ్యెదరు. అచ్చట శ్రీకృష్ణుని దర్శనమాత్రము చేతనే మీరు గోలోకమున కధికారిణులు కాఁగలరు.'

ముని పత్నులిట్లనిరి:- 'స్వామీ! వాసనలు భోగముచేతనే పోవును. మీరు చెప్పినట్లు మా మనస్సులలో నిప్పుడు దీనిని మిమ్ములను బోధించెడి వాసనయే యున్నది అది యెప్పుడు నెఱవేరఁగలదు?'

ముని యిట్లనెను:- 'మీరు మీ బింబరూపములచే గోలోకమున కధికారిణులయ్యెదరు; కాని భగవానుఁడు మీ ఛాయారూపములనొసఁగి బ్రాహ్మణుల కడకు బంపును. వానివలన మీరు వారికి పత్నులయ్యెదరు. వాని యంశలచే వచ్చిన మీ మాకు పత్నులయ్యెదరు.'

ఇట్లు వినఁగానే వారలు దుఃఖితులైరి. వారే వచ్చి యా యజ్ఞపత్నులైరి.

అంత శౌనకుఁ డిట్లడిగెను :- 'సూతా! ఆ ముని పత్నులకేమియును దోషము లేదుకదా! అట్టి యెడ ముని వారికేల శాపము నొసంగినాఁడు?'

అంత శీఘ్రముగ సూతుఁ డిట్లనెను:- 'స్వామీ! ఇది శాపమెందులకైనది. ఇది అనుగ్రహమే. అచ్చట యజ్ఞ ధూమమును పీల్చి పీల్చి చచ్చుచున్నారు. భగవత్ప్రాప్తి లేదు. ఇచ్చట వారికి భగవద్దర్శనము చేతనే గోలోకమున కధికారిణులైరి. భగవంతుఁడేది చేసినను శుభమునే యొనర్చును. దీనిని గ్రహించి, చేతనైనంత వఱకు మనము విషయములకు దూరముగ నుండి నిరంతరము కథాకీర్తనము లందే కాలమును గడుపవలయును. తన్ను దాను శ్రీకృష్ణునకు సమర్పించుకొనినా భగవానుఁడట్టివాని నెప్పుడో ఒకప్పు డనుగ్రహించి తీరును. భక్తులతోడి సాంగత్య మెన్నటికిని వ్యర్థము కాదు. వానికెప్పుడో యొకప్పుడు సుపరిణామము కలుగును, చూడుఁడీ విప్రపత్ను లెన్నిదినములనుండి యీ బ్రాహ్మణులతో నుండిరో! వీరితో నుండఁగా వీరికెందరో పిల్లలు పుట్టిరి, వారితోఁగూడి యెన్నో యజ్ఞముల నొనర్చిరి. అయినను వీరు శుష్క-కర్మఠులుగనే నిలిచిపోయిరి. ఇంకెవరో నిరంతరము శ్రీకృష్ణలీలా చింతనమునందే వారు

విన్న రూపమును జింతించుచు ధ్యాన నిమగ్నలైరి చివరకు వీరికి భగవద్దర్శనము కలిగెను. భగవద్దర్శనమును బొంది యెప్పుడు వీరెప్పుడు కృతార్థలైరో, వారి సంసర్గముచే వీరి పతులకును దమ పూర్వాపరాధములకు బశ్చాత్తాపము కలిగెను.

శౌనకుఁడిట్లడిగెను:- 'అయితే సూతా! ఏమి పశ్చాత్తాపము కలిగినది? దీనినే చెప్పుము. ఈ కథ మధ్యలోఁ బ్రాసంగికముగ వచ్చినది.'

సూతుఁడిట్లనెను:- 'స్వామీ! ఆ యాజ్ఞిక బ్రాహ్మణులు. యజ్ఞమును సమాప్తము కావించిన తరువాతఁ దీరికగాఁ గూర్చుండి పరస్పర మిట్లనుకొనిరి:- 'కటకటా! మనము సమస్తవర్ణములలో శ్రేష్ఠుల మనుకొనుచున్నాము, యుద్దేశ్యమున మనము ద్విజన్ములము కాము, త్రిజన్ములము. తల్లి గర్భమునుండి జన్మించుటయు, గాయత్రీ మంత్రోపదేశమును బొందుట అను నీ రెండు జన్మములును ద్విజులకుఁ బ్రసిద్ధములు. గొప్ప గొప్ప యజ్ఞముల దీక్షను గైకొనుటకై, అనేక యజ్ఞములను జేయుటకై మూఁడవ జన్మయగు దైక్ష జన్మకలదు. మనకు మూఁడుజన్మలున్నను భగవద్భక్తిశూన్యమగుటచే యివి యన్నియును వ్యర్థమై పోయినవి. ఏ విద్య నందనందన చరణారవిందములందు భక్తిని బుట్టింపదో అది విద్యకాదు, అవిద్య. కావున భక్తి శూన్యముగు

టచే మన విద్యయనువ్యర్థమైనది. మన మిన్ని దినములనుండి బ్రహ్మచర్య వ్రతపాలన మొనర్చితిమి. అది భక్తిహీనమగుటచేఁ గేవలము దంభమాత్రమని తెలిసిపోయినది. మన మెన్నో కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతము లొనర్చితిమి. అవియును భక్తిహీనములుగఁ జేయ బడుటచేఁ గేవలము శరీరమును శుష్కింపఁ జేయుటకు మాత్రమే వినియోగ పడినవి. మనము జ్ఞానులమనుకొంటిమి; కాని మనము జ్ఞానులము కాక జ్ఞానమానులమని తేలిపోయినది. మనయాచరణ మజ్ఞానుల వలె నైనది.'

అంతనొక వృద్ధవిప్రుఁడిట్లనెను:- 'అయ్యలారా! ఇందులో మన యపరాధముమాత్ర మేమున్నది? చేయువాఁడును, జేయించువాఁడును నా శ్రీహరియే. అతఁడెప్పు డెవనిచే నేమి చేయింపఁదలఁచునో, దానిని వివశులమై చేసి తీరవలసినదే. ఇంకెవరి వశమునను నది యుండదు. గొప్ప గొప్ప జ్ఞానులును నంతయును మఱచి మాయలోఁబడి పోవుచుందురు. చిరకాలము వఱకు జపానుష్ఠాన, మౌన, బ్రహ్మచర్య సాధన, భజనలొనర్చినప్పటికిని జాలమంది జారి పోవుచుందురు. వారి భావము దూషితమగుచుండును. భగవానుని యొక్క గుణమయమగు దైవమాయ అత్యంతప్రబలమైనది. ఇది గొప్ప గొప్ప యోగుల మనస్సులను గూడ మథించి వేయుచుండును. కావున్నను జూడుఁడు. మన జన్మ

విశుద్ధ బ్రాహ్మణకులమునఁ గలిగినది. సదాసదాచారపాలన మొనర్చుచు వచ్చితిమి. యథాశక్తిగ వేదాధ్యయనమును, జప, యజ్ఞ పరోపకారములను జేసియుంటిమి. అన్నివర్ణము లకును గురులము. అందఱును మనలను విద్వాంసులని ఆద రించుచుందురు, ఇన్నియున్నప్పటికిని మనము భగవన్మా యకు మోహితులమైతిమి. మనము అభిమానమునకు వశీ భూతులమై మన పరమ స్వార్థమును మఱచిపోతిమి. భగ వంతుఁడు మన సమీపమునకు వచ్చినను నాతని యందు మన కనురాగము కలుగ లేదు."

అంత నింకొక బ్రాహ్మణుఁ డిట్లనెను:- 'అయ్యా! మనము అభిమానములోనే మరణించితిమి. పదిమంది పండితు లవారు, పండితులవారని, పాదముల మీఁదఁ బడఁగానే ఉబ్బి తబ్బిబ్బులైతిమి అప్పుడు మనమే అందఱికంటె గొప్పవారమనుకొంటిమి. ఏ స్త్రీలు మన కధీనురాండ్రని అనుకొనుచున్నామో వారు మనకంటే లక్షగుణములు మేలు, వీరికి యజ్ఞోపవీత సంస్కారము జరుగలేదు, వీరు గురుకుల మున వసించి పావన, వేదాధ్యయన, గురు శుశ్రూషాది శుభకర్మల నైన నొనర్పలేదు వీరు కృచ్ఛ్ర చాంద్రాయ ణాది తపములను జేయలేదు. శరీరమును శుష్కింపఁ జేయ లేదు. వీరు ఆత్మతత్త్వాన్వేషణమునకై శాస్త్ర చర్చలను, తర్కమును నొనర్పలేదు. వీ. కేట్లిఁ బవిత్రత యుత్పన్నమైన

నదియును లేదు. స్త్రీలకు శాస్త్రము లందు పురుషులకు వలె శౌచమునందు సగము నియమములే చెప్పఁబడినవి, వాని నైనను వీరు పాలింపలేదు. వీరు శౌచమును సరిగాఁ బాటింపకుండు నట్లుగ వీరి శరీర మేర్పడినది. అపవిత్ర జలాదులచే వీరి శరీరము తడియుండును. భర్తలతోఁ గూడి చేయు శుభ కర్మలందే వీరికిఁ బ్రవృత్తియుండును లేకున్న వీరి ప్రవృత్తి సాంసారిక కార్యములందే అధికముగనుండును, అన్నియు నిట్లుండినను వీరికి జగద్గురు పరాత్పర ప్రభువగు శ్రీకృష్ణ చంద్రుని చరణారవిందములం దింతటి యనుపమానురాగము కలిగినది. వీరు ధన్యలు, మన మీ మాన ప్రతిష్ఠలకును, స్వర్గలోకమునందే దిగఁబడితిమి. జీవితమునకుఁ జరమలక్ష్యము భగవత్ప్రాప్తి. దానికి మనము వంచితుల మైతిమి. మనము బుద్ధిపూర్వకముగ మృత్యుముఖమునఁ బ్రవేశించినట్లున్నది. ఎవఁడు నందనందనుని చరణారవిందములందుఁ జిత్తమును లగ్న మొనర్చినాఁడో అట్టి వాఁడు మృత్యుపాశరూపమగు గార్హస్థ్య సంబంధమును ద్రెంచుకొని సంసార బంధనము నుండి విముక్తిఁ జెందినవాఁడే యగుచున్నాఁడు. సంస్కార హీనములగు మన భార్యలకు యోగేశ్వరేశ్వరులకును నీశ్వరుఁడును బుణ్యశ్లోకుఁడునగు వాసుదేవ భగవానుని యందిట్టి సుదృఢ భక్తి కలుగుటయును, సంస్కారాదులచేఁ గూడుకొన్నను మనమిట్లు హీనముగ నుండుటయు

నత్యంత దుఃఖకరమును, ఆశ్చర్యకరమును, ఖేదకరమును లజ్జాకరమునగు విషయము మన హృదయము ప్రభు ప్రేమ శూన్యమైనది. మనము భగవద్భక్తికి వంచితులమైతిమి. చూడుడు మనలను భగవంతుఁడు ఆఁకలిచేఁ బిడికెడన్నమును యాచించినాఁడు. అదియును మనము లోభవశమున నీయఁ జాలక పోయితిమి,'

అంతి నొక్క అత్యంత భావుక విప్రుఁ డిట్లు నిట్లనెను :- 'ఓయీ! భగవానుఁడు యాచింపలేదు, ఆప్తకాముఁడగు ప్రభువునకు యాచింపవలసిన పని యేమున్నది! విశ్వమున కంతకును నన్నమును బెట్టు వాని కాఁకలేమి చేయఁ గలదు ? ఈ విషయమున భగవానుఁడు మనలను కృపఁ జూచెను. మనకు బుద్ధిచెప్పుటకే లీలఁ నొనర్చెను. మనము మన యథార్థస్వార్థమును మఱచి, నాశవంతము లును నగు నీ దేవతలతోఁ గూడి స్వర్గసుఖముల సరస్వ మను కొని వానికొఱకు సంతతము ప్రయత్న మొనర్చుచుంటిమి. గృహస్థసుఖములం దున్మత్తులమై, అవియే మనకు స్వర్గమందును ప్రాప్తింపవలయునని చింతించి యజ్ఞ, దానాదులొనర్చుచుంటిమి. సజ్జనుల కేకైక గతియగు నందనందనుఁడు గోపకులను బంపి మన మోహనిద్రను భంగము కావించెను. మనకు గృహస్థ సుఖముకంటె గొప్ప వస్తువు కలదను నాలోచనమును జేయు నవకాశమును గావించెను.

కాకున్న స్వయముగఁ బూర్ణకాముఁడును, చరాచరజీవులకు కైవల్యాది కోరికలను గూడ నొసంగువాఁడును, వాంఛా కల్ప తరువనఁబడువాఁడను, ఈశ్వరులకును నీశ్వరుఁడును, బృందావన విహారియగు శ్రీకృష్ణునకు మనవలనఁ గైకొన వలసిన దేముండును. ఈ మిషతో నాతఁడు మనలను మేల్కొలుపుటకై యిదంతయుఁ జేసెను.

అంత నాశ్చర్య చకితుఁడై యజ్ఞమున కాచార్యుఁడైన వృద్ధబ్రాహ్మణుఁ డిట్లనె :- 'నాయనా! యథార్థమంతే. ఈ లక్ష్మి అత్యంత చంచల యని చెప్పఁబడినది ఏ లక్ష్మీదేవి యొక్క యనుమత్కృపకొఱకై బ్రహ్మాది దేవతలును నభిలషింతురు చుందురో అట్టి మూర్తీభవించిన లక్ష్మీదేవి తన చంచలతను వీడి, అహంకారాది అవగుణములను త్యజించి నిరంతర మెవని పాదములకడ పొరలాడుచుండునో అట్టి పూర్ణ కాముఁడగు ప్రభువు అన్నమును యాచించుట మనల మోహితుల నొనర్చుట కొఱకే. మన మనస్సుల నటు ఆకర్షించుట కొఱకై యిట్టి లీల నొనర్చినాఁడు. నందనందనుఁడే యజ్ఞము, దేశము, కాలము, సమస్త ద్రవ్యములు, మంత్రములు, తంత్రములు, ఋత్విజులు, అగ్ని, దేవతలు, యజమానుఁడు, ధర్మము వీని స్వరూప మని మనము వేదములలో వినియుంటిమికదా. అతఁడు చరాచర విశ్వమునకుఁ బ్రభువు. అతఁడు ధర్మ సంస్థాపనార్థము అవని

యందవతరించినాఁడు, నేఁడీ యదువంశమందు అవతరించి నాఁడు. ఇవన్నియును నెఱిఁగియుండియు నెఱుంగనివారివలె నైతిమి, భ్రమచేఁ బిడికెడన్నమును యాచించువాఁడు భగవానుఁడగునా యని యనుకొంటిమి. అయ్యో! మన కెంతటి కుబుద్ధి కలిగినది !'

ఇవివిని ఒక యాజ్ఞికుఁ డిట్లనును:- 'అయ్యా! అయిన దేమో అయినది. మనమందఱమును భగవంతుని మాయలో దిరుగుచున్నాము. అతఁడే మనయీబుద్ధి నిట్లొనర్చినాఁడు. అందువలన మనకిట్టి అపరాధము సంభవించినది. అయినను మనము మిక్కిలి అదృష్టవంతులము. మనము భక్తులము కాకున్నను మన అర్ధాంగినులు భగవద్భక్తులు. వారి సంసర్గము చేతనే తరింపఁగలము. వారి యనుగ్రహముయొక్క ఫలముచేతనే, మనబుద్ధియును వారి భక్తి ప్రభావముచేతనే నందనందనుని యందు నిశ్చలమైనది.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఈవిధముగ నా యాజ్ఞికు లందఱును హృదయపూర్వకముగఁ దమ యపరాధమునకుఁ బశ్చాత్తాపమును జెందుచు నందఱును గలిసి మాటిమాటికి భగవంతుని పాదపద్మములకుఁ బ్రణామములు గావించుచుఁ దమ యపరాధములను క్షమింప వేఁడుకొనుచు నందఱును గలసి యిట్లనిరి:- "ఎవని యొక్క మోహినీ మాయచే మోహితులమై మందమతులమై కర్మమార్గమం

దటుసిటుం దిరుగుచుంటిమి. ఇట్టి అకుంఠబుద్ధిగల నంద నందనుని చరణారవిందములకు మా నమస్కారముల నర్పించుచున్నాము ' ఆతని మాయచే మోహితులమై నామమునకు బ్రాహ్మణులమైన మాయెడల భగవానుడు ప్రసన్నుడగుంగాక ! అజ్ఞానులమగు మా యపరాధములను క్షమించుంగాక ! మేమాతని చరణములకుం బ్రణామ మొనర్చెదము.' ఈ విధముగ నందఱును గలిసి భగవానుని క్షమింప వేడుకొనిరి.

అంత నొకం డిట్లనెను:- 'అయ్యా! అందఱమును గలిసి భగవానుని దర్శనమును జేయుదము. ఆతని కడకు బోయి క్షమాపణమును జెప్పుకొందము.'

అంతనొక వృద్ధ బ్రాహ్మణుం డిట్లనెను:- 'భగవానుం డంతర్యామి. అతండు ఘట ఘటములందు గలవిషయముల నన్నిటినిం దెలిసికొనంగలండు. ఈకంసుండతి దుష్టుండు. మన మాతని నగరమున నివసించుచున్నాము. ఈ దుష్టుండు భగవానునిం జంపుటకుం బ్రయత్న మొనర్చుచున్నాడు. ఆతం డేమి చంపంగలండు. తానే చావంగలండు. కాని యీ సమయమున పోవుట ఉచితము కాదు. లోకులు నానారకములుగ శంకించెదరు ఎవ్వరైనను బోయి యీ దుష్టునకుం జెప్పిరా. క్రొత్తచిక్కు వచ్చిపడును. స్త్రీల విషయము వేఱు. ఈ సమ

యమునఁ బోవుట ఉచితము కాదు. తర్వాత నెప్పుడైనను భగవత్కృప కలిగిన దర్శింప వచ్చును.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఈ విధముగ భగవద్దర్శనేచ్ఛయున్నను, వారు కంస భయముచే నచ్చటికిఁ బోఁజాలక పోయిరి. యజ్ఞమును సమాప్త మొనర్చి వారు మథురకుఁ బోయిరి. భగవానుఁడును గోపబాలురను వెంటఁ బెట్టుకొని సాయంకాల మగుటను దెలిసికొని బృందావనమునకుఁ బోయెను. ఇఁక నిప్పుడింద్రునకు గర్వభంగము నెట్లొనర్చెనో ఆలీల నభివర్ణించెదను.'

——//——

గోపకు లింద్రయాగమును జేయ నుద్యమించుట

946

మానవుఁడు సామాజిక ప్రాణి, సామాజిక శోభ ఉత్సవముచేఁ గలుగును. మానవులకు ఉత్సవములందు స్వాభావిక రుచియుండును. ఒక్కొక్క పరిస్థితిలోఁ బశువుఁగానైన నుండవచ్చును లేక అతి ఉచ్చకోటికిఁ జెందిన మహాపురుషుఁడగు జ్ఞానిగానైన నుండవచ్చును. సాధారణులకుఁ గొంచెము మాత్సర్యమే వలనను, కొంచెముగ నుత్సవము,

వైభవము, నృత్యగానములు, పై మెరుపులుండ వలయును. ఉత్సవములందు బంధువులందఱును, ఇష్ట మిత్రులును. ప్రియులును సమావేశమయ్యెదరు. అందఱితోఁ గలిసి మెలసి తిరుగుట జరుగును. అందఱును గలిసి దేవపూజ నొనర్చెదరు. అందఱును గలిసి భోజన మొనర్చెదరు. గృహముల నలంకరించెదరు. శుభకర్మానుష్ఠానము జరుగును. మంచి రుచికరములగు వివిధ పదార్థములు తినుటకు దొఱకును గొప్ప విచిత్రానందము కలుగును. అందఱి మనస్సులందు నుత్సాహముండుటచే దాని నుత్సవ మందురు. భారతీయ సదాచారమందు నిత్యోత్సవము కలదు. పర్వతముగాని ఉత్సవముగాని లేని మాసముగాని,పక్షముగాని, దినముగాని మన సంస్కృతిలో లేదు. ఆర్యులకు పుట్టినది మొదలు చచ్చు వఱకు ఉత్సవములే ఉత్సవములు. ఈ ప్రాణియొక్క జన్మ ఆనందమునుండి కలిగినది ఆనందములోనే ఉండఁగోరు కొనుచున్నది. అందువలనఁ బర్వములను, ఉత్సవములను జనులు మిక్కిలి యుత్సాహముతోఁ జేయుచుందురు గొప్ప గొప్ప ప్రయత్నము లొనర్చుచుందురు.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! భగవానుఁ డగు శ్రీకృష్ణ చంద్రుఁడు వ్రజములోనుండి గోపబాలురతో నిత్యమును వివిధములగు క్రీడలను జేయుచు గోపకులను, గోపికలను సంతోషపెట్టుచుండెను! అతని చరిత్ర లక్ష్యయును. నలౌకిక

ములు. ఖేలనములన్నియును ప్రాకృత బాలకుల వలెనే యుండును. కాని ఆతని వైపున కందఱ నాకర్షించు నొక విలక్షణత కలదు.

ఒక దినమున నందుఁడు వ్యగ్రుఁడై యుండుటయును, శ్రీకృష్ణుఁడు కాంచెను. గోపకులందఱును సావడియందు కూర్చుండి యుండిరి. ప్రాత ప్రాత పుస్తకములను తెఱచి చూచుచుండిరి. 'ఇన్ని బియ్యపు బస్తాలు కావలెను బియ్యము తునుకఁ గూడదు. అక్షతలుగ నుండవలెను. ఇన్ని బస్తాలు యవలు కావలెను. వానిని నీటిలోఁ గడిగి బాగుగా నెండింప వలెను. దానిని బాగుగా దంప వలయును దానిపైఁ బొట్టుండ రాదు. నువ్వులిన్ని బస్తాలను దేవలయును. అవన్నియును నల్లనివిగనుండ వలయును. వానిలో జీవజంతువులుండరాదు. అన్నిటిని విదిలింపుఁడు, పేరుఁడు తిర్యాతిఁ జివరకు కడుగుఁడు. చక్కెరనిఁత తేవలెను. ఆవునేయియే కావలయును. గేదెలు మొదలగువాని నేయి దానిలోఁ గలపరాదు. ఫలాని వస్తువు లిన్ని కావలయును. ఫలాని సమిధలు కావలయును. ఫలాని వస్తువు లచ్చట దొఱకును. వస్తువులన్నిటిని శీఘ్రముగ సేకూర్చుఁడు.' అని పురోహితుఁడు చెప్పుచుండెను. పురోహితుని వాక్యములను విని గోపకులటునిటుఁ బరువెత్తు చుఁడిరి. ఒక్కొక్క రేదేదియో తెచ్చుచుఁడెను. ఇంకఁ గొందఱు కొనియో వస్తువుల నిటునుండి అటుఁ బెట్టుచుండిరి.

గోప గోపిక లందొకవిధమగు గలవరము బయలుదేరెను. అది సముద్రపు పోటువచ్చి నట్లుండెను.

ఈ ప్రయత్నమంతయును దేనికొఱకోయని శ్రీకృష్ణుఁడాలోచించి, యాతఁడు కూతూహల వశమునఁ బోయి వ్రజేశ్వరుని సమీపమునకుఁ బోయి కూర్చుండెను. మెల్లగా నిట్లనెను:- "నాయనా! నేఁడేమున్నది. ఈ ప్రయత్నమంతయును దేనికొఱకు! నేఁడేమి యుత్సవము! ఆ యుత్సవము పేరేమి! దానిలో నేమి చేయఁబడును!'

నందుఁ డిట్లనుకొనెను:- 'ఈ కృష్ణప్ప చాల కుతర్కి. నాకును సమాధానము చెప్పుటకుఁ గుదురని ప్రశ్నల నడుగుచుండును. నేనేమి, గొప్ప గొప్ప ఋషులును మునులును మొదలకి ఒడ వలసిన దే. కావున దీనిని నేను దాఁట వేయవలయును.' అని యాలోచించి యాతఁడిట్లనెను:- 'నాయనా! ఇది పెద్దవారిపనిలే. వీనితో నీకేమిపని. నీవుపోయి గోపబాలురతో నాడుకొనుము రా! నాయనా!'

ఇది విని భగవంతుఁడు పట్టుదలతో నిట్లనెను :- 'లేదు నాయనా! నేనివ్వేళ నీవిషయమును దెలిసికొనక యే పోఁజాలను. అది వృద్ధులపని యని మీరు చెప్పుచున్నారు. ఇప్పుడు మీరు వృద్ధులైతిరి. భగవానుఁడు మీ కన్నులను మాయఁ జేసినచో నంతయు నేనే చేయవలసి యుండును. అందువలన నేనిప్పటినుండియే తెలిసికొనుట మంచిది.'

ఈతఁ డంగీకరించెడు వాఁడు కాఁడని నందుఁడు గ్రహించి యిట్లనెను :- "వత్సా! ఇది యింద్రభగవాను నకుఁ జేయు వార్షిక పూజోత్సవము."

'ఉత్సాహముతో శ్యామసుందరుఁ డిట్లనెను:- 'ఈ ఉత్సవమున నేమి జరుగును నాయనా!'

ప్రేమతో నందుఁ డిట్లనెను :- 'నాయనా! ఇందు యాగము జరుగును. సామగ్రి నంతయును సేకూర్పవలయును. నిరుడు నీ జరిగినది. నీవు గుర్తుండదు ఆటలలోఁ బడిపోయితివి పెద్ద యజ్ఞమంటపము కట్టఁబడును. దాని నలంకరింపవల యును; దానిలోఁ దిలలు, బియ్యము, యవలు, పెరుగు, నేయి, మజ్జిగ, వెన్న, బెల్లము, తేనె మొదలగు ద్రవ్యముల నన్నిటిఁ దేవలయును, మండపము నలంకరింపవలయును. గొప్ప వైభవముగ యజ్ఞము జరుగును.'

శ్రీకృష్ణుఁ డిట్లడిగెను :- 'నాయనా! దానినిఁ జేయించున దెవరు?

నందుఁ డిట్లనెను :- 'ఓరీ తండ్రీ! గొప్ప గొప్ప మునులు వచ్చెదరురా. గర్గ, గాలవ, శాకల్య, శాకటాయన, గౌతమ, కణ్వ, కణ్వ, వాత్స్య, కాత్యాయన, సౌభరి, వామదేవ, యాజ్ఞవల్క్య, పాణిని, ఋష్యశృంగ, గాగముఖ, భరద్వాజ, వామన, వ్యాస, శృంగి, సుమంతు, జైమిని, కచ, పరాశర, మైత్రేయ, వైశంపాయనాది సమస్త

ఋషులును మునులును విచ్చేయుదురు. వీరే విధ్యుక్తముగ నింద్రయాగమును జేయించెదరు.'

భగవానుఁ డిట్లడిగెను :- 'నాయనా! ఇది యే యుద్దేశ్యముచేఁ జేయబడుచుండును ?'

నందుఁడు కసరి యిట్లనెను.- 'అరే. ఉద్దేశమును గిద్దేశము నడిగి యేమిచేయుదువు ? యజ్ఞము జరుగునని తెలిసికొనినఁ జాలదా ?'

నమ్రతతో భగవంతుఁ డిట్లనెను :- 'చూడుఁడు, నాయనగారు ! మీరు వృద్ధులైతిరి. ఏ విషయమును దాఁచవలదు. చూడుఁడు, ప్రపంచమున మూఁడు రకములవారుందురు. శత్రువులు, మిత్రులు, ఉదాసీనులు. సుఖదుఃఖముల లోఁ బాల్గొనుచు, సదా మేలునే కోరువారు మిత్రులు, ద్వేషించుచు ననిష్టమును గోరువారు శత్రువులనఁబడుదురు. అట్టుల నిష్టమును గోరక, అనిష్టమును గోరకుండువారుదాసీనులనఁబడుదురు. అహంకార మమకార శూన్యులగు సాధువు లందఱితోడను సమాన వ్యవహారము నొనర్చెదరు. వారికడ నేవిషయమును దాఁచఁ గూడదు. అట్టివంటి వారికడ తమ మనోగతభావములను జెప్పుచుందురు,

అంత నందుఁ డిట్లనెను :- 'నాయనా ! కొన్ని కొన్ని విషయము లందఱకును జెప్పఁదగినవుండును, కొన్ని కొన్ని చెప్పఁగూడదు.'

అంత భగవానుఁ డిట్లనెను:- నాయనగారూ! వీరైనంతవఱకు తమ మనోగతభావములను శత్రువుకడ సదా దాఁచి యుంచవలయును ఏదైన నిరోశ్యవగ దాఁచఁదగినచో శత్రువులకడను, ఉదాసీనుల కడను దాఁచవచ్చును తన కంతరంగులు, సుహృదులు, పుత్రాదులు తమ కాత్మసదృశులు. అట్టివారి కేవిషయమును దాఁచఁ గూడదు.'

నందుఁ డిట్లనెను:- 'ఇందు దాఁచుటకును, ప్రకటించుటకును నేమియును లేదు. కాని మనము వంశపరంపరాగతముగ ఇంద్రయాగోత్సవము జరుగుచుండును. ఇది యెల్లప్పుడును జరుగుచుండును. ఆ సమయము వచ్చినది, ఇప్పుడు చేయుద మనుకొనుచున్నాము.'

భగవానుఁ డిట్లనెను:- 'ఎప్పుడును జరుగు మన్నదని చెప్పినఁ జాలును మానవుఁ డేదైనను గార్యము చేయఁదలచినచోఁ గొంచెముగనో గొప్పగనో తెలిసికొని చేయవలసి యుండును. కొన్ని కార్యములు వాని విషయమేమియును దెలిసికొనకయే ప్రవృత్తిగాఁ జేయఁబడుచుండును. పాపకర్మలు కానిండు, పుణ్యకర్మలు కానిండు తెలిసిచేసినను, తెలియకఁ జేసినను వాని ఫలమును గొంచెగనో గొప్పగనో అనుభవింపవలసి యుండును. కాని తెలిసికొని చేసిన కర్మలకంటె కా నుండదు. కావున మీరీ యజ్ఞోత్సవమును జేయుచున్నారుకదా దానికి సంబంధించిన ఫలము విషయమున

మీకేదైనఁ దెలిసియుండిన నాకును జెప్పుఁడు. మీరిప్పుడు చేయఁబోవు యాగము శాస్త్రసమ్మతమైనదా లేక లోక పరంపరగా వచ్చుచుండిన లౌకిక కర్మయా? ఈవిషయముఁ దెలిసి కొనుటకు నాకు మిక్కిలి కుతూహలముగ నున్నది దీనికిసంబంధిచిన విషయము మీకు తెలిసినదంతయును నాకును స్పష్టముగను, వివరముగను జెప్పవలయును. నేను మీ యాజ్ఞను బాలించు పుత్రుఁడను. అడుగకున్నను బుత్రున కుపదేశింపవలెను. అట్టియెడ శ్రద్ధగా నడుగుచుండ నిఁక జెప్పవలసిన పనియేమున్నది ?'

నమ్రతతోడను, ప్రేమతోడను బలికిన శ్రీకృష్ణభగవానుని వాక్యములను విని నందుఁ డిట్లనెనుః– 'సరే, నేనీ విషయమును జెప్పెదను. వత్సా ! ఈ యజ్ఞము పేరు ఇంద్రయాగము. ఈ ఆకాశమునఁ గనఁబడు మేఘములకీయింద్ర భగవానుఁడు నధిష్టాత్రుదేవుఁడు. మేఘములాతని యాత్మమూర్తియే. జలములను గురిపించునది ఇంద్రుఁడే. అవియే ప్రాణులకు జీవనము. వర్షము వలనఁ బ్రాణులానందమును జెందెదరు. మేఘముల యధీశ్వరుఁడగు నింద్రుఁడు కురిపించు జలములచే నన్నాదులుత్పన్నమగును. ఆ యన్నము చేతనే మనము ప్రతివర్షమును జలమును వర్షించు నమరాధిపతియగు నింద్రునిఁ బూజించు చుందుము. యజ్ఞమొనర్చఁగా మిగిలిన యన్నముచేనే మనము ధర్మార్థ కామములకు

సంబంధించిన సమస్త వ్యవహారములను నెఱవేర్చుచుందుము మన మారక శ్రమపడుచున్నాము. ఆ శ్రమకు ఫలమును మేఘాధిపతియగు నింద్రుఁ డిచ్చుచుండును. ఈ యజ్ఞమును మన పూర్వులును జేయుచు వచ్చుచుండిరి. మనమును జేయుదము. పరంపరాగతమగు నీధర్మము నెవఁ డైదైన భయముచేఁ గానిండు, ధనాధికలోభముచేఁ గానిండు, దేవతలను ద్వేషించుటచే గానిండు త్యజించినచో నట్టి వాని కెన్నటికిని మేలు సేకూరదు. నాయనా! ఇదియే మేము తెలిసికొనినదియును, వినినదియును.'

సూతుఁ డిట్లనెను:— 'మునులారా! భగవానుఁడు సర్వజ్ఞుఁడు. అతని కన్నియును దెలియును. అతఁ డింద్రుని గర్వము నణఁప వలసియుండెను బ్రహ్మ యెట్లు భగవానుఁడగు శ్రీకృష్ణుని మహిమనుగనను దెలిసికొనఁ జాలక పోయెనో అట్లే ఇంద్రుఁడును నాతని మహిమమును దెలిసికొనఁ జాలక పోయెను. త్రిలోకములన్నిటికిని దానొక్కఁడే యేకైక ప్రభువని అతనికి గర్వము కావున నాతని యీ గర్వము నణఁచి, అతనికిఁ గోపమును దెప్పించుటకై భగవానుఁడొక విచిత్రమగు తర్కమును బ్రారంభించెను. అతఁడే యే యుక్తుల ద్వారా తర్కమును జేసినదియును, ఇంద్రయాగమునొసర్చుటలోఁ దన యసమ్మతి నెట్లు ప్రకటించినదియును ముందుమీఁదు వర్ణించి చెప్పెదను.'

శ్రీకృష్ణుఁడు కర్మవాదము నుపదేశించుట

ప్రపంచమున నెన్ని వాదములు కలవో, అవన్నియును భగవంతుని లక్ష్యముగఁ బెట్టుకొనియే యుత్పన్నమైనవి, కొందఱు భగవంతుఁ డున్నాఁడందురు. కొందఱు భగవంతుఁడు లేఁడందురు. భగవంతుఁడున్నాఁడను వాఁడును భగవద్గుణములనే గానమొనర్చుచున్నాఁడు. భగవంతుఁడు లేఁడను వాఁడును భగవంతుని విషయమును గూర్చియే చర్చించుచున్నాఁడు. ఒకఁడ స్తి రూపమున నొప్పుకొనుచున్నాఁడు. ఇంకొకఁడు నాస్తిరూపమున నొప్పుకొనుచున్నాఁడు, అతని సత్తాను అంగీకరింపక అస్తియనిగాని నాస్తియని గాని చెప్పుట కుదురదు. 'అస్తి' యను చెప్పఁబడు వాని లోను జాల వాదములు కలవు కొందఱాతఁడు శివరూపుఁడందురు. కొందఱు విష్ణురూపుఁడని యందురు. కొందఱు దుర్గయనియు, సూర్యుఁడనియు, గణపతియనియు, కర్మయనియు, నీశ్వరుఁడనియు, బరమాత్మయనియు, బ్రహ్మయనియు, ద్వైతమనియు, అద్వైతమనియు విశిష్టాద్వైతమనియు, ద్వైతాద్వైతమనియు, శుద్ధా ద్వైతమనియు, నిట్లనేక విధములుగ నాతనిఁ గూర్చి మీమాంస చేయుచుందురు. ఈ విధముగ నెన్ని వాద వివాదములు కలవో అవన్నియును నాతని నాశ్రయించుకొనియే. పక్షి ఆకాశము

లోపలనే యెగురును, ఈ యాకాశము తనను బంధనమున బంధించినదని అదియనుకొని నేను దీనికి లొంగననుకొనును. పక్షి అంగీకరించినను అంగీకరింపకున్నను సది ఆకాశమందే యెగురవలసియుండును. ఆకాశమును వదలి అది యెచ్చట కును బోజాలదు. అదేవిధముగ గొందఱిట్లందురు:- 'ప్రపం చమునందు గల తగాదాలు, గోలలన్నియును నీశ్వరుని గుఱించియే వచ్చుచున్నవి, కావున నీశ్వరుని బహిష్కరింప వలయును. ఈశ్వరు నంగీకరించుటను విడిచివేయుఁడు. బాగు గానే వదలవచ్చును కాని యీశ్వరుఁడు లేక నిలువఁజాలము దేనినైనను నూహించుము; ఏవాదమునైనను లేవఁదీయుము దాని కాధారము ఈశ్వరుఁడే, మీమాంసకులు కర్మనే యీశ్వరుఁ డందురు. ఎవఁడెట్టి కర్మ నొనర్చునో ఆతఁడట్టి ఫలమును బొందును ఆతఁడు కర్మను దప్ప వేఱుగ నీశ్వరుని అంగీకరింపఁడు అందువలన వారినిఁ గొందఱు నాస్తికులందురు; కాని అచటలో నేమున్నది ! నాస్తికుఁడైనను నాతనికిని మూలాధారము భగవంతుఁడే. భగవంతునిఁ బట్టుకొనియే వాని వాద మారంభమగును అందఱును దమతమ వాదములే సత్యములని భావించునట్లుగ భగవానుఁడు తన మోహినీ మాయను వ్యాపిపఁ జేసినాఁడు, అద్వైతవాది భగవానుఁ డద్వైతమనును. భగవానుఁడు మొదలుకొండ నాతని చెవిలోఁ దానద్వైతినని చెప్పెనను.

ఇంకొకఁడు భగవంతుఁడు ద్వైతియగుటను, ఆతఁడు అందఱ కన్నులను గప్పి ఆతని చెవియందును 'నీవు చెప్పునదియే నిజము. నేను యథార్థముగ ద్వైతినని చెప్పెను. ఇట్లే ఆస్తిక, నాస్తిక, దక్షిణమార్గము, వామమార్గము, శైవులు, శాక్తేయులు, గాణాపత్యులు, సౌరులు, వైష్ణవులు వీరినందఱను నాతఁడు మాయలోఁ బడవైచినాఁడు.

సూతుఁ డిట్లనెను :- 'మునులారా! అమాయకులగు గోపకులు సమస్తకర్మలకును ఫలదాత ఇంద్రుడేనని ఆతని పూజ నొనర్చుచుండిరి. పైగా నింద్రునకును గర్వమెక్కినది, ఆతఁడు తానే అందఱి కధిపతియను నహంకారమున నుం డెను. అందువలన నిద్దరకును మేలు చేయవలయునను తలంపుతో శ్రీకృష్ణుఁడు కర్మవాదమును బ్రశంసించుటకుఁ గడఁగెను. ఆతఁడు గోపకులందఱకును జెప్పుచు, ముఖ్యముగ నందుని సంబోధించుచు నిట్లనెను :- 'నాయనా! మీరు జీవనదాత యింద్రుఁడే నని చెప్పుచున్నారు. కాని ఆ విష యము సత్యముకాదు. జీవుఁడు కర్మాధీనుఁడు. ప్రాణు లన్నియును దమ తమ కర్మానుసారముగఁ బుట్టుచుండును, కర్మానుసారముగ మరణించుచుండును. సుఖదుఃఖములు, భయశోకములు, హానిలాభములు. కీర్త్యపకీర్తులు, రోగ క్షేమములు, మానావమానములు ఇవన్నియును గర్మాను సారముగఁ బ్రాప్తించుచుండును'

నందుఁ డిట్లనెను :- 'వత్సా! కర్మ జడమైనది. అది తనకుఁ దానుగా సుఖదుఃఖముల నెట్లొసంగఁ గలదు? లోహ యంత్రము దానికదియే తిరుగునా? ఎవఁడైన నడుపువాఁ డుండిననే అది నడువఁగలదు లేకున్న నడువఁ జాలదు. నడిచిన నదియే పనిగ నడచుచుండును. అదే విధముగ ఫలము కర్మానుసారముగ లభించుచుండుననుట సత్యమే. కాని యీ కర్మలకు ఫలము నిచ్చువాఁడింకొకఁ డెవఁడో యుండవలయును. అప్పుడు కర్మఫలము నొసంగువాఁడు గొప్పవాఁడా కర్మ గొప్పదియా?'

శ్రీకృష్ణ భగవానుఁ డిట్లనెను :- 'ఫల మొసంగు వానితో మనకేమియును బని లేదు ఈ ప్రపంచమంతయును గాలకర్మ, స్వభావానుసారముగా నడచుచున్నది. ఏ కాలమున జీవులయొక్క కర్మ భోగావస్థ ముఖమగునో, స్వభావాను సారముగ జీవులకట్టి ప్రవృత్తి చే కలుగును న్వ్యత్పిబిందువు గాడిద లద్దెమీఁదఁ బడినచో వానిచే స్వభావానుసారముగఁ దమకుఁ దామె తేళ్లుపుట్టును జలమును జడమే. లద్దెయును జడమే. ఆ రెంటియొక్క సంయోగముచే స్వభావానుసార ముగ, చైతన్యముగల జీవులుదయించును. సరియే. ఫలము నొసంగువాఁడు కలఁడని కొంతసేపు ఒప్పుకొందము. సుఖదుఃఖఫలముల నొసంగు వాఁడీశ్వరుఁడుండిన నుండనిమ్ము. యొక్క ప్రాధాన్యత తగ్గుట

లేదు కర్మ నొసఁగువాఁ డెవఁడైనఁ గానిండు, ఆతఁడు కర్మానుసారమే ఫలము నొసంగును. ఎట్టి కర్మ చేయఁబడునో అట్టి ఫలమునే యొసంగును. కర్మలు చేయనివానికాతఁడు ఫలముల నొసంగఁ జాలఁడు, ఒకఁడు ప్రవేశ పత్రముల నమ్ముచుండెను. దానికి నియత మూల్యము నెవఁడొసంగుచున్నాఁడో వానికా ప్రవేశపత్రము నొసంగును. వానికి చాలడబ్బు ప్రాప్యమయ్యెను. ఆతఁడు ద్రవ్యము లేకున్న నీయఁ జాలఁడు. ఆతఁడు ద్రవ్యమున కధీనుఁడై ఆతఁడమ్మకము పనిని జేయుచున్నాఁడు కావున వాతఁడును ద్రవ్యమున కధీనుఁడై యున్నాఁడు కావున కర్మ ఫలముల నొసంగుటకై యెవరినైనను గల్పింపుఁడు. అతఁడును గర్మాధీనుఁడయియే ఫలముల నొసంగుచున్నాఁడు,’

నందుఁ డిట్లనెను :— నాయనా! ఇప్పుడాఁ డాతఁడే’

శ్రీకృష్ణుఁ డిట్లనెను:— ‘ఇప్పుడాఁ డెక్కడనున్నాఁడు పూర్వకర్మాను సారముగ నెవని కెట్లు జరుగవలయునని వ్రాయఁబడినదో ఆ ప్రకారము జరుగవలసినదే కాని కాని ఆ ఫలమునిచ్చువాఁడును నన్యథా చేయఁ జాలఁడు కర్మానుసారముగఁ బ్రాప్తింపవలసిన వస్తువు మనకవశ్యము లభించి తీరును, తప్పక లభించితీరును జీవులు కర్మాను సారమునను సరించునప్పుడు కర్మ ఫలస్వరూపమైనచే సుఖదుఃఖములను భోగించుచుండ నింక నింద్రునితో నేమి ప్రయోజనము?’

నందుఁ డిట్లనెను:- 'వత్సా! ఈ విషయము మా బుద్ధికిఁ బట్టుటలేదు, ఒకేదినమున నొకేసమయమున నిద్దరు పిల్లలు పుట్టిరి. ఒకఁ డత్యంత దరిద్రుని యింటఁ బుట్టినాఁడు, రెండవ వాఁ డత్యంత ధనికుని యింట బుట్టినాఁడు. పుట్టఁగానే ఒకనికి సమస్త సుఖసామగ్రులు ప్రాప్తించుచుండెను, రెండవవానికి, కడుపునిండ పాలైనను లేవు, వారిద్దరు నేమియును దక్కువచేయలేదు, అట్టియెడ నొకనికి పుట్టుకతోడనే సుఖము లేల ప్రాప్తింపవలయును? ఆ సమయముననేపుట్టిన వేరొకనికిదుఃఖము లేలఁ బ్రాప్తింపవలయును.

భగవాంకుఁ డిట్లనెను :- 'వీరు ధనికులుగాని దరిద్రులుగాని అప్పటి జన్మవలనఁ గాదు, పూర్వ జన్మములలోఁ జేసిన కర్మవలననే అట్లు జరిగినది, ఒకని కర్మ యింకొకని కంటదు. ఒక గోశాలలో వేలకొలఁది గోవులొక్కటిగనే యున్నవి. వానిలో నే యావుదూడ యేదియో అది తన తల్లినిఁ గనుఁగొని దానిపాలనే త్రాగును. దీనినిఁ బట్టి జీవుఁడు దన పూర్వ స్వభావము ననుసరించి పూర్వ సంస్కారముల కధీనులై యున్నారని తెలుచున్నది. దేవతలు కానిండు, అసురులు కానిండు, మనుష్యులు కానిండు, పశు, పక్షి, కీట, పతంగాదులలో నేదైనఁ గానిండు. సమస్త చరాచర జగత్తునందలి ప్రాణులందఱును దమదమ స్వభావముల ననుసరించి యుందురు. కొందఱు ఉత్తమ కర్మ లొన

ర్చినవారు ఉత్తమ జన్మల నెత్తుచుందురు, అట్లే అధమ కర్మలొనర్చినవారు అధమ జన్మల నెత్తెదరు, ప్రపంచమున మనకు శత్రువులును లేరు, మిత్రులును లేరు, ఉదాసీనులును లేరు. కర్మానుసారముగనే శత్రుత్వమును, మిత్రత్వమును, ఉదాసీనత్వము నుండును. గురువును గర్మాను సారముగనే ప్రాప్తించుచుండును. ప్రాప్తించుట యేమి? కర్మయే గురురూపమును ధరించును. కర్మయే గురువు, ఈశ్వరుఁడును గర్మయే. అన్నిటికంటెఁ బరమాదరణీయమైనది కర్మయే.

క॥ కర్మమునఁ బుట్టు జంతువు
కర్మమునను వృద్ధిఁ బొందుఁ గర్మమునఁ జెడున్
కర్మము జనులకు దేవత
కర్మము సుఖదుఃఖములకుఁ గారణ మధిపా॥'

నందుఁ డిట్లనెను:- 'వత్సా! మనము కర్మను జేయుచునే యున్నాము.. యజ్ఞ మొనర్చుట కర్మ కాదా?'

భగవానుఁ డిట్లనెను:- 'అది కర్మ యెందులకుఁగాదు, అవశ్యము కర్మయె, మీరు యజ్ఞము చేయరాదని నేననుట లేదు, యజ్ఞము నవశ్యము చేయవలయును. కాని కర్మ నాదరించి యజ్ఞ మొనర్పఁడు, మీరింద్రుని భయముచే దాని నాదరించుచున్నారు. ఇంద్రుఁడే సర్వస్వమనుకొనుచున్నారు. నేను కర్మలను జేయవలదనుట లేదు. కర్మ

లందఱును జేయవలసినదే. తమ పూర్వజన్మ సంస్కారముల ననుసరించి యెవరి కే వర్ణమును, ఏ యాశ్రమమును ప్రాప్తించినదో ఆ ప్రకారము కర్మలొనర్చుచు సదా కర్మల నాదరింపవలయును.'

నందుఁ డిట్లనెను - 'అవును నిజమే. కర్మల నాదరింపవలయును కాని యజ్ఞాదులందేదో ఒక యిష్టదేవము నేర్పఱచుకొని పూజింపఁబడును. ఇప్పుడీ యజ్ఞమం దిష్టము నెవరినిఁగాఁ బెట్టుకొనవలయును. ఎవనినిఁ బూజింపవలయును.

భగవానుఁ డిట్లనెను:- 'నాయనగారూ! అందఱకు నొకే యిష్టదైవముండఁడు. కర్మానుసారముగ నందఱకును నిష్టము వేఱు వేఱుగ నుండును. ఎవని కారణమున నెవని జీవితము సుగమముగ నడుచునో వాని కాతఁడే యిష్ట దేవుఁడు ఆతనినే మనము పూజింపవలయును. ఒక పల్లెవాఁడుండెను. ఆతని జీవితము నౌకవలన జరుగుచుండును. కావున నాతఁడు నౌకనే తనయిష్టదేవతగ భావించి పూజన మొనర్పవలెను. బ్రాహ్మణునకుఁ బుస్తకమున జీవితము జరుగుచుండును. ఆతఁడు పుస్తకమును బూజింపవలయును. క్షత్రియున కస్త్ర శస్త్రములతోడను, గుఱ్ఱములు, ఏనుఁగులు వీనిచే జీవితము నడుచును. అతఁడు వానినే పూజింపవలసియుండును. వైశ్యునకు తరాజుచే జీవితము నడుచును. అతఁడు తరాజునే పూజింపవలయును. స్త్రీకి పతిచే జీవితమ్ము నడుచును. ఆమె

పతిని పూజింపవలయును ఇష్టదేవతకు నివేదించి భోజనమును జేయవలయును. కాని ఇష్టము కృత్రిమమైనదిగ నుండరాదు, స్వభావానుసారముగ నుండవలయును. గంగకుఁ బోయి గంగాదాసగుటయు, యమునకుఁ బోయి యమునాదాసగుటయుఁ గాదు తన స్వాభావకర్మానుసారముగ నిష్టదైవముండవలయును.

అంత శౌనకుఁ డిట్లడిగెను:- 'సూతా! కృత్రిమ యిష్టదైవ మెట్లుండును?'

సూతుఁడిట్లనెను:- 'వినుఁడు స్వామీ! ఈ విషయమున నేనొక నవ్వుల యిష్టదైవమును గూర్చి చెప్పెదను. ఒక రైతు ఉండెను. రైతు మిక్కిలి సరళుఁడు; కాని అతని భార్య చాలగయ్యాళి. దానికి జిహ్వా చాపల్యమెక్కువ. జిహ్వాచాపల్యము గలస్త్రీ మంచి మంచి పదార్థములను దయారు చేసికొని యెవ్వరికిఁ దెలియక తినును. తన భర్తనుగాని బావలు మఱఁదులనుగాని తలఁపనే తలఁపదు. ఆమె యింటిలో నొంటరిగ నుండెను భర్త పగలంతయును పొలములోఁ బనిచేయుచుండును, ముందుగా నామె భర్తకేదో అన్నము వండి పచ్చళ్ళు వేసి పెట్టును. అతనికి నాఁగలి మెద్దులనిచ్చి పొలము కుఁ బంపివేయును తరువాత మంచి గోధుమపిండినిఁ దెప్పించి, దానిని దోరగా నేతిలో నెఱ్ఱగా వేయించి దించి, ఒక బాణలిలోఁ బంచదార పాకమును బట్టి, కొంచెము జిగటు పాకము రాఁగ నేదానిలో నాపిండిని గలిపి దానిలో నేయినిఁబోసి కలుపుచుండవలెను. రుచి సువాసన కొఱకు జీడిపప్పు కిస్‌మిస్, యాలకుల పొడి కుం

కుడుము ఘృత్స్న వచ్చు ద్రాక్షారసము వేసికొనునని తెలుసు. ఇట్లా సేయి యంతయును నాపిండిలో నిగిరిపోవునట్లు చూడవలయును. ఇట్లు చేయఁగా నది గోధుమ హాల్వాయగును. ఇట్లు ప్రసాదమును సిద్ధముచేసి దీనినైనను నిష్టదైవమునకుఁ జేసికొని నైవేద్యమును బెట్టవలయును. యథార్థమగు నిష్టదైవమగు దనపతి నామె వంచింపఁ దలఁచెను. అందువలన నామె యిటిమండిగమునే తన కృత్రిమ యిష్టదైవమునకుఁ జేసికొనెను. ప్రసాదమునకు గోధుమ హాలువా అని పేరుపెట్టెను ఎందువలన ననఁగా నాప్రసాదము గోధుమతోఁ జేయబడినది. ఆమె తన యిష్టదేవతయగు మండిగము మీఁదనే కూర్చుండి యిట్లు మంత్రమును బఠించి నివేదించును. 'వినవే వినవే మండిగమ్మా! నా కత్తలు నాడు బిడ్డలు లేరు! నీ యాజ్ఞయైనచో హాలువా భోగంబిదిగోనమ్మా! హాలువా భోగము చలువేనమ్మా! ఇట్లు మంత్రమును బఠించి. తనకుఁ దానే 'అవును తినుము, తినుము' అని దానిమీఁదఁ గొంచెముగ నీటిచేఁ జలుకరించి ఆ హాలువానంతను దానొక్కతెయే గుటకు గుటకు మని మ్రింగివేయును ఇట్లు ప్రతిదినమును నేతి హాలువా తినఁగా దినఁగా నామె శరీర మెత్తఁబడెను. బాగుగా బలిసెను. రైతు పాపము ప్రతిదినమును జిక్కిపోవుచుండెను ఇ టిలోఁ గేవలము అన్నము పచ్చళ్లు తప్ప కూరేమియును జేయునే చేయుదే; ఈమె యెట్లు బలిసి యెరఁబడినది! అని ఆతనికి సందేహము. దీనిలో నేదైన గారణముండి తీరవలయును. అదేఁడా కారణము నన్వేషింపఁ జొచ్చెను.

శత్రువులును, మిత్రులును నందఱును నుందురు. ఎవరో రైతుతో నిట్లు చెప్పిరి:- 'నీ భార్య ప్రతి దినమును హాలువా ప్రసాదమును మెక్కుచున్నది. అందువలన నామె బలిసినది.' ఒక దినమున నాతఁడు మొదలకుండ పొలమునుండి యింటికి వచ్చెను. దైవవశమున సరిగా నదేసమయమునకు ఆతని భార్య హాలువాను సిద్ధము చేసి, తన కిష్టదేవతయగు మండిగము మీఁద కూర్చుండి యీ మంత్రమును బఠించు చుండెను:- 'వినవే వినవే మండిగమ్మా! నాకత్తలు నాడు బిడ్డలు లేరు నీ యాజ్ఞయైనచో హాలువా భోగం బిడుగో నమ్మా! హాలువా భోగము చలువేనమ్మా' అని తరువాత నామెయే అవును తినుము, తినుము' అనుచు నాప్రసాద మును మెక్కుచుండెను. ఆతఁడు దీనినంతను గాంచి యిట్లను కొనెను:- 'నా భార్య చాల మోసకత్తె. డబ్బు ఖర్చు చేసి హాలువా చేసి బాగుగా మెక్కుచున్నది. ఈమె మండిగమునే కృత్రిమ యిష్టదేవతగఁ జేసికొనినది. నేనును నిట్టి కృత్రిమ యిష్టదేవతనే యేర్పఱచుకొందును, ఇది యిన్నాళ్ళనుండి చేసిన దానికిఁదగిన చికిత్సను జేసెదను' అని యాలోచించి అతఁడు తన కఱ్ఱనే తన కృత్రిమయిష్ట దేవతగఁ జేసికొనెను

మఱునాఁడు నియమానుసారముగ నాతని భార్య మరల గోధుమ హాలువాను నైవేద్యముగఁ జేసెను. నేఁడు రైతు ముందుగానే వచ్చి యింటిలో మచ్చుమీఁద దాగి యుండెను. ఆమె నైవేద్యమును బెట్టుటకై ఆమె మండిగముపైఁ గూర్చుండి 'వినవే వినవే మండిగమ్మా! నాకత్తలు

నాడు బిడ్డలు లేరు. నీ యాజ్ఞయైనచో పాలువా భోగం బిడగోనమ్మా! పాలువా భోగము చలువేనమ్మా' అవును తినుము, తినుము' అనుచుఁ దిన నారంభింపగానే రైతు దండమును దీసికొని వచ్చి యెదుటగా నుంచుకొని 'వినవే వినవే పొన్నులకత్తా! నకు మామలు లేరు బావలు లేరు. ఆసతియైన మోసగాండ్ర వీపును మోఁతను మ్రోగింతు' అని తినకుఁ దానే 'సరే, మ్రోగించు మ్రోగించు' అని పలికి ఆటేఁడు తన దండముచే బడితెపూజ శావించెను.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! దీనినే కృత్రిమ యిష్ట మందురు ఇది దంభము. పాపము తన జీవితము దేనిచే జరుగునో దానినే యిష్టముగ భావించి పూజింపవల యును భగవానుఁడు కర్మవాదమునకుఁ బుష్టినొసంగుటకై దీనినంతయు ను జెప్పెను గోపకులకు నచ్చఁ జెప్పుచు నిట్ల నెను:- 'దేనిచే మన జీవితము నడుచునో అట్టి ఒక దేవ తను బూజించి యుపాసింపవలయును. నేఁడొక ఉపాసన యును, రేపింకొకటియు, నెల్లుండి మఱియొక దాని నుపాసించు చుండినచో నట్టివాని కెన్నటికిని శాంతి లభింపదు. వ్యభి చారిణి స్త్రీకివలె నేఁడొకనినిఁ బ్రేమించి, రేపింకొకనిఁ బ్రేమించి, యెల్లుండి యింకొకనిఁ బ్రేమించినచో నామె ప్రేమ యొక్కని యందును స్థాయిగా నుండదు. ఆమెకు నిత్య నూతన పతి యేర్పడుచుండును. అట్లు వేరు వేరుగఁ బ్రేమను బ్రదర్శించు మనుజుడు దానికెన్నడును శాంతిలభింపదు. అదే

విధముగ నటునిటు నిత్యమును నిష్టదైవముగా మార్చుకొను చుండినచో శాంతి యెన్నటికిని లభింపదు.'

నందుం డిట్లనెను:- 'అయితే, నాయనా! ఎవనికైనను నిష్టమేదియై యుండును? మన మెవనిం బూజింపవల యును?'

భగవానుం డిట్లనెను:- 'బ్రాహ్మణుల వృత్తి వేదము. కావున వేదము బ్రాహ్మణుల కిష్టము, క్షత్రియునకు వృత్తి భూపాలనము. కావునం బృథివియే ఆతనికిష్ట దేవత. వైశ్యుని వృత్తి వ్యాపారము. కావున లక్ష్మి ఆతనికిష్టదైవము. శూద్రుని వృత్తి సేవ. కావున నారికిష్టము ద్విజాతియే వైశ్యునకు వృత్తి నాల్గువిధములుగ నుండును. వ్యవసాయము చేయుట, వ్యాపార మొనర్చుట, గోసంరక్షణము, వాణిజ్యము ఇందులో నొకదానికంటె నొకటి నికృష్టమైనది. అనంగా వ్యవసాయ మొనర్చుట సర్వోత్తమము అంతకంటె నీచమైనది వ్యాపారము, వ్యాపారము కంటె నీచమైనది రసాది విక్రయము. అన్నిటికంటె నీచవృత్తి వడ్డీవ్యాపారము ముచే జీవనము జరుపుట.'

నందుం డిట్లనెను:- 'అయితే, మనమే వృత్తిలో నుండవలయును?'

శ్రీకృష్ణుం డిట్లనెను:- 'మనకు కృషి, వాణిజ్యము, వడ్డీ వ్యాపారము లేవు. మన కేవలము వృత్తి గోసంరక్షణము. గోవులే మన కిష్టదేవతలు. కావున మనము గోపూజ నొనర్చు కొనవలయును. గోవుల కాహారము నొసంగు పర్వతము కావున గోవర్ధనపూజ నొనరింపవలయును.'

నందుఁ డిట్లనెను:- 'ఓరీ! గోవర్ధనము గోవులకు గడ్డి నిచ్చుననుట నిజమే, కాని యింద్రుఁడు వర్షమును గురిపింప కుండినచో గడ్డి యెట్లు మొలచును? వర్షింపఁ జేయు వాఁ డింద్రుఁడుకదా!'

భగవానుఁ డిట్లనెను:- 'తండ్రీ! నే నిదివఱకే యింద్రుఁడును నొక కర్మానుసార దేవతయని చెప్పియుంటిని. ఒక కల్పమందు పదునలుగురు మనువులును, పదునలుగురు దేవేంద్రులును మారుచుందురు. కర్మాను సారముగఁ గర్మ ననుభవించు వాఁడేమి వర్షమును గురిపింపఁ గలఁడు! ఈ ప్రపంచము యొక్క ఉత్పత్తి, స్థితి, లయములు సత్త్వ రజ స్తమో గుణములవలన జరుగుచుండును, నానా యోనులందు భ్రమించుజీవి స్త్రీపురుష సమాగమముచేఁ బుట్టుచున్నాఁడు. స్త్రీ పురుషుల హృదయమునందు రజోగుణజన్యమగు గామ ముత్పన్నమైనపుడు రజోవీర్య సంబంధముచే శరీర మేర్పడు చున్నది అదే విధముగ రజోగుణ ప్రేరితమై మేఘగణము వర్షించుచుండును.'

నందుఁడిట్లడిగెను:- 'మేఘము వర్షమును దాని కదియే యెట్లు వర్షింపఁగలదు? దానిచే నింద్రుఁడే వర్షమును గురి పింపఁ జేయును.'

భగవానుఁడిట్లనెను:- 'తండ్రీ! ప్రతిసంవత్సరము కు జలాధిపతియును, ధాన్యాధిపతియును, రాజు, మంత్రి వేఱు వేఱుగ నుండుటను మీ రెఱిఁగిన దే కదా! సూర్యుఁడు తన కిరణములచే సముద్రము నుండియు, నదులనుండియు, కూప తటాక సరోవరాదులనుండియు, సమస్త ప్రాణులశరీరముల

నుండియు సూర్యకాంతము జలమును గ్రహించి. ఆకాశము న నా జలమును మేఘముల కొసంగును. వాయు ప్రేరణచే మేఘము లొకటొకటి రాచుకొని గర్జించును. అంతనవి అచ్చటచ్చట జలములను వర్షించును ఆ జలముచేఁ దృణ, గుల్మ, వృక్ష, లతాదులుద్భవించి పెరుగును. ఓషధులును బెరుగును. అవి ఫలించును. వాని వలన నన్నము కలుగును. ఆ యన్నము వలనఁ బ్రాణుల జీవములు నిలుచును. అంద కుచు దమతమ ప్రారబ్ధకర్మాను సారముగ భోగముల ననుభ వించెదరు. కర్మములచేతనే దుఃఖజన్మ, మరణ, రోగ, శోక, ఉత్పత్తి, విపత్తి, సంపత్తి, విద్యా, బుద్ధి, కవితా, కళా, యశ, అపయశ, పుణ్య, పాప, నరక, స్వర్గముక్తి, భగవద్భక్తి కలుగుచుండును, కర్మానుసారముగనే అప్పు డప్పుడు వర్షములు కురియుచుండును ఇఁక సంద్రునితోఁ బని యేమున్నది?'

నందుఁడిట్లనెను:- 'నాయనా! ఈ పూజ వంశపారం పర్యముగా జరుగుచున్నది. అందరును దీనిఁ జేయుచుండిరి. కులాగత ధర్మమును వీడుటెట్లు?'

భగవానుఁడిట్లనెను:- 'తండ్రీ! ఈ విషయములన్ని నగర నివాసులగు నాగరికులకును, పురవాసులకును, నగర వాసులకును సంబంధించియుండును. మనకు పురములును లేవు, నగరములును లేవు. గ్రామములును లేవు. మనము వనవాసులము నిత్యమును వనములందును, పర్వతము లందును, కందరములందును నివసించుచుందుము. శకటము లే మన యిండ్లు, మనమెచ్చట తలఁచుకొనిన నచ్చట మేఁకు

లను పోషించిన గుహలను చూపుచున్న, అడవులే మనకు నివాసస్థాన మేర్పడినది. మన మొక్క చోటున నివాసస్థాన మేర్పఱచుకొనుము. ఏ వనమున నావులకు మంచిమేత యుండునో, నీటివసతియుండునో అచ్చట గుడారమును వేసి కొందుము. మన యిష్టదైవములు మన పురోహిత బ్రాహ్మణుడును, ఈ గోవులును, గిరిరాజమగు నీగోవర్ధన పర్వతము వీరే మనకుఁ బూజ్యులు. వీరిని మనము పూజింపవలయును.'

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ఈ విధముగ భగవానుఁడనేక యుక్తులతోఁ నింద్రుని కొఱకు చేయఁబడు యజ్ఞమును ఖండింపఁగా గోపకు లాశ్చర్య చకితులైరి. ప్రతి సంవత్సరమును యజ్ఞమును జేయుచుండిరి. కావునయజ్ఞమును జేయకుండఁజాలరు. దీనికితోడుగా వారు శ్రీకృష్ణుని అనేక అలౌకిక లీలలను గాంచుచుండిరి. అనేకులగు నసురులను భగవానుఁడు నిమిషములోఁ జంపివైచెను. భగవానుని దర్శనముకొఱకనేకులగు ఋషులును మునులును వచ్చుచుండిరి ఇంతేకాక భగవానుని, వేణుమాధురినిఁగాంచి వ్రజవాసులందరును నాకర్షింపఁబడిరి. అందువలన నాతని యభిప్రాయమునకు విరుద్ధముగ నేమియును జేయఁజాలకుండిరి. అందువలన వారు తామేమిచేయవలయునో భగవానునే అడిగిరి. మనమేమి చేయవలెను? దేని నొనర్చుటచే మనకు సుఖశాంతులు కలుగఁగలవు? అట్టి కర్మ యేదియో మాకుపదేశింప వలయును. అంతట భగవానుఁడు గోవర్ధన పూజాప్రస్తావము నెట్లు కావించెనో, దాని వర్ణనమును నేను చెప్పెదను వినుఁడు.'

పుట నెంబరు, పారం నెంబరు తప్పు. కలిపి చదువవలెను.

గోవర్ధన పూజా ప్రస్తావము

(౯౪౮)

ఏ పూజనమున సమృద్ధిగ పూజావిధానము, మంచి పుష్పాది సామగ్రి, మంచిమంచి నైవేద్యములు వినియోగింపఁ బడునో అట్టి పూజయే సుందరముగను సుఖకరముగను నుండును. పూరక శుష్క శంఖనాదముతోడనే చేయు పూజకు మనము గృహమున నుండియే ఒక్క నమస్కారమును బెట్టవచ్చును. ప్రసాద విస్తారము లేని పూజ యేమి పూజ ? శుభకర్మయొక్క ఫలము శుభప్రసాదము. అన్నిటి కంటె గొప్పప్రసాదము మంచి మనః ప్రసన్నతయే ఏ కర్మ యందు మనస్సాహ్లాదమును జెందునో, ఏ పూజయందందఱ కును సమానమగు నుత్సాహముండునో అట్టి పూజయే నిజమగు పూజ. మిగిలినదంతయును పొట్టపూజ: తన పొట్టకూటి ప్రయత్నమున కొక వ్యాసంగము. కేవలము జీవనము కొఱకు చేయుపూజ పొట్టకూటి ప్రయత్నమునకు జేయుట కొక ఉపకరణమే. పూజయొక్క సఫలత యిష్టదేవతా ప్రత్యక్షముననే కలదు. ఇష్టదేవత ప్రత్యక్షమైన పూజయే నిజమగు పూజ.

సూతుఁడిట్లనెను: . 'మునులారా! అనేక యుక్తులచే దేవేంద్రుని పూజ నిరాకరింపఁబడఁగా నందుఁడిట్లడిగెను:-

'అయితే! నాయనా! ఇప్పుడెవరిపూజను చేయవలయునో, ఎవని నుద్దేశించి చేయవలయునో నీవే చెప్పవలెను.'

భగవానుఁడిట్లనెను:- 'తండ్రీ! ప్రత్యక్ష దేవతలను వదలి పరోక్ష దేవతల వెంటఁబడుటేల? పృథివియందు గోవులు, బ్రాహ్మణులు, గోవర్ధనపర్వతము ఇవి యాఁడే ప్రత్యక్ష దేవతలు ఈమూఁడింటికే పూజజరుగవలయును. గిరిరాజమగు గోవర్ధనమునకు నైవేద్యమును బెట్టవలయును. వేదాధ్యయన పరులగు బ్రాహ్మణులు వచ్చి విధి విధాన పూర్వకముగ నగ్నిహోత్రము చేయవలయును. నానావిధములగు ద్రవ్యములు, అన్నము, వస్త్రములు, గోవులు దానదక్షిణలతో నీయవలసియుండును. గోవుల నలంకరింపవలయును. వానికిఁ బచ్చపచ్చని పచ్చని పచ్చగడ్డిని మేపవలయును. నాఁడుద్దేశ్యమున నిట్టి యుత్సవమొనరింపవలయును.'

నందుఁడిట్లడిగెను:- 'ఇట్టి నీ యజ్ఞమునకు మరల నదే సామగ్రిని సమకూర్పవలయునా యేమి?'

భగవానుఁ డిట్లనెను:- 'తండ్రీ! అవును. క్రొత్త సామగ్రి అవసరము లేదు. మీరీ యింద్రయాగమునకే సామగ్రిని సమకూర్చిరో ఆ సామగ్రితోడనే యీ యజ్ఞానుష్ఠానమును గావింపుఁడు. కాని ఒక్క విషయమున్నది. మా దేవత యీ యవలు, తిలలు, బియ్యము వీనిని నివేదిం

చినఁ దిని సంతుష్టినిఁ జెందువాఁడు కాఁడు. దీని కొఱకు పక్వ పదార్థము లెన్నో కావలయును.'

నందుఁ డిట్లనెను:- 'మేమెఱుగుదమేసయ్యా! ఏ యేమి వస్తువులు కావలయును? నీ దేవతయొక్క స్వభావమును మేమింకను నెఱుఁగఁ జాలకున్నాము. అతఁడే సామగ్రిచే సంతుష్టుఁ డగునదియును మే మెఱుఁగఁ జాలకున్నాము. ఇప్పటి వఱకు మే మింద్రుని పూజ నొనర్చుచుంటిమి. మాకు గోవర్ధన మొక నూతన దేవత.'

శ్రీకృష్ణుఁ డిట్లనెను:- 'సరేకాని, మీరు నేఁటి వఱకు మీ దేవత యెన్నడైనఁ బ్రత్యక్షముగ నైవేద్యము నారగించుటను గాంచితిరా?'

నదుఁడిట్లనెను - 'నాయనా! దేవతలు పరోక్ష ప్రియులుగ నుందురు. అగ్ని దేవతలకు ముఖము. అతఁడే దేవతలందఱకును హవిర్భాగములను దీసికొనిపోయి అందించుచుండును. మే మగ్నియందు హవిస్సులు భస్మమగుటను గాంచుచున్నాము. ఇంద్రుఁడు ప్రత్యక్షముగ వచ్చుటను గాంచలేదు. తినుట అట్లుంచుఁడు. నేఁటివఱకు మే మెన్నడును నింద్రుని దర్శింపనే లేదు.'

భగవానుఁ డిట్లనెను :- 'మీరు మా దేవతను గాంచుఁడు అది ప్రత్యక్షమై మీ యందఱ సమ్ముఖమునఁ

ప్రసాదమును గైకొనును. మీ రందఱును అది ప్రసాదమును స్వీకరించుటను గాంచెదరు.'

అంత గోపకులందఱును నానందముతో నిట్లనిరి:- 'బాబు! బాబు! ఈసారి మనమందఱమును శ్రీకృష్ణుని దేవతనే పూజింతము. ఇంద్రు నిన్నాళ్లనుండి పూజించు చుంటిమి కదా, ఆతఁడెన్నఁడైన దర్శనమిచ్చినాఁడా? ఈయ లేదు. కృష్ణుని దేవత అందఱ సమ్ముఖమునఁ బ్రత్యక్షము కాఁ గలఁడఁట. ఇది చాల ఆనందకరమగు విషయము. మన మంద ఱము నాతని దర్శన మొనర్చెదము.'

ఇది విని నందుఁడిట్లనెను:- 'మంచిది. మీ అందఱ కది సమ్మతమైనచో నటులనే చేయుదము. కాని దేవత క్రొత్తది. కృష్ణుఁడే దాని నరములను నాడులను గుర్తింపఁ గలఁడు. దాని సంగతి యంతయును ఆతనికిఁ దెలియును. కావున నాతఁడేమి తినునో కృష్ణుఁ నే అడుగుదుము. ఆ వస్తువు లనే ఆ దేవతకు సమకూర్చెదము.'

శ్యామసుందరుఁడిట్లనెను:- 'మా దేవత యేమి తినునో ఆ విషయమును గూర్చి అడుగకుఁడు. ఆతఁడధికముగఁ దినఁ గలఁడు. నానావిధములగు తీపి, పులుసు, కారము, ఉప్పఁ వగరు, చేదు మొదలగు నీ షడ్రుచులుగల పదార్థములను, భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యములను చతుర్విధ పదార్థము

లను ద్రిమింగి వేయగలఁడు. ఇప్పుడండఱును నీ పదార్థము లను యథేష్టముగఁ దయారు చేయుఁడు.'

నందుఁ డిట్లనెను:- 'ఓరీ! కొన్నిటి పేర్లను జెప్పుము.'

భగవానుఁ డిట్లనెను:- 'పేరు లేమని చెప్పుదును? పచ్చిని, వండినవియు, ఫలాహారములను, పాలతోడను, మీఁగడతోడను జేయు పదార్థముల నన్నిటినిఁ జేయుఁడు, మంచి సన్నబియ్యముతో నంతపలుకును గాకుండ, అంత మెత్తన గాకుండ పొడిపొడిలాడు నట్లన్నమును వండింపుఁడు. కమ్మగఁ దేనె పాకముగ పాయసమును వండింపుఁడు. అన్నిరకములగు పదార్థములను వండవలయును. పప్పు, పులుసు, కూరలు, మంచిమంచి పచ్చళ్లు, గారెలు, బూరెలు, అరిసెలు రవ్వ కేసరి, హాలువా, లడ్డు, జిలేబి, పూరణములు, ఆఁవడలు మొత్తము నెన్ని ఉత్తమములగు పిండివంటలుకలవో వాని నన్నిటినిఁ జేయవలయును. పిండివంటలన్నియు స్వచ్ఛమగు నావు నేతితోడనే చేయఁబడవలయును. ఇంకను పులిహోర, చిత్రాన్నము, చక్రపొంగలి చేయఁబడవలయును. ఇదియును గాక పాలకోవాను దీసి వానితో లడ్లు, రసగుల్లాలు, గులాబు జామున్ వగైరా పిండివంటలను, మంచి కోవనుపెంచి పంచదారతో మాల్పువా, గవ్వలు, ఖాజాలు, పోళీలు మొదలగు నవి చేయఁబడవలయును. పెరుగుపచ్చడి, మొదలగుపచ్చళ్లు,

మజ్జిగపులుసు, దోసకాయ, వంకాయ, అరటికాయ, పొట్ల కాయ. ఆనపకాయ మొదలగు కూరలెన్నో వండవలయును. మంచి కందిపప్పును వండవలయును. వడియాలు, అప్పడాలును ఉండవలయును. ఇంకను గోధుమపిండి, తోడను, సెనగపిండి తోడను నెన్ని పిండివంటలు చేయ వీలుండునో వాని నన్నిటినిఁ జేయవలయును. అన్నియును గోవర్ధనునకుఁ దేలికగఁ దిన వీలగు వస్తువులను జక్కఁగను, రుచికరముగను జేయవలయును. మన దేవతకు పక్వపు పిండివంట, అపక్వపు పిండివంటయను భేదము లేదు. ఇంకను కూరలను కలిపిగాని కలుపక విడివిడిగాఁ గాని చేయవలయును. వేపుడుపిండిని గూడ చేయవలయును. మన దేవత ఫలాహారములనుగూడ మెగుడఁ గొట్టఁగలఁడు. ఈ ఋతువునందు దొరకు ఫలముల నన్నిటిని సమకూర్చవలయును. ఇంతగాఁ జెప్పనేల ? ఎన్ని పదార్థములను జేయుటకు వీలు కలదో, ఎన్ని పదార్థములను సమకూర్ప గలుగుదుమో అన్నిటిని సమకూర్పవలయును. కనీసము ఛప్పన్నాఱు (ఏబదియాఱు) పిండివంటలను జేయ వలయును ఎన్ని యెంత యెక్కువగఁ జేయఁగలిగిన నంత మంచిది. పప్పు మొదలు పరమాన్నమువఱకు అన్నియును జేయ వలయును.

గిరిరాజగు గోవర్ధనమును బూజించి, ఆతనికి నివేదించి, ఆ ప్రసాదపదార్థములను చండాలురు మొదలుకొని బ్రాహ్మ

[illegible] వలయును. పండితులకు [illegible] దానము[illegible]. ప[illegible]
బావనులకును, కుక్క మొదలు గోవులకును యథాయోగ్య
ముగఁ బెట్టి మీరందఱును మీ బంధు బాంధవులతోడను,
జాతి కుటుంబాదులతోడను ప్రసాదమును గైకొనవలయును.
ప్రసాదమును గైకొనిన పిదప స్త్రీపురుషులందఱును మంచి
మంచి నూతన వస్త్రాభూషణాదులచే నలంకృతులై గిరిరాజగు
గోవర్ధనమునకు జయజయ ధ్వానము లొనర్చుచు నాతనికిఁ
బ్రదక్షిణ మొనర్పవలయును. గోవులకు బ్రాహ్మణులకును
బ్రదక్షిణ మొనరింపవలయును. తండ్రీ! నా యభిప్రాయమిది.
మీ రందఱును బెద్దలు. మీ కందఱ కేది యుచితమనితోఁచిన
దానినిఁ జేయుఁడు. ఈ యజ్ఞమువలన గోవులు మిక్కిలి
తృప్తినిఁ జెందును. బ్రాహ్మణులకు బూజ జరుగును. వారికి
దానదక్షిణలు లభించును. కావున వారును సంతసించెదరు.
గోవర్ధన గిరిరాజము ప్రత్యక్షమై మీకు దర్శన మొసంగఁ
గలఁడు. మీరు చేసిన పూజను బ్రత్యక్షముగఁ గ్రహింపఁ
గలఁడు. నాకును నీ గోవర్ధన పూజచే మిక్కిలి యానందము
కలుగును.'

ఇది విని నందాది గోపకు లిట్లనిరి:- 'నాయనా! మా
కందఱకును గావలసినది నీ యానందమే. నీ కానందమును
గలిగించు పనుల విషయమున మే మందఱమును బ్రాణము
లను బణముగఁ బెట్టి చేయుటకు తత్పరులమై యుందుము.

ఎవరైన రోషమును జెందినచో నీవు మాత్రము రోషమును జెందినచో నీవు మాత్రము రోషమును జెందరాదు. మేము నిన్ను సంతోష పెట్టవలసియుందుము. నీవు ప్రసన్నుడవైనచో విశ్వబ్రహ్మాండమంతయును బ్రసన్నము కాఁగలదు.'

అంతఁ గొంచెముగ దుర్బలహృదయముగల గోపకుఁ డొకఁడిట్లనెను:- 'సోదరులారా! అన్ని విషయములను బాగు గాఁ దెలిసికొనుఁడు. ఇంద్రుఁడు సమస్త దేవతలకునురాజు. పూజింపక పోయినచో నాతఁడు క్రోధమును జెందునేమో! ఆతఁడు కోపమును జెంది వర్షము కురిపింప కుండినచో మనకు సర్వనాశనము కాఁగలదు.'

అంత నింకొకఁడు భగవంతుని మీఁద విశ్వాసముగల గోపకుఁడిట్లనెను:- 'ఓరీ! మీరిన్నాళ్లనుండి శ్రీకృష్ణుని బల పురుషార్థములను చూచుచునే యున్నారు. అట్లయ్యును మీకు విశ్వాసము కలుగుట లేదు. బాల్యకాలముననే పూతన, తృణావర్తాసురుఁడు, శకటాసురుఁడు మొదలగు వారినిఁ జంపి, అఘాసుర, బకాసురులను, ధేనుకాసురాది దైత్యులను బల రామునితోఁ గూడి జంపినను, ప్రచండ పరాక్రముఁడగు కాళి యుని యమునా హ్రదమునుండి వెడల నడిపినవాఁడు దేవేం ద్రుని మదమణఁప లేఁడా? క్రుద్ధుఁడగు నద్దేవేంద్రుని గర్వ మును ఖర్వమొనర్ప నతఁడు సమర్థుఁడుకాఁడా? ఎవఁడు మన లను గాలివాననుండి, వాయువునుండి, వర్షమునుండి రక్షించి

నాఁడో, ఎవఁడు దావానలమును నిమిషములోఁ బానమొన ర్చెనో అట్టివాని నింద్రుడేమి చేయఁగలఁడు. ఇప్పుడు మీ సర్వ సంశయములను హృదయమునుండి తొలగించు కొనుఁడు. శ్రీకృష్ణుఁడు చెప్పిన దేవతను నిర్భయులరై, నిశ్శంకతోఁ బూజింపుడు '

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఈ విధముగ గోప కులు శ్రీకృష్ణ భగవానుని ఆజ్ఞను మన్నించి ఇంద్రయాగ మునకు బదులుగా గిరిరాజగు గోవర్ధనునిఁ బూజింప నిశ్చ యించుకొనిరి.'

—— // ——

గోవర్ధన పూజ

౯౪౯

భగవద్వచనములందు విశ్వాసముంచుటయే సాధనకు మొదటిమెట్టు, చివరమెట్టును. ఏ కర్మ నొనర్చినను భగవ దాజ్ఞగాభావించి చేయవలయును. దానిలో సుఖముకలిగెనా భగవంతుని కర్పింపుము. దుఃఖము కలిగినచో నప్పుడును నాతని శరణమును జొందవలయును. ఇట్టి యనన్యోపాసకుని దుఃఖములన్నిటిని నాశమొనర్చి శ్యామసుందరుఁడగు పరా

త్పరుఁడు సుఖము నొసంగును. జీవునకు మూఢాచారము లందు మోహమెక్కువ. ఆతఁడు అలౌకిక వైదిక పరంపరలను త్యజించి లోక వేదములకు బరమగు నిష్ఠాగుణ్యుఁడు కాఁగో రఁడు. ఆతఁడు లోక మర్యాదాదులందుఁ దగుల్కొనఁ గోరుచుండును. జీవుఁడు సర్వధర్మములందును మోహ మును వీడి, అనన్యుఁడును సర్వేశ్వరుఁడగు శ్రీహరి నాశ్ర యింప నంతవఱకు ఆతని యెదుట శ్రీహరి ప్రత్యక్షము కాఁడు. దేవుఁడు ప్రత్యక్షము కానంత వఱకు సాధనము పూర్తి కానట్లే. కావునఁ దన్నుఁ దాను సర్వాత్మ భావముతో భగవానున కర్పణమొనర్చుకొనుట వలననే జీవునకు పరమ! పురుషార్థము కలుగఁగలదు.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఇప్పు డింద్ర యాగము విషయమునే గోపకులు మఱచిపోయిరి. ఇప్పు డందఱును గోవర్ధన పూజకు ప్రయత్నించుచుండిరి. యజ్ఞము లలో నింద్రుని మదము నణఁగఁ గొట్టవలసియున్నది. అందు వలన వారిట్టి విషయములను స్వీకరించిరి. శ్యామసుందరుఁ డెట్లు చెప్పిన వారట్లు పనులు చేయుచుండిరి. అందఱును వివిధములగుఁ బింకివంటలను, ఆహార పదార్థములను జక్కఁగఁ దయారు చేసికొని బండ్లలో వైచుకొని గోవర్ధన గిరిరాజము వద్దకు వచ్చిరి. అచ్చటికి వచ్చిన తరువాత విధ్యుక్తముగ సంకల్పమొనర్చి, స్వస్తి వాచన పూర్వకముగ గిరిరాజము

ననే షోడశోపచారపూజను గావించిరి. పూజాసమయముననే బ్రాహ్మణులు 'గంగాజలస్నానం సమర్పయామి' 'వ్రజరాజా ఇప్పుడు గిరిరాజమునకు గంగాజల స్నానమొనర్పవలయును.'

అప్పుడు భయపడి నందుఁడిట్లనెను:- 'బ్రాహ్మణులారా! అయ్యో! మఱచితిని. గంగాజలము సీసాను దెచ్చుట మఱచితిమి. ఇప్పుడేమి చేయవలయును. మీరు చెప్పినచో నిప్పుడు జలముతోడనే స్నానము చేయింతము.'

అంత భగవానుఁడిట్లనెను:- తండ్రీ! గంగాదేవి సర్వవ్యాపకమైనది. మనకు హృదయపూర్వకమగు ప్రేమయున్నచో గంగ యిచ్చటనే ప్రకటముకాఁగలదు. ప్రేమచేఁ బరమాత్మయే ప్రకటమగుచుండ గంగాదేవి ప్రకటమగుటలో నాశ్చర్యమేమున్నది. మీరు ప్రేమతో మానసికముగ గంగాదేవిని ధ్యానింపుఁడు.'

ఇది వినఁగానే వ్రజరాజు మానసికముగఁ బతితపావనియగు గంగా స్రవంతిని ధ్యానమొనర్చెను. మానసికముగ ధ్యానము చేయఁగానే ప్రభు ప్రేరణచే మానసీగంగా స్రవంతి యచ్చటనే గోవర్ధన గిరిరాజమునుండి బయలువెడలెను. అద్దమువలె స్వచ్ఛమును, సుందరమును, నిర్మలమునగు నీర మచ్చటినుండి పెల్లుబికెను. అప్పుడందఱిట్లనిరి:- 'ఓయీ కృష్ణుని దేవత గొప్ప చమత్కారమైనది. చూడుండిచ్చటకి

గంగను బిలిచినాఁడు ఇప్పుడు మనమందఱమును సదా దీనికిఁ బూజ నొనర్చెదము; కాని కృష్ణప్ప దేవత ప్రత్యక్షముగఁ బ్రకటమగునని చెప్పుచున్నాఁడు. అది యింతవఱకును బ్రత్యక్షముగఁ బ్రకటము కాలేదు.'

బ్రాహ్మణుఁడు పంచామృతస్నానము, గంధస్నానము, శుద్ధ గంగాజలస్నానమును జేయించి యజ్ఞోపవీతమును, వస్త్రాలంకారములను, ధూపదీపముల నొసంగిన మీఁదట గోపకులతో నైవేద్యము నచ్చట పెట్టుఁడని కోరఁగా గోపకులందఱకును విశ్వాసమును గలిగించుటకై భగవానుఁడగు శ్రీకృష్ణచంద్రుఁడు స్వయముగ నొక విశాలకాయమునఁ దానే ప్రకటమయ్యెను. చాల పెద్దశరీరమును ధరించి, పర్వతముపైన నిలుచుండి యిట్లనెను:- 'నేనే గోవర్ధన గిరిరాజమను.'

ఒక రూపమున భగవానుఁడు గోపకులతోడనే కలిసియుండెను, మఱియొక రూపమున గోవర్ధనుఁడై పర్వతము మీఁద నిలుచుండెను. గోపరూపమున నిప్పుడు తన వ్రజవాసులతో నిట్లనెను:- 'చూడుఁ డెంతటి యాశ్చర్యమో! మీ భక్తి ధన్యమైనది. మీ పూజకుఁ బ్రసన్నుఁడై గిరిరాజు స్వయముగఁ బ్రసన్నుఁడైనాఁడు. ఆతఁడు మూర్తిమంతుఁడై మనయెడఁ గృపను జూపినాఁడు. ఇది మన సౌభాగ్యము.'

గిరిరాజు కనఁబడుటకు రూపమునను, రంగులోను, వైఖరియందును కృష్ణునివలెనే కనఁబడుచుండుటను గోపకులు గాంచిరి. వారాశ్చర్య చకితులై గిరిరాజముయొక్క ఆ మనోహరమూర్తినిఁ గాంచుచుఁ గాంచుచు నట్లే నిలిచిపోయిరి. వారు మాటిమాటికి కిట్లనుచుండిరి:- 'కృష్ణుని దేవతయును గృష్ణునివలెనే యున్నది.'

ఇది విని భగవానుఁ డిట్లనెను:- 'అయ్యో! మీరింతగా విస్మితులగుచుంటి రేల నయ్యా? ఈ గోవర్ధన నాథుఁడు సర్వశక్తిమంతుఁడు. ఈతఁ డెట్లు కావలయుననిన నట్టిరూపమును ధారణ చేయఁగలఁడు. ఈతఁడు తన్నుఁ బూజించువారికి కోరినకోరిక లొసఁగు చుండును. వనవాసులలో నీతని పూజ నెవరొనర్పరో, ఎవరు నిరాదరించెదరో వారిని యథేష్టముగ దండింపఁగలఁడు, నష్టమును గలిగింపఁగలఁడు. కావున మీ రందఱును రండు. మనమందఱమును గలిసి మనకును గోవులకును గల్యాణ మొనర్చు నీ ప్రత్యక్షదేవునకుఁ బ్రణామ మొనర్చెదము.'

ఇట్లు పలికి తన రూపమునకుఁ దానే ప్రణామ మొనర్చెను. గోపకులందఱును నాతని ననుకరించిరి.

అప్పుడు బ్రాహ్మణులిట్లనిరి:- 'సరే, ఇప్పుడు నైవేద్యము నర్పింపుఁడు.'

ఇది విని గోపకులందఱును అన్నమును, పప్పును, కూరలను వ్యంజనములను, వివిధ భక్ష్యములను నైవేద్యము నకై గోవర్ధనుని ముందుంచిరి. గిరిరాజిప్పుడు ప్రసాదమును గైకొన నారంభించెను ఆతఁ డొకటి రెండు లడ్లను దీసి కొనలేదు. పిండివంటలనుఁ బిండివంటలను. కూరలను, అన్న మును నొక్కసారిగాఁ బట్టి తీసికొని నోట వైచుకొని గుటు క్కున మ్రింగెను. క్షీరాన్నపు గంగాళమును నొక్కసారిగా నెత్తుకొని గుటగుట త్రాగివైచెను. ఎదుట నుండిన కూరల పళ్ళెరములలోని కూరలను పూర్తిగాఁ దుడిచిబెట్టెను. చారు, పులుసు కళాయిలురాఁగా వాని నన్నిటిని ద్రాగివైచెను. గోపకులిట్లనుకొనిరి:- 'ఓయీ! ఈతఁడిట్లే మ్రింగుచుండిన చో మనకు ప్రసాదమొక పిసరైనను మిగులదు. అందువలనఁ గొన్ని లడ్లగంపలను, హల్వా పళ్ళెరములను పైనుండి క్రిందికి లాగసాగిరి. పల్లమున నున్న నా గంపలను, పళ్ళెరములను గోవర్ధన నాథుఁడు చేతులనుజాచి అందుకొని గంపలకు గంప లనే నోటి కందించుకొనెను. అప్పుడు గోపకులు తమలోఁ దాము ఈ విధముగ ననుకొనదొడంగిరి:- 'ఆనో, ఆనో' అనఁగా నింకను దీసికొనిరండు ఇంకను దీసికొనిరండు.' అని అర్థము. అందువలన నా గోవర్ధనము సమీపమున నిప్పటికిని 'ఆనోర్' అను గ్రామము కలదు.

"ఈ దేవత ఋక్కిలిగఁ దినువాఁడుగాఁ గనఁబడు చున్నాఁడు. ఈతని నోరు మూఁత పడుట లేదు. ఈతని వైఖరిలోను శైథిల్యము గోచరించుట లేదు. ఈతఁడెంతటి యాఁకలినిఁ జెంది యున్నాఁడోకదా!' యని నందుఁడనుకొను చుండెను.

భగవానుఁడిట్లనెను:-'చూడుఁడీతని కెన్నాళ్లనుండియో పూజ జరుగుట లేదు. ఈ దేవత చాల దినములనుండి ఆఁక లినిఁ జెందియున్నాఁడు. ఈతనినిఁ గడుపునిండఁ దిననిండు. తిని మరల మీ పదార్థముల నన్నిటిని యథాప్రకారముగ నుంచఁగలఁడు.'

నందుఁడిట్లనెను:- 'లేదయ్యా! మేము తినుటకభ్యంత రము పెట్టుట లేదు. కడుపునిండఁ దిననిమ్ము.'

ఇచ్చట గోవర్ధన దేవుఁడు ఆగకయే తినుచుండెను. తినుచుఁ దినుచు నాతఁడు కొంచెమాగి దంతములను నాలు కతోఁ దుడుచుకొనుచుండెను. గిరిరాజము పంటిసందున లడ్డైన నిరుకుకొన్నదేమోనని నందుఁడనుకొనెను. అందు వలన నందుఁ డిట్లనెను:- 'ఒరే, మీ రెవ్వరైనఁ బుల్లు కట్టు కొనుటకై నిమ్మముల్లేమైన నందింపుఁడు.'

ఇది విని కొందఱు గొల్లపిల్లలు నిమ్మముల్లు కొఱకు పరువిడిరి. అంత భగవానుఁ డిట్లనెను:- ఓరీ! నిమ్మముల్లుతో

నింతటి పెద్దనోటిలో నేమి పని జరుగును. పల్లు కుట్టుకొనుట కీతనికొక పెద్దబల్లెమును దీసికొనిరండు' ఇది వినఁగానే అంద అను బొట్టలు చెక్కలగునట్లు నవ్వి నవ్వి నొర్లి గింతలు పెట్ట నారంభించిరి. ఒకఁడొక పెద్ద బల్లెమును దెచ్చి గోవర్ధన దేవుని చేతి కందించెను. ఆతఁడా బల్లెముతో దంతములను గుట్టుకొనఁగానే అప్పటికి నోటిలోనుండిన హాలువా క్రిందపడి పోయెను. అంత మరల నాతఁడు వ్యంజనములను మ్రింగ నారంభించెను.'

పొట్టను నింపుకొని, ప్రసాదమునుదిని గిరిరాజిట్లనెను:- 'గోపకులారా! నేను మీయెడల సంతుష్టుఁడనైతిని. మీకు కావలసిన వరమును గోరుకొనుఁడు.'

ఇదివిని అందఱును జేతులను జోడించుకొనియిట్లనిరి:- 'గిరిరాజా! నీవు మాయెడలఁ బ్రసన్నుఁడవైనచో మా యీ కృష్ణుఁడు సదా సుఖగానుండునట్లు వర మొసంగుఁడు. మేమం దఱ మెల్లప్పుడును నీతని బ్రసన్నచిత్తముతోఁ జూచుచుండ వలయును.'

'తథాస్తు' అనిపలికి గిరిరాజంతర్ధానమయ్యెను. అంత గోపకుల పాత్రలు పదార్థములతో మరల నిండిపోయెను. గోవర్ధన ప్రసాదముచే గోపకులు ముందుగా బ్రాహ్మణులను దృప్తులను గావించిరి. వారికి సుందరాతి సుందరములగు

వస్త్రాభూషణాదులను, సువర్ణముద్రలను, గోవులను దానముగ నొసంగిరి. అంత గోవులకుఁ బచ్చని గడ్డిని మేపిరి. బ్రాహ్మణులాశీస్సులొసంగిరి. అప్పుడు భగవానుఁడిట్లనెను:- 'సోదరులారా! ముందుగా గిరిరాజుకు ప్రదక్షిణమొనర్చి, అనంతరము ప్రసాదమును గైకొందము.'

ఇదివిని గోపగోపికాజనమంతయును మిక్కిలి యుత్సాహముతో నలంకరించుకొని, వస్త్రాభూషణాదులతో సుసజ్జితులై గోవర్ధన ప్రదక్షిణ మొనర్పసాగిరి. అందఱును బూర్తిగాఁ బరిక్రమ మొనర్చిరి. పరిక్రమమొనర్చి అందఱును మానస గంగా సమీపమునవిడిసి, అందఱును గోవర్ధన నాథునకు జయజయధ్వానముల చేయఁగా నాకాశము ప్రతిధ్వనించెను. చేతులనుగాళ్లనుగడుగుకొని అందఱును ప్రేమపూర్వకముగ బ్రసాదమును దీసికొని విశ్రాంతి గైకొనఁదొడంగిరి.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఆ దినములలో గోపకులందఱును గోవర్ధన పర్వత సానువుల సమీపముననే తమ గోవులతోఁగూడి యుండిరి. ఈ విధముగ భగవదాజ్ఞచే వారందఱును విధిపూర్వకముగ గోవర్ధనమును, గోవులను, బ్రాహ్మణులను బూజించి, ప్రసాదమును గైకొని విశ్రమించి, శ్రీకృష్ణుని వెంటఁబెట్టుకొని తమతమ నివాసములకుఁబోయిరి. ఇఁక వ్రజవాసులపై నింద్రుఁడు కోపించిన కథను నేను ముందు చెప్పఁబోవుచున్నాను.'

వ్రజ వాసులపై నింద్రుని కోపము

౫౫౦

మనకు గర్వమును గలిగించినవానిని మఱచి సమస్త మును మన మేసను గర్వమును జిన్నవానినుండి పెద్దవాని వఱ కును భగవంతుఁడు నింపి వైచినాఁడు. భగవంతుఁడు తప్పితే యింకొకటి లేదు. ఇంకొకటి కలదంటిమా అదియే అభిమా నము. ఈ ప్రపంచములో నెక్కడ చూచినను ప్రతి ప్రాణి కిని, అతఁడు కటిక దరిద్రుఁడగుగాక, దుఃఖాతి దుఃఖితుఁడగు గాక చిన్నవాఁడగుగాక పెద్దవాఁడగుగాక అహంకారమును, గర్వమునుకలదు. ఎవరినైనసరే డుగుఁడు మేమితరులకుఁ దీసి వేసిన వారమా యేమి యని యందురు. చీమకు వత్తిడి తగి లెనా అది క్రోధించి కుట్టును. అదియును నవమానమునకుఁ గోపమును జెందును. మిథ్యాభిమానమే క్రోధమునకుఁ గార ణము. మనము దేహమునే ఆత్మగా భావించుచున్నాము. ఆత్మ అన్నిటికంటెను శ్రేష్ఠమైనదే. దాని సత్తావలననే అందఱును దమ్ము శ్రేష్ఠులమని భావించుకొనుచున్నారు; కాని వారు భ్రమవశమున దేహమునే ఆత్మగాభావించి దాని సుఖ దుఃఖములు తన సుఖదుఃఖములుగ భావించుచున్నారు. ఆత్మ కెవరైన నవమాన మొనర్పఁగలరా ? అది మానావ మాన రహితమైనది; కాని శరీరమునే ఆత్మగా భావించు

వారు అజ్ఞాన వశమున దేహావమానమునే తమ కవమాన మగ భావించు చుందురు. అట్టివారు క్రోధమును జెందు చుందురు, చివరకు దుఃఖపడుచుందురు. ఇదియే యజ్ఞానము. ఇదియే భ్రమ, ప్రపంచమునఁ క్రోధమును గలిగియుండినచో నది బంధనమునకు హేతువగును. ఆ క్రోధమునే భగవానుని యెడల నొనర్చినచో బంధనముక్తి హేతువు కాఁగలదు.

సూతుఁడిట్లనెను:-'మునులారా! శ్రీకృష్ణుని యాజ్ఞచే వ్రజవాసులగు గోపకులింద్రుని వార్షిక పూజ నొనర్పక గోవర్థన పూజ చేయఁగా నింద్రుఁడు వారియెడల నత్యంత క్రోధమును జెందెను. కాని నందనందనుఁ డెవరికి రక్షకుఁడుగ నున్నాఁడో, ఎవరి సుఖదుఃఖభారమునంతను విశ్వంభరుఁడే వహించి యున్నాఁడో వాని కనిష్టమెవరు కావింపఁగలరు?'

ఇంద్రునకు మిక్కిలి గర్వము కలిగెను. ఆతఁడుతానే శ్రేష్ఠుఁడగు నీశ్వరుఁడనని భావించుకొనుచుండెను. తాను త్రిలోకాధీశ్వరుఁడననియుఁ దనతో సమానుఁడింకెవరున్నా రనియు నాతనికి గర్వము కలదు.

ఆతఁడిట్లనెను:- 'ఈ గోపకులు నా ప్రభావమును మఱచిరి. నేను గడచిన సంవత్సరములలో సమృద్ధిగ సకాలమున వర్షములను గురిపించుచుంటిని. దానివలన నీ వ్రజ వనములందు సమృద్ధిగ పచ్చిక మొలిచినది. గోపకులు గోవులు

బాగుగా బలిసినవి. చాల పెరిగినవి. పాలధికముగ నిచ్చు చున్నవి. ఎక్కుడుగ నాదాయము వచ్చుచుండుటచే గోపకు లందఱును ధనికులైరి. ధనము హెచ్చిన మదము హెచ్చును. మూర్ఖత పెరిగినది. ఐశ్వర్యము కలిగినవారందఱకును మదము కలుగును. ఈ పల్లెటూరి గోపకుల మూర్ఖతను గాంచుఁడు. ఒక చిన్నపిల్లవాఁడు కృష్ణుని మాటను విని యింతటి గొప్ప దేవతనగు నన్ను వీరవమానము కావించినారు. కావున నేను వీరి మదము నణఁప వలయును. వీరు చేసిన పనికి తగిన శాస్తిని చేసి చూపించెదను.'

సూతుఁడిట్లనెను:- 'మునులారా! మేఘ గణములుం డును. అవి అప్పుడప్పుడు దేవేంద్రుని ప్రేరణముచే వర్షమును గురిపించుచుండును. ఆ గణములలో సాంవర్తకమను మేఘ గణము కలదు. అవి సదా మెదలకుండును. ప్రళయ మాస న్నమైనప్పుడివి విడువఁబడును. ప్రళయ కాలమందు చాల కాలము వఱకు వర్షముండదు. ప్రళయకాల సూర్యుఁడు తపించును. ఆ తాపముచేఁ జరాచర జీవులందఱును నశించె దరు. అంత నేనుఁగు తొండమంత ధారతో సాంవర్తక మేఘములు వర్షించును. ఆ వర్షముచే సప్త సముద్రము లొక్కటి యగును. పృథివి యంతయును జలమయమగును. సాంవర్తక మేఘములు మధ్యలోఁ బ్రేరేపింపఁ బడుట యుండదు. కాని నేఁడింద్రుఁడు కోపమును జెందుటచే సాం

వర్తక మేఘములను బిలిచి యిట్లనెను:- 'మీరు పోయి గోవర్థన గిరిరాజము మునుఁగు నట్లుగ వర్షింపుఁడు. నందుని, వ్రజవాసుల నందఱను నాశ మొనర్పుఁడు. అచ్చటి గోవులను గోపకులను నెవరిని మిగల్పరాదు. అందఱను సర్వనాశ మొనర్పుఁడు. నందాది గోపకులు విడిచిన చోటు నంతయును జలమయము కావింపుఁడు.'

సాంవర్తక మేఘము లిట్లనెను:- 'ప్రభూ ! మేము ప్రళయ కాలమునఁ బ్రేరేపింపఁ బడువారము. ఇంద్రు లెవరును మమ్ముఁ బ్రేరేపింప లేదు. కల్పాంతమునఁ బదునాల్గవ యింద్రుఁడు మమ్ములను బ్రేరించును. అప్పుఁడు మేము ప్రళయము కావించెదము.'

ఇంద్రుఁ డిట్లనెను:-'మీరు నా యధీనమున నున్నాఁరు మర్త్యలోకనైనఁ బనిపడినచో మిమ్ములను మేముపయోగించుకొనవచ్చును. ఇప్పుడట్టి సమయ మాసన్నమైనది.'

మేఘము లిట్లడిగెను:- 'అట్టి అవసర మేమి వచ్చినది?' ఇది విని యింద్రుఁడిట్లనెను:- 'అసలు విషయమిది. ఈ గొపకులు వట్టి మూర్ఖులు. పైఁగా వీరిలో నొక వాచాలుఁడగు పోఁకిరి బాలకుఁడు పుట్టినాడు. ఆ కుఱ్ఱవాఁడు చదివిన వాఁడేమియునుగాడు. కాని తానే గొప్పవాఁడ ననుకొనును. అతఁడు మూర్ఖీభవించిన గర్వస్వరూపమే.

అతఁడు జ్ఞానమునకుఁబరుఁడు. తానే గొప్ప తెలివికలవాఁడ ననుకొనును. ఆ కుఱ్ఱవాఁడు గోపకుల మోసగించినాఁడు. అతఁడింద్రునిపూజ అక్కఱ లేదని చెప్పినాఁడు. ఇంక నీ గోపకులు బ్రదికి యుండఁగలరా? మర్త్య ధర్ముఁడగు కృష్ణుని మాటలను విని అమరాధిపతినగు నన్నీ యజ్ఞు లవమాన మొనర్చినారు.'

సాంవర్తక మేఘము లిట్లనెను:- 'శ్రీకృష్ణుఁడు కొంచె మెఱిఁగియే మీ పూజనాపి యుండవచ్చును.'

ఇంద్రుఁడు క్రోధోద్రిక్తుఁడై యిట్లనెను:- 'వానిలో నింతమాత్ర మాలోచించు శక్తి యుండినచో నిట్టి యనర్థ మేల యొనర్చును? అతఁడు మర్త్యలోకములో నుండువాఁ డయ్యు స్వర్గాధిపతినగు నన్నాతఁడు లెక్క చేయకున్నాఁడు. గోపకులును నాతఁడు చేసిన రెండు చిన్నవి పెద్దవి చమత్కారములను గాంచి, ఆతనికి వశపడినారు. మనకు రక్షకుఁడు కృష్ణుఁడుండఁగా నింద్రుఁ డేమి చేయఁగలడని గోపకు లనుకొనుచున్నారు. కప్ప యెలుక బలమున సర్పమున కవమానము చేసినట్లున్నది. సుదృఢమగు నౌక లేక కేవలము కుక్కతోఁకను బట్టుకొని గోదావరి నీదినట్లుగను, మందమతి యగువాఁడు బ్రహ్మ విద్యను వీడి, నామమాత్రముగనున్న యితర ఆ దృఢ నౌకతో సమానమగు కర్మమయ యజ్ఞము

లచే నీ భవసాగరమును దాటఁ గోరినట్లు, కృష్ణాశ్రయమును బొంది యీ గోపకులందఱును తాము సురక్షితుల మనుకొను చున్నారు, నేను వీరు చేసిన పనికి తగిన ఫలమీయవలసి యున్నది. నన్నవమానించి నందులకుఁ బ్రతీకార మొనర్చె దను. మీరు నిశ్శంకతోఁ బోయి కృష్ణుని మూలమున గర్వా తిరేకులై, ధనోన్మత్తులైన గోపకుల యైశ్వర్యమును ధూళిలోఁ గలిపి వేయుఁడు. వీరి పశువులన్నిటిని సంహరింపుఁడు.'

సావర్తక మేఘములిట్లనెను:- 'ప్రభూ మేమచ్చటి కొంటరిగ రాము. మేము శ్రీకృష్ణ ప్రభావము నెఱుఁగము, పైఁగా మీరు మమ్ముల నసమయమునఁ బంపుచున్నారు. కావున మీరును మా వెంట రావలయును.'

ఇంద్రుఁ డిట్లనెను:- 'మీరు ముందుగాఁ బోవుచుం డుఁడు. నేనింతలో మీ వెనుకనే ఐరావతము నెక్కి నలుబది తొమ్మిది వాయువులను వెంటఁగొని వచ్చెదను. మీరు వర్షించుచుండ మరుద్గణములు తీక్ష్ణవాయువును వీచెదరు. అప్పుడు వ్రజనాశనము నిశ్చితమగును.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! మేఘ గణము నంద్రుని యధికారములో నుండురు. ఇంద్రుఁడే యిట్టి యన ర్థమును గావింపుఁడని ప్రేరించుచుండ వారు చేయగలిగిన దేమున్నది? ఇప్పటివఱకు అవి ప్రళయకాలమునకై ఒక

చోట బంధింపఁబడినవి. ఇంద్రుఁడు స్వయముగఁ దాళము దీసికొని వారిని బంధమునుండి విడిపించి పంపఁగా నవి వ్రజము మీఁదకుఁబోయి కుంభపోతగా వర్షింపఁ దొడఁగెను. వాని ధార లేనుఁగు తొండములవలెను, స్తంభములవలెను నుండెను. మేఘములయొక్క ఢణఢణ గర్జనములకును, దళతళ మెఱుపులకును వ్రజవాసులత్యంత భయభీతులై యుండిరి. వర్షము నిరంతరము కురియుచుండిరి. ప్రచండవాయువుచేఁ బ్రేరితములై మేఘములు జలముతోఁగూడ పెద్దపెద్ద వడగండ్లను గూడ వర్షించుచుండెను. నిరంతరము వర్షము కుఱియుటచే సమస్త సమ విషమభూమి యంతయును నొక్కటిగనయ్యెను. అంతయును జలముతో నిండిపోయెను.ఎటుఁజూచినను జలమునకు జలమే కనఁబడుచుండెను. దీనినిఁ గాంచి గోపకులు పరమ విస్మితులైరి.

—//—

గోవర్ధనధారి వనమాలి

(౬౨౧)

జీవి భగవంతుని శరణమునకుఁ బోవుటకు భయపడును. తన సర్వస్వమును సమర్పించుటకు వెనుకాడును. కొంచెముగ విపత్తులు సంభవించెనా భయపడును. సమర్పణమునకు సందే

హించుచుండును. సర్వాత్మ భావముతో నెవఁడు సమర్పణ మొనర్చునో భగవానుఁడు వాని సుఖదుఃఖముల చింత తానే వహించును. నాకు లక్షరూపాయల ఖర్చు ఉన్నది, యిచ్చట నొక్క పైసాయైనను లేదే, యెట్లు పని జరుగునని జీవి అవిశ్వాసమును జెంద నక్కఱలేదు. నీవు సర్వాత్మ భావముతో నిన్ను నీవు భగవంతుని కర్పించుకొనినచో నా లక్ష్మీపతికి లక్షలును గోట్లు నేమి లెక్క? వసుంధరకు స్వామియైనవాఁ డెచ్చటనుండియైనను వసు (ధన) వును దెచ్చి యీయఁ గలఁడు. ఆతని దృష్టిలో సృష్టియున్నది. ఆతని కెచ్చటను, నెన్నడును, కొంచెమైనను నసంభవ మనునది లేదు. ఆతని కన్నియును సంభవములే. ఆతఁడు జడమును జైతన్యముగను చైతన్యమును జడముగను జేయఁగలఁడు. అచరమును జరముగను చరము నచరముగను జేయఁగలఁడు. మాయాపతికి అసంభవ మనునది కొంచెమైనను నుండఁజాలదు.

సూతుఁడిట్లనెను:- ,మునులారా! గోవర్ధన పర్వత సానువులలో నివసించుచుండిన గోపకుల మీఁద సాంవర్తక మేఘములు వచ్చి వెంటనే కుంభవృష్టిని గురిపింప నారంభించెను. అందఱును సుఖముగ నిద్రించుచుండిరి. ఆనంద విహార మొనర్చుచుండిరి. కమనీయ భక్తిక్రీడలొనర్చుచుండిరి. బాలురతోడను, స్త్రీలతోడను నవ్వులు, వినోదములతోఁ గడుపుచుండిరి. సరిగా నా సమయముననే వర్షము కురియ

నారంభించెను. మొదట వారిట్లనుకొనిరి:- 'ఇది సాధారణ జలమే. వెడలిపోఁగలదు.' కాని పెద్దధారగా నిరంతరము వర్షించుటను గాంచఁగనే ఆకాశమునకుఁ పెద్ద తూటుపడి ఆకాశగంగ పడుచున్నదని వారందఱనుకొనిరి.

కొంచెముసేపు విడువక వర్షించుటచేతను, ప్రబల మగు ప్రచంచవాయువు ప్రళయంకరమగు వేగముతో వీచు టచే గోప, గోపీ, గోపబాలకులును, గోవులును వణఁకనారం భించిరి. గోపికలు తమ పిల్లలను వడిలోఁబెట్టుకొని యేడ్వ నారంభించిరి. ధారావాహిక వృష్టిచే వ్యాకులమును జెందిన గోవులు తమ వత్సములను దమ తమ శరీరమున కానించు కొనెను. తలలు ముడుచుకొని వణఁకుచు నవి తమ శరీరము లోఁదాము దూరిపోఁదలఁచి నట్లుండెను. సానువులందు నాల్గు వైపులను జలముతో నిండిపోయెను. బండ్లమీఁదుగా నీరు పారుచుండెను. ప్రవాహమున గోవత్సములు కొట్టుకొని పోవుచుండెను. గోవత్సముల ముఖములు శీతము చేతను భయము చేతను దయనీయముగ నుండెను. వాయువేగ ముచే నవి అరఁటి ఆకులవలె గడగడ వణఁకుచుండెను.

గోపికలు తమలోఁ దామిట్లను కొనుచుండిరి:-'అయ్యో! ఇది యంతయును నిద్రయాగమును జేయని దానికి ఫలము. మన మీ సంవత్సర మింద్రునకుఁ బూజను గావింప లేదు.

అందువలన నాతఁడు కుపితుఁడై వర్షమును గురిపించు చున్నాఁడు. ఆతఁడు మనలను సర్వనాశము కావింపఁగలడు. అయ్యో! గోపకు లింద్రయాగమును వదలి గోవర్ధన పూజ నేలఁ జేసినారు. ఈ గోవర్ధన దేవత తినుటకు వికట వేష మును ధరించి వచ్చినాఁడు కాని యిప్పుడు రక్షించుటకు రాలేదేమి? ఎవరెవరికి దేవుఁడో వారిమాటను మన్నింతురు. ఏడ్చుచు గోపికలందఱును దీనినిఁ జెప్పుటకు శ్రీకృష్ణుని బండి కడకు వచ్చిరి. గోపకులును భయభీతులై శ్రీహరి శరణము నకుఁ బోయిరి. గోవులును అంకెలు వేయుచు నలువైపుల నుండియు వచ్చి శ్రీకృష్ణునిఁ జుట్టుకొనెను. అందఱు నైక్య కంఠముగ నిట్లనిరి:- 'వ్రజచంద్రా! నందనందనా! ప్రణత దుఃఖ భంజనా! భక్తవత్సలా! గోకులేశా! ఏకైక గోకుల జీవనధనమా! శ్యామసుందరా! మా యీ విపత్తునుండి రక్షింపుము, రక్షింపుము, మేము నిన్ను శరణు వేఁడు చున్నాము.'

గోపకులును, గోపికలును, గోపబాలురును, గోవులును ప్రచండ వాయువుచేతను, వడగండ్లతోఁ గూడిన ప్రచండ వర్షముచేతను బీడితులై, అచేతనులగుటను గాంచి భగవా నుఁడిది యంతయును నింద్రుని కార్యమని గ్రహించెను. ఆతఁడు కుపితుఁడై యిట్టిపనినిఁ జేసినాఁడు. ఈ సమయము

వర్షాకాలము కానేకాదు. ఈతనికిఁ దా నింద్రుఁడనను గర్వము కలదు. నేను వీని గర్వము నణఁచెదను.'

ఇచ్చట భగవంతుఁ డిట్లాలోచించుచుండఁగా నచ్చట నందుఁడు స్థితిని విచారించుచు నుండెను. ఆతఁ డిట్లనుకొనుచుండెను:- 'మేము ఇంద్రపూజ నొనర్పక పోవుట వలననే మేమే యీ విపత్తును గొని తెచ్చుకొంటిమి. ఇంద్రుని పూజను గూడ చేయవలసినది. గోవర్ధనపూజను జేయవలసినది. ఆతఁడు చేతులను జోడించుకొని ప్రార్థన సేయుచుండెను:- సురపతీ! నీవు మా యపరాధమును క్షమింప వలయును. మమ్ములను ముంచు నాలోచనమును విడువుము.'

అంత భగవానుఁ డిట్లనెను: 'తండ్రీ ! మీరిదేమి చేయుచున్నారు! మీరు మీ యిష్టదేవుఁడగు గోవర్ధనుని ప్రార్థన సేయుఁడు. ఆతఁడు మీ కష్టము లన్నిటినిఁ బోఁగొట్టఁ గలఁడు.'

నందుఁడిట్లనెను:- 'ఓరీ! గోవర్ధనుఁడు మన మొఱలను వినఁ జాలఁడు. ఈ కృత్య మంతయును నాతని యెదుటనే జరుగుచున్నది కదా!'

భగవానుఁ డిట్లనెను:- 'వర్షము వచ్చినచో నీవు నన్నెత్తి నన్ను గొడుగుగాఁ జేసికొనుము. నా క్రిందకు గోవు

లను. గోపకులను గూర్చుండఁ బెట్టుమని నాకు గోవర్ధనుఁడు కలలోఁ జెప్పినాఁడు.'

నందుఁడిట్లనెను:- 'నాయనా! ఏడు క్రోసులు పొడవు గల పర్వతము నెట్లు లేవఁ దీయఁ గలవు? ఇది అసంభవముగఁ గనఁబడుచున్నది.'

శ్రీకృష్ణుఁడిట్లనెను:- 'నాయనా! ఇంత కొండనిఁ దినిన దేవత కిదియేమి యసంభవము కాఁగలఁదు?'

నందుఁడిట్లనెను:- 'నాయనా! జలమును, అగ్నియును నెవరికిని వశముకాదు.'

ఇది విని భగవానుఁడు నవ్వెను. ఆతఁడిట్లనుకొనెను:- 'నేను నా యోగ మాయచే నసంభవమైన దానిని గూడ సంభవము కావించెదను. ఇంద్రుని గర్వము నణఁచెదను అజ్ఞాన వశముచే నీ యింద్రుఁడు లోకపాలు రందఱికంటె శ్రేష్ఠుఁడనని భావించుకొను చున్నాఁడు. నియమానుసార ముగ సత్త్వగుణముండుటచే వారు గర్వమును జెందరాదు. కాని అజ్ఞాన వశమున నాతనికిట్లు మదమెక్కినది. ఇంద్రుఁడు నా యైశ్వర్యమును మఱచినాఁడు. నావల్ల మానభంగమును జెందినను నాతనికి మేలు కల్గును,' ఇట్లాలోచించి భగవా నుఁడు తన యోగ ప్రభావముచె గోవర్ధన పర్వతమును దాఁకెను. తాఁకగనే ఏడు క్రోసులు పొడవు గల

తము పృథివి నుండి యెగిరి పైకి లేచెను. భగ
ుండు తన యెడమచేతి చిటికెన వ్రేలి మీఁద నా
తము నంతను ధరించెను. దాని క్రింద నేడు క్రోసుల
వున విశాలమగు సుందరమగు గుహ యేర్పడెను.
పుడు భగవానుఁ డిట్లనెను:– 'మీరందఱును మీ మీ
వులను, కుటుంబములోని వారిని, పిల్లలను జల్లలను బండ్లను
ని యీ పర్వతము క్రిందకు రండు. ఇచ్చట మీకేమి
ను భయముండఁబోదు.'

భగవానుని మాటను విని గోపాలురందఱును దమతమ
వులను, సమస్త వస్తువులను దీసికొని పర్వతము క్రిందకు
చ్చిరి. తన చిటికెన వ్రేలి మీఁద గోవర్ధన ధారణ మొన
గా ని గోపబాలురందఱును జకితులై రని తెలిసికొని వారంద
తో భగవంతుఁ డిట్లనెను:– 'ఇది యందఱపని, ఐదాఱు
లు ఒక్కొక్కరి వంతు, మీరందఱును మీ కఱ్ఱలతోఁ
టీనేర్పఱచుఁడు. అందఱును దీని నాదుకొని పట్టినచో నీ
ర్వతము క్రిందకు పడదు.'

ఇది వినఁగానే గోపబాలకు లందఱకును మిక్కిలి
ర్షము కలిగెను అందఱును దమ తమ కఱ్ఱలను దెచ్చిరి.
వర్ధన ధారణమునఁ దాము సహకరించితిమని వారికిని
ంము కలిగెను.

కొందఱు గోపబాలురనిరి:- 'కృష్ణా! నీవు పర్వతము నెత్తి చాల సేపైనది. కొంచెము సేపు నీవు విశ్రాంతిని దీసికొనుము. అంతవఱకు మేము దీని నెత్తి పట్టుకొందుము.'

ఇది విని భగవానుఁడు నవ్వి కొంచెము చేతిని దింపఁగాఁ బర్వతము క్రిందఁ బడఁబోయెను, అప్పుడంద ఱిట్లనిరి:- 'కృష్ణా! నీవు విడువఁ గూడదు. నీ దేవత నీ మాటను వినును లెమ్ము. మాకును నాతనికినిఁ గుదురదు.'

ఇది విని భగవానుఁడు దాని నెత్తుకొని అట్లే నిలుచుండెను.

అంత శౌనకుఁడిట్లడిగెను:- 'సూతా! పైనుండి పర్వతము వర్షము నాపియుండవచ్చును: కాని నలువైపులను వర్షమువలన నీరుండి పోయియుండవచ్చును. అవి క్రిందకు వచ్చి యుండ లేదా?'

సూతుఁడిట్లనెను:- 'స్వామీ! భగవానుఁడు జలమును నేలమీదకే రానీయలేదు. జాజ్వల్యమానమగు సుదర్శన చక్రము నాతఁడు పిలువఁగా వచ్చి అది పర్వతముపైనఁ గూర్చుండెను. ఎట్లుఁగాఁగాల్చఁబడిన పెనముమీఁద నీరుపడిన నెట్లు యిగిరిపోవునో, సముద్రములోని బడబానలము జలధిలోనిజలము నెట్లు శోషింపఁజేయునో, అట్లే వర్షమువలనఁ బడుచున్న జలమును సుదర్శనచక్రము మధ్యలోనె యిగురిం

జేయుచుండెను. ఈ విధముగ నేడు దినములవరకు నిరంత రము వర్షము కురియుచుండెను. భగవానుని యోగ మాయా ప్రభావముచే నెవ్వరికిని నీ కాలము గుర్తునకు రాలేదు. అందఱును మిక్కిలి యానందముతో నాటలు పాటలతో నానందమొందుచుండిరి. శ్రీరాస్నమును ద్రావు చుండిరి. యశోదమ్మకు మిక్కిలి చింత కలిగెను. ఆమె మాటిమాటికి శ్యామసుందరుని చేతికి వెన్నను బూయుచు నిట్లనెను:- 'వత్సా! చేయి తీపు పుట్టుట లేదుకదా! 'శ్రీకృష్ణ చంద్రుఁడు నవ్వుచు నిట్లనెను:- 'అమ్మా! నీవు నాకింత వెన్నను బెట్టి మేఁపితివి. దానికి బలముండి తీరవలయును. గోపకు లందఱును లేచుచుఁ గూర్చుండుచు, నిద్రించుచు లేచుచు నుండిరి, కాని శ్రీకృష్ణుఁడు నిలుచుండ, వానియెదుట వాని కన్నులలో. గన్నులను గలుపుచు గోపరాజగు వృష భానుని గౌరవర్ణముగల కన్యక నిలుచుండి యుండెను. ఆమె యును నేడు దినములును గూర్చుండలేదు. ఎవరైనను నామెను గూర్చుండుమనిన నామె వారికిట్లు సమాధానమును జెప్పెడిది:- స్వప్నమున గోవర్ధన నాథుఁడు శ్యామసుందరుని తోఁగూడ నీవును నిలుచుండవలియునని జెప్పినాఁడు. నీవు నిలుచుండక పోయినచో నెప్పుడైన శ్యామసుందరుని చేతి నుండి పర్వతము పడవచ్చును. అందఱును నణఁగి పోవుదురు. అప్పుడు గొప్ప యనర్థము ప్రాప్తింపఁ గలదని చెప్పినాఁడు.

అందువలన నే నందఱమేలు కోఱకు నిలుచుంటిని. ఇది విని అందఱిట్లనిరి:- ఈపిల్ల, పిల్లవాఁడు జంట చాల సుందరముగ నున్నది. ఈ పిల్లలలో నేదియో చమత్కార ముండియుండ వలెను. అందుకనియే శ్యామసుందరుఁడు కనుఱెప్పను వేయుట లేదు. ఇంతేయును మఱచి తదేక దృష్టితో నీమె వైపే చూచుచు నిలుచుండినాఁడు.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! గోపకులకు భగవానుని వచనము లందు సంపూర్ణ విశ్వాసము కలదు. అందువలనఁ బర్వతము పడిపోవునని మీ రేమాత్రమును శంకింపరాదను నాశ్వాసనమును గలిగింపఁగా వారందఱును దమతమ బండ్లను, గోవులను, భృత్యులను, పురోహితులను, పరివారమును గూడుకొని ఆనందముతో నేడు దినముల వఱకు పర్వతము క్రింద కూర్చుండి యుండిరి. ఇంత సేపటి వఱకును దనయోగమాయా ప్రభావముచే భగవానుఁ డొకే స్థానమున నిలుచుండెను. ఇసుమంతైనను నటునిటు విచలితులు కాలేదు.'

——॥——

ఇంద్రుని గర్వము ఱిఁగెను

(౯౫౨)

జీవునకుఁ దనబల పౌరుషముల గర్వమున్నంత వఱకును, తన యల్ప శక్తికే మదమత్తుఁడై యున్నంత వఱకు సర్వశక్తి మంతుఁడగు భగవానుని శరణమునకుఁ బోఁడు. తన సంపూర్ణ బలమును, పౌరుషమును వినియోగించినను దన సంకల్పము నెఱవేరక పోయినపుడు వాని మదము దిగిపోవును. తనకంటె గొప్పశక్తి కలదని అప్పుడనుభవమునకువచ్చును. జీవితనపురు షార్థమున భంగపడనంతవఱకు హరి శరణమునకుఁ బోఁడు. అందువలన మాటిమాటికి పురుషార్థము విఫలమగుట ఆతని కృపయే. అనుగ్రహమే; పరమ దయయే, భగవంతుఁ డెవ రినిఁ దనవానిఁగాఁ జేసికొనఁ దలఁచునో వాని బల పురుషార్థ ములను, దపమును, ప్రభావమును, ధనమును, నింక నితర మదముల నణఁచి వేయును. కన్నులలో నభిమానరూపమగు పొర వేయఁగా మానభంగమను శస్త్రముచే దానినిఁ గోసి జ్ఞానరూపమగు చూపు నొసంగును. ఆతని ప్రతి పని యందును జీవునకుఁ గల్యాణము నిహితమై యున్నది.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! అమరాధిపుఁడగు నింద్రుఁడు ప్రథమమున సాంవర్తకములను మేఘములను బంపి, వాని వెను వెంటనే మరుద్గణములను నలుబది

తో మిమ్ము నింటినిఁ గైకొని, ఐరావతము మీఁద నెక్కి ఆతఁడు స్వయముగ వచ్చెను. గోవర్ధన పర్వతముతో సహా గోపకు లందఱును నెప్పుడు మునిగిఁ పోవుదురా యని ఆతఁడు నిలుచుండి చూచుచుండెను; కాని యేడు దినముల వఱకు నిరంతరము వర్షగం ర్జతోఁ గూడ వర్షము కురిసినను నొక్కబిందు వైనను గోపకుల కడకు పోవకుండెను. వారానందముతో సుఖముగఁ గూర్చుండిరి. తమ నిత్య కార్యము లొనర్చుకొను చుండిరి. మదముచే నాతఁ డంధుఁడై పోయెను. గర్వాతిరేకమున నే వ్యక్తియైనను వశ మిథ్యాహారముల నిలిచియుండినచో, వానియొక్క వివేకమంతయును విలీనమైపోవును. ఆతఁడు సమస్త ఉచితానుచితములగు నుపాయములచేఁ దన హారమును నెఱవేర్చుకొనఁ జూచుచుండును. ఇంద్రుఁ డిట్లను కొనెను:- 'వర్షముచే గోపవంశము నశింపకున్నచో నేను నా యమోఘమగు వజ్రముచే పిండిపిండిగా నశింపఁ జేసెదను. నా వ్రజము మహాతపస్వియగు దధీచియొక్క యోగతపోమయమగు వస్తువులచే నిర్మితమైనది. అది యెన్నటికిని వ్యర్థము కాఁజాలదు. ఈసంబాది గోపకుల గర్వమునకుఁ దగిన ప్రతిఫలము నీయవలయును.' అని యిట్లాలోచించుకొని ఆతఁడు తన అమోఘాస్త్రమును గోవర్ధనము మీఁద వేయుటకుఁ దీయునంతలో నాతని చేయి స్తంభించిపోయెను. ఆతని సంకల్పము నశించెను. తన శక్తి యంతయును నశించిపోఁగా

నాతని యింద్రత్వాభిమానము దూరమయ్యెను. వెంటనే ఆతఁడు మేఘములు వర్షించుట నాపెను. లోలోన శ్రద్ధాభక్తులతో గురుప్రదత్తమగు శ్రీకృష్ణ మంత్రమును జపింప నారంభించెను. లోలోన నాతఁడు సమాహిత చిత్తముతో శ్రీకృష్ణుని శరణమునకుఁ బోయెను. నిర్వ్యలీక, నిరభిమానుఁడై ఆతఁడు ప్రపన్నుఁడు కాఁగా, శరణాగతుఁడు కాఁగా నాతనికి తంద్రవలె కలిగెను. ఆతనికా తంద్రావస్థలో విశ్వమంతయును కృష్ణమయముగఁ గానఁబడెను. ఆతనికిఁ జరాచర విశ్వమంతటను వేణుగాన వినోదుఁడును, వనమాలను ధరించినవాఁడును, శిఖిపింఛ మకుటమును ధరించిన వాఁడును, ద్విభుజుఁడగు శ్రీకృష్ణుఁడే కనబడుచుండెను, ఆతని తనశక్తితోఁగూడి నానా విధములగు గమనీయ క్రీడలొనర్చుచుండెను. ఇప్పు డాతనికి చైతన్యము కలిగెను. 'మూర్ఖతావశమున నిఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుఁడగు నందనందనుని కవమానము గావించితిని. ఆతఁ డీశ్వరులకును నీశ్వరుఁడు.' అను నీ భావముచే నాతఁడు ప్రభుని పాదపద్మములకుఁ బ్రణామము గావించెను. ప్రపన్నుడని భావించి భగవానుఁడు వెంటనే వానికభయ మొసంగెను. స్తంభితమైన ఆతని హస్తము మరల సరియయ్యెను. మేఘములతోడను, మరుద్గణములతోడను నాతఁడు లజ్జితుఁడై స్వర్గమునకు వెడలిపోయెను. మేఘములు తొలఁగి పోవుటచే నాకాశము స్వచ్ఛమై

పోయెను వాయువు శాంతించెను. సూర్యదేవుఁడు వెలుఁగ నారంభించెను. ఎండ వచ్చుటచేఁ జలికూడ పోనారంభించెను. మంచి యందమగు దృశ్యముండెను. ఆ సమయమున గోవర్ధనమును ధరించియే నందనందనుఁడు నందాది గోపకులందఱి తోడ నిట్లనెను:-'మీ రందఱును జేసిన పూజచేఁ బ్రసన్నుఁడై గోవర్ధనుఁ డెట్లనుగ్రహించినాఁడో చూడుఁడు. ఇంతటి వర్షము కురిసినను ఒక్క జలబిందువైనను మన సమీపమునకు రాలేదు. ఇప్పుడు వర్షమును బోయినది. సూర్యుఁడును ఉదయించినాఁడు. ఇఁక నే భయమును నుండఁజాలదు. మీరందఱును నిర్భయులరై మీమీ భార్యలను, పిల్లలను, గోధనమును, ఇతర ధనమును బండ్లతో వైచుకొని పర్వతము క్రిందుగా దూరి బయటకుఁ బొండు. ఇప్పుడు గోవర్ధన గిరిరాజముపకుండవలయును. ఆతనికిని నిద్రవచ్చుచున్నట్లున్నది.'

ఇది విని భయపడి గోపకులిట్లనిరి:- 'అన్నలాలా! ఇప్పుడు గోవర్ధనునకు నిద్రవచ్చినచో మనమందఱమును జూర్ణము చూర్ణము కాఁగలము ఇప్పుడప్పుడే చేతిని వదలకుము. అట్లే నిలిపియుంచుము. గోవర్ధనుఁడు నిద్రించిన మే మందఱమును దీనిక్రిందనే శాశ్వతముగ నిద్రించునట్లు చేయకుము. ఇప్పుడు వర్షము లేకున్నను నదీనదముల జలమింకను నుప్పొంగుచున్నది.'

శ్రీకృష్ణుండిట్లనెను:- 'మీరందఱును బయటకు బోవు వఱకు నేను జేతిని దింపను. ఇప్పుడు బయట నేమియును భయములేదు. ఎండకాయుటచే భూమియును నెండిపోయినది. ఇప్పటికింతవఱకును వీచుచుండిన ప్రచండవాయువును శాంతించినది. నదులలోని జలమును తగ్గిపోయినది. ఇప్పు డందఱును బయటకుఁ బొండు.'

భగవానుని ఆజ్ఞ కాఁగానే గోపగణమంతయును దమ తమ బండ్ల మీఁద సామానంతయును వైచుకొని దారా పుత్రాదులను, గోవులను వెంటఁ దీసికొని పర్వతము క్రిందనుండి బయటకు వచ్చిరి. భగవానుఁ డచ్చటనే నిలుచుండి యిట్లనిగెను:- 'ఎవ్వరును నే వస్తువును వదలిపెట్టలేదు కదా! వదలి పెట్టిన మరల వచ్చి తీసికొనిపొండు, గోవర్ధనుఁడు పడుండెనా ఆవస్తు విచ్చటచే నిలిచిపోఁగలదు.'

ఇది విని పిల్లలిట్లు గోలపెట్టిరి:- 'ఓ కృష్ణయ్యా! నా బంతి అచ్చటనే నిలిచి పోయినదయ్యా! దానినిఁ దెచ్చుకొనవలసి యున్నది.' ఒక ముసలిది యిట్లు గోలపెట్టెను:- 'వత్సా! నా కఱ్ఱను మఱచితిని' గోపికలిట్లు గోలపెట్టిరి:- 'కృష్ణా! నా పాతగుడ్డల మూఁటయును, సూది, దారమును నిలిచి పోయినది. వానినిగూడ తెచ్చుకోనీయుమయ్యా!' ఇంకొకఁడిట్లనెను:- 'కృష్ణా! నీ మురళీ ఉన్నదో లేదో చూచుకొనుము.'

భగవానుఁ డిట్లనెను:- 'నా మురళినిఁగూర్చి మీరు చింతింపకుఁడు. అది నా పొందిన కోపఁబడినది. ఇప్పుడు నా చేయి తిరిగిపోవుచున్నది. ఇంకెవరికైన వస్తువులుండినచో వచ్చి తీసికొనిపొండు.'

ఇది విని అందఱు వచ్చి మరలఁ దమతమ వస్తువులను దీసికొనిపోయిరి. కఱ్ఱలను గొనివచ్చి గోపకు నిట్లనిరి:- 'కృష్ణా! ఎట్లుంచెదవయ్యా దీని నిప్పుడు. ఒక్కసారిగాఁ బెట్టినచో నీవు మధ్యలోనే నిలిచిపోయెదవు.'

నవ్వి భగవానుఁ డిట్లనెను:- 'మీరు నన్నుఁగూర్చి చింతింప నవసరము లేదు. గోవర్ధన నాథుఁడు నాకు సమస్తోపాయములను జెప్పుచున్నాఁడు. మీరందఱును బయటకుఁ బొండు.'

గోపకు లిట్లనిరి:- 'కృష్ణా! మేము నిన్ను వదలిపెట్టి పోము. మేము నీ వెనువెనుకనే వచ్చెదము.'

ప్రేమార్ద్రితతో బలికిన నా వచనములనువిని ఆనంద కందుఁడగు శ్రీకృష్ణుఁడు నవ్వి యిట్లనెను:- 'సరే, నడువుఁడు. నేనుగూడ వచ్చుచున్నాను, ఇట్లు పలికి వారు ముందుకుఁ బోయిరి. అందఱును బయటకు వచ్చిన తరువాత గోపకులను దాని క్రిందనుండి తొలఁగించి, అందఱును జూచుచుండ నా యేడు క్రోసుల పర్వతమును లీలగాఁ బూర్వరీతిగాఁ బ్రాచీన స్థానమున నరిగా నుంచెను.

బయటకు రాఁగానే అందఱకును జాల ఆనందము కలిగెను శ్రీకృష్ణుని మీఁద వ్రజవాసులందఱకును మిక్కిలి ప్రేమ కలదు; కాని నేఁడా ప్రేమ అనంతగుణితముగఁ బెరిగెను. అందఱ హృదయములందును నానంద తరంగము లుబికెను. ప్రేమ యుప్పొంగినప్పుడు మానవుఁడు నిలువఁజాలఁడు. సమ్ముఖమునఁ దమ ప్రేమాస్పదునిఁ గాంచఁగనే చిత్తము వివశమగును. వానిని గట్టిగాఁ గౌఁగిలించుకొనుట జరుగును. గోపకులు శ్రీకృష్ణుని మాటిమాటికి ఆలింగన మొనర్చుకొనిరి. తల్లులు వానిని మాటిమాటికి ముద్దిడుకొనిరి. సిగ్గుపడుచు గోపికలు శ్యామసుందరుని మస్తకమున దధి తోడను అక్షతల తోడను, కుంకుమతోడను దిలకము నుంచిరి. వెన్నను మీఁగడలను నైవేద్యము పెట్టిరి. గోపికలు వృషభానునందినిఁగూడ మిక్కిలి యాదరించిరి. ఆమెను గూడ వడిలోనికిఁ దీసికొని దీర్ఘ సౌమాంగల్యమును బొందుమని ఆశీర్వదించి, లోలోన భగవానునకు గుప్తమును రహస్యమయము నగుఁ బ్రార్థనమును గావించిరి. ప్రప్రథమమున యశోదాదేవి వచ్చి శ్రీకృష్ణుని హృదయముతో గట్టిగాఁ గౌఁగిలించుకొనెను. ఆమెకు ప్రేమోద్రేకముచే స్తనములందు బాలుబికి చేఁపు వచ్చెను, రోహిణీదేవియును నిలువఁజాలక పోయెను. ఆమెయును శ్రీకృష్ణుని గట్టిగా నెత్తుకొని కౌఁగిలించుకొనెను. నందుఁడును వచ్చెను. అప్పుడు గోపిక

లంపటులను బైటలను సవరించుకొనిరి. శ్రీకృష్ణుని తల్లి యొడిలో నిలుచుండెను. వ్రజరాజు నందుడు శ్రీకృష్ణుని వీపు మీఁదఁ దపతప చఱచి, చాలసేపటివఱకును నాతనిఁ గౌఁగిలించుకొనెను. ఆతనిఁ గౌఁగిలినుండి విడుచుట కాతని కిష్టము లేనేలేదు. ప్రేమయొక్క అద్భుతగతి యిదియే. హృదయముతోఁ గలిసికొన్నప్పటికిని శరీరముతోఁ గూడ నెప్పుడట్లే కలిసికొని ఉండవలయునని చిత్తము కాంక్షించు చుండును.

ఇంతలోనే బలరాముఁడు వచ్చి యిట్లనెను:- 'సోదరా! కృష్ణా! నీవీ దినము చమత్కార మొనర్చితివి.' తన యన్న యిట్లనఁగానే శ్రీకృష్ణుఁ డాతని పాదములంటుటకై ముందుకుఁ బోయెను; కాని మధ్యలోనే బలభద్రుఁ డాతనిఁ బట్టుకొని గట్టిగాఁ గౌఁగిలించుకొనెను. వృద్ధ గోపికలు భగవాను నాశీర్వదించిరి. వృద్ధులాతని గుణగాన మొనర్ప నారంభించిరి. వ్రజాంగన లాతని లీలలను గీతములలో మధుర స్వరమున గానము చేయ నారంభించిరి. సర్వత్ర ఆనందోత్సవము జరుగు చుండెను.

ఇచ్చట భూమండలమున వ్రజమం దీ విధముగ నానం దోత్సవము జరుగుచుండ, నచ్చట స్వర్గమున దేవగణము భగవానుని యీ యద్భుత ప్రభావమును గాంచి విస్మితులగు చుండిరి. వారును నానంద వారిధిలో మునిఁగి, వివిధములఁ

దమ యానందమును ప్రకటించుచుండిరి. ఆకాశమున నుండిన దేవతలును, సాధ్యులును, సిద్ధులును, చారణాదులును నానందోన్మత్తులై గిరిధారుని గుణగణములను గానము చేయ నారంభించిరి. కొందఱు అమర గణములలోని వారు తమతమ వడుల నిండ, నందనోద్యానములోని అమ్లాన కమనీయ కుసుమములను విమానములనుండి వర్షింపఁ జేయుచుండిరి. శంఖ, భేరీ, మృదంగ, దుందుభీ మొదలగు వాద్యముల తుములధ్వనిచే దశదిశలు మారు మ్రోగెను. అప్సరసలు నృత్య మొనరింప సాగిరి. తుంబురు, సుదర్శన, చిత్రాంగదాది ముఖ్యముఖ్య గంధర్వులనేకులు గాన మొనర్పసాగిరి. సారాంశ మేమనఁగా భూలోక, భువర్లోక, సువర్లోకములందీ యద్భుత ఘటనలచే నపూర్వానందము కలిగెను.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! ఈ విధముగ నింద్రుని కోపమునుండి తన కనురక్త భక్తులను, అనన్యాశ్రయులగు గోపకులను సకుటుంబుగ శ్యామసుందరుఁడు రక్షించెను, ఇంద్రుని మదమణఁగెను. గోవర్ధన మహిమము పెరిగెను. తన యద్భుత యోగశక్తిని గూడ చూపించెను. గోపగణ మత్యంత ప్రేమలో మునిఁగి, నలువైపులను శ్యామసుందరుని జుట్టుకొని వ్రజమువైపు వెడలిరి. వారి వెనుక వెనుకనే తమ రంగుల రంగుల మేలి ముసుఁగులను గప్పు

కొని, గుంపులుగుంపులుగా దిరుగు లంగాలను గదిలించుకొనుచు, నందనందనుని పూర్వోక్త లలిత లీలలను బాడుకొనుచు గోపి ... ఈ విధముగ వారందఱును నానందోల్లాసముతోఁ దమతమ పూర్వపు నివాసస్థానములకు వ్రజమందుఁ జేరుకొనిరి.

శ్రీకృష్ణ సంబంధమున గోపకుల శంక

౯౫౩

శ్లో॥ దుస్త్యజశ్చానురాగోఽస్మిన్సర్వేషాం నో వ్రజౌకసామ్।
నంద తే తనయేఽస్మాసు తస్యాప్యౌత్పత్తికః కథమ్॥
క్వ సప్తహాయనో బాలః క్వ మహాద్రి విధారణమ్।
తతో నో జాయతే శంకా వ్రజనాథ తవాత్మజే ॥

శ్రీభాగ. ౧౦, స్కం. ౨౬ అ. ౧౪ శ్లో॥

ఈ దేశమందు జాత్యైక్యము సుదృఢముగ నున్నప్పుడు జాతి యానందము చెందును. జాతిలోఁ బెద్ద, చిన్న యెవఁడును లేఁడు. జాతి సోదరులందఱొక్కటే. జాతిలో నెవరైన ననుచిత కార్యమొనర్చినచో నా జాతిలో నందఱికంటెఁ జిన్నవాఁడును వానిని దండింపవచ్చును. పూర్వము

పెద్దరికము ధనముచే గాని, విద్యచేగాని ప్రభావముచేగాని యెన్నఁబడలేదు. కులీనత, శీలినత, సదాచారములే గొప్ప వారగుటకుఁ గారణము. అందువలన జాతి భయముచే నెవఁడును ననుచిత కార్యములను జేసెడువాఁడుకాఁడు. తమ జాతిలో నెవఁడైన నిర్ధనుఁడైనచో సంఘమును గలిసి వానికి సహాయమొనర్చి వానినిగూడ ధనవంతుని నొనర్చెడు వారు. అప్పుడు సమాజ శాసనము జాతీయ పంచాయతీలం దే యుండెడిది. ఎవరైనఁ దమలో మాట వినకుండిన విరుద్ధముగ నడిచిన వారిని నిత్యమును న్యాయాలయమున దండించెడు వారు కారు. ఉచితానుచితములు గ్రామస్థులకుఁ దెలిసినట్లి వ్యకినిఁ దెలియవు. గ్రామస్థులే బాగుగా విచారించి నిర్ణయ మును జేసెడువారు. ఇంటిలోని అత్యల్పమగు సమస్యనుండి బృహత్సమస్యలవఱకు నిర్ణయము జాతీయ పంచాయతీల యందే నిర్ణయమగుచుండెడిది. ఈ కారణమున జాతి గౌర వము నిలిచెడిది. దానిలో వర్ణ సాంకర్యము, వృత్తి సాంక ర్యము, ఆచార విచారసాంకర్యమురాదు. లోకులు కంచము పొత్తునను, మంచము పొత్తునను విశుద్ధముగ నుండెడువారు. ఈ సదాచారమే పరిపాలనమునకుఁ బ్రధానమగు బునాది.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! భగవానుఁడు గోవర్ధనమును ధరించుటచే నాతనికి గోవర్ధనధారి, గిరివర

ధారి, గోవర్ధన నాథుఁడను పేర్లు ప్రసిద్ధికి వచ్చెను. గోవర్ధన ధారణ లీలయైన తరువాత గోపకులు వ్రజమునకు వచ్చినప్పుటికిని వారికాయలౌకిక లీల మరపునకు వచ్చుటలేదు. ఆసమయమున విపత్తున నుండుటచే నంతగా మనస్సునకు రాలేదు. ఇప్పుడన్ని విపత్తులను దాటి యింటికి రాఁగానే వారి సంఘటనమును గూర్చి యోచింప నారంభించిరి. వారందఱికి దే సందేహము. శ్రీకృష్ణుఁ డేడేండ్ల వాఁడే. ఏడేండ్ల వాఁడేను క్రోసుల పొడవుగల పర్వతము నేడు దినములొక్క చిటికెన వ్రేలిమీఁద ధరించి యుండుట గోపబాలునకు సంభవమా యని వారి సందేహము.'

శ్రీకృష్ణుని యమిత ప్రభావము గోపగణమునకుఁ దెలియదు. వారి కాతని యపారైశ్వర్యము తెలియనే తెలియదు. ఆతని స్నేహము మాధుర్యయుక్తమైనది. అందువలన నందఱకును శంకకలిగెను. 'శ్రీకృష్ణుఁడు నందపుత్రుఁడు కాఁడు. ఈతఁడు మన గోపజాతిలోని కొక విలక్షణ పురుషుఁడు వచ్చినాఁడు.' ప్రేమలో నడుగడుగునకును శంకయుండును. ప్రభావశాలి యెవరైన మనల నత్యధికముగఁ బ్రేమించినచో మన మిట్లనుకొందుము:- 'మన మాతనికి యోగ్యులము కాము. ఈతఁ డింతగాఁ బ్రేమను బ్రదర్శించుట యథార్థమా? లేక కపటమా? గోపకులకును నిదియే మనస్సునఁగల శంక శ్రీకృష్ణ చంద్రుని కార్యములా యలౌకికములుగ నున్నవి,

కాని ఆతఁడు వనవాసులమును, గ్రామీణులమగు మనగోప
కులతో గోపకునివలెను, బంధువునివలెన వర్తించుచున్నాఁడు.
సమానవాయిలో నుండి హృదయపూర్వకముగఁ గలిసి
మెలసి యున్నాఁడు. ప్రేమించుచున్నాఁడు. ఈతఁడు మన
జాతివాఁడేనా లేక మనకు విలక్షణుఁడగు దేవతయేమో!'
ఈశంక కలిగినది ఒక్కని మనస్సులోఁగాదు, అందఱ మనస్సు
లలో సమాన రూపమున నీ శంక కలిగెను. వారు శ్రీకృష్ణుఁ
డొనర్చిన పూర్వలీలలను స్మరించిరి. వారాతని పూర్వలీలలను
స్మరించిన కొలఁది వారికింకను శంక కలుగ నారంభించెను.

ఒకానొక దినమున గోపకులందఱును సమావేశమై
సభ నొనర్చిరి. ఆసభలో శ్రీకృష్ణ చంద్రుఁడెవరను ప్రశ్న
యుదయించెను ఒక వృద్ధ గోపకుఁడు తన తెల్లని తలగుడ్డను
సవరించుకొనుచు నిట్లనెను:- 'సభాసదులారా! నందకుమా
రుఁడగు నీ కృష్ణచంద్రుఁడు మన యందఱిలో విలక్షణుఁడు.
బాల్యము నుండియు నాతని కర్మలన్నియును నతి విలక్షణ
ములు, విచిత్రములు. ఆతని కర్మలను బట్టి, యీతఁడు
దేవతా భవనములందు నివసింప యోగ్యుఁడు; కాని
యీతఁడు వనవాసులమగు మనమధ్య సామాన్య బాలకుని
వలెనివసించుచున్నాఁడు: ఇది యితనికి ప్రతికూల విషయము.
మీరు మీ కన్నులారఁ బ్రత్యక్షముగఁ జూచితిరి కదా! ఏడు
క్రోసుల పొడవుగల యింతటి పెద్ద పర్వతమును నీతఁడు గజ

రాజు కమల నాళమును బట్టినట్లు శ్రమ యే మాత్రమును జెందకయే యేడు దినములు ధరించెనుకదా! ఇంకను బాలుడు వర్షాకాలమున భూమినుండి పుట్టిన గొడుగును ధరించునట్లు బట్టుకొని నట్లును, లేక సింహము జిల్లేడు కాయనుండి వెలువడిన దూది పింజను ధరించినట్లు, ఏడేండ్ల పిల్లవాడు లేశమాత్రమును విశ్రాంతినిగొనకయే, యేడు దినములు చిటికెన వ్రేలిమీద బర్వతము నెత్తినాడు ఇది యేమంత తక్కువ ఆశ్చర్యము కల విషయము!'

అంత నింకొక గోపకుడిట్లనెను:- 'అయ్యా! మన మారంభము నుండియును నీ బాలుని యందిట్టి యద్భుతి లౌకిక శక్తులను జూచుచున్నాము. ఇప్పుడీతడేడు సంవత్సరముల యీడు కలవాడైనాడు. ఈతడు చాల చిన్నవాడైనాడు. ఈతడు చాల చిన్నవాడుగ నున్నప్పుడు అనగా బది దినముల లోపుకూడ లేదు, అప్పుడీతడు ఉత్ వికరాళి రూపయు, పిశాచియు, క్రూరకర్మయు, రాక్షసియునగు బూతనను సింహశాబకము బాగుగాబలిసి మదించిన యేనుగును నిర్జీవ మొనర్చినట్లును, మృత్యువు పెద్ద శరీరమును నిమిషములో నిర్జీవమొనర్చినట్లు పూతనను బడవైచి, యీ రాక్షసి స్తనములందు గల స్తన్యమును పానమొనర్చుచు బ్రాణములను హరించినాడు. దాని మృత శరీర పాతముచే నేడుక్రోసుల వఱకు గల వృక్షము లన్ని

యును బెండ్లి పిండి యయ్యెను? సద్యోజాత శిశు వెన్నడైన నిట్టి కార్య మొనర్పఁగలఁడా ?'

అంత నింకొకఁ డిట్లనెను:- 'ఈతని విషయము లన్నియును నాలోచించినచో జాల విస్మయములగు చుండును. ఈతఁడు మూఁడు నెలలవాఁడై యుండఁగాఁ దన కాలి బొటన వ్రేలిచేఁ బెద్ద బండిని దన మీఁదఁ బడవైచుకొనెను. అప్పు డీతని కేమియును హానికలుగ లేదు.'

అంత నింకొకఁ డిట్లనెను:- 'బండినిఁ బడవేయుటంతటి ఆశ్చర్య జనకమైనది కాదుగాని యీతనిఁ బైకి లేవఁ దీసికొని పోయిన తృణావర్తుని విషయమెంత విలక్షణమైనది! అప్పుడీతఁ డొక సంవత్సరము ఈడైన వాఁడునుగాఁడు. అప్పు డంగణమందు సుడిగాలి రూపమున నీతని నాయసురుఁ డెత్తుకొని పోఁగా నితఁ డాతని గొంతును బిసికి వానినిఁ జంపి వైచెను.'

అంతనొక యువక గోపకుఁ డిట్లనెను:-'అయ్యలారా! మాకు యమళార్జునుల సంఘటన మిప్పటి వఱకు మరుపునకురాదు. వెన్నను దొంగిలించుటచే నుదరమునఁ ద్రాటితోఁ గట్టి తల్లి యశోద ఱోలునకు బంధింపఁగా, దానిని బండివలె లాగి, రెండు అర్జున వృక్షముల మధ్యగాఁ గొనిపోఁగా దదదదమ్మని

యెన్నియుగముల నుండియో యుండిన చెట్లు పడిపోయెను. ఇది యేమంత తక్కువ ఆశ్చర్యము కలదా?'

అంత నొక చిన్న గోపాలుఁడిట్లనెను:- 'ఓ సభాసదులారా! మీరిదియే చూచినారు. గోపాలకృష్ణుఁడు పర్వతమువలెనున్న బకుని బటాణీ కాయను జీల్చినట్లు దానిముక్కును బట్టుకొని జీల్చివైచెను. వత్సరూపమును ధరించి వచ్చు వత్సాసురుని తోకను బట్టుకొని గిరగిరఁ ద్రిప్పి కదంబ వృక్షమునకుఁ గొట్టెను. బలరాముఁడును ధేనుకాసురుని పాదములను బట్టుకొని గిరగిరఁ ద్రిప్పి కొట్టి యమసదనమునకుఁ బంపినాఁడు. వాని నొక్కని నేకాదు, వానికుటుంబ పరివారము సంతను స్వాహా కావించినాఁడు. అంతేకాదు, ఆనాఁడు దావానలమునుండి మమ్ములనందఱను రక్షించెనుగదా!'

ఇది విని ఒక గోపకుఁడిట్లనెను:-'ఇదంతయును సత్యమే. కాని మాకాశ్చర్య మేమనఁగాఁ గాళియఫణి ఫణాగ్రమున శ్రీకృష్ణుఁడు నృత్యము చేయుటలోఁ గలదు. కాళియ హ్రదమునకు సమీపమునకు వెడలఁగానే ప్రతి జీవియు మరణించుచుండెడిది. రమణక ద్వీపమునుండి వచ్చిన కాళియుఁడీ బృందావన భూమియందు దన నివాసము నేర్పఱచుకొని యమునా జలమును దూషిత మొనర్చుటయేకాదు, అచ్చటి వాయుమండలమును గూడ విషయుక్త మొనర్చెను.

ఇంతటి ప్రబల పరాక్రమముగల శత్రువు నీ బాలకుఁడు నవ్వుచు నవ్వుచుఁ దన వశము కావించుకొనినాఁడు. వందల కొలఁది ఫణములు కల నాతని శిరస్సున నటశేఖరుఁడగు నందనందనుఁడు నాట్య మొనర్చి తన నృత్యమును జూపించి నాఁడు. వానిని బలవంతముగ కాళియ హ్రదమునుండి వెడల నడపి కాళిందిని విషహీన మొనర్చినాఁడు. ఇవన్నియునేమి ? ఈ బాలునందిట్టి యలౌకిక విషయము లెట్లు వచ్చినవి ?'

అంత నొక వృద్ధ గోపకుఁ డిట్లనెను:- 'వ్రజరాజగు నందునే యీ విషయములనన్నిటికినిఁగారణమడుగవలయును ఇటువంటి యలౌకిక కార్యము నొనర్చిన వ్యక్తి మన గోప వంశమం దింకొకఁడిదివఱకు పుట్టలేదు. ఇది మన జాతికి విచిత్రమగు విషయము.'

అప్పుడొక వృద్ధసభాసదుఁడిట్లనెను:- 'నందా! ఇప్పు డింక నటునిటు మభ్యపెట్టి అడుగుటెందులకు? ఈతఁడు నీ కౌరవపుత్రుఁడు కాఁడని మాకు తోఁచుచున్నది, నిజ మును జెప్పుము. నీవీతనికి జాతకర్మలను గూడ చేయలేదు. నామకరణోత్సవమున జాతిజనులకు భోజనమైనను బెట్టలేదు. ఈ పిల్లవానిని నీవెచ్చటఁ దెచ్చితివి? మాకీతని జన్మకర్మల విషయమున సందేహమున్నను మాకాతని యెడల నేవగింపు లేదు. వ్రజమండలి నరనారీ జనము వీనినిఁ దమ స్వాంత

పుత్రులకంటెను నధికముగఁ బ్రేమించుచున్నారు. ఈతని యెడల నందఱకును సహజ స్వాభావికమగు ననురాగము కలదు. సదా యీతని ముఖారవిందమును జూచుచుండ వలయునని వ్రజవాసుల మందఱమును నిరంతరమును గోరు కొనుచుందుము. అయినను మా కందఱకును నీతని విష యమున సందేహము కలదు. ఈతఁడు మన జాతి బాల కుఁడు కాఁజాలఁడు. నీ విన్నాళ్లనుండి యీ రహస్యమును దాచియుంచితివి. నేఁడు సత్యమును జెప్పుము. కాకున్నచో నేఁటినుండి మాకు మీకు భోజన ప్రతిభోజనములు వేఱుగ నుండఁగలవు. మేము మాకు వేఱొకరోజు నేర్పాటు చేసి కొందుము. మేము నిన్ను సభలో సభ్యునిఁగఁ గూర్చుండ నీయము నీవు మా శంకకు సమాధాన మీయవలయును. మీ పిల్లవాని జన్మవృత్తాంతమును గూర్చి చెప్పవలయును.'

సూతుఁడిట్లనను:- 'మునులారా! పంచాయతీసభలో నీ బాలుండు తన కుమారుఁడు కాఁడను నభియోగము నందుని పైకి రాఁగానే నందుఁడు భయపడెను. ఆతఁడు తన ముఖమునకుఁబోసిన చెమటను వస్త్రముతోఁ దుడుచుకొని కొం[illegible] వగ్గి, కంఠము [illegible] చేసికొని సభాసదులకుఁ బ్రత్యుత్తర మొసంగ నుద్యు[illegible]యెను.

నందుని మాటల గోపకు లంగీకరించుట

(954)

శ్లో॥ శ్రూయతాం మేవచోగోపా వ్యేతు శంకా చ
వోఽర్భకే।
ఏన కుమారముద్దిశ్య గర్గో మే యమువాచ హ॥

శ్రీ భాగ. ౧౦స్కం ౨౬ అ. ౧౫ శ్లో॥

ఏదైనను శంక సంభవవిషయమును గాంచి శంకించుట స్వాభావికమే. జీవుఁడు సర్వజ్ఞుఁడుకాఁడు. అతఁడనుమాన బలముననే చాల విషయములను స్థిరమొనర్చుకొనుచుండును. జీవులకు విషయభోగములందు స్వాభావికప్రవృత్తియుండును. ఏకాంతమున నెవండైనయువతియగు దన సోదరితో నవ్వుచు మాటలాడుచుండినచోఁ జూచువారలకు సర్వప్రథమమున దృష్టి దుష్టభావము వైపునకే పోవును. వారిలో నీచప్రవృత్తిగల ఖలుఁడా సమయమున నా వ్యక్తి సదాచారహీనుండని యాసమయముననే నిశ్చయించును. ఖలుఁడగువాఁడు కొంచెము ఛిద్రము కనఁబడినా, అనేక కల్పనలను గల్పించి సర్వత్ర చెరుపునే చేయుట కారంభించును; కాని ధర్మమునకును భగవంతునకును భీతి జెందు గంభీరపురుషులు పరుల విషయములో శంక కలిగినను నేమియును నిశ్చయింపక నెవని యెదుటను దానినిఁ బ్రకటింపఁడు, ఎవని విషయమున

శంక కలిగినచో, అతఁడు సామాన్యమానవుఁడైనచో, ఆతఁడు తన కేవిధమునను సంబాధించినవాఁడు కాకుండి నచో నప్పుడాతఁడు దానిని మింగివేయును. ఆతఁడు ఏమైన నేమి నాకు దీనివలనఁ బ్రయోజన మేమున్నదని అను కొనును. అట్టి శంక తనకత్యంత ఆత్మీయుల విషయమున నైనచో, సమయమును గనిపెట్టి ప్రేమపూర్వకముగ వాని కడ ప్రకటించును. శంక కలిగినపుడు ప్రకటించుట యేలన నఁగా శంకయుండఁగాఁ బూర్ణప్రేమ యుండదు. ఇది అత్యంత ఆత్మీయతకు విఘ్నము. వానివలన శంకకు సమాధానము లభించినచో నిఁక నా పురుషునకుఁ బశ్చాత్తాపము కలు గును. 'అయ్యో! ఇంతటి పవిత్రుఁడును విశుద్ధుఁడునగు బంధువుపైఁన నేను వ్యర్థముగ శంకించితినేల? కాని శంకకు సమాధానము లభించుట మంచిది. చిత్తమున నేమాత్రము శంకయున్నను హార్దిక ప్రేమ యుండదు. స్వార్థ పరుల విషయము వేఱు. స్వార్థులెవరినిఁ బ్రేమింపఁజాలరు. వారికిఁ గావలసినది వారి స్వార్థప్రయోజనమే, ఎంతవర కెవని వలనఁ దన స్వార్థము నెఱవేరునో, ఆతఁడు మంచి వాఁడు కానిండు, చెడ్డవాఁడు కానిండు వాని వలనఁ దన స్వార్థమును నెరవేర్చుకొనును. స్వార్థము నెఱవేరకున్నచో నాతఁడు వాని యింటనుండును, ఈతఁడు వీనియింటనుండును

ఎప్పుడైనను శంక ప్రేమబూదనే కలుగును. సమాధానము లభించిన తరువాతఁ బ్రేమప్రవృద్ధినిఁ జెందును.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! గోపకులు నందుని యెదుటనే నిండుసభలోనే యిట్టి శంకను లేవఁదీయఁగా ననఁగా శ్రీకృష్ణుఁడు నందుని పుత్రుఁడు కానట్లున్నదనఁగా నప్పుడు నందుఁడిట్లనెను:- 'సభాసదులారా! మీరు నా మాటను నమ్ముఁడు. శ్రీకృష్ణుడు నా పుత్రుఁడె.' అంత నొక వాచాలుండగు గోపకుఁడిట్లనెను:- 'వ్రజరాజా! ఇప్పుడు నీవు వెఱుగఁదలంపరాదు. మునుముందు శంకకలుగుటయే చెడ్డది. ఒక వేళ మనస్సులో శంకకలిగినచో దానిని దాచుట మహాపాపము. మాకే కారణములచే శంక కలుగుచున్నదో దానినిఁ జెప్పినచో నీవన్యథా తలంపవు గదా!' నందుడు దృఢతా స్వరమున నిట్లనెను:- 'అన్యథా తలంచుట కేమున్నది? లోపలనున్న విషయము బయటకు వచ్చుట చాలమంచిది, ఈ విషయములు లోపలయుండినచో నది క్రుళ్లును. మీరు మీ శంకలను స్పష్టముగఁ జెప్పుఁడు.' ఆ గోపకుఁడే యిట్లనెను:- 'చూడుఁడు. మాకీ విషయములో శంక యున్నది. సాధారణముగఁ బుత్రుఁడు తల్లిపోలికలోఁగాని తండ్రిపోలికలోఁగాని యుండును. ఒకొక్కప్పుడు దీనికి విపరీతముగఁగూడ నుండును. శ్రీకృష్ణుని

ముఖమున నీ పోలికలును లేవు యశోదాదేవి పోలికలును లేవు. నీ ముఖము కొంచెము పొడుగు, పెద్దది శ్రీకృష్ణుని ముఖము చంద్రునివలె గుండ్రగుండ్రముగా నున్నది. వర్ణమును గలియుటలేదు. నీవును గౌరవర్ణుఁడవే, యశోదారాణియును గౌరవర్ణయే. అట్టియెడ నీ యీపుత్రుఁడు నల్లవాఁడెట్లినాఁడు. నలుపైనను సామాన్యపు నలుపుకాదు. ఇంతటి నల్లనివానిని మేమీలోకమున నొక్కనినైనను జూడలేదు. మిక్కిలి ఆకుపచ్చగ నుండువాఁడు కొంచెము నీలముగను కొంచెము నలుపుగను విచిత్రమగు రంగులతో నుండును. జలముచే నిండిన మేఘమువలెను, మయూర కంఠమువలెను, ఇందీవరమువలెను, అతసీపుష్పమువలెను, వర్షాకాలమందలి సఘన దూర్వాదళమువలెను, ఇంద్రనీలమణివలెను నీ బాలకునకు విచిత్రమగు రంగుగలదు ఋషులును, మునులును వచ్చినచో నీతని వాసుదేవుఁడని పిలుచుచుందురు. వసుదేవపుత్రుని వాసుదేవుఁడందురు. ఇందును బట్టియును మాకు సందేహము కలుగుచున్నది. పైఁగా స్వభావముచేతను నీతఁడు మీతోఁ గలియుటలేదు. మీరు మిక్కిలి సాధువులు ఈతఁడో మహాచంచలుఁడు. ఆకృతియును గలియుటలేదు. నీవు సరళుఁడవు, సరసుఁడవు. ఈతనికి మూఁడుచోట్లవంకర. దృష్టిలోను బోలికలేదు. మీ దృష్టి సూటిగా నుండును. ఈతఁడెప్పుడు చూచినను గోరచూపులు చూచును. కర్ణుల

లోను బోలిక లేదు. ఏపెప్పుడైనను మణుఁగున్నరనైన నెత్తు టను మేము కాంచలేదు, కాని యీతఁడు తన చిటికెన వ్రేలిమీఁద నేడు క్రోసుల మహాపర్వతమును నేడు దినము లట్లే మోసినాఁడు. ఇదవరలో మన వ్రజమున కెన్నడైన తోఁడేళ్లు వచ్చినచో నీవు సమస్త గోపకుల సహాయమున వానినిఁ జుట్టి చంపించెడు వాఁడవు; కాని యీతఁడింతంత పెద్దపెద్ద రాక్షసులను నిమిషములో మట్టుపెట్టినాఁడు. ఈ విషయములన్నిటిని జూచినచో మా మనస్సులలో శంక కలుగుచున్నది. ఈతఁడు నీ పుత్రుఁడు కానేకాఁడని. నీవీతని నెచ్చటనైనను దెచ్చినావా? లేక యేదైన గడబిడమోసము జరిగినదా ? ఏదో జరిగినది.'

ఇదివిని యందఱును నవ్వనారంభించిరి. నందుఁడు గంభీరుఁడై అట్లేయుఁడి, నవ్వక, సంబాళించుకొని యిట్లు చెప్పుట కారంభించెను:- సభాసదులారా! మీరు నాయెదుట పలికిన శంక నామీఁదఁ గృపచేతనే పలికినారు. హితైషులయొక్క లక్షణమేమనఁగా నేవిషయమున శంక కలిగినను దానిని స్పష్టముగఁ జెప్పుటయే. మీకు శంకకలుగుట స్వాభావికమే. మీకేకారణమున శంకకలిగినదో అది యందఱకును గలుగఁ గలదు. కొందఱు స్వార్థవశమునఁ బ్రకటింపరు, కాని మీరు ప్రేమవశమున నీ పలుకులు పలికి

తిరి. ఇఁక నీ విషయమున నేను చెప్పుమాటలను వినుఁడు. ఈ పిల్లవాఁడు పుట్టిన కొలఁది దినములకే జ్యోతి శాస్త్రా చార్యుఁడును, యదువంశ రాజులకుఁ బురోహితుఁడు నగు గర్గాచార్యులవారు తిరుగుచుఁ దిరుగుచు నిచ్చటికి వచ్చిరి. రామశ్యాముల కిద్దరకును నామకరణ సంస్కార మొనర్ప వలసినదని నేను వారిని వేఁడితిని' అంత నొక వృద్ధ గోపకు డిట్లనెను:- 'నీవు గర్గమహామునిని నామకరణ సంస్కార మొనర్పుమని యేల నడిగితివి? మనకుల పురోహితుఁడు శాండిల్యుఁడు కదా'!

ధైర్యముతో నందుఁడిట్లనెను:- 'ఆసమయమున శాండిల్య మహాముని వ్రజమందు లేఁడు. బయటకెచ్చటికో పోయినాఁడు, దైవికముగ గర్గాచార్యులవారు విజయమొనర్చిరి బ్రాహ్మణుఁడు జన్మచేతనే అందఱకును గురువగును. నేనిట్లను కొంటిని :- 'ఇంతటి గొప్ప విద్వాంసుడును, త్రికాల దర్శియు, జ్యోతిషాచార్యుఁడును, మహామునియునగు గర్గుడుఁ తనకుఁ దానే-మనము పిలువకయే రాఁగా నీతని ద్వారా నామకరణ సంస్కారమేలఁ జేయింపఁగూడదు?' ఈతఁడు త్రికాలజ్ఞుఁడు ఈతఁడు జన్మచక్రమును రచించి నాకు బాలకుని భవిష్య ద్విషయముల నన్నిటిని సత్యముగఁ జెప్పఁగలఁడు. అందువలన నే నాతనిఁ బ్రార్థించితిని.' నే నిట్లనుకొంటిని:- 'మిక్కిలి

వైభవముగ మహోత్సవమును నెన్నఁడైనను జేసికొనవచ్చును ఇది మాయింటి స్వంత విషయము. ఈ సమయమునఁ దల యెత్తుకొని తిరుగవలయును,' అని యాలోచించుకొని మన జాతివారికి విందులు పెట్టకయే, యెవరినిఁ బిలువకయే యీ మహాముని చే నామకరణ సంస్కార మొనర్పఁజేసితిని. తరువాత నేను మూఁడవ నెలలో జన్మనక్షత్ర దినమున నుత్సవము కూడ చేయించితిని. జాతి జనములకును విందులొనర్చితిని. దానిని మీరంగీకరింపకుండినచో మరల నేఁడు జాతి జనులందఱకును మరల సంతర్పణ చేసెదను.' అంత నొక వృద్ధ గోపకుఁ డిట్లనెను:- 'ఇందులోఁ బెద్దవిషయ మేమియును లేదు. గర్గుఁడేమి చేయుట యుచితము? ఆతఁడేమి చెప్పెనో తరువాతఁ జెప్పవచ్చును.'

నందుఁ డిట్లనెను:- 'గర్గుఁడు పిల్లలిద్దరకును సంస్కార మొనర్చినారు. అంత నచ్చట కూర్చుండియే ఆతఁ డిద్దర జన్మ పత్రికలను లిఖించినాఁడు. జన్మ పత్రికను లిఖించి యాతఁ డీకృష్ణను ద్దేశించి యీ విషయములను నాతో నిట్లు చెప్పినాఁడు. ఆతఁడిట్లనెను:- ''నందా! ఈ నీ పిల్లవాఁడు సాధారణ బాలకుఁడుకాఁడు. ఈతడు ప్రతి యుగమునను బుట్టుచుండును. కృతయుగమున నీతఁడు శ్వేతవర్ణముగ నుండును. ద్వాపరమునఁ బీతవర్ణముగ నుండును. ద్వాప

రాంతమునను గలియుగాదిని నీతఁడు కృష్ణవర్ణుఁడుగనుండును. ఈ నీ పుత్రుడు జీవుఁడుకాఁడు ఈశ్వరుఁడే. ఈతఁడవతార ములు ధరించు చుండును. ప్రతియుగమునను నీతఁడవతరించు చుండును. ఇదివఱలో నొకానొకప్పు డీతఁడు వసుదేవునకుఁ బుత్రుఁడయ్యెను. అందువలన ఋషులును, మునులును, మహర్షులును, జ్ఞానులగు మునులును నీతని వాసుదేవుఁడను చుందురు. దీనివలన మీరన్యథా తలంపరాదు. మీ యీ పుత్రున కనంతగుణములుకలవు. అనంత కర్మలు కలవు. ఆతని గుణకర్మలను బట్టి యీతని పేర్లును ననంతములుగఁ గలవు. అందువలన నీతనిఁ గొందఱు పూతనారి, బకాసుర సంహారి, వనమాలి, గిరివరధారి, కుంజవిహారి, లీలాధారి, ఇంకను ననేకనామములతోఁ బిలుచుచుందురు. మీరన్యథా తలంపరాదు. ఈ రహస్యములను గొంతవఱకు త్రికాలజ్ఞుఁడ నగుటచే నేను బాగుగా నెఱుఁగుదును. సాధారణ మానవు లగు నితరు లెఱుఁగఁజాలరు. నేనును బూర్ణముగ నెఱుఁగఁ జాలను. నీ యీ బాలుఁడు మిక్కిలి యశస్వియగు నక్షత్ర మున నుద్భవించినాఁడు. అందువలన నీతనికిఁ బ్రపంచమున గొప్ప [illegible] సమస్త [illegible] ప్రజకును, గోకులమండలి గోపగోపికా జనములకును నానందము గొలుగు చుండును. మీ రీతనివలన ననఁగా వ్రజవాసులందఱును

గొప్పగొప్ప విపత్తులను నిమిషములోఁ దరించెదరు.'' అంత నొక గోపకుఁడిట్లనెను:- ''గర్గాచార్యులవారి యీ భవిష్య ద్వాణి నూటికినూరుపాళ్లు సత్యములైనవి. ఈతని బాల్యము నుండి నేఁటివఱకు వ్రజమున కెన్ని విపత్తులు వచ్చినవో, ఆ విపత్తులనుండి యీతఁడు రక్షింపకుండినచో వ్రజమిప్పటికి మిగిలియుండెడిది కాదు. మే మందఱ మెప్పుడో స్వాహా అయి యుండెడి వారమే''

నందుఁడిట్లనెను:- 'గర్గాచార్యులవారు నాకీ విషయ ములనన్నిటిని ముందుగానే చెప్పియుండెను. ఈతఁ డిప్పుడీ దుష్టులను సంహరించుటయే కాదు; పూర్వయుగములందును నరాజకత యేర్పడినపుడు దుష్ట దస్యుల వలనఁ బ్రజలను బీడించుచున్నప్పు డందఱును నీతని శరణు చొచ్చిరి. సాధు వులు దుఃఖించుటను గాంచి యీతఁడు వారి పక్షమును వహించెను. ఈతని వలన సబలులై, సురక్షితులై సజ్జనులు దుర్జనులను దమనమొనర్చిరి. నీయీ పుత్రుఁడు సామా న్యుఁడు కాఁడు. ఈతని మహిమమును గూర్చి యెవరును వర్ణింపఁజాలరు. ఈతని నెవరు ప్రేమించెదరో వారును జగ త్పూజ్యులు కాఁగలరు. సౌభాగ్యశాలురగు పురుషులే యీతనిఁ బ్రేమించెదరు. ఈతని నెవరును నణఁపఁ జాలరు, కొట్టఁజాలరు.' తర్వాత నాతఁ డత్యంత దృఢముగ నిట్లనెను:-

'నందా ! నీ యీ పుత్రుఁడు అలౌకికుఁడు. గుణ, శ్రీ, కీర్తి ప్రభావముల దృష్టితో నీతఁడు సాక్షాన్నారాయణ సదృశుఁడు. సంభవా సంభవ కర్మలలో నీతఁ డేకర్మ నొనర్చినను మీరు దాని విషయమున నాశ్చర్యమును జెంద నవసరము లేదు. ఈతఁ డేమైనను జేయుటకు సమర్థుఁడు, ఈతని కీ ప్రపంచమున నసంభవమనునది లేదు.' కావున సభాసదులారా! గర్గాచార్యులవారు నాకిదివరకే చెప్పియున్నారు. చెప్పుటయే కాదు, ఈ సమస్త విషయములను నాతఁడు వ్రాసిన జాతకములలో వ్రాసి నాకాతఁ డిచ్చిపోయినాడు.' అతఁడిది చెప్పి మధురలోఁ గల తన యింటికి వెడలి పోయినాఁడు. నేను వ్రజములోనే యుండి ఆ వాక్యముల నాలోచించుచుంటిని అప్పటినుండి నేనీ యక్లిష్ట కర్ముఁడగు శ్రీకృష్ణచంద్రుని శ్రీమన్నారాయణుని యంశగా భావించుచున్నాను. ఒక వేళ మీకు విశ్వాసము లేకున్నచో నిదిగో నావద్ద జన్మపత్రికను జూఁడుడు. అప్పటికిని విశ్వాసము లేకున్నచో నేనబద్ధము చెప్పుచున్నానని కొన్నచో మీరందఱును బోయి యీ మాట నిజమో, అబద్ధమో గర్గాచార్యులవారి నడిగి తెలిసికొనుఁడు. ఇప్పుడు నేను జెప్పిన మాటలలో నసత్యమున్నచో గజదొంగ కెట్టి శిక్షను విధింతురో అట్టి దండమును నాకొసంగుఁడు.' ఇది వినగానే గోపకులందఱును మిక్కిలి యానం

దించిరి. వారు తేరి వంటసు కౌఁగిలించుకొనిరి. అంత నంద
నుకు నైన శ్రీకృష్ణుని యిట్లనిరి:- 'వ్రజరాజా! శంకరుని నమా
ధానము పూర్ణముగ లభించినది. నీవు సత్యవాదివి. మేము
శంకించితిమని నీవు మాయెడల నప్రసన్నుఁడవు కారాదు.
మాయెడల పూర్వరీతిని గృపఁజూపుఁడు. మా విస్మయము
దూరమైనది. సదా మా విపత్తుల నన్నిటిని అవి యెంత
గొప్పవైనప్పటికిని రక్షించిన శ్రీకృష్ణుఁడు ధన్యుఁడు. ఇట్టి
పుత్రరత్నమును బొందిన నీవును బ్రపంచమున ధన్యుఁడవు.
ఇట్టి యవతార పురుషునితో నుండు భాగ్యము లభించిన
మేమును ధన్యులము.'

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ఈవిధముగ గోప
వృల శంకకు సమాధానము కలుఁగగా, వ్రజవాసు లందఱును
బరమ ప్రముదితులైరి. వారు భగవాను నతిశయముగఁ
బ్రశంసించిరి. భగవానుఁడును సుఖపూర్వకముగ వారితో
నుండి నానా విధముల ననేకాద్భుతాద్భుత క్రీడల నొన
ర్చుచు వ్రజవాసులకు సుఖమును గూర్చుచుండెను. ఇప్పు
డింద్రుఁడు వచ్చి యేవిధముగ భగవానుని కభిషేక మొన
ర్చెనో, యా కథా ప్రసంగమును నేను మీకు చెప్పఁగలను
వినుఁడని .... ప్రారంభించెను.

—॥—

ఇంద్రుడు నందనందనుని క్షమింప వేడెను

(౨౫౬)

శ్లో॥ గోవర్ధనే ధృతే శైల ఆసారాద్రక్షితే వ్రజే ।
గోలోకాదా వ్రజత్కృష్ణం సురభిః శక్ర ఏవచ ।

శ్రీభాగ. ౧౦ స్కం. ౨౭ అ. ౧ శ్లో॥

సురాపానముచే మత్తుడైన వానికి కర్తవ్యాకర్తవ్యతా జ్ఞానముండదు. ఏపనిని జేయవచ్చునో, ఏపనిని జేయరాదో ఆ వివేకముండదు. బెల్లము, బియ్యము లేక యవలు, తుమ్మచెక్క రసము, దాసిమ్మ మొదలగు వస్తువులతో జేసిన సారాయియొక్క మత్తు ఒకరోజులో దిగిపోవును, కాని కామమదమును, మోహమదమును, ఐశ్వర్యమదమును జాల దినములకు భగవంతుని కృపవలననేగాని దిగదు. 'సంపన్నాంధః కింజనం వినుమా దాంత్య మాహింపంగన్' ఆ యైశ్వర్యము నాశము కాంగానే మద మణంగును, మనకు ధనము నష్టమైనను, ఐశ్వర్యము తగ్గినను మనకు విపత్తు వచ్చిపడినదని మనమనుకొనుచుందుము. కాని యిది విపత్తుకాదు, భగవంతునియొక్క అవ్యాజ కృపయే. ధనము డినచో నెన్నియో యనర్థములు కలుగును. దుష్టులు వెంటం బడుచుందురు. ధననష్టమును గలుగంజేసి భగవానుండు మనహృదయమునందు దీనతా సంచార మొనర్చును.

ధనహీనుఁడట్లు జీవితమునుగడుపునో దానినాలోచించుట కవకాశ మొసంగెను. మదమణగిన మీఁదట లభించిన మైశ్వర్యమును ప్రభు ప్రభావమని భావించి యనుభోగించినచో దాన నెన్నటికిని మోహము కలుగదు. మన శరీరము విషయమున మనము పథ్యపూర్వకముగ హితముగను మితముగను గావలసినంతవఱకు భోజనము చేసినచో దేహము రోగరహితమై యుండగును. మనము జిహ్వాచాపల్యమున నైనదియుఁ గానిదియుఁ దినుట కారంభించినచోఁ బొట్ట పెరిగిపోవును. శరీరము స్థూలమగును. ఖేదమధిక మగును, రోగములువచ్చి శరీరమునఁ గాపుర మొనర్చును. బాహ్యదృష్టి కలవారు ఈతఁడు బలిసిన వాఁడనియు, లావెక్కినాఁడనియు, రోగరహితుఁడనియు, స్వస్థుఁడని యు భావించుచుందురు; కాని వాస్తవమున నాతఁడు రోగియే. అతనికి జ్వరము వచ్చినచో నాతనిలోని వికారము లన్నియును జీర్ణించును. పెరిగిన ధాతువులు శమన మగును. జ్వరమణఁగఁగానే మరల క్రమక్రమముగఁ బథ్య భోజన మొనర్చుచు నెన్నడును గుపథ్య మొనర్పకున్నచో శరీరము స్వస్థముగనుండును. కావున భగవానుఁడు ధన సంపత్తులనుండి యెవనిని భ్రష్టునిఁ గావించినను నాతఁ డాతనిపై గృపఁ జూపుచునే యున్నాఁడని తెలియవలెను.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! తానే త్రిలోకముల కధిపతినని యింద్రున కధికమగు గర్వము కలదు. ఇట్టి యహంకారమునకు వశుఁడై యాతఁడు భగవానునిఁ గూడ అనరాని మాటలనెను. తన్ను గూర్చి యజ్ఞ మొనర్పక పోవుటచే గోపకులపైఁ గూడ కోపించెను. వ్రజమునంతను ముంచివేయ వలయునని ప్రయత్నించెను అతఁడు తన ప్రయత్నమున విఫలుఁడు కాఁగా, నాతఁడు మేఘముల నన్నిటినిఁ ద్రిప్పి పంపివైచి, మిక్కిలి లజ్జితుఁడై తన లోకమునకు వెడలిపోయెను. భగవానుఁడు తిరిగి వ్రజమునకు రాఁగానే యింద్రుఁడిట్లనుకొనెను:-'పోయి, తన యపరాధమును క్షమింపుమని భగవంతుని క్షమాపణమును గోరెదను; కాని అందఱి యెదుటకెట్లు పోఁగలను. గోపకు లేమను కొందురో. ఈ దేవతాధిపతి యెట్టి దీనుఁడైనాఁడో చూడుఁడను కొందురు: భగవంతుఁ డెప్పుడేకాంతమునఁ జిక్కునా యెప్పుడు క్షమింప వేఁడుదునా యని యాతఁడాలోచించు కొనుచుండెను.

దైవ వశమున నొక దినమున భగవానుఁ డొంటరిగ వనమున విచరించుచుండెను. ఎచ్చటికో సంకేత స్థానమున కొంటరిగాఁ బోవుచుండెను. ఇంతలోనే శ్వేతగజమగు నైరావతము వీపు మీఁదనుండి దిగి, సూర్యస్పర్శను గావించుచు నాతని సమ్ముఖమున సాష్టాంగము పడెను. తన పాదములకు

సాష్టాంగము పడుచూ ఁ డెవఁడాయని భగవానుఁడు పార
చూచెను. నేను నాగఁతివ్య స్థానమునకుఁ బోవుచున్నాను.
ఎవఁడో యర్థార్థియగు దరిద్రుఁడు మధ్యలో వచ్చి
నా ప్రయాణమునకు విఘ్నమును గలుగఁ జేయుచున్నాడు.
ఈతని వేషభూషలను బట్టి యీతఁడు దేవతలకు రాజగు
దేవేంద్రుఁడని తెలియ వచ్చుచున్నది. ఆతఁడు చాలసేపటి
వఱకు పాదములపైననే పడియుండెను. దేవతాగణము నేలను
స్పర్శింపక అంతరాళముననే యుందురని యున్నను, నేఁడిం
ద్రుఁడా నియమమును మఱచిపోయెను. భగవానుఁడిట్లనెను:-
'లేవండయ్యా! లెమ్ము. ఎవరవు నీవు? ఏమి కావలయును?'

భగవానుఁ డన్నో సాకులన్నను భగవదవజ్ఞ నొన
ర్చుటచే లోలోన నత్యంత లజ్జితుఁడగుచు నింద్రుఁడు తలను
వంచుకొని దీనభావముతో భగవంతుని సమ్ముఖమున నిలిచి
యుండెను. తాను త్రైలోక్యాధిపతినను గర్వ మణఁగెను.
ఆతఁడిప్పుడు మదరహితుఁడై అశ్రువులను గార్చుచు భగ
వానుని స్తుతింప నారంభించెను:- 'నీవు శుద్ధ సత్వమయుఁ
డవు. గుణాతీతుఁడవు, అజ్ఞానమువలన నీ జగత్తు నీ సత్తాచే
సత్తుగా భాసించుచున్నది. నీకు జగత్తుతో నే విధమగు
సంబంధము లేకున్నను, నీవు ధర్మ స్థాపనము కొఱకు యుగ
యుగములం దవతారములను ధరించుచుందువు. నీవందఱకును

సర్వస్వమవు. నావంటి మదమత్తుల మానమును మర్దించి వారిని కృపఁ జూచుచుందువు. నీవు శిష్టులను బాలించుట యును, దుష్టులను శిక్షించుటయును కారణముగ యుగయుగ మున నవతరించుచుందువు. నీ వంతటికిని సర్వేశ్వరుఁడవు. నావంటి మదమత్తుల మానమును మర్దించి వారిపైఁ గృపఁ జూపువాఁడవు. నీవు శిష్టులను బాలించెదవు. దుష్టులను శాసించెదవు. నీయవతారము కేవలము భక్తుల ప్రీతికొఱకే. నీవు కృష్ణుఁడవు, జగదీశ్వరుఁడవు కావున నీపాదపద్మములకు పునః పునః ప్రణామము.'

భగవానుఁ డిట్లనెను:- 'మాటలు పెంచవలసిన పని లేదు. నీయవసరమేమిరో చెప్పుము! నీకేమి కావలయును.'

దేవేంద్రుఁ డిట్లనెను:- 'స్వామీ! నేను మీ చేత నిర్మింపబడిన యింద్రుఁడనే నాకు నాయైశ్వర్యము మీఁద మిక్కిలి గర్వము కలదు. యజ్ఞభాగములను నిరంతరమును దిని తిని, సమస్త యజ్ఞములకు నేనే యేకైక అధీశ్వరుఁడనని యనుకొనుచుంటిని. అందుచే నా యజ్ఞమునే చేయవలయు ననుకొను చుంటిని. గోపకులు మీ యాజ్ఞచే నా యజ్ఞమును జేయకపోఁగా నిది నాకు గొప్ప యవమానమని భావించితిని. గోపకులు చేసిన యీ యవమానమునకుఁ బ్రతీకారము చేయ వలయునని నేనత్యంత క్రోధమున వర్షముచేతను వ్రజమును

నశింపఁ జేయఁజూచితి; కాని కృపాళూ! నీవు నాపైనను వ్రజవాసులపైనను గృపను జూపితివి.

ఇది విని భగవానుఁడు నవ్వి యిట్లనెను:- 'వ్రజవాసులను వర్షమునుండి రక్షించితిని కావున వారిపైఁ గృపఁ జూపితి ననవచ్చును. కాని నీపై నేమి కృపను జూపితిని. పైఁగా నీ యజ్ఞమును భంగ మొనర్చితిని.'

అంత నింద్రుఁ డిట్లనెను:- 'స్వామీ! కృప మాత్రము నామీఁద నే యెక్కువగఁ బ్రసరించినది నీవు నా యభిమానమును నాశ మొనర్పకుండినచో నేనింకను గొప్పగొప్ప యనర్థముల నొనర్చెడు వాఁడనే.'

ఇది విని భగవానుఁ డిట్లనెను:- 'అవును, యథార్థ విషయ మదియే నీవు నీయైశ్వర్యమును జూచుకొని అత్యంతము మదించిపోయితివి, నేనిట్లను కొంటిని:- 'నీకో మద ముడుగుమని చెప్పినచో నీవు నామాటను వినవు. ఏలననఁగా నెవఁడు తన ధనమును, ఐశ్వర్యమును, ప్రభావమును, తపస్సును, సిద్ధులను జూచుకొని గర్వపడునో అట్టివాఁ డితరుల మాటలను వినఁడు. ఐశ్వర్య మదముచేతను, లక్ష్మీ మదము చేతను అంధుడైనవాఁడు దండపాణి ప్రభువునగు నన్నుఁ జూడనే చూడఁడు. కావున నే నెవ్వరి ననుగ్రహింపఁ దలఁ

తునో వాని నైశ్వర్యమును భ్రష్టము కావించెదను. దాని వలన నాతఁడు నిశ్చింతతతో నన్ను భజింపఁ గలఁడు.'

అంత శౌనకుఁ డిట్లడిగెను:- 'సూతా! భగవంతుఁడు భక్తుల ధనమును, ఐశ్వర్యమును హరించి తన స్వజనులనుండి వేఱు చేయుటవలన నేమి మేలొనర్చినట్లు?'

ఇది విని సూతుఁడు గంభీరుఁడయ్యెను. ఆతఁడిట్లనెను: "స్వామీ! సాంసారికవస్తువులు నాశవంతములును, క్షణికములునైయున్నవి. ఇవి వచ్చుటలోను రాకపోవుటలోను నేమి కష్టమున్నది? భగవంతుని మరచుటయే విపత్తు. భగవంతుని స్మరించుటయే సంపత్తు. భగవంతుని మఱచి సాంసారిక విషయము లందాసక్తి కలిగియుండుట సుఖముకాదు, ఇది మహాదుఃఖము. భక్తునకు దేనియందధికాసక్తి కలదో భగవంతుఁడాతనికి దానిని దూరము కావించును. పురాణములలో నీవిషయమున ననేక దృష్టాంతములు కలవు నలకూబర మణిగ్రీవులకు ధనమైశ్వర్యమును గూర్చిన గర్వముండఁగా నారదునిద్వారా వారి నైశ్వర్యమును భ్రష్టముకావించి వారికి భగవానుఁడు వృక్షజన్మలనొసగెను. చివరకు వారినిఁ గృపఁ జూచి తన భక్తిని బ్రసాదించెను. చిత్రకేతుమహారాజునకుఁ దన యేకైక పుత్రునిమీఁద నత్యంతాసక్తి కలదు. అతనికి తన నిమాతలచే విషమును బెట్టించి మృత్యువును గలు

గఁజేసి, చివరకాలమునకు సంపూర్ణభగవత్ప్రాప్తిని గలుగఁ జేసెను. హృదయమున భక్త్యంకురమున్నవారికిఁ దమకుఁ బ్రియాతి ప్రియుడైనవాఁడును, సర్వగుణసంపన్నుఁడునగు బుత్రుఁడు చచ్చుచుండుటను మనము లోకమునఁ గాంచు చునే యున్నాము. ఆ సమయమున నాతని కత్యంతదుఃఖము కలుగును. నిరంతరమేడ్చుచునే యుండును, కాని ఆతని యా విషాదమున నాతని యంతఃకరణమందలి మలమంత యును దుడుచుకొనిపోవును. ఆతఁడిదివఱకుకంటె నధిక భక్తుఁడగును. నిత్యము మనమిట్టి సంఘటనములను గాంచు చునే ఉన్నాము.

బుద్ధభగవానుఁడీ పృథివియందు విచరించుచున్నప్పు డాతఁడు సర్వత్ర వైరాగ్యములోనే సుఖముకలదని బోధించు చుండెను. వేలకొలఁది పురుషులాతని చరణసన్నిధికివచ్చి శాంతిలాభమును బొందుచుండెడువారు. ఆతనికి మిక్కిలి ఖ్యాతి కలిగెను. అందఱాతని శాంతిదూతగా భావించిరి.

ఆ రోజులలో నత్యంతధనికయగు నొక మహిళ ఒక పెద్ద పట్టణమున నివసించుచుండెడిది. ఆమెకు గొప్ప ధన సంపత్తికలదు. ఆమెకు మిక్కిలి చక్కని కుమారుఁడుండెను. ఆమె ఆతనిఁ దన ప్రాణములకంటె నెక్కుడుగఁ బ్రేమించు చుండెడిది. ఆతనికొఱకు ఆమె తన సర్వస్వము నర్పింప సిద్ధ

ముగ నుండెను. పిల్లవాఁడును మిక్కిలి సుందరుఁడు, సుశీలుఁడు, అభివృద్ధికి రాఁగలవాఁడు, మాతృభక్తి కలవాఁడై యుండెను. అకస్మాత్తుగ నాతని కొకనాటి జ్వరము వచ్చెను. తల్లి ప్రాణములొడ్డి ఆతనికి చికిత్స గావించెను. తన పిల్లవానిని బ్రదికించువానికిఁ దన సర్వస్వము నిచ్చెదనని ఆమె ప్రకటించెను. మృత్యుముఖమునుండి రక్షించుట కెవనికి శక్తి కలదు. పిల్లవాఁడు బ్రదుకకుండిన నామెయును ప్రాణములను విడుచును. తల్లి దుఃఖమునకు మేర లేకుండెను. ఆమె పిల్లవాని శవమును కౌఁగిలించుకొని యేడ్చుచుండెను, ఒక్క క్షణమైనను ఆమె ఆతని విడలేదు. ఈ విధముగ నామెకు రోజులు గడిచెను.

సరిగా నా సమయమున బుద్ధభగవానుఁడు తన నగరమునకు వచ్చెనని ఆమె వినెను. ఆతఁడు చచ్చినవారిని బ్రతికింపఁగలఁడనుకొనెను ఆమె ఆ పిల్లవాని నట్లు కౌఁగిలించుకొనియే ఆతని సమీపమునకుఁబోయి యిట్లనెను:— 'తథాగతా! మీరు మా పిల్లవానిని బ్రదికింపఁగలరా?'

బుద్ధభగవానుఁ డామె మోహమును గాంచి ఆమె సంస్కారముకలదని తెలిసికొనెను. అనిత్యవస్తువు నందింతటి యాసక్తికల యీమెకు వైరాగ్యమున నాసక్తి యుండినచో సంసారసాగరమునుండి తరించెడినని యనుకొని ఆతఁడిట్ల

నేను:- 'అవును, నేనీతని బ్రదికింపఁగలను, కాని నీ వొక వస్తువును దీసికొని రావలెను.'

అత్యంతోత్సాహముతో నామె యిట్లనెను:- 'మీ రాజ్ఞాపించినచో నే నెంతటి ద్రవ్యమునైనను వ్యయమొనర్చి మీరు చెప్పిన వస్తువును దప్పక తెచ్చెదను.'

భగవానుఁ డిట్లనెను:- 'నాకు మూల్యవంతమగు వస్తువు అవసరము లేదు. నాకొక పిడికెడావాలు మాత్రము కావలెను. కాని ఆ యావాలు తమయింట నెన్నడును నెవనికిని మృత్యువు సంభవింపని యింటినుండి కావలయును.'

ఆమె పుత్రప్రేమమున నున్మత్తయై యుండెను. ఆమె కేమియును నాలోచనము లేకుండెను. ఆమె వెంటనే లేచి బయటవెడలెను. ఆమె ప్రతియింటికిని బోయి తనకొక పిడికెడావాలు నొసఁగుమని యాచించెను. ఇంతటి ధనవంతురాలు పిడికెడావాలకై యాచించుటను గాంచి అందఱును మిక్కిలి యాశ్చర్యమును జెందిరి. ఆమెకొఱ కావాలను దెచ్చి యీయఁగా మీయింట నెవరును జావలేదు కదా!' యని యడిగెడిది. అప్పుడువారు తమయింట మృత్యువు సంభవించినదని చెప్పుచుండిరి. ఆమె అచ్చటినుండి యింకొక యింటికిఁబోయి అడిగెడిది. అచ్చటను నిట్టి ప్రత్యుత్తరమునే విని మూఁడవ యింటికిఁ బోవును. ఈ విధమున నామె దిన

మంతయును దిరుగుచునే యుండెను. తిరిగితిరిగి ఆమె అలసి పోయెను. ఆమెకు మృత్యువు లేని యిల్లు దొరకలేదు. తమకు సంబంధించిన వారిలోఁ జావనివ్యక్తి ఆమెకుఁ గనఁబడ లేదు. ఆమె తిరిగి బుద్ధభగవానుని కడకు తిరిగి వచ్చెను.

భగవానుఁ డిట్లడిగెను:- 'నీవు ఆవాలను దెచ్చితివా!'

ఆమె దీనతా స్వరమున నిట్లనెను:- 'ప్రభూ! ఎచ్చటను దొరకలేదు.'

కపట విస్మయ స్వరమున భగవానుఁ డిట్లనెను:- 'నీకొక పిడికెడావాలు దొరక లేదంటమ్మా?'

ఆమె యిట్లనెను:- 'ఎందుకు దొరకలేదు. ఆవాలు చాలగ దొరకినవి. కాని మృత్యువు లేని యిల్లు దొరకలేదు. తమ సంబంధులలో నెవరును జావని వ్యక్తి నాకు దొరక లేదు.'

అంత నవ్వి భగవానుఁ డిట్లనెను:- 'అన్ని యిండ్లలో మృత్యువు సంభవించుట అనివార్యమైనపుడు నీయింట మృత్యువు సంభవించుటలో నాశ్చర్యమేమియున్నది? అందఱకును సంబంధించిన వారెట్లు బ్రదుకఁగలరు. పుట్టినవాఁడు గిట్టితీరును. పుట్టినవానికి మృత్యువు తప్పనిసరి.' ఇది వినఁగానే ఆమెకు జ్ఞానము కలిగెను. ఆమె సర్వస్వమును త్యజించి భిక్షుకి యయ్యెను. ఆమెకు భగవానుని కృపకలిగెను.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! హానిలాభములును, జీవన మరణములును, కీర్త్యపకీర్తులును నివి యన్నియును దైవాధీనములు. భగవానుఁడు ధనహానియు, తన బంధువుల యొక్కయు, ప్రియుల యొక్కయు మృత్యువును నపయశమును గలిగించియును గృపఁజూపును. ఇంద్రుని యైశ్వర్యమును నష్టపఱచి యాతఁడాతని ననుగ్రహించెను. ఇంద్రుఁడీ రహస్యమును దెలిసికొనఁగానే భగవానుని శరణువేఁడి, తన యపరాధమును క్షమింపుమని కోరెను. భగవానుఁడు భక్తవత్సలుఁడు, శరణాగత ప్రతిపాలకుఁడు, ఇంద్రుఁడు దీనుఁడగుటనుగాంచి శ్రీకృష్ణుఁడిట్లనెను:-'ఏమియును లేదు దేవేంద్రా! ఇప్పుడిఁక నీ లోకమునకుఁ బొమ్ము. ఆనంద పూర్వకముగ స్వర్గమును బాలింపుము. నాయాజ్ఞను బాలించుచు నభిమానరహితుఁడవై నీయధికారమున నుండుము.' భగవానుని యీయాజ్ఞను బొంది యింద్రుఁడు తన లోకమునకుఁ బోయెను. ఇప్పుడిఁకఁ గామధేనువు వచ్చి భగవానునకు గోవిందుఁడను బిరుదు నెందుల కొసంగెనో దాని వర్ణనమును ముందు చేసెదను.'

—//—

గోవుల ఇంద్రుఁడు గోవిందుఁడు

(956)

శ్లో॥ దేవేవర్షతి యజ్ఞ విప్లవరుషా వజ్రాశ్మ వర్షానిలైః
సీదత్పాల పశుస్త్రి ఆత్మశరణం దృష్ట్వానుకం
పృత్స్మయన్ ।
ఉత్పాట్యైక కరేణ శైలమబలో లీలోచ్ఛిలీంధ్రంయథా
బిభ్రద్గోష్ఠ మపాన్మహేంద్ర మదభిత్ప్రీయాన్న
ఇంద్రోగవామ్ ॥

శ్రీభాగ. ౧౦ స్కం, ౨౬ అ. ౨౫ శ్లో॥

మనము మన శ్రద్ధను జూపుటకై పెద్దల సమ్ముఖమునఁ జిన్న చిన్న వస్తువులను నుపహారముగ నుంచెదము. పెద్దలను దమ తమ బుద్ధుల ననుసరించి చిన్న నాయకులతో సంబో ధించుచుందుము. మా దృష్టిలో నదిచాల గొప్ప ఆదరమే కాని వారికది యే మాత్రమును గొప్పదికాదు. అయినప్ప టికిని వారు మన సంతోషముకొఱకు క్షుద్రోపహారమును నాయల్ప బిరుదమును గ్రహించెదరు. మహాపురుషులయొక్క సమస్త కార్యములు పరుల నిమిత్తమే యుండును. వారు స్వయముగ నాప్తకాములై యుందురు; కాని భక్తుల కొఱ కును అనుగతుల కొఱకును వారు సర్వమును జేయుచుందురు.

వారితో నవ్వుచుందురు, ఆడుకొను చుందురు. శిష్టాచార వాక్యములను బలుకు చుందురు వారొనర్చిన పూజను గ్రహించెదరు. ఇదియే మహాపురుషులయొక్క మహాత్మ్యము.

సూతుండిట్లనెను:- 'మునులారా! ఇంద్రుండు క్షమాపణమును గోరిన తరువాత సమస్త గోజాతికి ఆదిమాతయగు సురభి శ్రీకృష్ణుని సమీపమునకు వచ్చెను. మహామనస్విని యగు నా కామధేనువు వచ్చి ప్రథమమున గోపవేషధారి యగు శ్రీకృష్ణుని పాదపద్మములకుఁ బ్రణమిల్లి చక్కని సంబోధనలచే సంబోధించుచుఁ దన సంతానముతోఁ గూడి ప్రార్థించుట కారంభించెను. కామధేనువిట్లనెను:- ఓకృష్ణా! శ్రీకృష్ణా! నీవు సమస్త చరాచర జగత్తునకు ఏకైక అధీశ్వరుఁడవు. మహాయోగీ! నీవు సంభవాసంభవము లన్నింటిని నొనర్ప సమర్థుఁడవు. విశ్వాత్మా! నీవు సమస్తోపాధుల నెఱుంగుదువు విశ్వోత్పత్తి స్థితి సంహారముల కేకైక స్థానమగునో స్వామీ! ఈ జగత్తు నీలీలా విలాసము మాత్రమే. ఓ అచ్యుతా! నీవు యథార్థముగ లోకనాథుఁడవు. నీవలన గోజాతియును సనాథయైనది. ఇంద్రుఁడు కోపించి నాసంతానమును బాప నుద్యుక్తుఁడైనాఁడు. నీవే నీయోగ ప్రభావముచే గిరిరాజగు గోవర్ధనమును గొడుగువలె నెత్తి గోజాతిని రక్షించితివి. జగత్పతే! నీవు మాకు పరమపూజనీయుఁడవగు

దేవుడవు. నీవు మా ప్రార్థనము నొక్కదాని నంగీకరింప వల యును. మేము మీ చరణములకు గొంచెము నివేదింపఁ దలఁచుచున్నాము.'

భగవానుఁ డిట్లనెను:- 'కామధేనూ! నీవు చెప్ప గోరదలఁచిన దేమిరో నిర్భయమై చెప్పుకొనుము. సంకో చింపవలసిన పనిలేదు.'

ఇది వినఁగానే సురభికి సాహసమధికమయ్యెను ఆమె వినయముతో భగవానునితో నిట్లనెను:-'ప్రభూ నీవు సర్వదా గో, దేవ, బ్రాహ్మణ, సాధువు, సజ్జనులను రక్షించుటకై అవతారమును ధరించెదవు. నీవు గోవుల కింద్రుడవు కావల యునని మాకోరిక. మేము నీకు 'గోవిందుఁ' డను బిరుద విభూషితులు కావలయునని మాకోరిక.'

ఇది విని నవ్వుచు శ్రీకృష్ణుఁ డిట్లనెను:- 'సురభీ! త్రిలోకముల కింద్రుఁడీ శతక్రతువగు దేవేంద్రుఁడే. మరల మీరు నన్ను గోవులకు వేఱుగా నింద్రునిగా నేల చేయుచు న్నారు? ఈతఁడే సమస్త ఋషులకును, మునులకును, దేవత లకును, త్రిలోకములకును నింద్రుఁడు.'

కామధేను విట్లనెను:- 'ప్రభూ! విపత్తుల నుండి రక్షించువాఁడే యింద్రుఁడగును. ఇంద్రుఁడు బుద్ధిపూర్వక ముగ గోపకులను గోవులను విపత్తులలోఁ బడవేయుటకుఁ

ప్రయత్న మొనర్చినాఁడు. రక్షణమును నీవు చేసితివి. కావున మేము మా శ్రద్ధాభక్తులను వ్యక్త మొనర్చుటకై నిన్నింద్రుని నిగా నొనర్పఁ దలఁచుచున్నాము. దయతో నీవుమా విన యమునంగీకరింపవలెను.'

భగవానుఁ డిట్లనెను:- 'గోమాతా! బ్రహ్మాండమం దింద్రుని ప్రప్రథమమునలోకపితామహుఁడగు బ్రహ్మయేర్పఱ చును అతని యనుమతి లేక నింకెవని నింద్రునిఁగా నొనర్ప నధికారము లేదు. ఇది సృష్టియందలి కల సనాతన నియ మము.'

తొందఱగఁ గామధేను విట్లనెను:- 'నేను లోకపితా మహుఁడగు బ్రహ్మయొక్క ఆజ్ఞచేతనే యీ ప్రస్తావమును జేయుచున్నాను. ఆతఁడే మమ్ములను, దేవతల మాతయగు నదితిని నీ కడకుఁ బంపినాఁడు. స్వామీ! నీవు భూభారమును హరించుటకై భూమండలమున నవతార ధారణ మొనర్చితివి. అందువలన మేము నేఁడు నీకు విశేషాభిషేక మొనర్చి నీకు 'గోవిందుఁ'డను బిరుదముచే విభూషిత మొనర్పదలఁచు చున్నాము.'

భగవానుఁడు సరళముగ నిట్లనెను:- 'మంచిది. మీ యానంద మెట్లుండిన నట్లు చేయుఁడు. కాని యీ యింద్రుఁ డిందుఁ దన యవమానమని భావింపఁడు కదా!'

అంత నింద్రాది సమస్త దేవతలకును దల్లియగు నదితీదేవి యిట్లనెను:- 'స్వామీ! నీవు చరాచర విశ్వమున కింద్రుఁడవు, గోవుల కింద్రునిఁగా నొనర్చుట నీ మహాత్మ్యమును దగ్గించుటయే, ఇంద్రుఁడు దీనికిఁ దన సౌభాగ్యముగ భావింపఁగలేఁడు. దీనివలన నాతని గౌరవ మింకను నినుమడించును. ఆతఁడు స్వయముగఁ దన యైరావతముయొక్క తొండము ద్వారా తెచ్చిన ఆకాశ గంగా జలముచే నికభిషేకము చేయఁగలఁడు.'

అందఱును నిట్టి కోరికను గలిగియుండుటను గాంచి భగవానుఁ డభిషేకమున కనుమతించెను. కామధేనువు తన దివ్య దుగ్ధములచే యశోదా నందనున కభిషేకమును గావించెను. తదనంతరము ఐరావతము తన తొండముతోఁ దెచ్చిన గంగాజలముచే సింద్రభగవాను నభిషేకించెను. అందఱును గలిసి విధ్యుక్తముగ భగవానునిఁ బూజించిరి. ఆ సమయమునఁ దమ తమ విమానములలోఁ గూర్చుండి దేవతలును, సిద్ధులును, గంధర్వులును, గుహ్యకులును, విద్యాధరులును, జారణులు మొదలగువారు అచ్చటఁ జూచుచుండిరి. అభిషేకము నిమిత్తమై గొప్ప సమారాహము చేరెను. భగవానుఁడగు శ్రీకృష్ణ చంద్రు నొక దివ్యసింహాసనము మీఁదఁ గూర్చుండఁ బెట్టిరి. సర్వప్రథమమున నారద మహర్షి

స్వర బ్రహ్మ విభూషితమగు వీణా తంత్రుల మీఁద రాగాలాపన మొనర్చుచు 'శ్రీకృష్ణ గోవింద హరే మురారే, హేనాథ నారాయణ వాసుదేవ' మొదలగు సుమధుర భగవన్నామములతోఁ గీర్తనము గావించెను. తదనంతరము తుంబురాది గంధర్వులు గోవింద భగవానుని స్తుతిఁ జేయుచు నింకను గీతములను బాడిరి. అన్యగంధర్వులును, విద్యాధరులును, సిద్ధులును, చారణగణమును భగవానుని సంసార దోషాపహారియగు నిర్మల యశమును గానమును జేయనారంభించెను. స్వర్గమందలి యప్సరస లందఱును భగవంతుని యభిషేకసందర్భమున నృత్య మొనర్చుటకై సిద్ధముగ నుండిరి. దేవేంద్రుఁడు సైగఁ జేయఁగనే వారతి సంతోషమున వివిధములగు హావభావములను జూపుచు నృత్యము చేయ నారంభించిరి. నేఁడు వారి నృత్యకళ సార్థకమని భావించిరి భగవత్సేవకుఁ బనికివచ్చు కళయే నిజమునకుఁ గళ. మిగిలిన కళలు కుకళలు. అవి ఉదరపూర్తి సాధక మాత్రములే నేఁడప్సరసలు తమ నృత్యముచే నందఱను విముగ్ధులను గావించిరి.

సమయమును గనిపెట్టి ముఖ్య ముఖ్య దేవతలును, లోకపాలురును భగవానుని స్తుతించి, యాలసిపై నందనవనమందలి సుమములను వర్షింపఁ జేసిరి. త్రిలోకములందును

పరమానందము వెల్లివిరిసెను. గోవులయొక్క స్తనముల నుండి తమకుఁ దామే పాలను గార్చుచుండెను. అప్పుడు పృథివి యంతయును దుగ్ధమయ మయ్యెను. అది భగవానునకుఁ బ్రియురాలగుఁ బృథివిని అభిషేకించుచున్నట్లుండెను. నదుల జలములు అమృత తుల్యము లయ్యెను. వాని జలములందు నానా ప్రకారములగు రసాస్వాదనము కలుగ నారంభించెను. వృక్షములు తమతమ కోటరములనుండి మధువును గ్రక్కుచుఁ దమ యానందమును బ్రకటించుచుండెను. ఆసమయమున నన్ని వృక్షములందును ఫలపుష్పములు పూయసాగినవి, దున్నకయే విత్తకయే ఓషధులుత్పన్నము లయ్యెను, పర్వతముల లోపలనున్న బహుమూల్యములగు మణులు ప్రత్యక్షముగఁ బ్రకటమై కనఁబడు చుండెను.

సూతుఁడిట్లనెను:- 'మునులారా! ఈవిధముగ మహా వైభవముగ జయప్రదముగ భగవానునకు అభిషేకము జరిగెం [illegible]ముందుగా నింద్రుఁడు భగవానుని 'గోవింద' అ[illegible]ను. తదనంతర మందఱును గోవిందయని పలికి భ[illegible]కుఁ బ్రణామము కావించెను. స్వభావముగఁ బ్ర[illegible]ండు జీవులు వైరహీనులయ్యెను. ఈవిధముగ గ[illegible] కారియగు శ్రీహరిని 'గోవింద' పదమున నభిషేకించి, భగవదాజ్ఞను బొంది, కామధేనువును, దేవేంద్రుఁ

డును, సమస్త దేవతలును, ఉపదేవతలును శ్రీకృష్ణ పరమాత్మయొక్క పాదపద్మములకుఁ బ్రణమిల్లి తమ తమ లోకములకుఁ బోయిరి. భగవానుఁడును నచ్చటికి వెడలఁ దలఁచెనో అచ్చటికిఁ బోయెను. ఆతని కీ బిరుదముచే నేమి కాఁగలదు. ఆతఁడు నిఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుఁడు కదా! ఈవిధముగ భగవానునియొక్క నామము గోవింద యని ప్రసిద్ధినిఁ జెందెను. మునులారా! నేనత్యంత సంక్షేపమున గోవర్ధనధారి, గిరిధారి, భగవాన్ నందనందనునియొక్క గోవర్ధన ధారణలీలలో భగవానుఁ డింద్రుని మదము నణఁచి నుద్ధరించుటను వర్ణించితిని. ఇప్పుడిఁక నేవిధముగ జలేశుఁ డగు వరుణునకు దర్శన మొసఁగి ఆతనిఁ గృతార్థు నొనర్చెనో, ఆకథను ముందు చెప్పఁబోవు చున్నాను. మీరందఱును సమాహితచిత్తులరై వినఁగలరని నా ఆశ.

—//—

వరుణునిపై శ్రీకృష్ణుని అనుగ్రహము
(957)

శ్లో॥ చుక్రుశుస్తమపశ్యంతః కృష్ణ రామేతి గోపకాః ।
భగవాంస్త దుపశ్రుత్య పితరం వరుణాహృతమ్
తదంతికం గతో రాజన్యావానామ భయదో విభుః ॥

శ్రీభాగ. ౧౦ స్కం. ౨౮ అ. ౩ శ్లో॥

వైష్ణవ ధర్మమునందు ఏకాదశీ వ్రతమునకు గొప్ప మాహాత్మ్యము కలదు. ఏకాదశీ దినమునఁ బాపములన్నియును నన్నము మీఁదకువచ్చి యుండును గావున నెవఁడేకాదశినాఁ డన్నమును దినునో అతఁడు పాపములను దినువాఁడగుచున్నాఁడని చెప్పఁబడినది. ఏకాదశికి హరివాసరమను పేరు కూడ కలదు. పురాణములలో మనము ముఖ్యముగ నాలుగు విషయములనే కాంచుచుందుము. భగవంతుని యొక్క నామ గుణములయొక్క మహిమ, తులసీ మహిమ, గంగామహిమ, ఏకాదశీవ్రతమహిమయు, వీనిని గుఱించి చెప్పని పురాణము పురాణములందు లేనే లేదు. ఏకాదశీ వ్రతమును గుఱించి, పురాణములలో నధికముగఁ జెప్పఁబడినది. ఒక చోట ఏకాదశీవ్రత మహిమమును గూర్చి యెక్కువగఁ జెప్పను నిట్లు చెప్పఁ బడినది. దేవతలలో శ్రీకృష్ణుఁడు శ్రేష్ఠుఁడు. వర్ణములలో బ్రాహ్మణ వర్ణము శ్రేష్ఠమైనది. దేవతలలో గణపతి శ్రేష్ఠుఁడు. శాస్త్రములలో వేదమును, తీర్థములలో గంగయును, ధాతువులలో సువర్ణమును, జీవులలో వైష్ణవుఁడును, ధనములలో విద్యాధనమును, సహచరులందు ధర్మపత్నియును, ప్రమథులలో రుద్రుడును, శ్రేయః ప్రదాతృత్వమున బుద్ధియును, ఇంద్రియములలో నాత్మయును, చంచలత్వమున మనస్సును, గురువులలోఁ దల్లియును, ప్రియులలో

భర్తయును, బలవంతులలో దైవమును, గణన మొనర్చు వానిలోఁ గాలమును మిత్రులలో సౌశీల్యమును, శత్రువులలో రోగమును, కీర్తిమంతులలోఁ గీర్తియును, గృహస్థులలో గృహమును, హింసకులలో ఖలుఁడును, దుష్టులలో బుంశ్చలియును, తేజస్వులలో సూర్యుఁడును, సహిష్ణువులలో బృథివియు, తినెడు పదార్థములలో నమృతమును, కాల్చు వారిలో నగ్నియును, ధనమునొసంగు వారిలో లక్ష్మియును, సతీసాధ్వులలో శివ ప్రియుగు సతీదేవియు, ప్రజాపతులలో బ్రహ్మయు, జలాశయములలో సాగరమును, వేదములలో సామవేదమును, ఛంధస్సులలో గాయత్రియును, వృక్షములలో నశ్వత్థ వృక్షమును, పుష్పములందు తులసీ మంజరియు మాసములలో మార్గశిరమాసమును, ఋతువులలో వసంతమును, ఆదిత్యులలో సూర్యుఁడును, రుద్రులలో శంకరుఁడును, వసువులలో భీష్ముఁడును, వర్షములలో భారత వర్షమును, దేవర్షులలో నారదుఁడును, బ్రహ్మర్షులలో భృగువును, రాజులలో రామచంద్రుఁడును, సిద్ధులలోఁ గపిలుఁడును, జ్ఞానులలోను యోగులలోను సనత్కుమారుఁడును, ఏనుఁగులలో నైరావతమును ,పశువులలో శరభమును, పర్వతములలో హిమాలయము ను, మణులలోఁ గౌస్తుభమణియును, పుణ్యాస్వరూపిణియగు నదులలో సరస్వతియును, గంధర్వ

లలోఁ జిత్రరథుడును, యక్షులలోఁ గుబేరుఁడును, రాక్షసులలో సుమాలియు, స్త్రీలలో శతరూపయును, మనువులలో స్వాయంభువమనువును, సుందరియగు నప్సరసలలో రంభయు సమస్త మాయలొనర్చు వారిలో మాయయును సర్వశ్రేష్ఠమైనట్లు సర్వవ్రతములలో నేకాదశి వ్రతము సర్వశ్రేష్ఠమైనది. పురాణములలో నేకాదశివ్రతము సర్వశ్రేష్ఠమైనదని చెప్పఁబడినది. పురాణములలో నేకాదశి వ్రతవిధానమును గురించి విస్తారముగ వర్ణింపఁబడియున్నది దశమీ దినమున నొక్కసారియే హవిష్యాన్నమును భోజన మొనర్ప వలయును. ఏకాదశినాఁడు నిర్జలోపవాసముండవలెను. ద్వాదశీ దినమున నొక్కసారియే పారణచేయవలయును ఈ విధముగ దాని విధిని గూర్చి వర్ణనము కలదు. వ్రజవాసులందఱును నేకాదశీవ్రతము నొనర్చెడువారు. శ్రీకృష్ణుఁడవతరించుట యును నేకాదశీ వ్రత మొనర్చుట చేతనే వచ్చిన దని చెప్పెదరు. అందువలన నందుఁడు సదా ఏకాదశీ వ్రతమును జేయుచుండెడువాఁడు. పగలంతయును వ్రత మొనర్చి రాత్రియందు జాగరణ మొనర్చి, అనంతరము మిక్కిలి వైభవముగఁ బారణ మొనర్చెడువారు.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! వ్రజమునుండి భగవానుఁడు పృథివియందుండు వారలను కృపాదృష్టితోఁ

జూచుటయేకాదు, దేవతలను లోకపాలురను గూడ తన పాద ధూళిచేఁ గృతార్థులను గావించుచుండెను. బ్రహ్మ మోహమును దూరము కావించెను. ఇంద్రుని మదము నణఁచెను. ఈ విషయము లన్నియును దేవలోకమందు సర్వత్ర వ్యాపించెను. లోకపాలుఁడగు వరుణుఁడు మొదట నుండియును భగవద్భక్తుఁడు. భగవానుఁడగు నందనందనునిఁ దానును సపరివారముగ దర్శింపవలయునని ఆతని మనస్సున సంకల్పము కలిగెను. తానును దన చేతులార నాతనిఁ బూజించి తన యైశ్వర్యమును సార్థకము చేసుకొనవలయు ననుకొనెను. సర్వాంతర్యామియగు ప్రభువాతని కోరికను దీర్పఁదలఁచెను.

నిరాహార నిర్జలోపవాసవ్రతము సర్వశ్రేష్ఠమని చెప్పఁబడుటచే నొకదినమున నందుఁడేకాదశి వ్రతము నేర్పఱచెను. ఒకవేళ నిర్జలోపవాసముండకుండినచోఁ గొంచెముగ జలమును ద్రాగవలెను. ఒకవేళ నీటితో నుండఁజాలకుండినచోఁ బాలను ద్రాగియుండుట మధ్యమ పక్షము. ఫలములను దినియుండుట అధమ పక్షము. చలిమిడి, వేపుడు పిండి, రొట్టె, పేలపిండి మొదలగువానినిఁదినుట అన్నము నకుఁ బ్రత్యామ్నాయము మాత్రమే. నందుఁడు సదా నిరాహారముగ నుండెడువాఁడు. పగలంతయును వ్రత మొనర్చి

రాత్రి జాగరణ మొనర్చెను. ఆ దినము కార్తీక శుద్ధము నందు వచ్చు దేవోత్థాపినీ ఏకాదశి. శాస్త్రీయవిధిని అతఁ డింటిని గోమయమును దెచ్చి అలికి, సాలగ్రామమును స్థాపించి స్వామికిఁ బూజార్చనలను గావించెను. రాత్రి జాగరణ మొనర్చుటచే నాఁకలిలో నిద్రయును తఱిగి పోవును. జాగరణ రాత్రియందు రాత్రి దీర్ఘముగఁదోఁచెను. అర్ధరాత్రి దాటఁగనే నందునకరుణోదయమైనట్లుతోఁచెను. అతఁడు వెంటనే తన పట్టువస్త్రమును, నీటిచెంబును దీసికొని ఒక సేవకుని వెంటఁబెట్టుకొని యమునాతీరమునకుఁ బోయెను. నిత్యకృత్యములను నెఱవేర్చుకొని అతఁడు జలమును బ్రవేశించెను, ఆ సమయమున నింకను రాత్రి శేషముండెను, అసురీవేళ, జలమున వరుణదూతలు కాపాలాయుందురు. ఆ సమయమున జలమునఁ బ్రవేశించుట నిషేధింపఁబడినది. కాని నందునికా విషయము మనస్సునకు రాలేదు. దైవవశమున నా సమయమున నొకానొక వరుణదూత జలములో పలఁ గూర్చుండి యుండెను, అతండీ నందుని సాధారణ మానవుఁడనుకొని జలమార్గమునఁ బట్టుకొని వరుణలోకము నకుఁ గొనిపోయెను. తన భృత్యుఁడు తెలియక ఆనంద కందుఁడగు శ్రీకృష్ణుని తండ్రినిఁ బట్టుకొని వరుణలోకము నకుఁ దెచ్చిన సంగతిని దెలిసికొని, అప్పుడాతని నతఁడు

క్రుద్ధుడయ్యెను. సేవకుఁడిట్లనెను:- 'ప్రభూ! నేను తెలిసికొనక ఆసురీవేళయందు స్నానము చేయుచుండిన నీతనిఁ బట్టుకొని తెచ్చితిని.'

వరుణుఁడిట్లనుకొనెను!- 'ఏమియును ఫరవాలేదు. భగవంతుఁడేది చేసినను మన మేలుకొరకే యొనర్చును. ఈ కారణమున నా గృహమును భగవంతుఁడు తన పాద పద్మ పరాగముచేఁ బావన మొనర్చుఁగాక! తండ్రినిఁ గొనిపోవుట కాతఁడు నాలోకమునకు వచ్చినపుడు నేను నా పరివార సహితముగ నాతనిఁ బూజ చేయగలను. అని యాలోచించుకొని యాతండు నందుని మిక్కిలి యాదరముతోఁ దన సమీపమున నుంచుకొనెను.

వ్రజరాజు మునిఁగి చాలసేపటివఱకు లేచి రాకపోవునప్పటికి సేవకులాతనిఁగూర్చి మిక్కిలి సందేహించిరి. వారును నీటిలో మునింగి నందుని బాగుగా వెదికిరి గాని జాడ చిక్కలేదు. అప్పుడు వారు మిక్కిలి భయపడిరి. అట్లే పరువిడి వ్రజము నకుఁ జేరుకొనిరి. గోపకులందరును సమావేశమైరి. క్షణకాలమున నీవృత్తాంతమంతయు వ్రజమంతటను వ్యాపించెను శ్రీకృష్ణుఁడు తప్ప యింకెవరును నీ విపత్తునుండి రక్షించువారెవరును లేరని అందరనుకొనిరి. ఆతఁడే యిదివరలో వారి విపత్తులనుండి రక్షించెను. ఇప్పుడును నాతఁడే మన

యీ విపత్తునుండి రక్షింపగలండు.' అని తలంచి వారు రామకృష్ణులనామములను స్మరించుచుఁ గరుణా స్వరమున నాక్రందింప నారంభించిరి. యశోదారోహిణులును విని అయ్యో! అయ్యో! అని యేడ్వ నారంభించిరి.

బలరామ కృష్ణులు సుఖపూర్వకముగ శయ్యపై శయనించి యుండిరి. తల్లుల యొక్కయు, గోపకుల యొక్కయు కరుణాక్రందనమును విని భగవానుఁడు మేల్కొని, తల్లి సమీపమునకు వచ్చి యిట్లనెను:- 'అమ్మా! నీవింతగా దుఃఖించుచుంటివేల? నీవు నీయొక్క దుఃఖ కారణమేమియో నాకుఁ జెప్పుము.'

తల్లి యిట్లనెను:- 'నాయనా! నీ తండ్రి జలములలో మునిఁగి పోయినాడు. యమునా స్నానమునకుఁ బోయినాడు. మునిఁగిన తరువాత మరల లేవనే లేవలేదు.'

శ్రీకృష్ణుఁడు క్రుద్ధుఁడై యిట్లనెను:- ' జలమునకు నాతండ్రిని ముంచివేయు సాహసమా? మీరు చింతింపకుఁడు. నేనిప్పుడే తండ్రినిఁ దెచ్చెదను.'

ఇట్లు పలికి భగవానుఁడు గోపకులతో నా ఘట్టమునకుఁ బోయెను. అచ్చటికిఁ బోయిన తరువాతఁ దన యోగమాయా ప్రభావమున నా శరీరము తోడనే వరుణ లోకమునకుఁ బోయెను.

హృషీకేశుఁడు తన లోకమునకు వచ్చుటనుజూచి అమితముగ సంతోషించెను. ఆ సంతోషమునకు మేఱ లేకుండెను. ఆనంద మగ్నుఁడై ఆతఁడు నృత్యము చేయఁ దొడఁగెను. జీవునియొక్క కర్మలన్నియును భగవత్ప్రాప్తి తోడనే నశించును. భగవానుఁ డనుగ్రహించి యెవని భవనమునకు విచ్చేయునో ఆతని కింకేమి చేయవలసిన కార్యము లుండును. లోకపాలుఁడును, జలేశ్వరుఁడునగు వరుణుఁడు ప్రభు దర్శనము వలనఁ బరమ ప్రముదితుఁడై పూజన సామగ్రుల ద్వారా ప్రేమ పూర్వకముగ నాతనికిఁ బూజార్చనలను గావించెను. అంత రెండు చేతులను జోడించి గద్గద వాక్కులతో నిట్లనెను:- 'ప్రభూ! నేను శరీరమును ధరించి నందులకు నేఁటికి నాజన్మము ధన్యమైనది. నేఁడు నామనోరథము లన్నియును నెఱవేరినవి; ఏలననఁగా సమస్త సిద్ధుల నొసంగునవి నీ చరణారవిందములే. ఏ మానవుఁడు నీ చరణారవిందములను శ్రద్ధాభక్తులతో సేవించునో వారు సంసార సాగరమునుండి ప్రయాసము లేకయే దాఁటి పోవుదురు. ఇప్పుడింక నా యుద్ధారము విషయమున సందేహమేమి కలదు? నీచరణ దర్శనముచే నేను కృతార్థుఁడనైతిని. నీయొక్క భావమయమును, మనోమయమునగు మూర్తిని జింతించుట చేతనే సమస్త శోకములు శాంతించును. అట్టియెడ నేను నిన్నుఁ

ప్రత్యక్షముగ దర్శించితిని. లోకసృష్టి కల్పన మొనర్చు మాయకు నీ వీశ్వరుఁడవు. నీవు షడైశ్వర్య సంపన్నుఁడవు. సర్వవ్యాపకుఁడవు అంతటికిని బరమాత్మతుఁడవు. నేను నిన్నెట్లు సేవింపఁగలను ? కేవలము నీ చరణ కమలములకు శ్రద్ధా పూర్వకముగఁ బ్రణామ మొనర్చెదను.' భగవానుఁ డిట్లనెను:- 'సరియే, ప్రణామ నమస్కారములైపోయినవి. మాతండ్రి యెచ్చట నున్నాఁడో ముందుగాఁ జెప్పుము. నీవా తనిని నీ లోకమునకుఁ బట్టుకొని వచ్చితివని వినియుంటిని.' వరుణుఁ డిట్లనెను:- 'లేదు స్వామీ ! నేను బట్టుకొని రాలేదు. అజ్ఞానియగు నా భృత్యుని వలన నీయపరాధము జరిగినది యథార్థమే. అతఁడును దెలిసి తెలిసి యీ యపరాధమును గావించి యుండలేదు. భ్రమవశమున, అజ్ఞాన వశమున నాతఁడిట్టి యనుచిత కార్యము నొనర్చినాఁడు. నీవు శరణాగత వత్సలుఁడవు. కృపాసాగరుఁడవు, అతని యజ్ఞాన కృతమగు నపరాధమును నీవు క్షమింప వలయును.'

ఇట్లు పలికి వరుణుఁడు లోపలఁ గూర్చుండిన నందుని సత్కార పూర్వకముగఁ దెప్పించి చేతులను జోడించుకొని యిట్లనెను:- 'పితృవత్సలుఁడవగు నో ప్రభూ ! ఈతఁ డిదుగో పూజనీయుఁడగు నీ తండ్రి. నా భృత్యుని వలన నీతనికి గష్టము కలిగినది. అతఁడు చేసినది అసభ్యమగు నపరాధమే;

కాని దీనివలన నాకు జాల లాభము కలిగినది. నేను నాయింట నుండఁగనే దేవ దుర్లభమగు నీ దర్శనము లభించినది. నా గృహము నీ చరణ ధూళిచేఁ బవిత్రమైనది. నీవు సర్వుల హృదయముల నెఱుంగుదువు. ప్రాణులందఱకును సాక్షివి. కావున నీవు నాపై గోపపడరాదు. సదా సేవకునిఁగ భావించి కృపాదృష్టితోఁ జూడవలయును.'

తన తండ్రినిఁ గాంచి భగవానుఁడు లేచి నిలుచుండెను. ఆతనిని ఉచ్చాసనమునఁ గూర్చుండఁ జేసెను. వరుణుఁడు విధ్యుక్తముగ శ్రీకృష్ణుని, నందునిఁ బూజించెను. వరుణుఁడిట్లు చేసిన స్వాగతమును గాంచి నందుఁడు చాలఁగ విస్మితుఁ డయ్యెను. ఆతఁడు శ్రీకృష్ణుని అమిత ప్రభావమును, మహైశ్వర్యమును గాంచి చకితుఁ డయ్యెను. భగవానుఁడువరుణునితో నిట్లనను:- 'జలేశా! ఇప్పుడింక మేము పోయెదము. నీవు మిక్కిలి యానందముతో నీపదవియందుండి నన్ను స్మరించుచుండుము.'

భగవదాజ్ఞచే వరుణుఁడు నందునితోఁ బాటుగా శ్రీకృష్ణుని సాశ్రునయనములతోఁ బ్రేమపూర్వకముగ వీడ్కొలిపెను. భగవానుఁడు వెంటనే ఆ ఘట్టమునకే వచ్చి నందునితోఁ గూడి ప్రకటమయ్యెను. చచ్చిన వాఁడు బ్రదికిన వాని బంధువులెల్లను నెట్లు సంతోషించెదరో అట్లే వారినిఁ గాంచి

గోపకులందఱును సంతోషించిరి. అందఱును నందుని చరణార విందములకు వందనము గావించిరి. కొందఱాతని మెడఁ గౌఁగిలించుకొనిరి. కొందఱాలింగన మొనర్చిరి. గోపకు లిట్లడిగిరి:- 'నందబాబు! మీరెచ్చటికి వెడలితిరి?'

నందుఁ డిట్లనెను:- 'నాయనలారా! ఏమని చెప్పుదును! వరుణ సేవకుఁడొకఁడు నన్నుఁ బట్టుకొని వరుణలోకమునకుఁ గొనిపోయినాడు. అతఁడుకొనిపోయి నన్నపరాధివలె వరుణుని యెదుట నిలువఁబెట్టెను. అతఁడు నన్ను గుర్తించి, తన యాసనమునుండి లేచి నిలుచుండెను. అతఁడు నాకు గొప్పగా స్వాగత సత్కారము లొనర్చెను. అది గొప్ప దివ్యలోకము. వరుణునకు గొప్పయైశ్వర్యము కలదు. అతఁడు పశ్చిమదిశకు లోకపాలకుఁడు. తర్వాత శ్రీకృష్ణుఁడు నా స్థానమునకుఁ జేరుకొనెను. అతనిఁ గాంచఁగనే వరుణుఁడు చాల విస్మయమును జూపించెను. సేవకునివలెఁ జేతులను జోడించుకొని, యాతని సమ్ముఖమున నిలుచుండి, వినతు లొనర్చుచు వెనువెంటఁ దిరుగఁ దొడఁగెను. మిక్కిలిగఁ బూజించెను. ఈతని తరువాత నాపూజయును జరిగినది.'

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! నందుని నోట గోపకులు శ్రీకృష్ణుని మహైశ్వర్యమును గూర్చియుఁ బ్రభావమును గూర్చియు వినఁగానే అందఱాతని నిష్పాడీశ్వ

రునిఁగ భావించుచుండిరి, అత్యుత్సాహమున వారులోలోన మనస్సులలో నిట్లను కొనిరి:- 'శ్రీకృష్ణుఁడు సర్వేశ్వరుఁడును ఈశ్వరులకును నీశ్వరుఁడగుచో నెప్పుడైన మనలను గూడ కృప జూచునా! మన కింతవఱకును నసురులను జంపుటనే చూపించుచుండెను. తన యొక్క యీదివ్య ప్రభావము నెన్నడును జూపింపలేదు. మనలను నెన్నఁడైనఁ దన సూక్ష్మ గతి వఱకు చేర్చునా! మనకును నెన్నఁడైన వైకుంఠదర్శనము కావించునా?' భగవంతుఁడు భక్తవాంఛా కల్ప తరువు. ఆతని భక్తులు మనస్సులో దేనిని గోరుదురో దానిని నెఱ వేర్చును. గోపకుల కేవిధముగ వైకుంఠదర్శనమును జేయించెనో ఆ కథను నేను ముందు చెప్పెదను.'

——//——

గోపకులకు వైకుంఠ దర్శనము

[958]

శ్లో॥ ఇతి సంచిత్య భగవా న్మహాకారుణికో హరిః।
దర్శయామాస లోకం స్వం గోపానాం తమసః పరమ్॥

శ్రీ భాగ. ౧౦ స్కం. ౨౮ అ. ౧౪ శ్లో॥

సుఖశాంతులకును, సంతోషానందములకును నేక మాత్రమగు స్థానము ప్రభువుయొక్క లోకమగు పరమపదమే. జీవుఁడు దానిని దెలిసికొనజాలక అజ్ఞానవశమున విషయ సంపాదనము కొఱకై కామ్యకర్మ లొనర్చుచు వానిలోఁ బట్టుపురుగు తనకుదాను బంధింపఁ బడునట్లు, ఎనుబది నాలుగు లక్షల జీవరాసులలోఁ బడి సంసారమునఁ దిరుగుచున్నాఁడు. జీవునకుఁ దన వాస్తవిక గతి తెలిసెనా, తన యథార్థ స్వరూపము తెలిసెనా ఈ విషయములు వచ్చినను రాకున్నను హర్ష విషాదములుండవు. ఈ సంసార మాగమాపాయి. ఇందులో నేవస్తువు స్థిరముగనుండును. పుట్టిన దేమో గిట్టి తీరును. ఈ పంచభూతములతో నేర్పడిన పదార్థములందు స్థాయిత్వ మెక్కడిది. ఇవన్నియును నశించెడివియే, ఏవి నశ్వరములో అవి సుఖదాయకములు కాఁజాలవు. సుఖము శాశ్వత వస్తువునందే యుండును. కేవలము ప్రభువు

యొక్క ధామము, ప్రభువుయొక్క నామము, ప్రభువు యొక్క రూపము, ప్రభువుయొక్క లలిత లీలలు శాశ్వతములు. వీనినే చూచుట, వినుట, చెప్పుట యందిచ్ఛ కలిగి యుండుట వీని నొనర్చుటచే సుఖము కలుగును. లేకున్నచో దుఃఖమునే అనుభవింపవలసి వచ్చును; కావునఁ దన కేదైన నిచ్ఛయున్నను నది యా ప్రభువునకు సంబంధించియే యుండును. దానిని నెఱవేర్చుకొనుటకై ఆతఁడు ప్రభువునే ప్రార్థింపవలయును.

సూతుఁ డిట్లనెను:- 'మునులారా! నందుఁడు ద్వాదశీ వ్రతము నొనర్చెను. కార్తీక శుద్ధ త్రయోదశీ దినమునఁ బ్రాతఃకాలమున నాతని వరుణదూత పట్టుకొని పోయెను. ఆదినముననే శ్రీకృష్ణభగవానుఁడు వరుణలోకమునుండి నందునిఁ దీసికొనివచ్చెను. రాఁగానే ఆతఁడు గోపకులతో శ్రీకృష్ణభగవానుని పరమైశ్వర్యమును గూర్చి చెప్పెను. ఆ సమయమున నందఱ మనస్సులలోను భగవానుని యొక్క వైకుంఠధామమును జూడఁ గోరిక కల్గెను. ఆ దినమునఁజాల ఆలస్యమైనది. యశోదమ్మ చాల వ్యాకులతను జెందెను. అందువలన గోపకులందఱును నింటికిఁబోయిరి. ఆ దినమున నానందోత్సవమునందు శ్రీకృష్ణుని మహిమమును వర్ణించుట యందే గడిపిరి. ఇప్పుడు చతుర్దశీ దినము వచ్చెను. గోప

కులందఱి హృదయములలో నొక్కసారిగా వైకుంఠ దర్శన లాలస ఉత్కటమయ్యెను. అందఱును వచ్చి శ్రీకృష్ణునితో నిట్లనిరి:- 'కృష్ణా! నీ లోకము వరుణలోకము కంటెను సుందరమని వినియున్నాము. నీవా లోకమందే యుందువఁట మాకా లోకమును జూపింపవలయును.'

శ్రీకృష్ణభగవానుఁ డిట్లనెను:- 'ఓయీ, నేఁడు మీ రందఱును భంగేమైనను ద్రాగినారా? నాయనలారా! నా లోకము ఈ బృందావనమే. గోవులును, మాఅమ్మ యశోదయును, నందబాబును, గోపికలును మీరు నెచ్చటనుందురో, యమునయును, గోవర్ధన పర్వతమును గల బృందావన మెచ్చట నున్నదో అదియే నాధామము. మీ రెట్టి వెఱ్ఱి మాటలను మాటలాడుచున్నారు?' గోపకులిట్లనిరి:- 'ఓయీ! నీవు మమ్ములనేల మోసము చేసెదవు? వైకుంఠలోకము చాల బాగుండునని మేము వినియుంటిమి. ఆ భూమి రమణీయముగ నుండునఁట. అమృత వాపీకూప తటాకములుండునఁట. అచ్చటి సరిత్తులు దివ్యామృతముతోఁ బ్రవహించుచుండును. వాని తటములు దివ్యమణులచే నిర్మింపఁబడినవఁట. అచ్చనుండువారు శుద్ధ సత్వగుణులుగ నుందురఁట. అచ్చటనుండు వారి వస్త్రములును, ఆభరణములును, కిరీటాంగదాదులన్నియును దివ్యములఁట.,

భగవానుఁడిట్లనెను:- 'నాయనలారా! దివ్యములైనవి ఉండవచ్చును. దివ్యములలో నేమికలదు. ఇవి యన్నియును బృందావనమునకు మించినవి కావు,'

గోపకులిట్లనిరి:- అట్లు కాదయ్యా! నీవు మాతండ్రికి వరుణలోకముయొక్క ఐశ్వర్యమును జూపించితివి. ఇప్పుడు మావద్ద మాయమాటలు చెప్పి మోసగించుచున్నావు.'

ఇది విని భగవానుఁడు నవ్వెను. ఆతఁడిట్లనుకొనెను:- 'ఈ జీవులజ్ఞానముచే నానావిధములగు చిన్న పెద్ద కోరికల చేతను, కామ్యకర్మలచేతను నిరంతరము చిన్న పెద్ద,ఉచ్చ, నీచ యోనులలో భ్రమించుచున్నారు. ఒక్కొక్కప్పుడు భౌమ స్వర్గసుఖములను గోరుచుందురు. ఒక్కొక్కప్పుడు పాతాళ స్వర్గసుఖములను, ఇంకొకప్పుడు వరుణలోకము యొక్కయు, ఇంద్రలోకముయొక్కయు, పాతాళస్వర్గము యొక్కయు సుఖములను గాంక్షించుచున్నారు. ఇంకొక్కప్పుడు జనలోక సుఖములను, తపోలోకసుఖములను, బ్రహ్మలోకసుఖములను, ఇట్లొకలోకమునుండి యింకొకలోకసుఖములను గాంక్షించుచుందురు. అట్లు సర్వలోకములందును దిరుగుచుందురు, అసమానమగు నాపరమపదము నందెవరును మనస్సును స్థిరమొనర్పరు. తమ వాస్తవిక గతిని గుర్తించి దానియందారూఢులైనచో నీ జీవుని సమస్తశోకమోహ

ములును, దుఃఖాములును మూడు ముకాఁగలవు.' ఇట్లాలో చించుకొని భగవానుఁడిట్లనుకొనెను:- 'సరియే, వరుణుఁడు. నేను మీకు వరుణలోకముకంటెను నొక దివ్యాతిదివ్యలోక మును జూపించెదను.' ఇట్లు పలికి వారిని యమునా తీరము నకుఁ గొనిపోయెను.?

యమునానదియందొక హ్రదము కలదు. దానిపేరు 'బ్రహ్మహ్రదము భగవానుఁడిట్లనెను:- మీరందరును మీ వస్త్రములను వీడి యీ హ్రదమునఁ బ్రవేశించి, మునుఁ గుఁడు. ఏమి చమత్కారము కనఁబడునో కాంచుఁడు.'

ఇది విని సమస్త నందాది గోపకులుత్సాహముతోఁ దమ తమ వస్త్రములను విడిచి బ్రహ్మహ్రదమునఁ బ్రవే శించిరి.

భగవంతుఁ డిట్లనెను:- 'ఇప్పుడేమి చూచుచున్నారు? మునుఁగుఁడు.'

శ్రీకృష్ణ భగవానుఁ డిట్లు చెప్పఁగానే మునిఁగిన వారందఱును వైకుంఠ లోకమునకుఁ జేరుకొనిరి, అది అపూ ర్వమగులోకము. అచ్చటి శోభ అవర్ణనీయము. అచ్చట నున్న వారందఱును జతుర్భుజాకారులే. వారి ముఖము లన్నియును గోటిశరత్పూర్ణిమా చంద్రులవలెఁ బ్రకాశ మానముగ నుండెను. అందఱ శిరస్సులందును దివ్యమణి

జటితములగు పరమ ప్రకాశవంతములగు గిరీటములుండెను. వారి వస్త్ర భూషణము లన్నియును ననుపమములుగ నుండెను, వారికే చింతలును లేవు. వారు నిత్యనిరంతరము బ్రహ్మానంద సుఖమున నిత్యనిమగ్నులై యుందురు. శంఖ, చక్ర. గదా, పద్మ ధారులై యుందురు. గోపకు లచ్చట బలరామునితోఁ గూడిన శ్రీకృష్ణుని గాంచెను. ఆతఁడు రత్న జటిత మణిమయమగు నుచ్చ సింహాసనమున విరాజమానుఁడై యుండెను. బ్రహ్మాది దేవతలును, ఇంద్రాది దిక్పాలకులును సూత మాగధ వందీ గణములవలె వారిని స్తుతించుచుండిరి. సర్వత్ర అతివైభవమును, ఆనందోత్సవములును జరుగుచుండెను. గోపకులనుగాంచి శ్రీకృష్ణుఁడు సింహాసనమునుండి లేవను లేదు. వ్రజములోఁ జనువునఁ దమ్ముఁ గౌఁగిలించుకొనినట్లు కౌఁగిలించుకొనను లేదు. గోపకు లిట్లనుకొనిరి:- 'ఓరీ ! మన కృష్ణున కిచ్చట నిట్టిరోగము వచ్చిన దేమి ? ఈతనికి రెండు భుజములకు బదులుగా నాలుగు భుజములున్న వేమి? ఈతని శిరస్సున నెమలి పింఛముండిన ముకుటము లేదే! కట్టె లేదు, కిరీటము లేదు, వేణువు లేదు, వులు లేవు, బృందావనము లేదు. అయ్యో! మన కృష్ణుఁ డిచ్చట నెట్టి వక్కియై బక్కచిక్కియున్నాడు! కిరీటము నందు మెఱయు చుండిన రాళ్లున్నవి. గురివెంద పూసల దండ లేదు. నల్లని వెంద్రుకలు లేవు. మనతో నీతఁడు మిత్రునివలెఁ బలు

కఁడేమి? కలిసికొనడేమి?' బావా! యని పిలువఁడు. ఇట్టి వైకుంఠము మన కెందులకు? వారందఱును శిఖిపింఛమౌళి, బృందావన విహారి, వంశీధారియునగు ద్విభుజుఁడగు శ్రీకృష్ణుని ఉపాసకులు. ఇచ్చట నాతని జతుర్భుజ రూపమున నుండుటను గాంచి భయపడిరి. ఈరూపమున వ్యవధానము కలిగెనా భక్తుని చిత్తము విచలితమై బాధను జెందును. అది జ్ఞానాతీతమైన లోకము. అది సత్య, జ్ఞాన, అనంతానంద, సనాతన బ్రహ్మజ్యోతి స్వరూపమగు ధామము. దాని దర్శన మందఱకును లభింపదు. గుణ సంబంధమును సర్వథా త్యజించి మునిగణముల కాగ్రచిత్తులరై మిక్కిలి యత్నముతో దానినిఁ బ్రాప్తించెదరు. గోపకులచ్చటికిఁ బోయి ఆనంద నిమగ్నులైరి. కాని ద్విభుజ కృష్ణునిఁ గాంచక కొట్టుకొను చుండిరి. ఎచ్చటికిఁ బోయిన మరలఁ దిరిగిరారో అది అట్టి ధామమైనప్పటికిని, ఆ గోపకుల మనస్సులలో ద్విభుజుఁడగు శ్రీకృష్ణుఁడే వసించియుండెను. వారి చిత్తము లాతని యందే లగ్నమై యుండెను. అందువలన సర్వాంతర్యామి యగు ప్రభువు వారిని దారినుండి బయటకు లాగెను. గోపకులు బ్రహ్మహ్రదమునుండి బయట పడఁగానే యమునా తటమున వారికి త్రిభంగ లలిత గతిచేఁ గదంబ వృక్షముక్రింద వ్యత్యస్త పాదుఁడై నిలుచుండి, వేణుగాన మొనర్చుచు శిఖపంచ మౌళియగు వనమాలి కనఁబడెను. వెంటనే జలము